HISTORY

(WORLD HISTORY)

T/M

UPSC CSE MAINS

VOLUME-II

NOTES OF

PALLAVI AKURATHI, IAS

AIR-55 (CSE-2008)

SRINIVASA XEROX

PROP: M.CHENCHI REDDY

ASHOKNAGAR X ROADS, HYD-20.

9246577890,9949833833

రేపటి విజేతలందరికీ శుభాకాంక్షలతో...

ఏ విజయాన్నైనా చాలా మంది కలిసికట్టుగా ప్రయత్నించినప్పుడే సాధించడం వీలవుతుంది. నేను కూడా ఐ.ఏ.ఎస్. సాధించడానికి మా అమ్మ నాన్నలు (శ్రీమతి ఆకురాతి భోగేశ్వరి, డా॥ ఆకురాతి కోదండరామయ్య) ఎంతగానో తోడ్పడ్డారు వారి కృషితో నా కృషిని కలుపుకుని ఈ విజయం సాధించాను. - **ఆకురాతి పల్లవి**

గత 8 సంవత్సరాల నుంచి ఎనలేని కృషితో పట్టుదలతో శ్రమించి ఇంగ్లీష్‌లో ఉన్న ఎన్నో పుస్తకాలను చదివి తనదైన శైలిలో తెలుగులోకి తర్జుమా చేసి తెలుగులోనే సివిల్స్ వ్రాసి విజయకేతనం ఎగురవేసిన **ఆకురాతి పల్లవి** ఎంతో కష్టపడి తయారు చేసి సంపాదించిన జ్ఞానాన్ని ఆమె వరకే పరిమితం కాకుండా మెటీరియల్ ద్వారా అందరికీ అందుబాటులోకి తెచ్చినందుకు వారికి కృతజ్ఞతలు.

అనువాదం చేసేటప్పుడు చాలా సమస్యలు ఎదురవుతాయి. ఎందుకంటే ఒక భాషా నిర్మాణం మరో భాషా నిర్మాణంతో పూర్తిగా సరిపోదు. అటువంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొని ఇంగ్లీషు నుండి తెలుగులోకి అతి సులభ పద్ధతిలో తర్జుమా చేసి ఆ మెటీరియల్‌ను తెలుగు మీడియం విద్యార్థులకు అందుబాటులోకి తేవాలనే నా కోరికను మన్నించినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.

ప్రతి మనిషిలో అనంతమైన శక్తి దాగి ఉంటుంది. దానిని వినియోగంలోకి తెచ్చుకోవడంలోనే మనిషి విజయం ఆధారపడి ఉంటుంది. ఆ శక్తిని ఎవరైతే పూర్తిగా సద్వినియోగం చేసుకోగలుగుతారో వారే ఆకాశమే హద్దుగా విజయాలవైపు అడుగులు వేయగల్గుతారు.

అసహనంతో జరిగే ప్రయోజనమేమీ లేదు. ఓర్పువహించండి. విజయం మిమ్మల్ని తప్పక వరిస్తుంది. కావున మీ లక్ష్యానికి తగ్గట్టుగా పట్టుదలతో నిరంతరం శ్రమించండి. విజయం మీదే !

మంచి స్నేహితునిలా ఈ మెటీరియల్ ఎందరి మనసుల్లో తట్టి లేపి విజయపథం వైపు నడిపిస్తుందని ఆశిస్తున్నాను.

గమనిక: గత 8 సంవత్సరాల నుండి ఎంతో శ్రమ పడి తయారుచేసుకోబడ్డ ఈ మెటీరియల్‌ను అందరికీ అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో ఉచితంగా ఈ మెటీరియల్‌ను **శ్రీనివాస జిరాక్స్ సెంటర్**లో ఇవ్వడం జరిగింది. కేవలం జిరాక్స్‌కైన మొత్తమునే చెల్లించి ఈ మెటీరియల్ పొందవచ్చు.

మీ ఉన్నతిని ఆశిస్తూ....

ఎ. మధుసూదన్ రెడ్డి, Civil Aspirant

Books that I referred to prepare this material

WORLD HISTORY

1. Normal Lowe***
2. Mukherjee
3. IGNOU
4. Brilliant Material
5. Gopal Reddy
6. Krishna Reddy
7. Ambedkar
8. Y.D. Mishra
9. News Papers for Globalization & evolution of USA as world power
10. Vikram Guides
11. Hazen Hazen
12. Hyes
13. Telugu Academy M.A. Books
14. Telugu Academy B.A. Books

WORLD HISTORY

VOL - (3) పల్లవి. [illegible]

P.T.O

Cominform
Maltovplan
Comecon

సమకాలీన అంతర్యుద్ధం - 391 ఆ.ప్ర.చ. తె.అ.

11-12-03

పారిస్ శాంతి సమావేశము 1919

ఈ సమావేశములో అ.సం.రా. అధ్యక్షుడైన ఉడ్రో విల్సన్, ఇంగ్లండ్ ప్రధాని లాయిడ్ జార్జి, ఫ్రాన్స్ ప్రధాని క్లెమెన్సూ, ఇటలీ ప్రతినిధి ఆర్లెండో ప్రముఖ పాత్ర వహించారు. అయితే ఇటలీ కోరిన ప్రదేశాలు స్వాధీనానికి అంగీకరించని కారణంగా, ఆ దేశ ప్రతినిధి యైన ఆర్లెండో సమావేశము నుండి నిష్క్రమించటంతో మిగిలిన ముగ్గురే ఈ శాంతి సమావేశంలో ప్రముఖపాత్ర వహించవల్సియుంది.

అమెరికా అధ్యక్షుడు. ఉడ్రో విల్సన్ దృఢ చిత్తము గలవాడు, అతడు ఆదర్శవాది, భావవాది. అతని వంగని స్వభావము ఒకసారి అతని విజయానికి కొందాకరు అతని వైఫల్యానికి కారణమైంది. అతను క్లెమెన్సూ, లాయిడ్ జార్జ్ అంత తెలివైనవాడు కాదు. అందుచేతనే వారిద్దరి విల్సన్ తనంతటతానుగా అంగీకరించని అంశాలపై అతను ఒప్పుకొనేటట్లు చేయగలిగారు.

వృద్ధుడైన ఫ్రాన్స్ ప్రధాని క్లెమెన్సూ 'టైగర్' అని పిలువబడేవాడు. నిజంగా అతను ఆ పేరుకు అర్హుడు. గొప్ప దౌత్యనీతి గలవాడు. చర్చలలో చాతుర్యము, సునిశితత్వము చూపెడివాడు

ఇంగ్లండ్ ప్రధాని లాయిడ్ జార్జి రాజనీతిజ్ఞుడు. (x) అతడు వ్యక్తిగతముగా జర్మనీ నుంచి అధిక మొత్తంలో నష్టపరిహారం డిమాండ్ చేయుటకు

ఉడ్రోవిల్సన్, క్లెమెన్సూ [illegible]

(x) ఎంతో ఓర్పుగలవాడు. చమత్కారి. సమస్యల పట్ల [illegible] సామరస్యం కోసం ప్రయత్నించేవాడు.

వ్యతిరేకి. కానీ స్వదేశ యువజన ప్రజల పోరాటం
జర్మనీ నుండి సాధ్యమైనంత అధిక మొత్తంలో
నష్టపరిహారం పొందాలి అని వత్తిడి చేశారు.

విల్సన్ భావవాది. పారిస్ సమావేశంలో
రెండు పరస్పర విరుద్ధ భావాలు వ్యక్తమైనాయి.
యుద్ధం అంతమవ్వనాటికి ముందే 14 సూత్రాలు
ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ఉడ్రో విల్సన్
భావవాది. ఆయన దృష్టంతా 'స్వేచ్ఛ' మీద,
ప్రజాస్వామ్య సూత్రాల మీద, జాతుల స్వేచ్ఛ-
స్వయంనిర్ణయాధికారం మీద, నానాజాతి సమితి సంబంధిత
విశాల ప్రపంచదృక్పథం మీద కేంద్రీకరింపబడి ఉన్నది.
అంతేకాక యూరోపియన్ రాజకీయాలు, పరిస్థితులను
గురించి విల్సన్‌కు మంచి అవగాహన లేదు. ఆదర్శాల
ప్రతిపాదనలతో విల్సన్ పారిస్ సమావేశానికి వచ్చాడు.
ఆయనకి నానాజాతి సమితి ఏర్పాటు చేయబడాలనే
బలమైన కోరిక హృదయంలో నాటుకు పోయింది.
తన కల్పనలో ప్రియమైన ఈ అంశం పై
ఈ చర్చలలో పాల్గొంటున్న తన సహచరుల
ఆమోద ముద్ర పొందడం కోసం, విల్సన్
తాను కోరిన అనేక అంశాలపై రాజీలను
ఇష్టపడ్డాడు. పారిస్ సమావేశంలో విల్సన్
ఇటువంటి విచారకర పరిస్థితిలో చిక్కుకున్నాడంటే
తన కిష్టమైన 14వ అంశం కోసం,
మిగిలిన 13 అంశాలపై రాజీకి రావటం వల్ల

~~వాటిని సాహసం చేయటం చేశారు. ఉదాహరణకు 1వ అంశమైన రహస్య సంధులను స్పష్టి చెప్పాలి అనేది శాంతి కాంగ్రెస్ వ్యవహారంలో పూర్తిగా ఆచరణీయం పోయినది.~~

ఫ్రాన్స్ ప్రధాని క్లెమెన్సో యదార్థవాది. ఉద్వేగంతో కూడిన జాతీయ భావంతో అతను జర్మనీ పట్ల తీవ్ర వ్యతిరేక భావం వ్యక్తం చేశాడు. జర్మన్ శక్తిని అణచివేస్తే తప్ప ఫ్రాన్స్‌కు భవిష్యత్తు లేదని అతని విశ్వాసం. పారిస్ సమావేశంలో ప్రతి కీలక విషయంపైనా చర్చ జరిగినప్పుడు భావవాది విల్సన్ పైన యదార్థవాది క్లెమెన్సో విజయం సాధించాడు. వారిద్దరికి మధ్యవర్తిత్వం నడిపి లాయిడ్ జార్జ్ బ్రిటిష్ ప్రయోజనాలను కాపాడుకొన్నాడు. ~~అందువల్ల~~

పారిస్ సమావేశంలో విల్సన్ అనుభవం విచారకర పరిస్థితులలో చిక్కుకున్నదంటే అనేకమైన 14వ అంశం (నానాజాతి సమితి) కోసం మిగిలిన 13 అంశాలపై రాజీ పడటం లేదా వాటిని త్యాగం చేయటం చేశాడు. ఉదాహరణకు ఒకటవ అంశమైన రహస్య సంధులుండరాదు స్పష్టి చెప్పాలనేది శాంతి కాంగ్రెస్ వ్యవహారంలో ఆవిరియై పోయినది. అట్లే వలసపాకు పదునాల్గు యుండు అలా దెబ్బతిన్నగా మాట్లాడిన రెండో అంశం

అంతర్జాతీయ జలాలలో స్వేచ్ఛా నౌకాయానం,
తదుపరి బ్రిటిష్ వర్తకానికి ఆటంకాలుగ, త్వరగా
చేయవలసి వచ్చింది. బ్రిటిష్ డిమాండ్స్ వల్లనే
నిజమైన అంతర్జాతీయ వలస ప్రజల సమస్యలను వారి
అభీష్టానుసారంగా పరిష్కరించాలని పట్టుబట్టింది
[illegible] వరకు బాగా రాయటం [illegible], "ఆదేశపద్ధతి
(mandatory system) ద్వారా జర్మనీకి
చెందిన [illegible] వలసలను
అధిక భాగం బ్రిటిష్ సామ్రాజ్యానికి ధారాదత్తం
చేయవలసి వచ్చినది. అయితే రైన్ నదికి
పడమటి వైపు ప్రాంతమంతా తనకు ఇవ్వాలని ఫ్రాన్స్
పట్టుబట్టినప్పుడు, లాయిడ్ జార్జ్ తనకిచ్చిన
మద్దతుతో విల్సన్ దానికి ససేమిరా అన్నాడు.
ఇక్కడ ఇటలీ 'ఫ్యూమ్' పోర్టు కొరకు డిమాండ్
చేసినప్పుడు కూడ విల్సన్ గట్టిగా ప్రతిఘటించాడు.
ఆ కారణంగా ఇటాలియన్ ప్రతినిధులు తాత్కాలికంగా
కాన్ఫరెన్స్ నుండి నిష్క్రమించారు. అయితే చివరికి
'ఫ్యూమ్' ఇటలీకి ఇవ్వబడింది.

అన్నిటికి మించి విల్సన్ 14 అంశాలలో
ప్రధానమైనది పరాజిత రాజ్యాల పట్ల ఉదాత్తవైఖరి
అవలంబించవలెనది సూత్రము. ఈ సూత్రాన్ని
వర్సైల్ సంధి పాటించలేదు. జర్మనీపై [illegible]

లాయిడ్ జార్జి పై అతి కారణంగా జర్మనీ పై కఠినాతి కఠినమైన షరతులు విధించబడ్డాయి.
ఈ కారణంగా వర్సైల్స్ సంధికి నైతిక బలం లేదని.
14 సూత్రాలు (అంశాలు) 14 ఆశాభంగాలని (disappointments) పలువురు పలు రకాలుగా విమర్శించారు.

~~[illegible]~~ ఏ విధమైన అనుమానం లేదు
పాత ప్రపంచ ప్రాబల్య రాజనీతి (power politics) కే పారిస్ సమావేశంలో విజయం చేకూరింది. ప్రజాస్వామిక ప్రపంచాన్ని సృష్టిస్తామని, 1914-18 సంగ్రామం తర్వాత ప్రపంచానికి ఆయన ఇచ్చిన వాగ్దానాలు కాని విల్సన్ ఆదర్శవంతం కాని పారిస్ లో నిరాశ పడింది. దానికి కారణం కేవలం క్లెమన్సో, లాయిడ్ జార్జ్ ల కుట్ర మాత్రమే కాదు. యూరోపా పరిస్థితులను గురించి, రాజకీయాలను గురించి విల్సన్ కు పూర్తి అవగాహన లేకపోవడం కూడా.

విభిన్న సిద్ధాంతాల మధ్యనే పారిస్ సమావేశం నడిచింది.
ఈ రెండు సమావేశాలు [illegible]

Q: "There was not only a difference of principles at Paris (Peace Conference) but a clash of personalities" comment in 200 words.

జ: పై ప్రశ్నలకు సమాధానంగా వ్రాయాలి.

Q: పారిస్ [illegible] (1919 పారిస్ శాంతి సమావేశం) [illegible] 200 words
జ: చూడుము పే-34 Norman Lowe.

13.12.03

పారిస్ శాంతి సంధులు

విల్సన్ సూత్రాల ప్రాతిపదికగా, పరాజిత రాజ్యాలపై విధించవలసిన షరతులను పారిస్ శాంతి సమావేశంలో రూపొందించారు. ఈ సమావేశంలో ~~పెక్కు సంధులను రూపొందించారు~~ పరాజిత దేశాలతో విడివిడిగా ~~చేసిన~~ పెక్కు సంధులను చేసుకున్నారు. వాటిలో ముఖ్యమైనవి:

1) జర్మనీతో చేసుకున్న వర్సెయిల్ సంధి (1919 జూన్ 28)
2) ఆస్ట్రియాతో చేసుకున్న సెయింట్ జర్మైన్ (Germain) సంధి (1919 Sept. 10)
3) హంగరీతో చేసుకొన్న ట్రియానాన్ సంధి (1920 June 4)
4) బల్గేరియాతో చేసుకొన్న న్యూలీ సంధి (1919 నవంబర్ 27)
5) టర్కీతో సెవరెస్ సంధి. టర్కీలో విప్లవకారులు ఈ సంధిని తిరస్కరించటంతో దీనికి బదులుగా లాసెన్ (Lausanne) సంధి (1923 జూలై 23) చేసుకున్నారు.

వర్సెయిల్ సంధి (1919 జూన్ 28)

Q: Analyse the provisions of the Treaty of Versailles of 1919 and examine the validity of Germany's objections to the Treaty?

~~పారిస్ శాంతి సమావేశంలో ముఖ్యాంశాలు.~~

వాటితో కలిసి జర్మనీ ఐరోపాలో పొందిన ఇతర రాజ్యాలు మొత్తం 32 రాజ్యాలు పాల్గొన్నాయి. ఓడిపోయిన జర్మనీ మిత్ర రాజ్యాలను ప్రవేశం ఇవ్వలేదు. కనుక దీనిని విజేతల సమావేశం అనవచ్చు.

ఈ సమావేశంలో జర్మనీతో ఒప్పందానికి సంధి షరతులను రూపొందించి జర్మనీ ప్రతినిధులకు ఇచ్చారు. ఈ షరతులను జర్మనీ వ్యతిరేకించారు 433 పేజీల నివేదికను సమర్పించింది. కానీ ఈ షరతులను ఒప్పుకోననిచో తిరిగి జర్మనీపై దాడి చేస్తామని మిత్రరాజ్యాలు బెదిరించటంతో గత్యంతరం లేని పరిస్థితులలో జర్మనీ ప్రతినిధులు 1919 జూన్ 28 న వర్సెయిల్ సంధిపై సంతకాలు చేశారు.

జర్మనీతో మిత్ర రాజ్యాలు (విజేత రాజ్యాలు) తయారుచేసిన కొంత షరతులు వర్సెయిల్ సంధి (1919 జూన్ 28) లో పొందుపరచబడ్డాయి. జర్మనీ ప్రతినిధులను చర్చలలో పాల్గొననివ్వలేదు. బలవంతంగా జర్మనీచే ఈ సంధిపై సంతకం చేయించారు. జర్మనీ సమర్పించిన నివేదిక (షరతులను వ్యతిరేకిస్తూ తయారు చేసినది) ను మిత్ర రాజ్యాలు ఖాతరు చేయలేదు. ఈ సంధిలోని ముఖ్యాంశాలు దిగువ వివరించబడ్డాయి

I. ప్రాదేశిక అంశాలు (జర్మనీ భూభాగాల పునర్ విభజన).

1) జర్మనీకి చెందిన ఆల్సేస్ - లొరైన్ ప్రాంతాలు ఫ్రాన్స్ కు ఇవ్వబడ్డాయి.

2) యుద్ధకాలంలో ఫ్రెంచి బొగ్గుగనులను జర్మనీ నాశనం చేసినందుకు నష్టపరిహారంగా సార్‌లోయ (బొగ్గు గనులను కలిగివుండే ప్రాంతం) ఫ్రాన్స్ అధీనంలో ~~ఉంచబడినది~~ నానాజాతి సమితి పర్యవేక్షణలో ఉంచబడినది. 15 సంవత్సరముల తర్వాత ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా సార్‌లోయ ~~ప్ర~~ వాసులు ఏదేశములో ఉండవచ్చో నిర్ణయించుకోవచ్చును. ఒకవేళ వారు జర్మనీలో విలీనము కావాలని ఎంచిన, సార్‌లోయ లోని బొగ్గుగనులను జర్మనీ తిరిగి చెల్లించి తిరిగి పొందవచ్చును

మొరెస్నెట్ (Moresnet)

3) యూపెన్ (Eupen), మాల్మెడి (Malmedy) ప్రాంతాలు బెల్జియం ప్రభుత్వం నిర్వహించిన జనాభిప్రాయ సేకరణ ద్వారా బెల్జియంనకు ఇవ్వబడ్డాయి.

4) ఉత్తరాన, ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా ష్లెస్విగ్‌లోని ఉత్తర భాగము డెన్మార్క్‌కు, దక్షిణభాగము జర్మనీకి సంక్రమింపబడెను.

5) ఫ్రెడరిక్ ది గ్రేట్ కాలంనుండి ప్రష్యాలో భాగమైపోయిన పోలెండ్ ప్రాంతాలన్నీ కలిపి స్వతంత్ర పోలెండ్ రాజ్యాన్ని ఏర్పాటు చేయబడుటయే కాక, ఖనిజ సంపదకు నిలయమైన సైలీషియా రాష్ట్రంలోకూడ పోలెండ్‌కు దత్తం చేయబడినది.

6) డాంజిగ్ పట్టణం ప్రత్యేక స్వేచ్ఛానగరం చేయబడి దానితోబాటు 700 చ॥మైళ్ళ జర్మన్ భూభాగం నానాజాతి సమితి

మొత్తం మీద జర్మనీ తన భూభాగంలో 1/7 వంతును, జనాభాలో 1/10 వంతును కోల్పోయింది.

12) [illegible]

అభ్యర్థనంలో ఉంచబడింది. అంతేకాక నూతనంగా ఏర్పడిన పోలెండ్, డాన్జిగ్ చేరుటకు జర్మనీ భూభాగాలు నుండి దారి ఇవ్వబడెను. దీనినే "పోలిష్ కారిడార్" అని అంటారు.

7) మామెల్ (Mamel) పట్టణం లిథుయేనియాకు ఇవ్వబడెను

8) బ్రెస్ట్-లిటోవిస్క్ సంధి ద్వారా రష్యా, జర్మనీకి ధారాదత్తం చేసిన, బాల్టిక్ ప్రాంతాలైన ఎస్తోనియా, లాట్వియా, ఫిన్లాండ్, లిథుయేనియాలు జర్మనీ నుంచి వేరుచేయబడి స్వతంత్ర రాజ్యాలుగా ఏర్పాటుచేయబడ్డాయి.

9) ఆస్ట్రియా, జర్మనీలో విలీనము గుట నిషేధింపబడెను.

10) రుమేనియాతో జర్మనీ, ఆస్ట్రియాలు సంయుక్తంగా చేసుకొన్న బుఖారెస్ట్ సంధి రద్దుచేయబడినది.

11) దక్షిణాన చిన్న భూభాగాలు జకొస్లోవేకియాకు ఇవ్వబడినది.

12) I.b) విదేశ ప్రాంతాలను ఆసియా, ఆఫ్రికాలలోని [illegible] వలసలన్నింటిని జర్మనీ కోల్పోయింది. ఈ వలసలన్నీ జర్మనీనుండి వేరుచేయబడి, నానా జాతి సమితి ఆధిపత్య ప్రాంతాలు (mandates) గా ప్రకటించబడి, వివిధ సభ్యదేశాలకు బదలాయించబడినవి.

1) టాంగానికా అని పిలువబడు జర్మన్ తూర్పు ఆఫ్రికా భాగాలు బ్రిటన్‌కు, మిగిలిన జర్మన్ తూర్పు ఆఫ్రికా భాగాలు బెల్జియంకు అప్పగించబడింది

2) జర్మన్ నైరుతి ఆఫ్రికా, యూనియన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికాకు అప్పగించబడింది

3) జర్మన్ కామెరూన్, టోగోలాండ్ (Togoland) లలో కొంత భాగాలు బ్రిటన్‌కు కొంత భాగాలు ఫ్రాన్స్‌కు అప్పగించబడింది

4) జర్మన్ న్యూగినియా ఆస్ట్రేలియాకు, జర్మన్ సామోవా

12) జర్మనీలోని [illegible] డెన్మార్క్‌కు ఇవ్వబడినవి. 13) విస్తుల (Vistula) [illegible] పోలాండ్‌కు [illegible] అంతర్జాతీయ [illegible] మండలాల కింద

న్యూజిలాండ్‌కు, భూమధ్య రేఖకు ఉత్తరాన పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న జర్మన్ దీవులు జపాన్‌కు అప్పగించబడ్డాయి.

5) అట్లే మొరాకో, లైబీరియా, ఈజిప్టు లలో గల సంధి లాభములు (treaty privileges) ఇంగ్లండ్, ఫ్రాన్సులకు అప్పగించబడెను

6) చైనాలో, జర్మనీ ప్రపంచశక్తిగా ఎదుగుటకు తోడ్పడిన మైనింగ్ హక్కులు, రైల్వే లైన్ల స్థాపన, వర్తక రాయితీలు, నౌకా స్థావరాల లీజు మొదలైన ప్రత్యేక హక్కులు జపాన్‌కు బదలాయింపబడెను.

7) యుద్ధమునకు పూర్వము జర్మనీ, మిత్రరాజ్యాల కూటమికి చెందిన రాజ్యాలతో చేసుకున్న సిద్ధాంతము, వర్తక మరియు ఇతర ఒప్పందాలలో మార్పు చేయవలసిన వాటి జాబితాను తయారు చేయబడింది. మిగిలిన ఒప్పందాలు రద్దు చేయబడ్డాయి.

8) జర్మనీ, చేసిన యుద్ధ విరోధుల వల్ల వర్తకములో విశేష సుంకము నిర్ణయము చేయబడింది.

9) ఈ సంధిలో ఇంకా పేటెంట్ హక్కులు, నౌకాయానమునకు, ప్రైవేటు వర్తకమునకు, ఇతర రాజ్యాల అవసరాలకు సంబంధించిన షరతులు గలవు.

III. యుద్ధకారకులు: యుద్ధానంతరం జర్మనీ, దాని మిత్రరాజ్యాలదే బాధ్యత అని యుద్ధకారణం జర్మనీకి అంటగట్టబడింది.

IV. నష్టపరిహారం: అందువల్ల, ఓడిపోయిన మిత్రరాజ్యాలు చేసిన యుద్ధం వల్ల కలిగిన నష్టం కింద నష్టపరిహారం జర్మనీపై

విధించారు. వర్సెయిల్ సంధిలో నష్టపరిహారం ఇంత మొత్తం అని పేర్కొనలేదు కాని, అయితే, 1921 లో పెద్ద చర్చలు జరిగాక £ 6600 మిలియన్లుగా నిర్ధారించారు.

V నిరాయుధీకరణ: జర్మనీ మిలిటరీ సైనిక బలాలు కుదించబడు చేయుటకు కొన్ని ప్రయత్నాలు జరిగినది. జర్మనీ సైనిక బలాలు ఒక లక్షకు తగ్గించబడినది. నిర్బంధ సైనిక శిక్షణ నిలిపివేయబడినది. ఆయుధాలు, మందుగుండు సామగ్రి, యుద్ధ సామగ్రి తయారీపై ఆంక్షలు విధించబడ్డాయి.

జర్మనీ నౌకా సిబ్బంది (Navy) 15000 కు మించరాదు. సబ్‌మెరీన్లు ఉండరాదు. 6 పోరాటు యుద్ధ నౌకలు, 6 తేలికపాటి క్రూయిజర్లు, 12 డిస్ట్రాయర్లు, 12 టార్పెడో బోట్లు మాత్రమే జర్మనీకి అనుమతించబడినవి. జర్మనీ యుద్ధనౌకలను నిర్మించరాదు. హెలిగోలాండ్ నౌకాస్థావర కేంద్రము మూసివేయబడినది. కీల్ కెనాల్ లో అన్ని రాజ్యాల నావలకు ప్రవేశం ఇవ్వబడినది. రైన్ నది చుట్టు ప్రాంతంలో ఎలాంటి సైన్య సమీకరణ జరుపరాదు.

VI. వర్సెయిల్ సంధి జర్మన్ చక్రవర్తి అయిన విలియం II ని అంతర్జాతీయ నైతికత, ఒప్పందాల పవిత్రత పట్ల తీవ్ర నేరము చేసినట్లు అభియోగం మోపబడింది. అతనిని తమకు విచారణ నిమిత్తం అప్పగించాలని మిత్రరాజ్యాలు షరతు విధించాయి. కాని నెదర్లాండ్ దేశం విలియం II ను అప్పగించుటకు నిరాకరించుటతో ఈ షరతు అమలు పరచబడలేదు.

VII. ఈ సంధి ప్రకారం శ్రీ. నానాజాతి సమితి (League of Nations) ఏర్పాటు చేయబడింది. దాని లక్ష్యాలు, విధుల వ్యవస్థ లీగ్ కవెనెంట్ (League covenant) లో పొందుపరచబడ్డాయి. ఈ నానాజాతి సమితి లో జర్మనీ కి, దాని మిత్ర రాజ్యాలకు (పరాజిత రాజ్యాలకు) సభ్యత్వం ఇవ్వబడలేదు. ఈ సంధి ద్వారా శాశ్వత అంతర్జాతీయ న్యాయస్థానము కూడ ఏర్పాటు చేయబడినది.

VIII. చివరిగా ఈ సంధి ని అమలుపరచుటకు భరోసాగా విజేత రాజ్యాల సైన్యం, రైన్ నదికి పశ్చిమాన గల జర్మనీ ప్రాంతంలో 15 సంవత్సరాలపాటు ఉంటుంది.

Q: Why did the Germans object to the Treaty of Versailles and how far were their objections justified?

జ: 1. బలవంతంగా ఒప్పుజర్మనీని ఒప్పించటం: వర్సైల్స్ జరిగిన చర్చలలో జర్మనీని పాల్గొననివ్వలేదు. జర్మనీకి ముసాయిదా సంధి ప్రతిని అందించి, దానిపై లిఖిత పూర్వక సూచనలు మాత్రమే ఇవ్వమన్నారు. సంధి షరతులు చాలా కఠినంగాను, విల్సన్ ప్రతిపాదించిన 14 సూత్రాల భావానికి భిన్నంగాను ఉన్నాయని జర్మన్ ప్రభుత్వ ప్రతినిధులు తీవ్ర అభ్యంతరం తెలియజేశారు. కాని జర్మనీల అభ్యంతరాలను త్రోసిపుచ్చి, జూన్ 23 (1919) లోపల ముసాయిదాకు తన సమ్మతి తెలియజేయాలని లేని పక్షంలో యుద్ధం ప్రారంభిస్తామని విజేతలు ప్రకటించారు. గత్యంతరం లేని పరిస్థితిలో జర్మనీ జూన్ 28 1919న ఈ సంధిపై సంతకం చేసింది. కొంతమంది చరిత్రకారులు జర్మనీ అభ్యంతరం సమంజసమేనని అభిప్రాయపడ్డారు. చర్చలకు జర్మనీని ఆహ్వానించటం సమంజసంగా ఉండేది ఉండేదని, దాని వల్ల సంధి షరతుల కాఠిన్యత కొంతవరకు తగ్గేదని భావించారు. దాని వల్ల తర్వాతి కాలంలో, హిట్లర్ ఈ సంధి బలవంతంగా రుద్దబడినది (diktat), స్వతంత్రంగా జర్మనీ తప్పుబడి ఖండించుకునే అవకాశం లేదని హిట్లర్ పేర్కొనేందుకు అవకాశం ఉండేది కాదు. అయితే జర్మనీ విధించిన బ్రెస్ట్-లిటోవస్క్ సంధిని రష్యాపై (1918)

బలవంతంగా యుద్ధాన జర్మనీ, అనవసర్లు అంటకట్టే

పెరుగైన విధానాన్ని విమర్శించగా స్వీకరించబోదని

వాదించే అవకాశం లేకపోయారు.

2. సంధిలో చాలా అంశాలు విల్సన్ 14 అంశాలకు అనుగుణంగా లేవని: సంధిలోని అంశాలు, విల్సన్ 14 సూత్రాల ప్రాతిపదికపై ఆధారంగానే తమకు వాగ్దానం చేయబడినదని, కానీ చాలా అంశాలు అందుకు విరుద్ధంగా ఉన్నాయని, తమని మోసగించడమేనని జర్మన్లు అభ్యంతరం తెలిపారు. అయితే ఈ అభ్యంతరం చెల్లదని చెప్పవచ్చు. ఎందువల్లనంటే విల్సన్ 14 సూత్రాలను అధికారికంగా మిత్రరాజ్యాలు అంగీకరించలేదు, కాగా 1918 జనవరి (అనగా జర్మనీ గెలిచే అవకాశం ఉన్న సమయం వరకు) వరకు జర్మనీ కూడా వీటిని ఉపేక్షించింది. బ్రెస్ట్ లిటోవస్క్ సంధి, ఫ్రాన్స్, బెల్జియంల నుండి మరలి వెళుతున్నపుడు గనులు, ఫ్యాక్టరీలు, గ్రామ భవనాలను జర్మన్ సేనలు నాశనం చేయటం మొదలైన జర్మనీ చర్యలవల్ల మిత్ర రాజ్యాల వైఖరి జర్మనీ పట్ల కఠినతరంగా మారింది. ఈ కారణంగా జర్మనీ నష్టపరిహారం చెల్లించాలి, జర్మనీని నిరాయుధీకరణ చేయాలి అనే రెండు సూత్రాలను కూడా విల్సన్ జోడించాడు. జర్మనీ యుద్ధ విరమణను అంగీకరించే ముందు ఈ రెండు సూత్రాల గురించి దానికి తెలుసు. నిజానికి సంధిలోని ఎక్కువ అంశాలు 14 సూత్రాలకు అనుగుణంగానే ఉన్నాయి

3) బాలల స్వభావం, వ్యవహారం జర్మనీ విషయంలో సరిగా ప్రజల పరిచిత మాట దం: యుద్ధ ఫలితంగా ఆ ప్రాముఖ్యతను సంతరించుకొన్న బాలల స్వభావ-వ్యవహారం అంతా జర్మనీ కి వ్యతిరేకంగా ప్రజలు పరిచయబడిందని జర్మనీ తీవ్రమైన మార్గాలు అభిప్రాయం. సార్ లూయి, డార్లింగ్, వాస్మెన్, బెల్జియం, మార్లెండ్ లకు తెలిసిన ప్రాంతాలు మొదలైన మాట విషయంలో ఈ అంశం ను అనుసరించి [illegible] జర్మన్ ప్రజలు లోని జర్మన్లు, జర్మనీలో కలి-పోవాలని అభిప్రాయం వ్యక్తం చేసినా, ప్రజ తలయ నిషేధించారని జర్మనీ అభిప్రాయం వ్యక్తం చేసింది.

బాలలు సమస్య ఏని చాలా క్లిష్టమైనది. యూరప్ - మధ్య ప్రాంతం, తూర్పు ప్రాంతాలలో వివిధ జాతులు కలిసి పోయి ఉన్నారు. జాతి పరంగా ప్రాంతాలను విభజించటం కూ (పవిత్రలో) సులభసాధ్యం కాదు. ఉదాహరణకు పోలాండ్ లో మార్లెండ్ ను ఏర్పాటు చేయాలంటే చెప్పుకోదగ్గ సంఖ్యలో జర్మన్లను కూడా కలుపవలసి వస్తుంది. అట్లే అంతరు చెక్ ను, స్లోవాకియాను కలిపి జకోస్లోవేకియాను ఏర్పాటు చేయాలంటే పెద్ద సంఖ్యలో జర్మన్లను, హంగేరియన్లను కూడా చేర్చవలసి వస్తుంది. సాధారణంగా మిత్ర రాష్ట్రాల ప్రతినిధులు, మిత్ర రాజ్యాలను అన్యాయం జరిగి పక్షపాతం అట్లే

పరాజిత రాజ్యాలు (కల్యాణరాజ్యాలను) అన్యాయం జరిగే పద్ధతిలో ఉంచారు, ఎంతో ఉదారమైన సంధి, కల్యాణరాజ్యాలకు అన్యాయం జరిగే పద్ధతిలో ఉంచుకున్నారు.

అట్లే ఆస్ట్రియాను జర్మనీ లో విలీనం కావడం నిషేధించింది. జర్మనీ బలపడకుండా ఉండాలనే ఉద్దేశంతోనే అని స్పష్టమౌతుంది. తరువాత జర్మనీ యొక్క ఈ అన్యాక్రాంతం కూడా వేరుగా సమస్యగా మారిందని భావించవచ్చు.

4. కొన్ని జర్మన్ ప్రాంతాల అన్యాక్రాంతం: ఆల్సేస్-లొరైన్ ఫ్రాన్స్ కు ఇవ్వడం, పశ్చిమ ప్రష్యాను పోలెండ్ కు ఇవ్వడం, పోలెండ్ కు సముద్రమునకు వెళ్ళే దారి కల్పించడం వీటిలో ఉన్నాయి. కాని ఈ రెండు ప్రాంతాలు అన్నీ 14 సూత్రాలలో పేర్కొన బడినవి. ప్రత్యక్షంగా అన్యాక్రాంతం చెందిన మరియు ఎగువ ప్రాంతం (Upper Silesia) లో మొదటినుండి పోల్స్, జర్మన్లు కలిసి ఉన్నారు. దీని పోలెండ్ కు ఇవ్వాలని ప్రయత్నిస్తే, జర్మనీ అభ్యంతరం పెట్టింది. జర్మనీ అభ్యంతరాన్ని ఈ అభ్యర్థనకి మిత్రరాజ్యాలు అంగీకరించాయి. జర్మనీ అభ్యంతరాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ ప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణ జరిపి, సమగ్రంగా ఆ ప్రాంతంలో 2/3 వంతు భాగం జర్మనీ కి ఇవ్వబడింది, 1/3 వంతు పోలెండ్ కు

తెలుప బడింది.

జర్మనీ పాలనలో కాలనీలుగా ఉన్న ఇతర ప్రాంతాలలో చాలా వరకు బానిసల ప్రమేయం పరంగానే ఉన్నాయని చెప్పవచ్చు.

(ఆఫ్రికాలో)
5. వలస ప్రాంతాల కొల్లగొట్టడం: వలస ప్రాంతాలు కొల్లగొట్టడం, ~~ఆ ప్రాంతాల్లో జర్మనీ వర్తక రవాణాలు కొల్లగొట్టడం~~ వల్ల జర్మనీ తీవ్ర నష్టపోయిన అన్యాయం చాలావరకు సమంజసమే. జర్మనీ ఈ వలసలను చట్టపరంగానే సంపాదించింది. ఎంతో శ్రమపడి అభివృద్ధి చేసింది. ఆ దేశ జాతీయ స్వాభిమానంలో ఈ వలసలు భాగమే. జర్మనీ పారిశ్రామిక ఉత్పత్తులకు మార్కెటింగ్ కొరకు, పెరుగుతున్న జనాభా నివాసాలకు ముడిసరుకులకు వలసలు జర్మనీకి అవసరమే. ఈ వలసలలో పాలనను నాగరికతా నియమ నిబంధనలకు అనుగుణంగానే చేస్తామని కూడా జర్మనీ వాదిస్తూ వచ్చింది. అయినా జర్మనీ వలసలు అగ్రదేశాలు పంచుకొంటూ, ఆ పేరుతో మిత్ర రాజ్యాలకు అవి అప్పగించబడటం "నిష్పాక్షిక సర్దుబాటు" అని చెప్పలేము. అధికృత పద్ధతి, ద్వారా బ్రిటన్‌కు జర్మన్ తూర్పు ఆఫ్రికా (టాంగానికా, ప్రస్తుత టాంజానియాలో భాగాలు), టోగోలాండ్, కామెరూన్ లలో కొంత భాగాలు, ఫ్రాన్స్‌కు టోగోలాండ్‌లో అధిక భాగం, కామెరూన్, సౌత్ ఆఫ్రికాకు జర్మన్ నైరుతి ఆఫ్రికా

(ప్రత్యక్ష నష్టపరిహారంగా) ఇవ్వబడ్డాయి. నిజంగా ఈ ప్రాంతాలను యూరప్ కలుపుకోలేదని చెప్పవచ్చును. ప్రత్యేక పద్ధతి లేనప్పటికీ మిత్రరాజ్యాలు ఈ ప్రాంతాలను ఆక్రమణం చేసుకున్నాయి.

6. నిరాయుధీకరణ: సైన్యం పరిమితి 1,00,000 గా నిర్ణయించడం పై జర్మనీ, దేశంలోని రాజకీయ ప్రాంతాల నెలకొన్న ప్రజల భద్రతలను కాపాడేందుకు ఈ లక్ష సైన్యం సరిపోదని జర్మనీ అభ్యంతరం పెట్టి, నిరాయుధీకరణపై తీవ్ర ఆక్షేపణ వ్యక్తపరచింది. జర్మనీని బాగా బలహీనపరచాలని ఫ్రెంచి కోరిక అర్థం చేసుకోదగినదే అయినా, జర్మనీ అభ్యంతరం కూడా మరల సమంజసమే. విల్సన్ నాయకత్వం అన్ని దేశాలు ఆయుధ బలాన్ని తగ్గించుకోవాలని సూచించినా, మిగిలిన దేశాలు ఏవీ కూడా నిరాయుధ పరిమితులు, ఆయుధ తయారీ పరిమితుల పట్ల ఆసక్తి చూపకపోవడం జర్మనీ బాధను మరింత పెంచింది. అయితే జర్మనీ పై నిరాయుధీకరణను పూర్తిగా అమలు పరచటం సాధ్యం కాని పని, ఎందుకంటే ప్రతి చిన్న లొసుగును తనకు అనుకూలంగా ఉపయోగించుకోవడానికి జర్మనీ సిద్ధంగా ఉంటుంది కనుక.

7. యుద్ధ నేరం ఆపాదింపబడటం: యుద్ధానికి పూర్తిగా బాధ్యత జర్మనీదే అని, ఆ దేశానికి

అయ్యే వ్యయాన్ని ఆపాదించటాన్ని జర్మనీ నేతలందరూ
వ్యతిరేకించి, అభ్యంతరం తెలియచేశారు.
వారి అభ్యంతరములను కొన్ని కారణాలున్నవి.
యుద్ధ బాధ్యత పై ప్రత్యేక కమీషన్, 1919లో
ఆధారాల సహాయంతో యుద్ధానికి బాధ్యత
జర్మనీదే అని తేల్చి చెప్పుట సాధ్యమైన
పని కాదు. తరువాత జరిగిన చారిత్రక
పరిశోధనలలో జర్మనీ బాధ్యత ప్రధాన
[struck]
సాక్ష్యాలను 1919 నాటి పరిస్థితులలో
బట్టి జర్మనీ అభ్యంతరం కొంత వరకు
సమంజసమే. అయితే మిత్రరాజ్యాలు
జర్మనీ చేత యుద్ధ బాధ్యత అంగీకరింపజేసి,
నష్టపరిహారం ఇవ్వవలసిన బాధ్యత కూడా
మోపవచ్చునని ఉద్దేశం కలిగి ఉన్నారు.

8. నష్టపరిహారం: నష్టపరిహారం విషయంలో జర్మనీ
మరింత అవమానింపబడినట్లు భావించారు. [struck]
యుద్ధ నష్టపరిహారం చెల్లించవలసి [struck] [illegible]
[struck] చెప్పటం
[struck] నష్టపరిహారం కోరటమనే సిద్ధాంతముకు
అసమంజసం కాకపోయినా, ఒత్తిడి మీద చరిత్రకారులు
[struck] నేటికీ [struck] నష్టపరిహారం [struck]
గా £6600 మిలియన్లు చాలా అధిక మొత్తమని

అంగీకరించారు - (బ్రిటిష్ ప్రభుత్వ నిపుణుడైన ఆర్థిక
సలహాదారైన J.M. కీన్స్ అనే ఆయన జర్మనీ నుండి
£2000 మిలియన్లు అడగటం సమంజసమని
సలహా ఇచ్చాడు. £6600 మిలియన్ల నష్టపరిహారం
చాలా అధికమని, తమకు మోయలేని భారమవుతుందని
జర్మన్లు తమ నిరసనను వ్యక్తం చేసినా ప్రకారం
తప్పించుకోలేక, సంవత్సర వాయిదాలు చెల్లించ
ఒప్పుకోక తప్పలేదు. జర్మనీ నుండి వసూలైన డబ్బును
మిత్ర రాజ్యాలు అ.సం.రా. లకు తాము తీసుకున్న
బాకీ క్రింద జమ చేయాలనుకున్నాయి. వారికి
అది కుదరక అవి అవస్థపడి, జర్మనీపై ఆగ్రహం
వ్యక్తం చేశాయి. ఫ్రాన్స్, జర్మనీపై ఒత్తిడి పెంచి
నష్టపరిహార బకాయి వసూలు చేసేందుకు రూర్
(Rhur) ను ఆక్రమించడంతో అంతర్జాతీయ ఉద్రిక్తతలు
తలెత్తాయి. చివరికి మిత్రరాజ్యాలు తమ పొరపాటును
తెలుసుకొని యంగ్ ప్లాన్ ను (1929) అనుసరించి
నష్టపరిహారాన్ని £2000 మిలియన్లకు తగ్గించినా కాని
అప్పటికే అధిక నష్టపరిహారం విధించటం వల్ల ఆర్థికంగా, రాజకీయంగా జర్మనీకి తీవ్ర
నష్టం జరిగిపోయింది.

9. న్యాయబద్ధమైన శాంతి : చివరగా జర్మన్లు, మానవాళి
పట్ల తమ కృషి చేసే కర్తవ్యం అన్యాయం సమస్తం
అయిన తర్వాత చాలా బలపడ్డాయి గనుక, అట్టి
పరిస్థితుల శాంతి సమావేశం (కాంగ్రెస్) స్తుంది

గనుక, ఇతర దేశాలు తమ అంతరంగిక వ్యవహారాల్లో
నమ్ము అంగీకారం లేనిదే కూటమి
జోక్యం కల్పించుకోవటం సమంజసమైనదని పేర్కొన్నారు. కాని
మెటర్నిక్ ల ఈ లక్ష్యం ఆచరణలో పెట్టటానికి
బాల్య, మితవాదులను రక్షించటం కాదు,
కూటమి జర్మనీ చక్రవర్తి వల్ల, జర్మనీ బోనసగా
చేయటం వల్ల కాదని జర్మన్లు వ్యతిరేకించారు.
అనగా వారు కూటమి అనేది నిర్ణయబద్ధమైన
కూటమిగా ఉండాలి కాని సంప్రదాయికమైన పోలీసు
బలవంతపు కూటమిగా ఉండరాదని భావించారు.
ఈ అభిప్రాయం కొంత వరకు సమర్థనీయమైనదని
చెప్పవచ్చు. అందువల్లనే వియన్నా సమావేశం
నాటి ప్రపంచ ప్రాబల్యతా రాజనీతి (power
politics) కే ప్రాధాన్యం చేకూరింది. [illegible] వియన్నా
కాంగ్రెస్ (1815) పర్యవసానమే వియన్నా సమావేశం
ప్రజాభిప్రాయాలు లేని నిర్ణయాలు విజేతలకు
ప్రయోజనాలు చేకూర్చేవిగాను, ఓడిపోయిన వారికి
అన్యాయాలు చేసేవిగాను ఉన్నాయి.
అయితే, ఏది ఏమైనా, జర్మనీ సంప్రదాయకంగా ఆనాటి యూరప్
లోని ప్రబలమైన శక్తి. వర్తక సంఘంలో ఉన్న
తెలివి తక్కువ తనం ఏమిటంటే అది జర్మనీలను
[illegible] అవమానానికి గురి చేసి ఆగ్రహంతో
రగిలేటట్లు చేసింది కాని, వారు తిరిగి పుంజుకోకుండా
లేని వైఖరితో వారిని బలహీన పరచలేకపోయింది.

19.12.03

Q: what was reply of the Allies or what were the feelings of Allies on the objections of Germany to the Treaty of Versailles.

జ: శాంతి సంధి విల్సన్ 14 సూత్రాల ప్రకారం న్యాయంగా జరగాలని మిత్ర రాజ్యాలు అంగీకరించాయి. ఆ సూత్రాలను అనుగుణంగానే సంధి షరతులు రూపొందించబడినవి అని చెప్పినారు. వర్సైల్స్ శాంతి బలవంతపు శాంతి యే కాని న్యాయబద్ధమైన శాంతి కాదు అన్న విమర్శకు బదులుగా వారు న్యాయం అనేది ఒక్క జర్మనీకే కాక అందరికీ న్యాయం జరగాలని, ముఖ్యంగా వారి తప్పువల్ల పోరాడిన ఘోర విపత్తును ఎదుర్కొని బాధలు అనుభవించిన వారికి కూడ న్యాయం జరగాలని అన్నారు. యుద్ధంలో చనిపోయిన వారికి, గాయపడిన వారికి, అనాథలైన వారికి, తమ ఇండ్లను సర్వస్వాన్ని కోల్పోయిన వారికి, యుద్ధ ఋణాల క్రింద నలిగిపోయిన వారికి అనగా ఇంగ్లండు, బెల్జియం, ఫ్రాన్స్ దేశాలు మొదలైనవి జర్మనీ కారణంగా కోల్పోయిన వారికి కూడా న్యాయం జరగాలని చెప్పినారు. కాని యుద్ధ ఫలితంగా ఎవరో ఒకరు బాధ అనుభవించాలి అయితే అది జర్మనీ యే కావలెనని, జర్మనీ చేత బాధలు అనుభవించబడినవారి మూల్యం కాదని అన్నారు. కనుక మిత్రరాజ్యాలవారు చెప్పింది న్యాయమైన శాంతియే

నని, రెండు యుద్ధాలను (ప్రథమ ప్రపంచ) అంగీకరింప
బడిన జర్మనీ దురాక్రమణగానే శాంతి సంధి (వర్సెయిల్స్)
పరిగణించారని అన్నారు. అల్సాస్-లోరైన్
(అల్సాస్) ఫ్రాన్స్ కు తిరిగి ఇవ్వడం, పోలెండ్ రాజ్యాన్ని
తిరిగి ఏర్పాటు చేయడం, నష్టపరిహారాలు
మొదలైన అంశాలు అన్నీ (2) (ప్రతీకారంగా)
తను మనస్సుగానే పరిగణించబడ్డాయని
పేర్కొన్నారు. భూభాగాల పునర్వ్యవస్థీకరణ
(Territorial reorganisation) ద్వారా జర్మనీ
జర్మనీకి వ్యతిరేకంగా జరిగిన మార్పు అన్యాయమని
అంగీకరిస్తూ, మిత్రరాజ్యాలు ఇది జర్మనీకి
అన్యాయం చేయాలనే ఉద్దేశంతో చేసినది కాదని
అన్నారు. అయితే జర్మన్ ప్రజలలో అధికభాగం
పోలాండ్ నగరంలో అది యుద్ధం ద్వారా కలుపుకుంటూ
పోయిన దానికి, తప్పని సరి (3) పర్యవసానమేనని
నని అన్నారు. సార (4) ప్రాంతము లో, ఉత్తర
ఫ్రాన్స్ లోని గనులను నాశనం చేసినందుకు,
జర్మనీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని
మిత్రరాజ్యాలు వాదించాయి. జర్మనీ లోని (5)
సరిహద్దుల సమస్య లేదు పొందుపరుస్తూ
మిత్రరాజ్యాలు రెండు అంశాలు ప్రాతిపదిక
గా అవి పునర్వ్యవస్థీకరణ చేయబడినవని పేర్కొన్నాయి.
ఒకటి పోలెండ్ రాజ్యాన్ని తిరిగి ఏర్పాటు చేయడం,

విభజించటం

రెండు, పోలిష్ ప్రజలుండే భూభాగాలు పోలెండ్ లో కలపటం. అందువల్ల ఈ భూభాగాలు జర్మనీకి (25) ఉండాలని, బాల్టిక్ సముద్ర తీరంలో పోలిష్ కారిడార్ పోలెండ్ కు కలుపుతూ సముద్ర తీర మార్గం ప్రసాదించాలని. కాగా ఆ ప్రాంతాల్లో మొదటి నుంచి ఉంటున్న ప్రజలను బహిష్కరించటం వల్లనే, ఆ ప్రాంతాల్లో జర్మన్లు మెజారిటీగా అవటం జరిగిందని మిత్రరాజ్యాలు పేర్కొన్నాయి. సైలీషియా లోని భాగాలలో పోలిష్ ప్రజల మెజారిటీయే ఉందని అన్నారు.

తూర్పు ప్రష్యాను మిగిలిన జర్మనీ నుండి వేరు చేసిన విషయంపై, ఈ భాగం జర్మనీ నుండి కొన్ని వందల సంవత్సరాలుగా వేరుచేయబడి ఉందని, 1866 నుండి మాత్రమే అది జర్మనీ రాజకీయ సరిహద్దులలో చేర్చబడినదని మిత్రరాజ్యాలు పేర్కొన్నాయి. (6) మెమెల్, డాన్జింగ్ ల విషయంలో ~~మెమె~~ మెమెల్ లిథువేనియాకు, డాన్జింగ్ పోలాండ్ కు బయలు వెడలుటకు (సముద్రమార్గం) ఏకైక మార్గాలని మిత్రరాజ్యాలు వాదించాయి.

(7) వలస ప్రాంతాలలోని ప్రజలు జర్మనీ పాలన వల్ల పడుతున్న బాధలను దృష్టిలో ఉంచుకొని. అట్లే వలసలను ~~[illegible]~~ జర్మనీ మిలిటరీ స్థావరాలుగా చేసుకొని సామ్రాజ్యవాదాన్ని ఇంకా కొనసాగిస్తుందని భావనలలో వల్లను, ~~[illegible]~~ జర్మనీ వలసలను

అధిక్య ప్రాంతాలుగా పరిగణించటం జరిగిందని
మిత్ర రాజ్యాలు పేర్కొన్నాయి. యుద్ధ నష్టపరిహారం
పై వివరణ ఇస్తూ, జర్మనీ చెల్లించ వలసిందే
ఉందని, మిత్ర రాజ్యాల ప్రజలు పెను భారీ నష్టాన్ని
జర్మనీ కారణంగా అనుభవించవలసి వచ్చిందని
మిత్ర రాజ్యాలు పేర్కొన్నాయి. నానాజాతి సమితిలో
జర్మనీకి సభ్యత్వం కల్పించని విషయంపై,
ప్రపంచంలోని రాజ్యాలు, తమపై విధించిన
మోసిన రాజ్యాలలో, అంతర్జాతీయంగా తలెత్తిన
సమాన స్థాయిలో తగ్గిన స్థానానికి గుర్తించటం
సాధ్యం కాదని పేర్కొన్నాయి. నిరాయుధీకరణ
విషయంపై వివరణ ఇస్తూ, విల్సన్ 14 సూత్రాలలో
ప్రకారం అన్ని దేశాలు తమ ఆయుధ సామాగ్రి
తగ్గించుకోవాల్సిందేనని. అయితే ఇది
సహజంగానే యుద్ధానికి బాధ్యత అయిన జర్మనీలో
ప్రారంభించవలసి ఉంటుందని మిత్ర రాజ్యాలు
అన్నాయి. అంతేకాక జర్మనీ నిరాయుధీకరణ
తర్వాత అన్ని దేశాలు సాధారణ నిరాయుధీకరణను
అమలు పరచాలని పేర్కొన్నాయి. నష్టపరిహారం
చెల్లింపుపై వివరణ ఇస్తూ, గతంలో జర్మనీ
చేసిన దాడులు, భంగం కలిగించిన నష్టాలకు
విలువైన నష్టపరిహారం చెల్లించవలసి వచ్చిందని
మిత్ర రాజ్యాలు పేర్కొన్నాయి.

~~మొత్తం మీద~~ మిత్రరాజ్యాల సమాధానం

రాజీలేని ధోరణి సాగినట్లు అనిపించినా, నిజానికి ~~అవి చాలా~~ ~~[illegible]~~ జర్మనీకి అవి చాలా రాయితీలను కల్పించాయని చెప్పక తప్పదు. ముఖ్యంగా ~~[illegible]~~ జర్మనీ యొక్క సరిహద్దుల పరంగా, అందునా సైలీషియా ఎగువ ప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణ జరపటం వంటివాటిని పేర్కొనవచ్చు.

మిత్రరాజ్యాలు జర్మనీ ప్రతినిధులకు ఇచ్చిన సమాధానాన్ని, యుద్ధ సమయంలో జర్మనీ బలవంతంగా రుమేనియాపై రుద్దిన బుకారెస్టు సంధి, రష్యాపై రుద్దిన బ్రెస్ట్-లిటోవ్స్క్ సంధులను (ఈ సంధులలో బలవంతపు శాంతి మాత్రమే ఉంది), వర్సైల్ సంధి షరతులను రూపొందించబడినప్పటి పరిస్థితులను, యుద్ధ విజేతలు పరాజితులమీద రుద్దే ఒప్పందాలు కాని నిర్బంధాలకు లోబడి ఉండే ఆచారాన్ని దృష్టిలో ఉంచుకొని చూసినప్పుడు, సాధారణంగా వాటి నుంచి ఆశించిన దానికంటే ఎక్కువ ఔదార్యంగానే మిత్రరాజ్యాలు ప్రవర్తించాయని చెప్పవచ్చు.

— o —

Q: వర్సెయిల్స్ సంధి ఫలితాలు: 1) వర్సెయిల్స్ సంధి వల్ల జర్మనీ 1/7 వంతు భూభాగాన్ని, 1/10 వంతు జనాభాను (దాదాపు 70,00,000 మందిని) కోల్పోయింది.

2) యూరప్ ప్రాంతంలో ఉన్న భూభాగాలకు విస్తీర్ణత తగ్గిపోయింది.

3) అల్సాస్-లొరైన్ ప్రాంతంలో ఉన్న విలువైన ఖనిజ గనులను కోల్పోయింది.

4) తనకున్న బొగ్గు నిల్వలలో 1/4 వంతును కోల్పోయింది

5) దాదాపు 15% ధాన్యపు, చెరకు గానుల పంటలు పండే భూభాగాన్ని నష్టపోయింది

6. తన వలసలను కోల్పోవటంలో ఉష్ణమండల ప్రాంత ఉత్పత్తులు లభించే అవకాశం కోల్పోయింది అంతేకాక తన పారిశ్రామిక ఉత్పత్తులకు మార్కెట్లను కూడా కోల్పోవలసి వచ్చింది.

7. చైనాలో ప్రపంచ శక్తులలో ఒకటిగా జర్మనీ ప్రస్తుతం అనుభవిస్తున్న మైనింగ్ హక్కులు, రైల్వేలపై హక్కులు, వర్తక రాయితీలు, నౌకా స్థావరాలపై గల హక్కులను కూడా కోల్పోయింది

8. వర్తక నౌకా సామర్థ్యంలో చాలా భాగం కూడా పోగొట్టుకుంది.

9. యుద్ధ నష్టపరిహారం క్రింద మోయలేని భారం పడింది (£ 6600 మిలియన్లు). 1929 నాటికి ఇది £ 2000 మిలియన్లకు తగ్గించబడినప్పటికీ అప్పటికే జరగవలసిన నష్టం (రాజకీయంగా,

అధికంగా ఉద్రిక్తతలు ఏర్పడటం) జరగవచ్చింది.

10. జర్మనీ సైనికబలం ఒక లక్షకు పరిమితం చేయబడింది.

11. నౌకాబలంలో (బ్రిటన్ తరువాత స్థానాన్ని ఆక్రమించిన జర్మనీ, నావికా నౌకాబలం లేకుండా పోయిందని చెప్పవచ్చు)

12. మిత్రసేనలు జర్మన్ భూభాగాన్ని రైన్ నది పశ్చిమ ప్రాంతంలో 15 సంవత్సరాలపాటు ఆక్రమించి ఉంటాయి. ఈ సైన్యానికి అయ్యే ఖర్చు జర్మనీ భరించాలి.

ఈ సంధిని (వర్సైల్స్) కొందరు కార్తేజీనియన్ సంధి (carthaginian peace) గా వర్ణించారు. కానీ అలా అనటం సరికాదు. ఎందువల్లనంటే కార్తేజ్ (carthage) పూర్తిగా ధ్వంసం కాబడింది. అయితే జర్మనీ పరువు పోయినప్పటికీ, వర్తమానంలోను శక్తివంతమైన రాజ్యంగానే కొనసాగుతూనే ఉంది. గతంలో జర్మనీ అక్రమంగా తన రాజ్యంలో కలుపుకున్న ప్రాంతాలు పోగా జర్మనేతర జాతీయులు అధికంగా గల ప్రాంతాలు మాత్రమే జర్మనీ కోల్పోయిన ప్రాంతాలలో ఎక్కువగా ఉన్నాయి. 20వ శతాబ్దపు ముఖ్యమైన ఫలితమునందలి లీగ్ వర్సైల్స్ సంధిలో ఒక భాగం వుడ్రోవిల్సన్ ననుసరించి నానాజాతి సమితి ఏర్పడటం. అయితే ఈ సమితిలో జర్మనీకి సభ్యత్వం ఇవ్వబడలేదు. అట్లే అంతర్జాతీయ న్యాయ స్థానం కూడా ఏర్పడింది.

---

a: వర్సైల్స్ సంధి ప్రాముఖ్యతను తెల్పండి.

b: చూడు: 1) ఆధునిక ఐరోపా చరిత్ర విక్రమ్ సీరీస్ p- 383.
2) ఆధునిక ఐరోపా చరిత్ర క్లాసికల్ సీరీస్ p. 192

20.12.03

ముఖ్య book p - 298.

Q: The Treaty of Versailles held the Germs of another war.

జ: వర్సాయ్ సంధి వివరములను జాగ్రత్తగా పరిశీలించినట్లు, ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా సంధిని రూపొందించటంలో రాజనీతిజ్ఞులు విఫలమయ్యారని స్పష్టమౌతుంది. జర్మనీపై విధించిన షరతులు ఆ తరంలో వెల్లువెత్తిన ఆవేశంగా ఉండి, తీవ్రతలో చాలా దారుణంగా ఉన్నాయి. ఈ సంధి ఫలితంగా జర్మనీ 7వ వంతు భూభాగాన్ని, 10వ వంతు జనాభాను, దాదాపు 70% ఖనిజ సంపదకు నెలవైన అల్సాస్-లారైన్, "సార్" ప్రాంతం, 3వ [illegible] కోల్పోయింది. దాదాపు 70% ఖనిజ సంపదను కోల్పోయింది. దాదాపు 15% ధాన్యము, [illegible] పంటలు పండే ప్రాంతం కోల్పోయింది. దాని నడుమ నుంచి "పోలిష్ నడవ" (polish corridor) ఏర్పడింది. దాని వల్ల తూర్పు ప్రాంతం [illegible]. మోయలేని యుద్ధ నష్టపరిహార భారంతో దాని ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. వీటన్నిటికి తోడు "యుద్ధ నేరస్తురాలని" ముద్ర దానిని మరింతగా వేధించింది. సైన్యం ఒక లక్షకే పరిమితం చేయబడింది. (ఇటువంటి [illegible] రెండో స్థానంలో ఉన్న దాని నౌకాబలం, దాదాపు నిర్మూలింపబడింది. రైన్లాండ్ నిరాయుధీకరణ చేయబడి [illegible] నిలబెట్టి - యుంది, అవమాన భారంతో కుంగిపోయింది.

అదృష్ట వశాత్తు పశ్చిమ జర్మనీ వలసలని [10] పశ్చిమ
రాష్ట్రాలకు తెలిపిన పరిపాలన అందించే
ప్రారంభం చేయబడినాయి. కాని మిత్ర రాజ్యాలు
ఉన్న వలసలలో విదేశీ రాజ్యాలు అటువంటి
బాధ్యతను విస్మరించాయి * అంతేకాక భూభాగాల
పునర్వ్యవస్థలు జరుగుట స్థానం - నిర్ణయాధికారం మొదలైన
అనుమానంగా చేయబడినది. కాని ఆస్ట్రియా, జర్మనీలను
విషయంలో ఈ సూత్రము విస్మరించ
బడినది. అప్పటికే జర్మనుల జనాభా కలిగిన
ఆస్ట్రియా జర్మనీలో విలీనమునకు సుముఖత
చూపగా, నానా జాతి సమితి అనుమతి లేకుండా
"ఆస్ట్రియా జర్మనీలో విలీనము" కారాదని నిర్ణయించారు
సంధి షరతు విధించింది. ఈ ప్రామాణికం ఆధారంగా
పరిశీలిస్తే, ఈ రచన జర్మనీని శాశ్వతముగా
[12] అణచివేతకు గురి చేయడానికి ఉద్దేశించబడ్డ
దిగా కనబడుతుంది. ఈ సంధి షరతులు అసమానతలు
కూడి కఠినముగా ఉండుటయే గాక, విజేత రాజ్యాలకు
గల స్వార్థాలను, నిబద్ధత లేని తీరుతెన్నులను
చూపినవి. అట్టి జర్మనీ మోసగింపబడిన భావం
భావించేందుకు అవకాశం కల్పించినవి.
అంతేకాక జర్మనీ విజేత రాష్ట్రాలకు అధిక పరిమాణ
ప్రత్యేక హక్కులు కల్పించవలసి రాగా, జర్మనీకి
మాత్రం అటువంటి ప్రత్యేక హక్కులు లేకుండా
పోయాయి.

జర్మనీ లోన ఆయుధ పోటీని తగ్గించాలని
నిరాయుధీకరణ చేపట్టిన తర్వాత విల్సన్ 14
సూత్రాల ననుసరించి మిగిలిన అన్ని దేశాలు
కు సాధారణ నిరాయుధీకరణ చేపడతాయని
భావించినట్లు పేర్కొంది. కాని మిత్రరాజ్యాలు
ఈ నిరాయుధీకరణ విషయంలో ఏ విధమైన చర్యలు
చేపట్టని కారణంగా జర్మనీ మిత్రరాజ్యాలపై
నమ్మకము పోయినదని ఫిర్యాదు చేయుటకు
అవకాశమేర్పడినది.

short Q. imp.

"ఈ వర్సెయిల్స్ సంధిలోని సైనిక పరమైన
లోపాల కంటే, ఆర్థిక ప్రాదేశిక పరమైన లోపాలు
కొట్టొచ్చినట్లు కనపడతాయి." నిరాయుధీకరణ
విషయంలో జర్మనీ వంటి గొప్ప రాజ్యాలు
పరిమితి లేనంత కాలం పాటు ఆయుధాల గురించి
ఉన్నప్పుడే పోటీ ఉండదని భావించటం పొరపాటు.
చిన్న దేశమైన బెల్జియం సైనిక సంఖ్యలను,
ఆయుధ పోటీ వంటివాని జర్మనీ కంటే పైచేయి
కలిగియుండేట్లు చేయడం మూర్ఖత్వమే. పోలిష్
నడవ ఏర్పాటుచేసి జర్మనీని రెండు భాగాలుగా
విడగొట్టటం, వాణిజ్యపరంగా బాగా అభివృద్ధిచెందిన
సైలేషియాలో పెద్ద భాగాన్ని పోలెండ్ కు
ధారాదత్తం చేయడం జర్మనీ అభిమానంపై
పెద్ద దెబ్బ తీసినట్లుయుంది. ఈ సంధి అధికరణలలో

అప్పటివరకు ట్రైపర్టైట్ ఒప్పంద కాలంలో జయించబడి జర్మనీలో కలిసి పోయిన ప్రాంతాలను కూడా బలవంతంగా జర్మనీ కోల్పోవలసి వచ్చింది. ఈ విధంగా చేసిన సంధి జర్మనీ దేశాలను మరియొక యుద్ధము నకు ప్రేరేపించినదని చెప్పవచ్చు. చివరిగా, జర్మనీపై అపరిమితమైన యుద్ధ నష్టపరిహారం విధింపబడగా, ఇంకొకవైపు దాని సహజ వనరులు బొగ్గు క్షేత్రంగా బాగా తగ్గింపబడి పోయినవి. జర్మనీ ప్రగతి రథానికి, ఇది పెద్ద అవరోధముగా నిలిచి, నష్టపరిహారం (సంవత్సర వారీ వాయిదాలు) చెల్లించుటకు, జర్మనీ విలవిలలాడినది. చాలా ఆహారం పెట్టకుండా మాడ్చి, అది బంగారు గుడ్లు పెట్టవలెనని ఆశించుటయే కదా!

వర్సైల్స్ సంధి అత్యంత వివాదాస్పదమైన ఒప్పందములలో ఒకటిగా నిలిచిపోయినది. ఈ ఒప్పందం జర్మనీ పట్ల చాలా కఠినతరమైనదిగా ఉండుట, జర్మనులు దీనిని ప్రతీకారంగా తీవ్రంగా వ్యతిరేకిస్తారని, వెంటనే గాని, కొంత కాలం తర్వాత గాని మరియొక యుద్ధం అనివార్యమని మిత్ర రాజ్యాల లోనే ఆ విమర్శల వర్షం కురిసింది. ఈ విధంగా వర్సైల్స్ సంధి ద్వారా

[illegible] ⊛

[illegible] సంధులను,

[illegible]

[illegible]

Q: "But the moral defects of the treaty of Versailles are no more glaring than the practical" 200 words

A: పై సమాధానము [illegible] వ్రాయవలెను.

Q: "One can not starve a goose and expect it to lay golden eggs" Explain the case of Germany in view of the treaty of Versailles.

A: పై [illegible] సమాధానము వ్రాయవలెను.

Q: "You can not expect milk and meat at a time from a cow" Loyd George views in the peace conference. How far this is applicable to Germany?

A: పై [illegible] వ్రాయవలె.

Q: ఆస్ట్రియా, హంగేరి, బల్గేరియా, టర్కీలతో జరిగిన సంధులను గూర్చి వ్రాయుము.

A: చూడు ఆధునిక యూరప్ చరిత్ర [illegible] p-384.

⊛ [illegible]

వర్సైల్ సంధి - విమర్శ or శాంతి సంధుల (1919-20) విమర్శ.

వర్సైలు సంధి షరతులను మిత్రరాజ్యాలవారు తమ ఇష్టాను సారంగా రూపొందించి పరాజిత రాజ్యాలను (జర్మనీని) అనేక విధాలుగా దెబ్బతీశారు. అందువల్ల ఈ సంధి అనేక విమర్శలకు గురి అయినది.

ఆజ్ఞాపించబడిన శాంతి (dictated peace): జర్మనీలు ఈ సంధిని "కార్తగియాన శాంతి" అని, ఆజ్ఞాపించబడిన శాంతి అని, అవమానము, అక్రమము, స్వార్థ పూరితమైనదని, అసహ్యతరముగా ఉందని విమర్శించారు. వారిని తీవ్రమైన దోపిడికి గురి చేసిందని వాపోయారు.

ఈ సంధిని ఆజ్ఞాపించబడిన శాంతి అనుట సమంజసము. ఎందువల్లనంటే జర్మనీని శాంతి చర్చలలో పాల్గొననివ్వలేదు. యుద్ధానంతరము, నష్టపరిహారాలను సమర్పించబడి, మిత్రరాజ్యాలు జర్మనీపై మళ్లీ దాడిచేయవచ్చునే భయం తగ్గింది, ఐతే రాయితీలను మిత్రరాజ్యాలు రాబట్టాయి. ముసాయిదా సంధిని జర్మన్ ప్రతినిధులను పరిశీలించమని సూచనలను మాత్రమే ఇవ్వవలసిందని జర్మనీ కోరారు. సంధి షరతులు చాల కఠినంగాను, విల్సన్ 14 సూత్రాల భావానికి భిన్నంగాను ఉన్నాయని జర్మన ప్రభుత్వ ప్రతినిధులు తీవ్ర అభ్యంతరం తెలియజేశారు. జర్మనీల అభ్యంతరాలను తోసిపుచ్చి, జూన్ 23 (1919) లోపల ముసాయిదాకు తన సమ్మతి తెలియజేయాలని, లేని పక్షంలో యుద్ధం ప్రారంభిస్తామని విజేతలు ప్రకటించారు.

గత్యంతరం లేని పరిస్థితులలో జర్మనీ ఈ సంధిపై సంతకం చేసింది. ఇ. హెచ్. కార్ (E.H. Carr) మహాశయుడన్నట్లు ఆయుధాల [illegible] చేసే ప్రతి సంధి ఏదో ఒక విధంగా ఆజ్ఞాపించబడిన సంధియే, అయితే ఇటీవలి కాలంలో ఏ సంధిలో లేనంతటి తీవ్రస్థాయిలో వర్సైల్స్ సంధిలో "ఆజ్ఞాపించబడు" అనేది ఉంది.

2. [illegible] వర్సైల్స్ సంధి "విజేతలకే యుద్ధంలో గెలుపొందిన ధనం (spoils) చెందాలి" అన్న సూత్రము ననుసరించి రూపొందించబడింది. లాయిడ్ జార్జ్ ప్రతిపాదించిన ఖాకీ ఎన్నికలు (Khaki election) "కైజర్ ను ఉరితీస్తాం. జర్మనీ చేత నష్టపరిహారం కట్టిస్తాం" అన్న నినాదంతో గెలిచాడు. పారిస్ లో శాంతి నెలకొనాలంటే జర్మనీ పట్ల కొంత ఉదారభావం చూపటం అవసరం అన్న [illegible] మిత్రరాజ్యాలకు కొరవడింది. ఆయుధ బలంతో యుద్ధరంగంలో ఓడిన కైజర్ జర్మనీ నుండి పారిన వెంటనే రిపబ్లిక్ ప్రభుత్వం ఏర్పాటుచేయబడినది. కొత్తగా ఏర్పడిన రిపబ్లిక్ ప్రభుత్వాన్ని మిత్రరాజ్యాలు కొంత ఉదారభావంతో చూచి వుండవలసింది. ఈ విషయంలో మిత్రరాజ్యాల వైఫల్యం వల్ల, జర్మనీలో రిపబ్లిక్ ప్రభుత్వం మొదటి నుంచే బలహీన పడింది. వర్సైల్ సంధి షరతులు కఠినం, మిత్రరాజ్యాల [illegible] [illegible]

ఫ్రాన్స్ వైఖరి వల్ల విధించిన ప్రాయశ్చిత్తం ~~[illegible]~~ దుర్భరమైనది కానసాగె అవకాశాలను తెచ్చిపెట్టినవి. ప్రధానంగా 1933లో హిట్లర్ అధికారానికి రావడం. ఈ విధంగా మిత్రరాజ్యాల శాంతి ఒప్పందాల ద్వారా (1919-20) రెండవ ప్రపంచ యుద్ధానికి బాటు వేసినారు. వర్సైల్ సంధి షరతులను జర్మనీలు ముక్తకంఠంతో ఆక్షేపించి ఆగ్రహావేశాలు వ్యక్తపరచారు. మౌనం తోని. అవమాన భారంతో కృంగిపోయారు. 1870-71లో బిస్మార్క్, ఫ్రాన్స్ పట్ల చూపిన వైఖరి, 1914లో యుద్ధానికి దారితీస్తే, వర్సైల్ సంధి ద్వారా జర్మనీ పట్ల వర్సైల్ సంధి వైఖరి 1939లో రెండవ ప్రపంచ యుద్ధానికి కారణమైంది.

3. ~~[illegible]~~ వర్సైల్ సంధి శాంతి ప్రజల రాజనీతిజ్ఞుల శాంతి కాని, ప్రజల శాంతి కాదు. జాన్ స్మట్స్ (John Smuts) మహాశయుని మాటల్లో "నూతన జీవన విధానము, గొప్ప మానవతా భావ ఆదర్శాల విజయము (దీనికోసమైతే ప్రజలు తమ రక్తాన్ని చిందించారో).... సంధిలో చోటు చేసుకొనలేదు. ...... "ప్రజల యొక్క నిజమైన శాంతి రావాలి రాజనీతిజ్ఞుల శాంతిని మార్పు చేయాలి".

4. వర్సైల్ సంధి కేవలం వివేకము మీద కాక లోలోపల ఆవేశకావేశాల పై ఆధారపడి రూపొందించబడినది. అది ప్రతీకారమైన ద్వేషము, ప్రతివిరోధము, ఆగ్రహాలను తృప్తి పరచింది కాని, సమస్యలను సాధించిన తీర్పునకు వివేకమునకు, న్యాయమునకు లొంగి నిల్వలేదు.

లార్డ్ బ్రైస్ (Lord Bryce) మహాశయుడు సరిగా చెప్పినట్లు "శాంతి సంతృప్తి నుంచి వస్తుంది. శాంతి సంధుల ఫలితంగా రాష్ట్రాలు అసంతృప్తి కి గురి చేయబడితే మనం వాటిని చాలా గట్టిగా కట్టి ఉంచినా, యుద్ధాలను తయారు చేస్తున్నట్టే"

[illegible] ఉడ్రో విల్సన్ ప్రకటించిన 14 సూత్రాలలో ప్రధానమైనది పరాజిత రాష్ట్రాల యందు ఉదార వైఖరి అవలంబించాలి. ఈ సూత్రాన్ని వర్సైల్స్ సంధి పాటించలేదు. జర్మనీపై మిత్రరాజ్యాలు కఠినాతికఠినమైన షరతులను విధించాయి.

6. వర్సైల్స్ సంధి ఉండకూడని చోట కఠినంగా (wrong ways) ఉండి, ఉండకూడని మార్గాలలో సరళంగా ఉంది. (lenient in wrong ways). యుద్ధము నకు బాధ్యత తనదేనని జర్మనీని అంగీకరింపజేసి, యుద్ధ కారణము దానికి ఆపాదించారు. వాస్తవ దృక్పథము ను వెల్లడి చేయలేదు. (6600 మిలియన్లు) నష్టపరిహారం చాలా అధికంగా జర్మనీ కి మించి మోపటం వల్ల అది సాంవత్సరిక వాయిదాలు చెల్లించలేక విఫలమైంది. సార్ ప్రాంతం ను 15 సం॥ పాటు నానాజాతి సమితి ఆధ్వర్యంలో ఉంచి 1935లో జర్మనీకి ఇవ్వాలనుకు సమర్థనీయం కాదు. రైన్‌లాండ్‌ను మిత్రరాజ్యాల సేనలు ఆక్రమించి జర్మనీని అవమానం చేయడం అనవసరమైనదిగానే అనిపించింది. ఎందువల్లనంటే జర్మనీ మీ ఇటువంటి

బలం ప్రయోజనం నెరవేర్చే కావలసిన కాలపరిమితి వరకు మిత్రరాజ్యాల సేనలు రైన్‌లాండ్‌లో వుండి, తర్వాత వెళ్లిపోవాలి. వర్సైల్స్ సంధిలోని నిరాయుధీకరణ, రవాణా, ఆర్థికాంశాల అధికరణం స్వేచ్ఛా వ్యాపార ధోరణిలో శిక్షించుటంచి, జర్మనీ లేని సార్వభౌమత్వాన్ని వదులుకొన్నట్లయితే, మిత్రరాజ్యాలను దానికోసం అన్వయించ వచ్చేట్లయుండి. వర్సైల్స్ సంధి ఏ ఆదర్శాల మీదనైతే ప్రాతిపదికగా తీసుకొంటూ వాటిని జర్మనీ పైన బలవంతంగా రుద్ది, మిత్రరాజ్యాలు ఉపేక్షించినవి. మిత్రరాజ్యాలు కూడా ఆ ఆదర్శాలను అనుసరించి స్వేచ్ఛా వ్యాపార ధోరణి అవలంబించినట్లయితే న్యాయమైన సంధి అయి ఉండేది. స్వేచ్ఛా వ్యాపార ధోరణి శిక్షించడంతో బలహీనపు సంధి అయినది.

8. సంధి ఒప్పందాలు ఐరోపాను ముక్కలుగా చేసినవి. (Europe was balkanized). అంతకు పూర్వం 19 దేశాలుండగా యుద్ధం 1919 తర్వాత వాటి సంఖ్య 26 కు పెరిగింది. వీటిలో ఏర్పడిన దేశాలు ఎంతో చిన్నవంటివి ఆర్థికపరంగా వాటంతట అవి మనుగడ సాగించటం కష్టమైపోయినది. కాగా ఆర్థికాంశాలు యుద్ధం ముందుకంటే యుద్ధం తర్వాత చాల ప్రాముఖ్యత వహించినవి. అవి విశాలమైన దేశం సుంకాలు విధించటంతో ఆరోగ్యకరమైన వాటికి దేని సరిహద్దు, యూరోప్‌లో ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి సరకుల తరలింపు దాని పై తీవ్రమైన ప్రభావాన్ని చూపింది. ఏర్పడిన చిన్న

ఈ చిన్న రాజ్యాలకు ఆర్థిక వనరులు, సంపాదనా ప్రయోజనాలు లేక ఐరోపాలోని ప్రజా రాజ్యాలు కూలిపోయి అనేక రాజ్యాలలో నియంతృత్వాలు ఏర్పడినవి.

9. మిత్ర రాజ్యాల స్వార్థం: మిత్ర రాజ్యాలు సంధి షరతులను రూపొందించటంలో తమ స్వార్థాన్ని మాత్రమే చూచుకున్నారు గాని, జర్మనీ తమకంటే ఎక్కువ నష్టపడినదని పట్టించుకోలేదు.

21-12-03

10. జాతీయత. స్వయం. నిర్ణయాధికార విధానాలు పూర్తిగా పాటించకపోవడం: ఈ శాంతి ఒప్పందాల ద్వారా ఐరోపాలో భూ భాగాల పునరేర్పాటు (reorganisation of territories) జాతీయత. స్వయం. నిర్ణయాధికారం అను సూత్రాల ప్రాతిపదికగా జరిగింది. అయితే ఈ సూత్రాలు ఏకరీతిగా అమలు పరచబడలేదు. జర్మనీ భవిష్యత్తులో తిరిగి ప్రబలమైన శక్తిగా అవతరించకుండా నిలువరించాలనే ఉద్దేశానికి, ఈ ~~సూత్ర~~ జాతీయత, స్వయం నిర్ణయాధికారం సూత్రాలకు పాటించలేదు. చెకోస్లోవేకియాలో 3 లక్షల మంది జర్మనులు, ఆస్ట్రియాలోను ఇతర జాతులు చేర్చబడ్డారు. ఆస్ట్రియా జర్మనీలో విలీనమవటానికి ఇష్టపడినా, విలీనమవకుండా నిరోధించబడింది. ఇది స్వయం. నిర్ణయాధికార సూత్రానికి వ్యతిరేకమే కదా! పోలాండ్ జనాభాలో 3వ వంతు జాతుల పరంగా వేరే రాజ్యాలకు చెందిన వారైనప్పటికీ పోలాండ్ లోనే ఉంచబడ్డారు. దీనికి కారణము జర్మనీకి వ్యతిరేకంగా పోలాండ్ ను బలమైన శక్తిగా

ప్రతిఘటన చేయటం, ఆస్ట్రియా పోలాండ్ పరిస్థితిని కలిగించటం, సముద్రమునకు బయటపడేటు మార్గం ఉండేట్లు చేయటం ముఖ్యమైనవి.

కేవలం జర్మనీకి కాక దాని మిత్ర దేశాలకు కూడా గెలువంటి పద్ధతే అనుసరించబడింది. ఆస్ట్రియా-హంగరీ అతి చిన్న దేశంగా మార్చబడింది. దాని సామ్రాజ్యాలు, రాజ్యాలు, భూభాగాలు అదృశ్యమైపోయాయి. హంగేరీలు స్వతంత్ర్యాన్ని ప్రకటించుకున్నారు. చెక్‌లు, స్లావ్‌లు విడిపోయారు, చెకోస్లోవేకియా దేశం ఏర్పడింది. సెర్బ్‌లు తమ వారిని ఆకర్షించుకొని, ఆస్ట్రియా హంగరీ మొత్తం చెల్లించగా యుగోస్లేవియా అనే పేరుతో పెద్ద రాజ్యంగా అవతరించారు. ఒకప్పుడు పెద్ద సామ్రాజ్యంగా ఉండి, మధ్యయుగ కాలంలో పాపా రాజకీయాలలో ప్రముఖ స్థానం వహించిన ఆస్ట్రియా-హంగరీ ఇప్పుడు 60 లక్షల జనాభాతో చిన్న రిపబ్లిక్‌గా కుదించబడింది. హంగరీ తన మాగ్యార్‌లు కాని జనాభాను కోల్పోవలసి వచ్చింది. స్లోవేకియా చెక్‌లకు ఇవ్వబడింది. ట్రాన్సిల్వేనియాను రుమేనియా హస్తగతం చేసుకొంది. క్రొయేషియాను సెర్బియా కలుపుకొన్నది. ఆరు లక్షల మంది మాగ్యార్‌లు, ఉద్యోగం దానికి చెందిన 45 లక్షల మంది ఇతర ప్రజలు పరాయి పాలన క్రింద చేర్చబడ్డారు. మాగ్యార్‌లకిది చాల అవమానకరంగా పరిణమించింది.

ఆర్మీనియా[3] క్రైస్తవుల పట్ల మతపరమైన

వైషమ్యం తీవ్రంగా ప్రదర్శించబడింది. ఈ క్రైస్తవులు

టర్కీ పాలనలో అమానుష హత్యలకు గురికాబడి

ఎన్నో బాధలననుభవించారు. యుద్ధ సమయంలో

బ్రిటన్ టర్కీ పాలననుండి ఈ క్రైస్తవులను

విముక్తి కల్పిస్తామని ప్రకటించింది. కానీ తుదకు

లాసన్నె సంధి (Treaty of Lausanne)లో

ఈ వాగ్దానము గాలికి వదిలివేయబడి, ఈ ఆర్మీనియన్స్

టర్కీ పాలన క్రిందే ఉంచబడ్డారు. తరువాయి కాలంలో

వారు పెద్ద బాధలననుభవించారు.

అట్లే భౌగోళికంగా కీలక ప్రాంతమైన దక్షిణ

టిరోల్ (South[4] Tyrol) ని యుద్ధ కోరిక మేరకు, ఇటలీకి

కలపడం జరిగింది. ఇది స్వేచ్ఛా నిర్ణయాధికార సూత్రానికి

వ్యతిరేకము. అలాగే, జర్మనీలోని భూభాగాన్ని విభజిస్తూ

పోలిష్ నడవ (polish[5] corridor) ఏర్పాటుచేయడం

జరిగింది.

ఈ విధంగా యూరప్‌కు వెలుపల అధిక్య

ప్రాంతాల విభజనలు స్వేచ్ఛా నిర్ణయాధికార సూత్రానికి

విరుద్ధమే.

11. మైనారిటీల సమస్య: స్వేచ్ఛా నిర్ణయాధికార సూత్రము

ప్రకారం పద్ధతిలో, సాకల్యంగా అమలు చేయబడలేదు.

ఈ శాంతి సంధుల అనంతరం కూడ మిగిలిన కొందరు

పోలాండులోనూ వారి జాతీయేతర రాజ్యాల క్రిందే

మనవలసి వచ్చింది. ఆస్ట్రియా-హంగరీ నుండి కొత్తగా

ఏర్పడిన చిన్న రాజ్యాలు ఆ సామ్రాజ్యానికి చిన్న నకలుగా

ఉన్నాయి. అక్కడ ~~జర్మనీలను~~ బాహిష్కరణలో స్లావ్‌లతో పాటు చెప్పుకోదగ్గ సంఖ్యలో జర్మనీలు. ~~ఆ~~ ఈ దేశాలలో జర్మనీయులంతా ~~~~ క్రింద స్లావ్‌లను ఉండవలసివచ్చింది. వివిధ జాతులు వేర్వేరుగా ఒకరిలో ఒకరు కలిసిపోయి జీవిస్తూవుండడం తో, ఆయా జాతులను విభజిస్తే ఖచ్చితమైన సరిహద్దు రేఖ గీయటం ఆచరణాత్మకంగా సాధ్యం కాలేదు. సంప్రదింపులన్నీ ఎంతో భారీ మార్పులను లోనుచేసినా, యూరప్ లోపల. ఆగ్నేయ యూరప్ రాజ్యాలలో జాతీయమైనారిటీలు కొనసాగవలసి వచ్చింది- వీరు జనాభాలో 1/4 వంతు ఉన్నారు. ఇట్లు ఒక జాతీయతకు చెందిన (ప్రత్యేకమైన సంస్కృతి, భాష వారసత్వ సాంప్రదాయం కలిగివుండి) ప్రజలు మరొక ఇతర జాతీయతా రాజ్యం క్రింద ~~~~ ఉండవలసి రావటం వల్ల వారి ప్రయోజనాలు కాపాడవలసిరావటంలో పాటు ఇతర సమస్యలు తలెత్తాయి.

12. ప్రపంచ శాంతి రాజనీతికి విఘాతం:

వర్సైల్స్ సంధి పెక్కు వివాదాలలోను, రాజీలలోను కొట్టుమిట్టాడుతుంది. యుద్ధం అంతమవ్వడానికి ముందే 14 సూత్రాలు ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ఉడ్రో విల్సన్ భావవాది. ఆయన దృష్టంతా న్యాయం మీద, ప్రజాస్వామ్య సూత్రాల మీద, జాతుల స్వయం నిర్ణయాధికారం మీద, నానాజాతి సమితి

సంబంధిత విషయాల ఒడంబడికల మీద కేంద్రీకరించి ఉన్నది. ఫ్రాన్సు ప్రధాని క్లెమెన్స్యూ యథార్థవాది. ఉద్వేగంతో కూడిన జాతీయ భావంతో అతడు జర్మనీ పట్ల తీవ్ర వ్యతిరేక భావం వ్యక్తం చేశాడు. జర్మన్ శక్తిని అణచివేస్తేనే తప్ప ఫ్రాన్సుకు భవిష్యత్తు లేదని అతని ప్రగాఢ విశ్వాసం. పారిస్ సమావేశంలో ప్రతి కీలక విషయంపైనా చర్చ జరిగినప్పుడు భావవాది విల్సన్ పైన యథార్థవాది మొండి పోట్లాటలో గెలిచిన క్లెమెన్స్యూ విజయం సాధించాడు. వారిద్దరి మధ్య, మధ్యవర్తిత్వం నెరపి బ్రిటిష్ ప్రధాని లాయిడ్ జార్జ్ తన దేశ ప్రయోజనాలను కాపాడుకున్నాడు. అందువల్ల పాత ప్రపంచ ప్రాబల్యపూరిత రాజనీతికే (power politics) పారిస్ సమావేశంలో విజయం చేకూరింది. ప్రజాస్వామిక ప్రపంచాన్ని సృష్టిద్దామని, 1914-18 సంఘటనల తరువాత ప్రపంచానికి అమృతాన్ని వడ్డిద్దామనుకున్న విల్సన్ కు యుద్ధానంతర యూరోప్ లో నిరాశ, పరాభవం ఎదురైంది. దానికి కారణం కేవలం క్లెమెన్స్యూ, లాయిడ్ జార్జిల యుక్తి మాత్రమే కాదు. యూరోపియన్ రాజకీయాలు, పరిస్థితులను గురించి విల్సన్ కు మంచి అవగాహన లేదు. ఆచరణాత్మక ప్రతిపాదనలతో విల్సన్ పారిస్ సమావేశానికి రాలేదు.

~~చివరకు కలిసి పని~~ వియన్నా కాంగ్రెస్ పద్ధతులను
పారిస్ శాంతి సమావేశం నడిచింది. ఈ రెండు
సమావేశాల్లో ప్రతినిధులు తీసుకున్న నిర్ణయాలు
విజేతలకు ప్రయోజనాలు చేకూర్చేవిగాను,
ఓడిపోయిన వారికి నష్టాలు నేర్పేవిగాను ఉన్నాయి.
చివరకు కలిసి పరిణామాలు భాగంగా తాను
ప్రతిపాదించిన 14 సూత్రాల్లో, 14వ సూత్రము
సెలవు (నానా జాతి సమితి ఏర్పాటు చేయాలి)
తప్ప మిగిలిన 13 సూత్రాలను చాలావరకు విల్సన్
వదులుకున్నాడు. ~~ఈ కారణం చేత కొందరు~~
విల్సన్ 14 సూత్రాలను, 14 ఆశాభంగాలని
వర్ణించారు.

13. వర్సైల్స్ సంధిని రూపొందించటమును రూపొందించినది
పార్లమెంటేరియన్లు కాని దౌత్యవేత్తలు కాదు.
సంధి నిండా పూర్తిగా వివరణాత్మకమైన
అధికరణాలు ఉన్నాయి. ఇవి బహిరంగంగా చర్చలకు,
ప్రతిపాదనలకు లోనవ్వనివి. వర్సైల్స్ సంధిని
న్యాయబద్ధీకరణ చేయటంలో గల బలహీనతే
1939 లో రెండవ ప్రపంచ యుద్ధానికి
దారితీసినదని కొందరి పండితుల అభిప్రాయము.

14. విజేత రాజ్యాలు ప్రపంచ శక్తిగా ఎదిగే పోరాటానికి వర్సైల్స్ సంధి
ఒక నాయకన వేదిక కూడా నాంది పలికింది. 1919 వరకు
అంతర్జాతీయ చట్టము ప్రాథమిక సూత్రాలను,

ప్రజల ఆస్తులను మధ్య భేదమును స్పష్టపరచింది. ప్రైవేటు ఆస్తులు స్వాధీనము చేసుకొనబడేవికావు. కాని వర్సైల్ సంధి ప్రకారము, జర్మనీ దేశము దాని అధీనములో కాని, లేదా దాని కూటమికి చెందిన (మిత్ర రాజ్యాల) అధీనంలో ఉన్న ప్రాంతాలలో గల శత్రు దేశానికి చెందిన ప్రజల ఆస్తులు ఏ రూపంలో ఉన్నప్పటికీ సరే స్వాధీనపరచుకొనవచ్చు. ఈ విధంగా స్వాధీనము చేసుకొన్న ఆస్తులకు బదులుగా, ఓడిపోయిన దేశాలు తన సొంత ప్రజలకు నష్టపరిహారం చెల్లించవలసి ఉంటుంది. భావికాలానికి ఇది ఒక దృష్టాంతము (ఉదాహరణగా) నిలిచినది.

15. పద్నాలుగు ఆశాభంగాలు: ఈ సంధికి నైతికబలం లేదని విల్సన్ 14 సూత్రాలు 14 ఆశాభంగాలేనని, పలువురు పలురకాలుగా విమర్శించారు. జనరల్ స్మట్స్ (General Smuts) "నేను ఈ సంధిపై సంతకం చేసింది అది సంతృప్తికరంగా ఉన్నప్పటికీ కాదు, కాని యుద్ధము ముగియుటకు అది తప్పనిసరి" అని నుడివినారు. వర్సైల్ సంధిపై సంతకం చేసిన మరునాడు కల్నల్ హౌస్ (Colonel House) తన డైరీలో "నేను వేరే విధంగా ఉండే శాంతికి ప్రాముఖ్యత ఇవ్వవలసింది" అని వ్రాసుకున్నాడు. శాంతి ఒప్పందమును కొందరు విమర్శకులు 'క్రూరమైన శాంతి' అని విమర్శించారు. ఎందువల్లనంటే

నెపోలియన్ I కాలం తర్వాత, యూరోపు రాజకీయ పటం (ఫ్రాన్సు యొక్క) (ఫ్రాన్సు ఇష్టానుసారంగా గీయబడటం) కలిగి ఉండడం ఇష్టమే గనుక. క్లెమెన్స్, లాయిడ్ జార్జ్, ఆర్లాండోల యందు ఉద్రేకపూర్ణ పద్ధతులు ఉపకరించేవి.

1919-20 శాంతి సంధులను సమర్థించేవారు, విమర్శించేవారూ ఉన్నారు. కాని ఆవేశకావేశాలు చాలా తీవ్ర స్థాయిలో ఉన్న, జర్మనీ పట్ల ద్వేషం, ప్రతీకార, కక్ష భావాలు చాలా హెచ్చు స్థాయిలో ఉ (మిత్రదేశాల ప్రజలు, నాయకులలో) ఉన్న పరిస్థితులలో ఈ శాంతి సంధులు రూపుదిద్దుకున్నాయనే వాస్తవం విస్మరించరానిది. యుద్ధానికి జర్మనీదే బాధ్యత అని మిత్రరాజ్యాలు తీర్పుచెప్పాయి. అటువంటి యుద్ధము వలన భయంకర దృశ్యాలు, భారీ వినాశనము మిత్రరాజ్యాల కళ్ళయెదుట కదలాడుతున్నాయి. అందువల్ల వారు తలవనుగనుగ, కక్ష సాధింపు ధోరణిలోను ఉండడం సహజము. శాంతిని రూపొందించిన వారి విధానాల్లో తీర్పులలో దొర్లిన తప్పులు, క్రమంగా తలెత్తిన సమస్యలను విస్మరింపరాదు. మొదటి ప్రపంచ యుద్ధం జరిగే సమయంలో రష్యాపై జర్మనీ విజయం సాధించినప్పుడు, రష్యాతో అది కుదుర్చుకున్న (బ్రెస్ట్-లిటోవ్‌స్క్ సంధిని, రష్యాపై జర్మనీ దుర్మార్గంగా బలవంతంగా రుద్దినది. ⊗ అటువంటి జర్మనీ పట్ల ఇతర దేశాలు (మిత్రరాజ్యాలు) దయ, కనికరం చూపించవలసిన

అవసరం లేదని, జర్మనీ అందుకు అర్హురాలు కాదు కాదని మిత్ర రాజ్యాలు భావించాయి. కాగా మిత్ర రాజ్యాలు వైరుధ్యమున్న పలు ప్రయోజనాల మధ్య సర్దుబాటు సాధించ వలసి వుంది. మధ్య యూరోపా శక్తుల [illegible] వ్యతిరేకముగా ఉద్యమాలు గల రాజ్యాల సంతృప్తి పెంచటానికి, కూటమిని బలోపేతం చేయటానికి వారి మిత్ర దేశాల మధ్య కుదుర్చుకున్న రహస్య సంధులు కూడ వారికి నిబంధనలు పరిమితం చేశాయి. ఇట్టి రహస్య సంధుల ద్వారా భూ భాగాలు ఇవ్వబడతాయని వాగ్దానములు చేసి చాలా రాజ్యాలను యుద్ధములో (జర్మనీ కూటమికి వ్యతిరేకముగా) పాల్గొనేటట్లు చేశారు. అందువల్ల ఇప్పుడా రహస్య సంధులను పూర్తిగా విస్మరించలేరు.

— o —

Gist

Intro → కఠినం అందుకే పలు విమర్శలు

1) కర్తవ్యమైన శాంతి E.H. కార్ "ఆజ్ఞాపించటం"
2) పగ సాధింపు ధోరణి : రిపబ్లిక్ పట్ల దయతో ఉండలేదు -- హిట్లర్ -- WW II
3) John Smuts రాజనీతిజ్ఞుల శాంతి కాదు సామాన్య ప్రజ శాంతి కావాలి.
4) Lord బ్రైస్ "శాంతి సంతృప్తి ద్వారా మాత్రమే వస్తుంది" (వివేకం మీద కాక ఆవేశం పై)
5) యూరోపా బాల్కనీకరణ --- ప్ర. స్వ. వైఫల్యం ... నియంతృత్వాలు
6) మిత్రరాజ్యాల స్వార్థం
7) జాతీయత, స్వయం నిర్ణయాధికార సూత్రం పూర్తిగా అమలు చేయలేదు.
8) ఉదార వైఖరి సూత్రం పూర్తిగా విస్మరించుట
9) ఉండకూడని చోట్ల కఠినంగా ఉండి ఉండరాని చోట్ల సరళంగా ఉంది.
10) ఇచ్చిపుచ్చుకునే ధోరణి లోపించుట (సంధి ఆదర్శాల్ని జర్మనీ కి మాత్రమే వర్తింపజేయటం)

11) ప్రాంతాల సమస్య
12) ప్రాబల్యాత్మక రాజకీయాలకే విజయం
13) పార్లమెంటేరియన్లు -- వివరణాత్మక అధికారాలు
14) 14 సూత్రాలు 14 ఆరంభంగాలు...

22.12.03

First and Second World Wars as Total Wars - societal implications.

[సమస్త యుద్ధము (total war) అనే పదము మొదట జర్మనీకి చెందిన జనరల్ "ఎరిక్ లుడెన్‌డార్ఫ్" (General Erich Ludendroff) 1918 లో ప్రయోగించినాడు. సమస్త యుద్ధము (total war) అనగా ఆధునిక కాలంలో యుద్ధం చేయు క్రమంలో అన్ని రకముల వస్తు సామాగ్రి మరియు నైతిక శక్తులను సమీకరించే ప్రక్రియ అని అర్థము చెప్పవచ్చు.]

(Total war means mobilization of all material as well as moral energies in the process of waging a modern war)

సాధారణంగా సమస్తము (total) అనగా సంపూర్ణమని అర్థము. అయితే దాని ఏ మేరకు లేదా ఎంత మేరకు సంపూర్ణము అనే అర్థము వచ్చునట్లు సమస్తము అనే పదము ప్రయోగించబడదు. అయితే ప్రపంచ యుద్ధముల సందర్భములో శబ్దంగా భాషా పరమైన అర్థం పరంగా కాక, [సంపూర్ణ ~~మైనది~~ స్థాయి అనే అర్థంలో కాక ఎంత మేరకు సంపూర్ణస్థాయిలో యుద్ధము జరిగినదనే అర్థంలో ప్రయోగించబడి ఉంది.]

[యుద్ధ చరిత్రలో మునుపెన్నడూ లేనంత
స్థాయిలో, మొదటి ప్రపంచ యుద్ధంలో సమాజాలు
భాగస్వామ్యం చేసుకున్నాయి/చేసుకోవలసి వచ్చింది. పౌర సమాజాలకు
దూరంగా ఉన్న ఒక ప్రాంతం వద్ద ప్రత్యర్థులైన సేనలు
యుద్ధమనగా తలపడటము పోయినది.] ఈ యుద్ధములో
పౌరులు యుద్ధం కోసం పని చేశారు, యుద్ధం కోసం
ఆకలిని భరించారు, యుద్ధము వల్ల తీవ్రమైన
భావోద్వేగ వత్తిడికి లోనయ్యారు. యుద్ధములో
పాల్గొంటున్న దేశంలో ప్రతి పౌరుడు ఒక దగ్గరి
బంధువునో, మిత్రుడినో కోల్పోయాడు. ప్రత్యక్షంగా
నష్టాన్ని చవిచూడటమే గాక, పనిచేయు పద్ధతులు,
ఆహారం, ఆరోగ్యం, వినోదం, వస్తువులు, ~~సేవలు~~ సేవలు
లభ్యమయ్యే తీరు - ఇవన్నీ ప్రాథమికమైన
మార్పులకు లోనయ్యాయి. ప్రభుత్వం చేపట్టిన
విస్తారమైన ప్రచారం మూలంగా, యుద్ధం కోసం పౌరులు పెను
త్యాగాలకైనా సంసిద్ధులయ్యారు. [అయినప్పటికీ చాలావరకు] మొత్తం జనాభాలో
పోరాడినవారు, నిజంగా యుద్ధంలో పాల్గొనని పౌరుల సంఖ్య
చెప్పుకోతగ్గ శాతంలో ఉండరు. నిజానికి అత్యధిక
పౌరులకు, యుద్ధం దూరంగానే జరిగినది. పెనుయాతనలు
సరిహద్దుల్లో కందకంలో ఉన్న వారి వరకే పరిమితమైంది.
(war front)
అందువల్ల యుద్ధభూమిలోని వారి అనుభవానికి,
జనవాస ప్రాంతం (home front) వారి అనుభవానికీ
అంతరం తప్పించింది. కందకములలోని జీవితమెంతో

యుద్ధరంగం, సామాన్య పౌరులు అర్థం చేసుకోని జీవితాన్ని తెలియజేసి, సైనికులు పౌరుల పట్ల తీవ్ర ద్వేషాన్ని పెంచుకున్నారు. మొదటి ప్రపంచ యుద్ధము నిజమైన చరిత్రాత్మక యుద్ధము కాక పోవడమే దీనికి కారణము. చాలా తక్కువ మంది తప్పించి, పౌరులపై దాడులు జరుగలేదు (మొదటి ప్రపంచ యుద్ధం లో).

ఆర్థర్ మార్విక్ (Arthur Marwick) మరియు చరిత్రకారులు 1960 దశకంలో యుద్ధమునకు, సామాజిక మార్పునకు గల దృగ్గోచరమైన సంబంధాన్ని గమనించారు. యుద్ధము ను అనుసరించే విచ్ఛిన్నతల వల్ల పెను మార్పులు కలుగుతాయని వీరు గమనించారు. వారు యుద్ధము స్త్రీలను విమోచన కొరకు ప్రోత్సహించినది, ప్రభుత్వాలను సామాజిక బాధ్యతల స్వీకరణలకు పురికొల్పబడినదని శ్రామికులు తమ పాత్ర ఏమిటో తెలుసుకొని, తమ హక్కుల కోసం కృషి చేసేలా ప్రోత్సహించినదని సూచించినారు. ఈ మార్పుల ఫలితంగా వర్గ, లింగ భేదములు కుప్పకూలినందుకు అవకాశమేర్పడినదని వ్యాఖ్యానించారు. ఈ సూచనలు వాస్తవ పరిస్థితులకు అనుగుణమైనవిగానే ఉన్నవి. యుద్ధము వల్ల గొప్ప మార్పులు వచ్చినా

ప్రగతి గమన మార్పులు సమాజంలో సంభవించినవని
అంగీకరింపబడినదే, ~~(సమా~~ సమాజంలో
సంభవించిన ప్రతి మార్పు యుద్ధంలో మొదలైనట్లు
~~సరిహద్దైన~~ సమంజసము కాదు. స్థిరమైన
సమాజం ఉన్న బ్రిటన్ లాంటి దేశాలలో, యుద్ధ
సమయంలో కూడా తక్కువగా మార్పులేవో, సాంప్రదాయక
శక్తులు నిలిచాయి. ~~అయితే~~ కానీ జర్మనీ, ఇటలీ, రష్యా
వంటి దేశాలలో యుద్ధం వల్ల సమాజంలో కలిగిన
మార్పులు చెప్పుకోదగ్గ స్థాయిలో ఉన్నాయి. అయితే
ఈ దేశాలలో ~~వచ్చిన~~ వచ్చిన ఈ మార్పులు, యుద్ధం
వల్ల జనించినవి కావు కాని దాని వల్ల ~~వేగవంతం~~
~~చెందినవి~~ ప్రేరేపించబడినవి. మొదటి ప్రపంచ యుద్ధ
సమయమునను, యుద్ధానంతర కాలాలలోను మార్పుకు
సంబంధించిన శక్తులు బాటు చేసుకున్నట్లే, వీటి
వ్యతిరేక శక్తులు కూడా ఆ మార్పులను అడ్డగించుటకు
తీవ్ర ప్రయత్నములను పని చేసినవి. ఈ కాలపరిమితి
~~అటువంటి ప్రగతి బాగా కలిగిన ఉన్నప్పటికీ ... అయితే~~
సంప్రదాయ, ఆధిపత్య, అణచివేత, యుద్ధం నుండి
తిరిగి మరల పాలించాలనే ధ్యాస మొదటైన శక్తులు కూడా
బలీయంగానే ప్రభావం చూపినవన్నది కాదనలేని
నిజం.

యుద్ధము ప్రారంభమైనప్పుడు, యుద్ధములో

పాల్గొను దేశాలు యుద్ధాలు స్వల్పకాలంలోనే అంతమవుతాయని ఆశించారు. తమ వద్ద ఆ సమయానికి ఉన్న ఆయుధ సామగ్రి, సరఫరాలు సరిపోతాయని, యుద్ధ ఆర్థిక విధానం (war economy) భారీ ఎత్తున చేపట్టవలసిన అవసరం ఉండదని భావించారు. అప్పటికి ఉన్న ఆయుధ పరిశ్రమలు ఉత్పత్తి స్థాయిలో పనిచేస్తే యుద్ధావసరాలను తీర్చగలవని భావించారు. స్వల్ప కాలిక యుద్ధం మూలంగా సంభవించే ఆర్థిక పరిణామాలు, వర్తకంలో క్షీణత వల్ల కలిగే నిరుద్యోగము, డిమాండ్‌లో తగ్గుదల, స్టాక్ మార్కెట్లలో అనిశ్చితస్థితి మొదలైన వాటి పట్ల యుద్ధంలో పాల్గొను దేశాలు దృష్టి సారించలేదు. బ్రిటిష్ ప్రభుత్వం బంగారం నిల్వలు తగ్గకుండా చూడటం, ఆహార సరఫరాలను, పంపిణీలను రక్షణ కల్పించటం వంటి చర్యలు తీసుకోవడం గమనించాము. ఇట్టి చర్యలు అనవసరము అని భావించలేదు. యుద్ధ ప్రారంభంలో నిరుద్యోగము పెరిగినది. జర్మనీలో నిరుద్యోగము యుద్ధ కాలం మొదటి మాసంలో 20% వరకు ఉంది. అయితే ఈ సమస్యలను ఎదుర్కొనడానికి ప్రభుత్వాలు ఏ ఇతర చర్యలు తీసుకొనే లోపుగానే యుద్ధం అంతం అయింది. యుద్ధం సుదీర్ఘ కాలం న కొనసాగుతున్న

జర్మనీ ష్లీఫెన ప్లాన్, ఫ్రెంచ్ ప్లాన XVII,
రష్యా మధ్య పెరిగిపోయి రష్యా దాడి మొదలైన
పరిణామాలు, యుద్ధం దీర్ఘకాలం కొనసాగనని
మాత్రమే కాక చాల ఖర్చు కానున్నదని, తెలి
చెప్పారు.

యుద్ధం చేస్తున్న దేశాలు యుద్ధావసరాలకు
(ఆయుధ సామగ్రి, తుపాకులు), ~~పరిశ్రమ~~ పారిశ్రామిక-
కోర్కెలు, సామాజిక అవసరాలకు మధ్య ఉన్నత
సాధించడానికి మార్గాలు అన్వేషించసాగాయి.
ఈ విధంగా దేశ ఆర్థిక నిర్వహణలో రాజ్యము పెద్దపాత్ర
పోషించవలసిన అవసరం ఏర్పడినది. [దేశాలు ఇట్టి
యుద్ధ ఆర్థిక నిర్వహణకై ప్రణాళిక రచన, సమన్వయం
పర్యవేక్షణ చేయడం తప్పనిసరి అయినది.
యుద్ధ సంక్షోభ సమయాలలో విజయం సాధించాలని రాజ్యము అధికార
(1) పరిధులు విస్తరించిన చర్యలు పూర్తిగా స్వాగతనీయ
అంగీకరించబడింది]

యుద్ధం చేస్తున్న దేశాలు యుద్ధ ఆర్థిక నిర్వహణను
మార్చటం అంత సులభంగా జరుగలేదు ఎందుకంటే
అవి, యుద్ధ సమస్యలను ~~పరిష్కారంగా~~ తాత్కాలికంగా అదనపు కొత్త
పరిష్కారం కోసం అన్వేషించాయి. ఫ్రాన్స ప్రారంభంలోనే
బాగా సమర్థవంతమైన, భారీ ఆయుధ కర్మాగారాలను
స్థాపించలేదు. దీనికి బదులుగా ఆ సమయానికి ఉన్న
ఫ్యాక్టరీలను ఇందుకు అనువుగా మార్చుకొని
ఉత్పత్తి చేసింది. తరువాత మెల్లగా అభివృద్ధిపరచు,

శ్రామిక విభజన గల భారీ పరిశ్రమలపై దృష్టి
కేంద్రీకరించింది. ఈ చర్యలు ఆశించిన ఫలితాలను
ఇవ్వకపోయేసరికి, ~~అయిష్టంగానే~~ ప్రభుత్వమే
నడుపుతున్న భారీ ఫ్యాక్టరీలు ప్రారంభించాలని
అయిష్టంగానే నిర్ణయించింది. [యుద్ధం పెరిగేకొద్దీ
ప్రభుత్వ ఖర్చులు, సమాయత్త పరచటం బాగా
పెరుగుతుంది.] పౌర సమాజాల నుండి ఆహార
వస్తువుని, ఆహార ఉపాధిని సంగ్రహించేందుకు
ప్రతిరోధం ప్రయత్నించింది.

[యుద్ధ అవసరాలకు తగిన వేగంలో
అప్పటివరకు ఉన్న (ఆయుధ) ఫ్యాక్టరీలు పోటీ పడలే
(2) కపోవడంతో, ప్రైవేటు పరిశ్రమీకరణం వైపు
దూరం దృష్టి సారించింది. దీని పర్యవసానంగా
పారిశ్రామికవేత్తలు భారీగా లాభాలు సంపాదించారు.
యుద్ధం అంటే త్యాగం అని భావించే శ్రామికవర్గాలకు
ఇది ఆగ్రహం కలిగించింది. ప్రభుత్వాని కందించిన
సహకారం వల్ల వర్తక, పారిశ్రామిక వేత్తలకు
లబ్ధి కలుగగా, శ్రామిక వర్గాలకు నిరాశ కలిగింది.]

[యుద్ధకాలంలో దేశరక్షణ అన్నింటికంటే
ముఖ్యం గనుక, సైనికుల (3) సంఖ్య పెంచటం ప్రధానంగా
భావించబడింది. అందుబాటులో ఉన్న ప్రతి వ్యక్తిని
బలవంతంగా సైన్యంలోకి తీసుకున్నారు.] ప్రజలు

(57)

కూడా సైన్యంలో చేరి దేశసేవ చేయాలని భారత

కలిగి ఉండటంతో యువకులు [illegible]

ఉంటుంది. తమ దేశం తరపున పోరాడటం ప్రతీ

(విధిగా)
తల్లిదండ్రులు తమ బాధ్యతగా భావించారు కానీ

వెయ్యిని వారికి ఆయుధాలు సమకూర్చటం ఒక

సమస్యగా పరిణమించినది. ఎందుకంటే యుద్ధం

చేస్తున్న దేశాలలోని యువకులు గుంపులుగా

భారీగా సైన్యంలో చేరితే ఆయుధ కర్మాగారాలకి

కావాల్సిన మానవ వనరుల కొరత ఏర్పడుతుందని తెలిసి [illegible]

విఫలమయ్యాయి. యుద్ధమునకు ముందు ప్రతి

రోజుకు 12000 గుళ్ళు ఉత్పత్తికి ప్రణాళికలు ఉండేవి.

వీరులు సైన్యంలో చేరి సైనిక శక్తి సంఖ్య పెరిగిన

తర్వాత రోజుకు 2 లక్షల గుళ్ళు (shells)

ఉత్పత్తి చేయవలసి వచ్చింది. యుద్ధం చేస్తున్న

ప్రతి దేశంలోను సరఫరాల సమస్య, man

power (మానవ శక్తి కొరత) కొరతగానే ఏర్పడింది. ఉదాహరణకు

మగవారి కార్మికులు సైన్యంలో చేరటం వల్ల

మగ్గ ఉత్పత్తి తగ్గి మగ్గాల కొరత ఏర్పడింది.

అలాగే రైతులు, సైనికులుగా మారటం వల్ల ఆహారోత్పత్తి

తగ్గిపోయినది.

యుద్ధము తీవ్రమైన మానవశక్తి కొరతను

సృష్టించినది. [illegible] సైన్యం కొరకు, వలంటీర్లను

విస్తృతమైన పొలాలను ~~తరలించడం~~ సమకూర్చడం ద్వారా, ~~వల్ల~~, పారిశ్రామిక ~~ఉద్యోగ~~ ఉత్పత్తి వ్యవస్థలనుంచి వారిని తరలించడమే. మానవ వనరుల మీద ఇటువంటి తరలింపును అధికారంగా చేపట్టలేకపోయినది. యుద్ధావసరాలకోసం పని చేస్తున్న పరిశ్రమలలో సహా అన్ని పారిశ్రామిక రంగాల్లోను శ్రామికుల కొరత ఎదురైంది. ఫ్రాన్స్‌లో ఈ కొరత ఎంత తీవ్రస్థాయికి చేరిందంటే, సైన్యం ~~నుంచి~~ కంటే, చేతంటే, ఆయుధ కర్మాగారాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడింది. కాని అప్పటికే ఆలస్యమైనది. ఎందుకంటే నిపుణులైన శ్రామికులు ముందుగానే సైన్యంలో చేరిపోవటం వలన. 1915 చివరినాటికే, 50,000 మంది నిపుణులైన పనివారలను సైన్యం నుంచి తిరిగి ~~వెనక్కు~~ పరిశ్రమలకు పిలిపించారు. యుద్ధరంగంలో భారీ సంఖ్యలో జననష్టం కలగటంతో మానవ వనరుల కొరతకు దారితీసింది.

[ఈ మానవ శక్తి కొరతను ఎదుర్కోవటానికి యుద్ధం చేస్తున్న దేశాలు రకరకాల ప్రయత్నాలు చేశాయి. మొదటిది ఉద్యోగ ~~[illegible]~~ నిర్వహణ. ఏ ~~ఉద్యోగాలు~~ సంస్థలు ఉద్యోగాలు చేయవచ్చో నిర్ధారించి, వాటి ఉద్యోగాన్ని సక్రమంగా నిర్వహించటం,] రెండు యుద్ధ అవసరాలకోసం అధికారంగా.

(5)

సామర్థ్యానికి తగినట్లు ఉపయోగాలు, విలువలు నిర్వహణ చెప్పబడింది. ప్రభుత్వ క్షేత్రంగా అత్యవసరం కాని పరిశ్రమలో నియంత్రణలోకి తీసుకుంటుంది. వాటిని మూసివేయటమో కాని వాటికి ముడి సరుకుల సరఫరా నిలిపివేసి, శ్రామికులను కూడా తీసివేస్తుంది. కార్మికుల జీతాలు ఉద్యోగ పెరిగేట్లు (6) యాంత్రీకరణాల ప్రభుత్వం ఆసరా చేసుకొని పారిశ్రామిక సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రయత్నాలు జరిగాయి. సోవియట్ అంతటా పరిశ్రమలు ఆధునీకరణ జరిగేందుకు ఉద్యమం సాగించబడింది. రవాణా (ప్రైవేట్ వర్గ) రంగం ప్రభుత్వం చే నడుపబడి, సరఫరాలు ఆలస్యం అవటంవల్ల లోపాలేర్పడిన సమస్యలను తొలగించే ప్రయత్నం చేయబడింది. శ్రామికశక్తి నిర్వహణలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చు, మానవ శక్తిని ఆదా చేయటం జరిగింది. ప్రభుత్వం శ్రామికుల నిర్వహణ మాత్రమే కాక వారి నియంత్రణ (7) కూడా చర్యలు తీసుకుంది. కార్మికులు ఒక ఉద్యోగము నుండి ఇంకో ఉద్యోగమునకు మారే పనిని నియంత్రించే చట్టాలు చేయబడ్డాయి. జర్మనీలో 18 - 60 సం॥ మధ్య ఉన్న స్త్రీలు (పురుషులు) అత్యవసర యుద్ధ ఉద్యోగాలు అంగీకరించ వలసిందే (లేదా ఇంటి వద్ద మిలటరీ సర్వీసులో చేరవలసిందే)

విశ్వ విద్యాలయాలు మూసి వేయబడినవి. ఆదివారము సెలవు దినములు రద్దు చేయబడినవి. సమస్యలు సృష్టించే కార్మికులున్న చోట నిర్బంధ సైనిక శిక్షణ ప్రవేశపెట్టబడింది. యుద్ధకాలమున ప్రభుత్వము కార్మికులు సమ్మె చేయటం తగదని నిషేధించినది. యువజనులు [illegible] అవకాశం లేక పోవటంతో శ్రామిక వర్గాలలో స్పృహ పెరిగి, యజమాని - శ్రామికుల వర్గాల మధ్య విరోధ భావము పెరిగినది. [illegible] గల కార్మికులను నియంత్రణలో చట్టాలు సమ్మె చేయటం నుంచి నిరోధించలేక పోయినవి. ఈ విధంగా ఉన్న సహకార ధోరణి, కార్మికులలో తగ్గిపోవటంతో, యుద్ధం జరుగుతున్న కాలంలో, యుద్ధకాలంలో శ్రామికుల ప్రత్యక్ష చర్యలలో పాల్గొనటం ఎక్కువైనది.

ఇదే సమయంలో, శ్రామికులు యుద్ధ ప్రయత్నంగా చెప్పుకోదగ్గ లాభాలు పొందారు. ట్రేడ్ యూనియన్లు గుర్తించబడ్డాయి. అసోసియేషన్ ఏర్పాటుకు హక్కు ఇవ్వబడింది. బయటనున్న శ్రామికులకు యజమానులతో జరిపే ప్రక్రియలో భాగం కల్పించబడింది. శ్రామికులపై ప్రభుత్వం నియంత్రణ పెంచాలని చూసే కొద్దీ, కార్మికుల సంఘటితం అవటం పెరిగింది. వృత్తికలాపాలు

వారికి, నిపుణులైన పనివారు, నైపుణ్యం తక్కువగా ఉన్నా పని వారల వార్కి విభజన తగ్గిపోయింది. యుద్ధం (కారణం) వల్ల గ్రామీణులు బలహీన పడినారని భావించినప్పటికి, యుద్ధం పూర్తయ్యే నాటికి వారు బాగా సంఘటితం అయ్యారు.

(శ్రామికులకు నిరంతరంగా చెల్లింపులు రావడంవల్ల (9) ప్రత్యేకంగా పనివారలు నిలదొక్కుకోవటం మొదలయింది.) వీరిలో అత్యధికులు నైపుణ్యంలేని మగ పనివారే. వీరికి ఒక్కసారిగా భద్రత కలిగిన. అవకాశాల జీతాలు లభించే ఉద్యోగాలు వారికి వచ్చినవి. అత్యవసరం కాని పరిశ్రమలలోని శ్రామికులు, ప్రభుత్వం చేత యుద్ధ పనులలో ప్రవేశపెట్టబడటం గాని, లేదా అధిక వేతనం ఆశతో వారే యుద్ధ పనులకు మరలటం గాని జరిగింది. యుద్ధం చేస్తున్న దేశాలు, యువతను, అంగవైకల్యం గల వారిని, రిటైరైన వారిని, యుద్ధం నుంచి తిరిగి వచ్చిన వారిని అదనపు మానవ శక్తిగా ఉపయోగించుకున్నాయి.

(10) (స్త్రీలు శ్రమశక్తికి అతిముఖ్యమైన source (వనరు) గా మారడం యుద్ధకాలంలో సంభవించిన ఒక పెద్ద సామాజిక మార్పు.) వీరు

ఆయుధాల తయారీలో నైపుణ్యం ప్రదర్శించారు. ఫ్యాక్టరీలలో చేరిన స్త్రీలు చాలామంది పనిచేసే తరగతుల నుంచి వచ్చినవారే. వారిలో ఎక్కువ మంది ఏదో పని చేస్తున్నవారే లేదా ఏదో పనిలో అనుభవం గడించినవారే. మహిళ పని, వారికి క్రొత్త కాదు. కాగా స్త్రీ శ్రామిక శక్తిలో వృద్ధి పెద్దగా లేదు. కొత్తదనం ఏమిటంటే వారు నిర్వహించే ఉద్యోగంలో మార్పు రావడమే. సంప్రదాయంగా స్త్రీల సేవలు, ఫుడ్-ప్రాసెసింగ్ పరిశ్రమలు మొదలైన వాటిలో ఎంతోమంది మహిళలు పనిచేసేవారు. యుద్ధం వల్ల వచ్చిన వత్తిడుల మూలంగా, వారు యుద్ధ పరిశ్రమలలోకి మారారు. దీని వల్ల వారి ఉద్యోగానికి భద్రత పెరగడమే కాక, హెచ్చు వేతనాలు కూడ లభ్యమైనాయి. జర్మనీలో యుద్ధకాలంలో మగవారి వేతనాలు 112% పెరిగితే, స్త్రీల వేతనాలు 158% పెరిగినాయి. అయితే స్వభావరీత్యా దానికి పని లాభదాయకమైనది. కాని కఠిన పరిస్థితులలో పనిచేయటం, కొన్నిసార్లు ప్రమాద భరితం కావడం గమనించవలసిన విషయం. ఈ స్త్రీలు యుద్ధ పనులలో పాల్గొనటం వల్ల వారి సామాజిక స్థాయి పెరగటం, ఆత్మస్థైర్యం పెరగటం వంటి పరిణామాలు అయినా

నిజమైన ప్రగతి మార్గం చాలా పరిమితమైనదని చెప్పాలి. ఎందువల్లనంటే యుద్ధం తర్వాత వారు లేదా ఉద్యోగాలు, యుద్ధ భూమి నుంచి తిరిగి వచ్చే సైనికులకు ఇచ్చివేయాలి; యుద్ధానికి పూర్వం, వారు ~~చేసే~~ ~~ఉద్యోగ~~ ఏయే వంటి పనులు చేసేవారో అటువంటి పనులకు తిరిగి వెళ్ళిపోవాలి గనుక.

యుద్ధ పనులలో చాలా పాలుపంచుకుంటున్న స్త్రీల గనుక వారిలో స్ఫూర్తి రగిలించి, వారి శక్తిని సత్రమార్గంలో వినియోగించవలసిన అవసరం కలిగింది. యుద్ధం చేస్తున్న దేశాలు యుద్ధం అంతటా విస్తృతంగా ప్రోత్సహించేందుకు (11) భారీ ప్రచారాన్ని నిర్వహించాయి. మహిళలకు వారికి యుద్ధం పట్ల గల సంబంధాన్ని తరచూ గుర్తుకు తెచ్చేవారు. ఈ విధంగా ఇంధనం తక్కువగా వాడటం, ఆహారం వృధా చేయకుండా వుండటం, సమ్మె చేయటాన్ని నిరాకరించటం, ఆనవాయితీ పద్ధతిలో ఉండటం, యుద్ధంలో పాల్గొనటాన్ని స్వచ్ఛందంగా బాధ్యత చూపటం మొదలైనవి దేశభక్తికి చిహ్నాలుగా భావించబడేవి. వారు ఎక్కువ సత్ప్రవర్తన కలిగి ఉండాలని పోస్టర్ల ద్వారా తెలియజేసేవారు. యుద్ధం చేయటంలో లేదా దేశానికి న్యాయమైన కారణముందని, ~~లేదా~~ లేదా దేశం యుద్ధం బాగా చేస్తున్నదని, యుద్ధంలో వారు చేసే త్యాగాలకు పరమార్థం ఉందని ప్రకటనలు ఇప్పించేవారు

పెత్తర్ చర్యలు తీసుకొన బడేవి. ~~ఇక్కడ~~ యుద్ధంలో
యొక్క ఉద్దేశాలు ప్రజలకు అర్థం చేయటంకోసం (mystic
images) ఆధ్యాత్మిక వ్యక్తుల ప్రచారాన్ని ఉపయోగింపబడేవి.
అట్టి ప్రభుత్వాలు శత్రుదేశం యొక్క చెడు నడవడికలు
ప్రజలకు పదేపదే గుర్తు చేసేందుకు ప్రయత్నించేవి
ఈ ప్రచారంలో ఉన్న రెండు ముఖ్యోద్దేశాలు ఒక్కసారి
పరస్పర వైరుధ్యంగా అనిపించేవి. [యుద్ధం
త్వరగా జరుగును ఉంటదనే ప్రచారం, యుద్ధానికి
రెండింతల ప్రయత్నం జరగాలి అనే ~~ప్రచారం~~ పరస్పరాలు
వ్యతిరేకంగా అనిపించేవి. యుద్ధాల పట్ల
పౌరులకు గల బాధ్యతల పై అవగాహన కల్పించేందుకు
విస్తృత ప్రచారం నిర్వహింపబడేది.] యుద్ధం
పౌరులను లోబరచడం గురించి గొప్ప నమ్మకం
కలిగించేందుకు ప్రయత్నం తప్పించింది.
శత్రుదేశం నుంచి లభించు పొంచి ఉన్న
ముప్పు పెరిగే కొద్దీ ప్రజలలో దేశభక్తి భావం
పెరిగింది. ప్రభుత్వ ప్రకటనలో తేలిందనే!
జర్మనీ, ఫ్రాన్స్ మొదలైన దేశాలలో ~~ప్రచారం~~
యుద్ధం ప్రారంభమైన తరువాత, శాంతికి
~~పా~~ పాలకులు కంటా సమస్యలు చేయాలని
~~సంధి~~ సంధి ఒప్పందం ప్రకటించారు.
తమనన ప్రజలను నమ్మించు కష్టమని భావించి,
అన్ని ప్రభుత్వాలు, పత్రికలపై ఆధారపడి

అమల్లో ఉంచారు. చలన చిత్రాలు, వార్తా చిత్రాలు మొదలైన వాటిని కూడా యుద్ధము కోసం జరిగే ప్రయత్నాన్ని ప్రోత్సాహపరచడం కోసం వినియోగించారు.

పూర్తి స్థాయి యుద్ధం అనాగరికమైన తరహా పేర్కొనబడింది. సైనికులు విరామం లేకుండా ఆకలికి అలవాటు పడ్డారు. సమాజంలో పేద, మధ్య వృద్ధులు, పిల్లలు మొదలైన వర్గాలవారు సాధారణంగా బలి అయ్యారు. మొదటి ప్రపంచ యుద్ధంలో కేవలం deprivation (లేమి) సార్వజనీనంగా లేదు. కాన్పుల్లో యుద్ధకాలంలో జీవన ప్రమాణాలు మెరుగుపడిన సందర్భాలు కూడా ఉన్నాయి. కొంతమంది ప్రజలు యుద్ధం అంతమయ్యేనాటికి, యుద్ధం మొందునాటి కంటే మంచి ఆరోగ్యంతో ఉన్నారు.

నివాసాల విధ్వంసానికి వస్తే, సైనిక పోరాటం జరిగిన ప్రాంతాల్లో పట్టణాలు పూర్తిగా ధ్వంసం చేయబడినవి. ఈ కారణంగా శరణార్థులు వెల్లువెత్తారు. ఫ్రాన్సులో 2,90,000 ఇళ్లు యుద్ధ ప్రాంతంలో నాశనం కాగా, 9,00,000 శరణార్థులను ఆదుకోవలసి వచ్చింది. యుద్ధం జరగని ప్రాంతాల్లో కూడా పరిస్థితి తీవ్రంగా ఉంది. భవన నిర్మాణ పరిశ్రమ దాదాపు పూర్తిగా నిలిచిపోయినది. కార్మికులు ఆయుధాలులో లేక. తాయికవర ఆవాసాలు ఉపేక్షింపబడ్డాయి. యుద్ధకాలంలో పారిశ్రామికీకరణ బాగా జరిగిన చోట్ల ఇళ్ల సమస్య ఎదురైంది. ఎందువల్లనంటే ప్రజలు, పల్లెలనుంచి యుద్ధకాలంలో పరిశ్రమల వృద్ధి

చెందిన ప్రాంతాల కార్మికులు వచ్చి కేంద్రీకృత మవటం. వల్ల విపరీతమైన జనసాంద్రత వల్ల జనం విపరీతంగా క్రిక్కిరిసి జీవించడంవల్ల క్షయ వంటి అంటువ్యాధులు ప్రబలాయి. ఈ యుద్ధంలో గెలిచే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వాలు, అధ్వాన్న పరిస్థితులను మెరుగుపరచడానికి ఏమీ చేయలేక పోయాయి. యుద్ధంలో విజయం సిద్ధిస్తే పరిస్థితులని చక్కబరుస్తామని హామీలు ఇవ్వటం వరకే ప్రభుత్వాలు పరిమితమయ్యాయి.

యుద్ధం వల్ల ఆహార పదార్థాల సరఫరాకు అంతరాయం కలిగింది. మొదటి ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న దేశాలు యుద్ధానికి ముందు ఆహారోత్పత్తులలో దాదాపు స్వయం సమృద్ధి సాధించాయి. రవాణా సౌకర్యాలు లేని ఇతర దేశాలు ఎగుమతులు చేసేవి. యుద్ధం తర్వాత ఆ దేశాలు విపరీతమైన "ఆహార కొరతను" (14) ఎదుర్కొన్నాయి. దీన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వాలు ఎన్నో చర్యలు దీనికి కారణాలు చూసుకుందాం.

(1) వ్యవసాయ కూలీలు సైన్యంలో పనికి గాని, ఫ్యాక్టరీలలో చేరటం గాని జరగటం

(2) గుర్రాలు సైనిక దళాలచే తీసుకోబడినాయి

(3) పాడైపోయిన వ్యవసాయ యంత్రాలు

(4) వ్యవసాయానికి ఎరువుల తయారీలో వాడే రసాయనాలు పేలుడు పదార్థాల తయారీకి ఎక్కువగా అవసరమయ్యాయి

(5) బ్రిటన్ ముట్టడి వల్ల జర్మనీ వంటి దేశాలలో విపరీతమైన కొరత ఏర్పడింది. విపరీతమైన ఆహార సమస్య యుద్ధ సమయంలో ప్రభుత్వాలు దాన్ని అధిగమించేందుకు మార్గాలు అన్వేషించసాగాయి.

యుద్ధం చేస్తున్న దేశాల్లోని ప్రభుత్వాలు ఆహార
ధాన్యాల దిగుబడులను ఎక్కువ చేయటానికి కృషి చేశాయి.
పొలాల్లో పని చేయటానికి స్త్రీలను, పిల్లలను, వృద్ధులను,
జైలు శిక్ష అనుభవిస్తున్నవారిని కూడా వినియోగించారు.
ఒక్కొక్కసారి అవసరమైతే సైనికులను కూడా
పొలాల్లో పని చేయడానికి వెనక్కి పిలిపించారు.
రవాణాకు ఎరువుల సమస్య నత్రజనికి
నూతన వనరుగా (source) తలగాసం ద్వారా పరిశ్రమగా
అభివృద్ధి చేయబడింది. గడ్డి భూములు సాగుభూములుగా మార్చబడినవి.
ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగినది కాని మాంసపు
ఉత్పత్తిపై ప్రభావం చూపింది. కాఫీ, గుడ్లు, పాలు,
వెన్న మొదలైన వాటికి బదులుగా వేరే పదార్థములు తినబడి
-నవి. (యుద్ధం బ్రెడ్ ఆకలి పెంచే గుణమునుండి తొలగించబడి
బ్రెడ్ నాణ్యత తగ్గించబడింది.) రై (Rye), ఓట్స్, బార్లీ, కాయధాన్యాలు
పెద్ద పలుకులు, సన్నని ఇసుక బ్రెడ్ తయారీలో
కలిపారు. అంతే కాక జిడ్డు
కానందున ప్రత్యేకంగా కలిపేవారు. ఆహారం
అసమర్థంగా తగ్గించి వినియోగాలు
నియంత్రించారు. యుద్ధం చేపకు బదులు తినుబండలు
నిల్వచేసిన చేపను, తెల్ల బ్రెడ్ కు బదులు బ్రౌన్
రంగు బ్రెడ్ అమ్మకము తను లభించేట్లు చూశారు.
యుద్ధకాలంలో గల ప్రభుత్వాలు
ఆహార వినిమయాన్ని ధరలు నిర్ణయించడం ద్వారా, రేషనింగ్
ద్వారా తగ్గించారు. ధరల నిర్ణయం గ్రామీణ వర్గాలనుండి

వ్యతిరేకత, ఆందోళనలు తలెత్తకుండా ఉపయోగించుకుని
ఉద్దేశించబడింది. ఎందుకంటే ఆ ప్రాంతాల పెద్ద రైతులకు
ప్రయోజనం ఆర్థికంగా వారి వేతనాలు పెరగవేయటం కనుక.
కార్మికులలో ఉన్న అసంతృప్తి పై చాలా గట్టిగా కారణంగా
విస్తరించగా వ్యాపింపబడుతున్న ఆకలిబాధను తీర్చడానికి కూడా
(1) రేషనింగ్ ప్రవేశపెట్టారు.

[ప్రభుత్వ నియంత్రణాలు పౌష్టికాహార ఆహార ప్రమాణాలు పెరగటానికి దోహదం చేశాయి. ~~తక్కువ~~ రేషనింగ్ తక్కువగా చేయబడిన ఆహారం మంచి ఫలితాలను ఇచ్చింది. అది శ్రామికశక్తిని ఆదా చేసింది. ఉత్పత్తి ఖర్చు తగ్గించుకుని దోహదపడింది. ఆ ఆహారం పోషకవిలువ కూడా ఎక్కువే.] పూర్తి గోధుమ బ్రెడ్ (whole wheat bread) సన్నని ఇసుక, రాళ్ళు, చెత్త పలుకులు కలిపిన అయినా ~~పోషకవిలువలు ఎక్కువ కలిగి ఉంది~~ యుద్ధానికి ముందు వాడుకలో ఉండే తెల్లని బ్రెడ్ కంటే ఎక్కువ పోషక విలువలు కలిగి ఉంది. మాంసం కొరత ప్రజలను పోషక విలువలు ఎక్కువగా కలిగి ఉన్న చేప, జున్ను, పప్పు దినుసుల ~~పై~~ వినియోగానికి ~~వినియోగించుకుని~~ దోహదం చేసింది. పెన్సిలిన్, పంచదార వినియోగం తగ్గుదల వల్ల వినియోగదారుల ప్రసంతృప్తికి లోనైనా ఆరోగ్యం మెరుగైంది. పంచదార, ధాన్యాలు కొరత వల్ల, ఆహారాలు ~~మాంసం~~ లభ్యత తగ్గినది. దీని వల్ల ఊహించని లాభాలు జరిగాయి. రేషనింగ్ వల్ల నిరుపేదలకు కూడా నాణ్యమైన ఆహారం అందుబాటులో ఉండే అవకాశం ఏర్పడింది. ఇంతకు ముందు వారికి ఇట్టి అవకాశాలు లేవు. ఆహార ప్రమాణాలు ~~మొత్తంగా~~ ఏకరీతిగా

(homogeneous) ఉండేటట్లు చేయటం వల్ల
~~ధనవంతులు~~ ధనిక వర్గం బాధపడింది. ఎందుకంటే ధరలు
ఎక్కువైనా వారికి డబ్బు తమ ఇబ్బంది లేదు కనుక
కావలసిన ఆహారం కొనుక్కోగలిగేవారు. రేషనింగ్
వల్ల ఒకతరువాత అనారోగ్యకరమైన పరిస్థితి ఏర్పడుతుంది(?)
బ్లాక్ మార్కెటింగ్ (చీకటి బజారు) పెరిగిపోవడం

24.12.03

(ఆహార కొరత సంక్షోభ స్థాయికి చేరుకున్న
జర్మనీ లాంటి దేశాలలో పైన పేర్కొన్న చర్యలు
అనుకున్న ఫలితాలను ఇవ్వటంలో విఫలమైనాయి.
ఆ కాలంలో యుద్ధం చివరి రోజులలో ఆహారం
కోసం కొట్లాటలు అల్లర్లు (riots) జరిగాయి.)

యుద్ధం చేస్తున్న ప్రతి దేశంలో కూడా సాధారణంగా
చూచినట్లుగా ద్రవ్యోల్బణము నకు అనుగుణంగా
కార్మికుల వేతనములు పెరగలేదు. దీని పర్యవసానంగా
జీవన ప్రమాణాలు పెరగలేదు. కాని కార్మికులందరూ
~~సమాన~~ ఒకే విధంగా బాధపడలేదు. యుద్ధము వల్ల
ఏర్పడిన నిలకడలేని, అనిశ్చిత వేతనములు లభించిన
ఉద్యోగములలో ఉన్న చాలమంది లేదా కుటుంబాలు
లాభం పొందినా కొన్నిటికి ఇబ్బందులు పడినవారు,
కొంతమంది యుద్ధకాలంలో ఒకేసారిగా శ్రద్ధ లేకల, ~~ఉద్యో~~ ఎక్కువగా
చూడనటువంటి వేతనములు సంపాదించసాగారు.
తల్లిగాని, కుటుంబంలోని పెద్ద ~~[illegible]~~ పిల్ల/పిల్లవాడు
గాని యుద్ధ పరిశ్రమలలో ఉద్యోగంలో చేరడంతో
ఒకట్కి కుటుంబంలో ~~[illegible]~~ ఒకటి కంటే ఎక్కువ

జీతాలు సంపాదించే అవకాశం చాలా తగ్గుతుంటుంది
కలిగింది. ఈ కారణంగా వృద్ధ కాలంలో, కుటుంబంలో
ఒకరికొకరు సహాయానికి ఆహారం కోసం వెచ్చించే
రాకపోక పెరిగినది. అదేవిధంగా ఆరోగ్య
ప్రమాణాలు పెరిగాయి. ఈ విధంగా పరిస్థితులు
ఉన్నాగాని, ఆహారంలో మార్పులు పెరుగు
తుంటుండటం ఆరోగ్యరీత్యా చూసినప్పుడు మంచిదని
చెప్పవచ్చు. కాని ఇది అంగీకరించినా
ఆ ప్రతి ఒక్కరి ఆర్థిక కుటుంబ పరిస్థితులను
బట్టి ఆధారపడి వుంటుందని మరువరాదు.
ఒక కుటుంబంలో పనికి వెళ్ళగలిగే మనుష్య
పిల్లలు ఉన్నప్పుడు, వృద్ధులను సంబంధించిన
పని దొరికినప్పుడు, ఆ కుటుంబము అనారోగ్య
సమస్యలు పెరిగినప్పుడు, వృద్ధ కారణంగా
ఆ కుటుంబం ఎక్కువ వేతనము సంపాదించి
ఆరోగ్యపరంగా ఉన్నత ప్రమాణాలు కలిగివుండే
స్థాయికి చేరిందని చెప్పవచ్చు. [అట్లా కాక
కుటుంబాన్ని పోషించే యజమాని వృద్ధుల మీద భారంగా
ఉన్నప్పుడు, వారికి సరిగా ఉన్న ఇంటి చాకిరి చాలని
కొంపలో తల్లి పెట్టుకోవటం పని పిల్లలను
ఆలనా పాలన చూడవలసి వచ్చినప్పుడు.]
వృద్ధకాలం నాటి ఆరోగ్య స్థాయిలు లో ఆహారం

వలువ తగ్గిన కారణంగా తీవ్రమైన ఆహార సంబంధ
అనారోగ్యం (సరిగా పోషించబడకపోవడం వల్ల)
ఆ సమస్యలు తలెత్తాయి. ఒక్కొక్క సారి ఇది
మరణానికి కూడ దారితీసింది. దీనిని బట్టి
పరోపకారుల యుద్ధం వల్ల ~~సార్వజనీన పరంగా~~,
మార్పులు లభ్యం కావటం సార్వజనీనంగాను, ఏకరీతిగాను
లేదని చెప్పవచ్చు.

రెండవ ప్రపంచ యుద్ధం మొదటి
ప్రపంచ యుద్ధం కంటె విస్తృత స్థాయిలో జరిగినది. (16)
యుద్ధం (1) కందకాలకే పరిమితం కాక, లండన్,
బెర్లిన్, స్టాలిన్‌గ్రాడ్, రోమ్ వంటి నగర వీధులకు
సైతం కూడ వ్యాపించినది. యుద్ధము వల్ల మరణించిన
వారిలో సాధారణ పౌరులు కూడా ఉన్నారు.

రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో ప్రజలు
యుద్ధం కోసం చేసే త్యాగాలను లెక్కగా సహించారని
నిరూపితమైనది. సాధారణ పౌరులకు దూరంగా
ఎక్కడో సరిహద్దు ప్రాంతంలో మాత్రమే యుద్ధం
జరిగితుంటే, ఇటువంటి (2) నిజమైన సహకారం లేదా
అసాధ్యమని చెప్పవచ్చు.

ప్రారంభం నుంచి కూడ మొదటి
ప్రపంచ యుద్ధం ~~[illegible]~~ కేవలం పోరాటాల మాత్రమే
పరిమితమవ్వలేదు. ఇతర యుద్ధ రంగాలలో కి

ప్రవేశించాక మధ్య ప్రాచ్యం లో (Middle East) జరిగిన యుద్ధం ఒక ప్రదర్శన లాంటిది. తూర్పు ఆసియా లో, ~~చైనాలో~~ జపాన్, చైనాలో జర్మని ప్రాబల్య ప్రాంతాలను ఆక్రమించడం వరకే పరిమితమయింది. ఆఫ్రికా ఖండం లో ఈ యుద్ధం వలసల పునర్విభజనకు మాత్రమే దోహద పడింది. కాని రెండో ప్రపంచ యుద్ధం దీనికి భిన్నమైనది. (3) అది నిజంగా భౌగోళిక యుద్ధం (global war). ఇది ఐరోపాలో మాత్రమే గాక, పసిఫిక్ ప్రాంతం లోను, ఆఫ్రికా లోను జరిగింది. ఈ విధంగా చూస్తే, రెండో ప్రపంచ యుద్ధం మొదటిదాని కంటే మరింత (ఇంకా ఎక్కువ) పూర్తి స్థాయి లో జరిగినదని చెప్పవచ్చు.

(4) యుద్ధంలో పాల్గొనని వారి మీద మిలియన్ల సంఖ్యలో ఉద్దేశపూర్వకంగా బాంబు దాడులలో రెండో ప్రపంచ యుద్ధం కొత్త తరహా పూర్తిస్థాయి యుద్ధంగా రూపుదిద్దుకొంది. యుద్ధంలో పాల్గొనువారు, యుద్ధంలో పాల్గొనని సాధారణ పౌరుల మధ్య గల రేఖ ఉద్దేశపూర్వకంగా చెరిపివేయబడింది. ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికుడు కూడా యుద్ధం చేసే సైనికుని వలె పరిగణింపబడ్డాడు.

పిల్లలు, స్త్రీలు, వృద్ధులు, రోగపీడితులు ~~...~~ చాలా
~~చనిపో~~ చంపబడుటమో, గాయపడుటమో
జరిగింది. శాస్త్ర సాంకేతిక రంగంలో వచ్చిన
ప్రయోగాభివృద్ధి కారణంగా సాధ్యమైన గగనమార్గ
యుద్ధం (aerial warfare), జనాభాతో
బలబలమైన నగరాలను శిథిలాలుగా మార్చివేసినది.
~~గగనమార్గంలో దాడుల యొక్క ముఖ్యోద్దేశం~~
పౌర జనాభాను భారీ జననష్టం కలిగించటం,
ప్రజల ఐక్యత ధైర్యం విస్తృతంగా వ్యాపించటానికి
వినాశనము కలిగించటం ఈ గగన మార్గంలో
జరిపిన దాడుల యొక్క ముఖ్యోద్దేశము.
మొట్టమొదటిసారి ప్రభుత్వాలు ప్రచారం, భారీ
సంఖ్యలో ప్రమాణిక ప్రజల ప్రాణాలను
బలిగొనడమే కాక, రేడియో ధార్మిక ప్రసారానికి
దారితీసింది. మొదటి ప్రపంచ యుద్ధంలో
చనిపోయినవారు, ఈ రెండో ప్రపంచ యుద్ధంలో
ప్రభావితమైన మొత్తం ప్రజానీకం సంఖ్య
చాలా ఎక్కువ.

Q: Second world war was certainly more total than the first one

2. పై నాలుగు పేరాలు జవాబుగా వ్రాయవలెను.

"పూర్తిస్థాయి యుద్ధం" పదం వాడింది ఎరిక్ లుడెన్‌డ్రాఫ్

అర్థం

ప్రపంచ యుద్ధాల విషయంలో - ఎంతవరకు సంపూర్ణ స్థాయి లేదా

WW I నిజమైన పూ.స్థా.యు. కాదు.

ఆర్థర్ మార్విక్ (1960 లలో) → సామాజిక మార్పులు

1) స్త్రీ విమోచనం
2) విస్తరించిన ప్రభుత్వ చర్యలు - బాధ్యతలు
3) కార్మికులు తమ వంతులకై పోరాడటం.

→ ప్రభుత్వం - ప్రణాళికా రచన

→ ప్రైవేటు పారిశ్రామిక రంగం - పెట్టుబడిదారులకి లాభాలు

→ నిర్బంధ సైనిక విధానం

→ సరఫరాల కొరత : మానవ వనరుల కొరత

→ మానవ శక్తి కొరత ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వ చర్యలు

1) ఉత్పత్తి నియంత్రణ
2) S&T సాయం తో తలసరి ఉత్పాదకత పెంచడం
3) కఠిన నియంత్రణా చట్టాలు

→ యుద్ధం వల్ల శ్రామికులు పొందిన లాభాలు

→ ప్రత్యామ్నాయ పనివారల నియామకం పెరగడం

→ స్త్రీలు శ్రామికశక్తి వనరు గా మారడం

1) వీరు పనిచేసే వర్గం వారికి అయితే పురుషభావం బాగా మారింది.
2) సామాజిక స్థాయి పెరగడం మొ॥ తాత్కాలికమే.

→ యుద్ధ ప్రచారం - దేశభక్తి

→ క్షేమం సార్వజనీనం గా లేదు.

→ కళాకారులు వెళ్ళిపోయారు.

→ క్షీణించిన జనం - లోటుపాటులు (సమస్య)

→ ఆహార కొరత - ప్రభుత్వ చర్యలు

- బ్రెడ్ నాణ్యత తగ్గించింది.
- రేషనింగ్
- రేషనింగ్ తక్కువ చేయబడ్డ ఆహారం.

→ రేషనింగ్ వల్ల బ్లాక్ మార్కెట్ ; ఆహారం కోసం దోపిడీలు

→ పౌర జనాలు యుద్ధం వల్ల దెబ్బతినడం సార్వజనీనం గా లేదు.

రెండో ప్రపంచ యుద్ధ ఫలితాలు

1. రాజకీయేతర ఫలితాలు:

a) జననష్టము, భారీ వినాశనము: రెండవ ప్రపంచ యుద్ధం మునుపెన్నడూ ఎరగనంత తీవ్రస్థాయిలో వినాశనాన్ని, వ్యాప్తిని ప్రపంచ మంతటా కలుగజేసింది. మొత్తం మీద 4 కోట్ల మంది జనులు మరణించారు. వీరిలో సగం మంది రష్యన్లు, 6 మిలియన్ల పోల్స్, 4 మిలియన్ల జర్మన్లు, 2 మిలియన్లు చైనీయులు, 2 మిలియన్లు జపానీయులు. బ్రిటన్, U.S.A. లలో జననష్టం సాపేక్షంగా తక్కువ.

దాదాపు 21 మిలియన్ల మంది ఇళ్ళు, స్వంత భూములు కోల్పోయి కాందిశీకులుగా మారి పరాయి పాల్పడ్డారు. వీరిలో కొంత మంది జర్మనీకి బానిస పనివారుగా తీసుకుపోబడినారు. కొంత మంది చిత్రహింసల శిబిరం (concentration camps) లో ఉంచబడ్డారు. ఆక్రమించుకొన్న సైన్యాల వల్ల అత్యాచారాలకు గురైనవారు కొందరు. విజేత దేశాలు ఈ కాందిశీకులను తిరిగి వారి ప్రదేశాలలోని వారి ఇండ్లకు పంపే సమస్యను ఎదుర్కొన్నాయి.

యూరోపు, ఆసియాలలో పెద్ద ఇళ్ళు, పరిశ్రమలు కట్టడాలు, రవాణా వ్యవస్థ నాశనమయ్యాయి. అనేక మహానగరాలు లేదా అందమైన భవనాలతో సహా కూలి నుగ్గినాయి. బాల్టిక్ నుంచి బ్లాక్ సీ (నల్ల సముద్రం) వరకు యూరప్ ధ్వంసం శిథిలమైన నగరాలు, వంతెనలు, చిన్నాభిన్నమైన కోటలు, చిత్రహింసల శిబిరాలతో కనిపించేలాగా తయారైంది.

పంట భూములు, ఫ్యాక్టరీలు నాశనం కావడంతో వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. సరకుల ధరలు అడ్డూ, అదుపూ లేకుండా పెరిగిపోయాయి. కూడు, గూడు, గుడ్డలకు జనం అలమటించి, రోగాలతో మగ్గి, మగ్గి మరణించారు. ఈ యుద్ధం అనేక దేశాల ప్రభుత్వాలను బలహీన పరచి, ఎక్కడ చూసినా అరాచకం, అయోమయాలను పెచ్చరిల్లజేసింది.

యుద్ధనష్టం నాలుగు ~~[illegible]~~ ట్రిలియన్ (4,000,000,000,000) డాలర్లుగా అంచనా వేశారు.

హిట్లర్ నేతృత్వంలో జర్మనులు, కాన్సంట్రేషన్ కారాగారాలలో చిత్రహింసల శిబిరాలలో 6 మిలియన్లకు పైగా యూదులను, లక్షలాది మంది ఇతర జాతీయులను హతమార్చారు.

జపాన్ పై అమెరికా హిరోషిమా, నాగసాకీలపై ప్రయోగించిన అణుబాంబుల వల్ల వాటిల్లిన నష్టం, వినాశనం వర్ణనాతీతం. ఈ బాంబు దాడులలో లక్షలాది మంది మరణించగా, ఆ రెండు నగరాలు నామరూపాల్లేకుండా పోయాయి. ఈ బాంబు దాడులవల్ల ఏర్పడిన రేడియోధార్మికత ఫలితంగా వేలమంది తరువాత పెక్కు దశాబ్దాల వరకు మరణించటమో, వికలాంగులవటమో జరుగుతూనే వుంది.

2. యుద్ధ నేరస్థుల శిక్ష : యుద్ధ నేరస్థులపై అంతర్జాతీయ విచారణలు జరిపారు. జర్మన్ ప్రభుత్వ నాయకులను, సేనానులను యుద్ధ నేరస్థులుగా విచారించి శిక్ష విధించారు. కొందరికి మరణ శిక్ష విధింపబడగా, మరికొందరికి కారాగార శిక్ష విధించబడింది.

③ 25-12-03 (Social changes) సామాజిక మార్పులు: యుద్ధ సమయంలో జరిగిన జనాభా (population) ఉద్యమాలు గాక ~~[illegible]~~ జరిగితే, యుద్ధం ఆగిపోయిన తర్వాత అనేక మిలియన్ల కొలది ప్రజలు వారి నివాసాల నుండి వెంటాడబడ్డారు. రష్యా, పోలాండ్ దేశాలు జర్మనీ నుండి తీసుకున్న ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. అక్కడ హంగరీ, రుమేనియా, జెకొస్లొవేకియా దేశాలలో జర్మన్ భాష మాట్లాడే ప్రాంతాలలో కూడా ఇదే పరిస్థితి తలెత్తింది. దాదాపు 10 మిలియన్ల జర్మన్లు తమ నివాసాల నుండి బలవంతంగా పశ్చిమ జర్మనీ వైపునకు వెళ్ళగొట్టబడ్డారు. భవిష్యత్తులో ఏ జర్మనీ ప్రభుత్వం కూడా ఆ ప్రాంతాలు తమవే (జర్మన్లు నివాసం ఉండటం కారణంగా) అని క్లెయిమ్ (claim) చేయకుండా ఉండాలనే ఇలా చేయబడింది.

కొన్ని దేశాలలో ముఖ్యంగా U.S.S.R., జర్మనీ లలో పట్టుబడ్డ యుద్ధ [illegible] కార్మికులు బానిసలుగా చేయబడినారు. వినాశనానికి గురి అయిన నగరాలను

పునర్నిర్మాణం చేసే ప్రయత్నంలో భాగంగా ఇది జరిగింది. అదేవిధంగా రెండో ప్రపంచ యుద్ధం, ఇతర విషయాలతో పాటు, సాంఘిక భద్రతను ఆధునీకరించటానికి బెవెరిడ్జ్ రిపోర్ట్ (Beveridge Report) అను ప్రణాళిక రూపొందించుటకు దోహదము చేసినది.

4) అణ్వాయుధాల ఆవిర్భావం, ప్రయోగం: రెండో ప్రపంచ యుద్ధం మానవాళి చరిత్రలో మొట్టమొదటిసారిగ అణ్వాయుధాలు (అణుబాంబులు) జపాన్‌లోని హిరోషిమా (6 ఆగష్టు 1945) నాగసాకి (9 ఆగష్టు 1945) నగరాలపై U.S.A. చే ప్రయోగించబడినది. అణుబాంబు యొక్క భయంకరమైన వినాశక శక్తి దీంతో ప్రపంచానికి తెలియవచ్చింది. ప్రపంచం అణ్వాయుధ యుద్ధ భయం గుప్పిట్లో బతుకుతుంది. ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతున్న U.S.A & USSR రెండు దేశాలూ వాటి మధ్య యుద్ధం తలెత్తితే జరిగే భయంకర మహా యుద్ధ వినాశనానికి భయపడే ప్రత్యక్ష యుద్ధానికి దిగటానికి వెనకాడాయని కొందరి విశ్వాసం.* అణ్వస్త్ర యుద్ధం మొత్తం ప్రపంచాన్ని [illegible] మానవ జాతిని అంతం చేసే ప్రమాదం ఉంది. రెండో ప్రపంచ యుద్ధ ఫలితాలలో ఇది ప్రధానమైనది.

5. రెండో ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచంలోని వివిధ

* మరొక కారణంగా అణ్వాయుధాలు కలిగిన దేశాలు [illegible] అణ్వాయుధాల [illegible]

~~రాజకీయ ఫలితాలు (political consequences)~~

రంగాలలో ప్రత్యేకమైన మార్పులు జరిగాయి.
శాస్త్రీయ, సాంకేతిక, వైజ్ఞానిక రంగాలలో సాధించిన
అద్భుతమైన పరిశోధనల వల్ల, ఔషధరంగంలో
పరిశోధనల్లో సాధించిన వృద్ధి ఫలితంగా ప్రాణాంతక
పరిణమించిన రోగాలను అంతమొందించడం
జరిగింది.

6. చిన్న రాజ్యాలు, అగ్రరాజ్యాలు ప్రమాదకరమైన
మారణ ఆయుధాలు సమకూర్చుకోవడంలో, ఉత్పత్తి
చేయడంలో పోటీపడటంతో సైనిక వ్యయం
వృద్ధిచెందింది. అగ్రరాజ్యాలు సైనిక కూటములను
విస్తరించుకొని ఆయుధీకరణ పెంపొందించటం వల్ల
ప్రపంచ శాంతికి ముప్పు ఏర్పడి యుద్ధ ప్రమాదం
ముంచుకొచ్చింది. మూడో ప్రపంచ యుద్ధం వస్తే
భూగోళంపై సమస్త జీవరాశి సర్వనాశనమవుతుందని
నిస్సందేహంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలు గుర్తించారు.

రాజకీయ ఫలితాలు : (political consequences)

1a. సమగ్ర శాంతి ఒప్పందం కుదరకపోవటం : [illegible]

2. ఫాసిస్టు, నాజీ శక్తుల అంతం : రెండో ప్రపంచ యుద్ధంలో ఇటలీ 1943 లో ఓడిపోవటంతో, రాజు విక్టర్ ఇమాన్యుయేల్ ముస్సోలినిని ప్రధాన మంత్రిగా తొలగించాడు. ముస్సోలిని జర్మనీ సైనిక స్థావరాలకు చేరుకొని ఉత్తర ఇటలీలో అనేక రాష్ట్రాలలో పాలన సాగించాడు కాని 1945 లో అతడు ఉత్తర ఇటలీలో హత్యకావింపబడ్డాడు. దాంతో ఫాసిజం నశించింది.

Emergence of two blocks

రెండో ప్రపంచ యుద్ధంలో జర్మనీ ఓటమి పొందటంతో 1945 ఏప్రిల్ 30 న హిట్లర్ ఆత్మహత్య చేసుకోవడంతో నాజీయిజం అంతమైంది.

(1) మానవ మనుగడకు ప్రమాదకారిగా మారిన ఫాసిస్టు, నాజీ శక్తులను రెండో ప్రపంచ యుద్ధం శాశ్వతంగా అంతమొందించింది

3. ప్రజాస్వామ్య శక్తులు బలపడటం : ఈ యుద్ధము యొక్క రాజకీయ ఫలితాలలో అతి ముఖ్యమైనది. యుద్ధానంతరం ప్రపంచం అంతటా ముఖ్యంగా యూరప్ లో ప్రజాస్వామ్య శక్తులు బలపడ్డాయి. ప్రజాస్వామ్య, నియంతృత్వ ప్రభుత్వాల మధ్య జరిగిన సంఘర్షణలో

(2) అంతిమ విజయం ప్రజాస్వామ్యానిదే అని ఈ యుద్ధము నిరూపించినది. ముస్సోలిని, హిట్లర్ల పాలనలో ప్రజలు అనుభవించిన [illegible] ప్రజాస్వామ్యము పైన [illegible] ప్రత్యేక [illegible]

యుద్ధము అంతమైన పిదప కొన్ని రెండు సంవత్సరాలలో నూతన రీతి సవరించబడిన

రాజ్యాధికారాలు చేపట్టి అంతటా ప్రపంచానికి వచ్చాయి. సార్వజనీన ఓటు హక్కు ఉండవలెనని. నూతన ప్రజాస్వామ్య విధానం ప్రజలమాటే చెల్లుబాటు కావాలని అందరూ అంగీకరించారు. మార్క్సు కాలంలో స్కాండినేవియా, బెల్జియం, స్విడన్, ఇటలీ దేశాలలో 90% ప్రజలు కమ్యూనిజానికి ఓటు వేశారు. జర్మనీ స్కాండినేవియాలలో 40%, ఫ్రాన్స్, ఫిన్లాండ్ లలో 25%, ఇటలీ, బెల్జియం, హాలెండ్లలో 20% ప్రజలు కమ్యూనిజానికి ఓటువేశారు. బ్రిటన్లో మాత్రం 1% మాత్రమే కమ్యూనిజానికి అనుకూలంగా వచ్చాయి. ఫ్రాన్స్, ఇటలీ, బెల్జియంలలో కమ్యూనిజానికి అనుకూలత ఎక్కువగా ఉంది. [కమ్యూనిజం బలం పుంజుకోవడానికి కారణాలు:

(3)

1) మార్క్సు విశారదులు తలపెట్టిన ఈ దేశాలలో నాటి వర్గాల పరిస్థితి అనుకూలంగా ఉండటం
2) ఫాసిస్టు శక్తుల ఆక్రమణలో కమ్యూనిస్టు పార్టీలు, సోషలిస్టులు సాధించిన విజయాలు
3) కమ్యూనిస్టులు ఆనాడు బాగా ప్రభావితం చేసిన దేశ విమోచన ఉద్యమాలు (resistance movements) ప్రజలను స్పందింప జేశాయి] సంపాదించిన

[పశ్చిమ యూరోపు దేశాలలో సాధారణంగా నాలుగు విధాలైన పార్టీలు తెరపైకి వచ్చాయి. నాలుగు విధాల పార్టీలు పుంజుకున్నాయి] సంప్రదాయ భావాలు బలంగా కలిగివుంది (క్రైస్తవ సోషలిస్టు ప్రజాస్వామ్య సంప్రదాయాలు కలిగిన కాథలిక్ పార్టీలు అనుసరించగా బలం పుంజుకొని పై వెలిగట్టు, ఉదారవాదులు (liberals), radical parties (రాడికల్ పార్టీలు) వెలుగులోకి వచ్చాయి.

[ప్రజలలో అధికారం కోసం ప్రజాస్వామ్య కోరుకున్నారు.] రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వం, సార్వజనీన

ఓటింగ్ హక్కు, అసోసియేషన్ గా ఏర్పడుటకు,
బహిరంగ సభలు నిర్వహించుటకు స్వాతంత్ర్యము
ప్రజాస్వామ్యానికి అత్యావసరం అని భావిస్తారు.
రాజ్యము తమకు వ్యక్తిగత భద్రత లేదు. ఉపాధికి
బాధ్యత వహించవలసి ఉన్నదని భావించారు.
[అనగా వారు [ప్రజాస్వామ్యము కేవలం రాజకీయపరంగా
కాక, సామాజిక పరంగా కూడ ఉండాలని వాంఛించారు
(4)
వీరి కార్యములు:

1) ఉద్యోగానికి సంబంధిత ఆర్థిక సంక్షోభం, ~~నిరుద్యోగం~~
తీవ్రమైన నిరుద్యోగము
2) ఉద్యోగ కాలంలో ~~...~~ ప్రజా సమస్యల అనుభవించిన
వ్యక్తిగత అసమర్థుల బాధలు]
3) మానవ ప్రతిష్ఠ, వ్యక్తి అవకాశాలకు విలువ ఇచ్చే
ఇష్టపూర్వక సమాజ నిర్మాణం కోసం.

(5)
[బ్రిటన్ లో సంక్షేమ రాజ్యానికి పునాదులు
బెవెరిడ్జ్ రిపోర్ట్ అను ప్రణాళిక (1942) లో
రూపొందించబడినది. (ఫ్రాన్స్, బెల్జియం, నార్వే,
స్వీడన్ మొదలైన దేశాలు (బ్రిటిష్ విధానాన్ని)
~~అ~~ ఆదర్శంగా తీసుకొని అనుసరించారు]
(ఫ్రాన్స్ లో 1944 లో సామాజిక న్యాయం గా జరిగిందని
వివిధ కార్యక్రమము తో కూడిన రెసిస్టెన్స్ ఛార్టర్
(Resistance charter) 1944 లో రూపొందించ
బడింది.

1950 నాటికి ఐరోపా అంతటా పేద, ధనిక వర్గాల
మధ్య అంతరం బాగా తగ్గాలని, ప్రతి పౌరునికి కనీస

జీవన ప్రమాణం ~~...~~ కలిగివుండాలనే ఆకాంక్ష బలంగా నాటుకుంది.

(6) యుద్ధానంతరం రెండు సంవత్సరాల కాలంలో ఫ్రాన్స్ లోనూ పశ్చిమ యూరప్ పాశ్చాత్య దేశాలలో సైతం కమ్యూనిస్టులకు అవకాశం దక్కింది. మంత్రివర్గంలో పాలు పంచుకున్నారు. అయితే కమ్యూనిస్టులు తమ ప్రభుత్వ విభాగాలలో ~~...~~ తమ పార్టీ వారికి పదవులు కట్టబెట్టాలని కాక, సహచర మంత్రులను విమర్శించటం లోనూ ఆ చర్యల వల్ల కమ్యూనిస్టుల పట్ల అనుమానాలు పెంచుకున్నారు. ~~...~~ పైగా కాని కమ్యూనిస్టులు వారి అధికారాలను ప్రజాస్వామ్య సంస్థలను దెబ్బతీయడానికి, పారిశ్రామిక రంగంలో అశాంతిని రేపడానికి ~~...~~ ప్రయత్నించడంలో కమ్యూనిస్టులను అధికారం నుంచి తొలగించడం జరిగింది. పశ్చిమ యూరోపు ఆర్థికంగా నిలద్రొక్కుకోవడం, ప్రజల జీవన ప్రమాణంలో మెరుగుదల రావడంలో పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ పశ్చిమ యూరోపులో తిరిగి మరి ~~...~~ బలం చెందిన కమ్యూనిస్టుల [illegible].

తూర్పు యూరోపులో పరిస్థితి వేరుగా వుంది.

(7) శాంతి సంధులు రూపొందక ముందే, తూర్పు యూరోపు దేశాలలో, చాలా చోట్ల కమ్యూనిస్టు పార్టీలు రాజకీయ, ఆర్థిక హక్కులు సంపాదించాయి. ~~...~~

తూర్పు యూరోప్ ప్రాంతాలపై సోవియట్ యూనియన్ ప్రాబల్యాన్ని పశ్చిమ రాజ్యాలు గుర్తించారు. విముక్తి చెందిన పోలాండ్ తూర్పు, పశ్చిమ దేశాల ఆ కాలీన సమైక్యతకు ప్రాతినిధ్యం వహిస్తూ "తాత్కాలిక ప్రభుత్వాలు" ఏర్పడాలని, తదనంతరం స్వేచ్ఛా ఎన్నికలు జరిగి, ప్రజాస్వామ్యానికి శాశ్వతంగా ప్రభుత్వాలు ఏర్పడాలని ఒక అంగీకారం కుదిరింది. పశ్చిమ రాజ్యాలకు దీనిపై నమ్మకం కలిగించడానికి సోవియట్ యూనియన్ కు ప్రతిపాదనకు తన అంగీకారం తెలిపింది. అయితే ఈ తాత్కాలిక ప్రభుత్వాలని భావికాలంలో కమ్యూనిస్టు నియంతృత్వాన్ని నెలకొల్పడానికి ఉపకరణాలుగా USSR వాడుకొంది. ప్రభుత్వాలలో ఉన్న కమ్యూనిస్టేతరులను ఒకరి వెంట ఒకరిని తొలగించి ప్రతిపక్షాలను క్రమంగా అణచివేసింది. 1947 నాటికి ఈ ప్రక్రియ పూర్తయింది. దీని తర్వాత జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టులు ప్రతి విభాగంలో పూర్తి ఆధిపత్యం సాధించారు. 1948 వేసవి నాటికి తూర్పు యూరోప్ అంతటా (ఫిన్‌లాండ్ తప్ప) లిబరల్ డెమోక్రసీ పతనమై, దాని స్థానంలో పీపుల్స్ డెమోక్రసీస్ ఆఫ్ కమ్యూనిజం ప్రవేశించింది.

~~3. ప్రపంచం పై [illegible] అభివృద్ధి [illegible]~~

4. జర్మనీ దుస్థితి పాలనలు - రెండు స్వతంత్ర రాజ్యాలుగా విభజింపబడటం: యుద్ధానికి ముందు ప్రపంచంలో అతి బలిష్టమైన రాజ్యం జర్మనీ. యుద్ధ ఫలితంగా పతనమైనది. జర్మనీని నిస్సైనికం చేయాలని, ఆ దేశంలో నాజీజంను నిర్మూలించి ప్రజాస్వామిక వ్యవస్థలను ప్రవేశపెట్టాలని, యుద్ధ కృషికి తోడ్పడిన జర్మన్ భారీ పారిశ్రామిక సంస్థలను రూపుమాపాలని, దీనికోసం కొంతకాలం జర్మనీని తమ అధీనంలో ఉంచుకోవాలని అగ్ర రాజ్యాధిపతులు పోట్స్‌డామ్ సమావేశం (1945 జూలై-ఆగస్టు) లో నిర్ణయించారు. దీనిని అనుసరించి ఆ దేశంలోని తూర్పు ప్రాంతాలు రాజధాని బెర్లిన్‌తో సహా రష్యా అధీనంలోను, దక్షిణ ప్రాంతాలు అమెరికా అధీనంలోను, పశ్చిమ ప్రాంతాలు ఫ్రాన్స్ చేతిలోను, వాయువ్యోత్తర ప్రాంతాలు బ్రిటన్ చేతిలోను ఉండిపోయాయి. బెర్లిన్ నగరాన్ని కూడా తాము ఆక్రమించిన ప్రాంతాల నిష్పత్తిలో నాలుగు రాజ్యాలు పంచుకున్నాయి. అయితే 1951 నాటికే అ.సం.రా., బ్రిటన్, ఫ్రాన్సులు తమ అధీనంలోని ప్రాంతాలను ఏకం చేసి పశ్చిమ జర్మనీ రాజ్యంగా ఏర్పాటుచేసి దానికొక రాజ్యాంగం రూపొందించాయి. మరునాటి సంవత్సరం ఈ రాజ్యం 'బాన్' రాజధానిగా స్వతంత్ర జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్‌గా అవతరించింది. ఇదే తరుణంలో సోవియట్ యూనియన్

ఆక్రమిత భాగాలు జర్మనీ కూడా స్వతంత్ర డెమొక్రాటిక్ రిపబ్లిక్‌గా ప్రకటించింది. ఆనాటి నుండి కష్టించి సాధించిన జర్మనీ ఏకీకరణ విచ్ఛిన్నమై, ఈ విధంగా జర్మనీ రెండు స్వతంత్ర దేశాలుగా విభజితమైంది.

5. మిగతా ప్రపంచంపై యూరోపా ఆధిపత్యం అంతరించుట:

20వ శతాబ్దం మొదటి అర్ధ భాగంలో ప్రపంచ విషయాలలో ప్రముఖ పాత్ర వహించిన ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ నాయక రాజ్యాలు ~~[illegible]~~ రెండో ప్రపంచ యుద్ధం అంతం అయ్యేసరికి బాగా బలహీనపడిపోయినాయి.

జర్మనీ నాశనము కావించబడి, రెండు స్వతంత్ర రాజ్యాలుగా చీలిపోయినది. ఫ్రాన్స్, ఇటలీలు ద్వితీయ శ్రేణి స్థాయికి చేరుతున్నాయి. విజేత అయిన ఇంగ్లాండ్ తన సామ్రాజ్యం చెక్కుచెదరక బలంగా ఉందని పించినా, యుద్ధ నష్టము ~~[illegible]~~ (యుద్ధం చేయుటకు అయిన ఖర్చు) ఆ దేశాన్ని తీవ్రంగా క్రుంగదీసింది. యుద్ధ సమయంలో బ్రిటన్ తన రుణాలు తీర్చే ఒప్పందం మేరకు USA సరఫరాలు కొనసాగించడంలో బ్రిటన్ ఎలాగోలా రక్షకుని బండి నెట్టుకొంటూ వచ్చింది. యుద్ధం అవ్వగానే USA ప్రెసిడెంట్ ట్రూమన్ అన్ని రకాల సహాయాన్ని ఒక్కసారిగా నిలిపివేయడంతో బ్రిటన్ పరిస్థితి దారుణం అయింది. విదేశీ అప్పులు £3000 మిలియనులు అయింది. అది తన విదేశీ చెల్లుబడులలో బాలెన్సులలో ~~[illegible]~~ అవ్యవస్థ చేసినది. తన సరుకుల

విదేశాలకు ఎగుమతి చేసే శక్తిగూడ బాగా (87)
క్షీణించినది. గత్యంతరం లేని పరిస్థితులలో
బ్రిటన్ USA వద్ద అప్పు వడ్డికి మళ్ళీ అప్పు
తీసుకొంది. ఇట్లు ఆ దేశం USA పై బాగా
ఆధారపడి పోయినది. ఈ విధంగా యూరోపు
ప్రపంచంపై (9) ఐరోపా ఆధిపత్యానికి తెరపడినట్లు
అయినది.

Emergence of two blocks

6. అ.సం.రా లు, యు.ఎస్.ఎస్.ఆర్ లు అగ్ర రాజ్యాలుగా
అవతరించటం: రెండో ప్రపంచ యుద్ధ ఫలితాలలో మరో
ముఖ్యమైన ఫలితం USA, USSR లు ప్రపంచంలో
(10) అగ్ర రాజ్యాలుగా అవతరించటం. యుద్ధానికి ముందు
అవి తమ పనులలో ఉన్నట్లు ఉండేవి. కాగా యుద్ధా
నంతరం ప్రపంచ విషయాలలో చురుకుగానే పాల్గొనటం
ప్రారంభించాయి. USA యుద్ధం వలన నష్టపోయినది
చాలా తక్కువ (నామమాత్రంగా). కాగా యుద్ధంలో తన మిత్ర
దేశాలకు యుద్ధ సామాగ్రి, ఆహారం సరఫరా చేసి
మంచి లాభాలు గడించి బాగా ఆర్థికాభివృద్ధి చెందింది.
అమెరికనులు ప్రపంచం అంతటిలోకి అతిపెద్ద నౌకా
బలాన్ని, వైమానిక దళాన్ని కలిగి ఉండటమే కాక
అణుబాంబుపై గుత్తాధిపత్యం కలిగి ఉన్నారు. ఈ విధంగా
రెండో ప్రపంచ యుద్ధానంతరం నాటికి అమెరికా
తిరుగులేని ఆర్థిక, సైనిక శక్తిగా ఆవిర్భవించింది.
USSR యుద్ధం వలన తీవ్రంగా బలహీనపడినప్పటికి
ప్రపంచంలో అతిపెద్ద సైన్యాన్ని కలిగి ఉంది. అది
యుద్ధకాలంలో తూర్పు యూరోప్‌ను, తూర్పు ఆసియాలను

కమ్యూనిస్టు ప్రాబల్యాన్ని విస్తరింపజేయగలిగింది.
దాదాపు 100 కోట్ల మంది ప్రజలు నివసించే దేశాలు
కమ్యూనిస్టు ప్రపంచం క్రిందకు వచ్చాయి. [విప్లవాలను
ఎగుమతి చేయడం ద్వారా తన ప్రాబల్యాన్ని
మరింత విస్తరింపజేయాలని సోవియట్ రష్యా
ప్రయత్నించింది. ప్రపంచాధిపత్యాన్ని ఆశిస్తున్న
అమెరికా ఈ పరిణామం తన భవిష్యత్ ప్రయోజనాలకు
భంగం కలిగించగలదని భావించింది.] ఉమ్మడి శత్రువులైన
జర్మనీ, జపానులు యుద్ధంలో ఓడిపోయాయి.
నాశనమవడంతో, [USA, USSR లు ఒకదానిపై
ఒకటి అపనమ్మకంతో ఉండేవి. ఫలితంగా వీటి
మధ్య ఘర్షణ ప్రారంభమైంది. మాజీ వలస దేశాలలో
కొనసాగుతున్న తమ ఆర్థిక ప్రయోజనాలపైద
అమెరికా, సోవియట్ యూనియన్లు సమిష్టిగా కాని,
విడివిడిగా కానీ దాడి చేయగలవని భయపడిన
యూరోపియన్ సామ్రాజ్యవాద దేశాలు ఈ ఘర్షణకు
ఆజ్యం పోశాయి.] ప్రపంచ ఆధిపత్యాన్ని, ప్రపంచ
చరిత్రలోనే అత్యంత విస్తృతమైన వలస సామ్రాజ్యంపై
రాజకీయాధికారాన్ని కోల్పోయిన బ్రిటన్ దానికి
కొంతవరకు కారణమైన, అమెరికా, సోవియట్ రష్యాల
మధ్య ఘర్షణ తీవ్రతరం కావడానికి ఎనలేని
కృషి చేసింది. [దీనితో అమెరికా, రష్యాల మధ్య

*1962 క్యూబా మరియు (ప్రమాదకర రెండవ [illegible] మరియు [illegible] సంభవించింది. [illegible] సంక్షోభం [illegible]

ప్రచ్ఛన్న యుద్ధం (cold war) ప్రారంభమైంది.

~~1945 తర్వాత ఒక అర్థ శతాబ్దం పాటు~~ ప్రచ్ఛన్న యుద్ధంలో రెండు అగ్రరాజ్యాల మధ్య ఉన్న వైరుధ్యాలు, 1945 తర్వాత ఒక అర్థ శతాబ్దం పాటు, అంతర్జాతీయ సంబంధాలలో అతి ముఖ్యమైన విషయంగా కొనసాగింది. ప్రపంచ శాంతికి ప్రమాదంగా ఉంది. ఎప్పటికీ పొంచి ఉన్న ముప్పుగా ~~కొనసాగింది~~ 1990లో సోవియట్ యూనియన్ పతనమయ్యేవరకు ఇది కొనసాగింది.

*1945 తర్వాత ప్రపంచం రెండు శిబిరాలుగా విడిపోయింది. పెట్టుబడిదారీ [illegible] [illegible] సోవియట్ [illegible] [illegible] [illegible]

7.10 సాధన ప్రశ్న:

Q: The rivalry of the USA and USSR, the two super powers in the cold war was the most important feature of international relations for almost half a century after 1945 and was a constant threat to world peace.

27-12-03

8. జాతీయోద్యమాలు - వలస పాలన అంతం: రెండో ప్రపంచ యుద్ధం, సామ్రాజ్యవాద దేశాల వలసలలో జాతీయోద్యమాలకు ప్రోత్సాహం కలిగించింది. జపాన్, బ్రిటన్, ఫ్రాన్స్, హాలెండ్ లపై కలిగించిన పరాజయాలు, మలయా, సింగపూర్, బర్మా వంటి బ్రిటిష్ వలసలను, ఫ్రెంచ్ ఇండో-చైనా, డచ్ ఈస్టిండీస్ వలసలను ఆక్రమించడంలో పాశ్చాత్య దేశాల శక్తులు, దెబ్బతిని, అవి అజేయ శక్తులు అన్న భావన సంప్రదాయ భావన

ప్రోత్సహించబడింది. జపాన్ ను వదిలించు

కొత్తగా పాత ప్రాంతాల నుంచి తరిమివేసిన

ఆసియా వాసులు, ఆంగ్ల మరియు ఐరోపాదేశాల

వలస పాలన క్రింద ఉండటానికి ఇష్టపడక

పోవటం వల్ల. ఈ విధంగా ఆసియాదేశాల్లోని

జాతీయోద్యమాలు పుంజుకుని

అవి ఒక్కొక్కటి స్వాతంత్ర్యం పొందాయి.

దీని ఫలితంగా ఆఫ్రికా, మధ్యప్రాచ్య దేశాల

ప్రజలు కూడ స్వాతంత్ర్యం కోసం పోరాటం

ఉద్యమం చేశారు. 1960 ప్రాంతానికి దీని పర్యవసానంగా

చాలా వలస ప్రాంతాలు విముక్తి చెంది నూతన

స్వతంత్ర రాజ్యాలు ఏర్పడ్డాయి. రెండవ ప్రపంచ యుద్ధానంతరం

ఐరోపాలోని సామ్రాజ్యవాద దేశాలు బలహీనపడటం,

సామ్రాజ్యవాదంపై ఐరోపా ప్రజలకు అసంతృప్తి

కలగటంతో వలస ప్రాంతాల ప్రజలు స్వాతంత్ర్యం

పొందటం తేలిక అయింది.

మూడో ప్రపంచం: ఈ విధంగా నూతనంగా స్వాతంత్ర్యం

సంపాదించిన ఆసియా చాలా దేశాలు 1973 లో అల్జీర్స్ లో

ఒక సమావేశం నిర్వహించి, తమను తాము మూడో

ప్రపంచం (Third world)[12] గా పరిగణించారు.

అనగా అవి మిగిలిన రెండు ప్రపంచాలైన. కాపిటలిజం,

కమ్యూనిజం లకు వీటికి

దూరంగా అలీనంగా (non-aligned) ఉండా

తటస్థ (neutral) గా ఉండటానికి నిర్ణయించు (91)
కున్నాయి. సాధారణంగా ~~పేద దేశాల~~ పాశ్చాత్యేతర
అంతగా అభివృద్ధి చెందని పేద దేశాలైన ఇవి,
వలసవాదం, పాశ్చాత్యుల ఉద్దేశాల వల్ల చేదు
అనుభవాలను కలిగి ఉండేవి. ఈ దేశాలు చాలా
అధికారంగా ప్రపంచ అగ్రరాజ్యాలపై
ఆధారపడి ఉండటాన్ని గర్హించాయి.

9. ఐక్యరాజ్యసమితి స్థాపన: రెండో ప్రపంచ యుద్ధంలో
జరిగిన భీభత్సం, వినాశాల వల్ల, ప్రపంచ శాంతిని
రక్షించడం ఎంతైనా అవసరమని రాజకీయ నాయకులు
గుర్తించినందున ఐక్యరాజ్యసమితి (United Nations
Organisation) ఏర్పాటు చేయబడినది. ఇది
నానాజాతి సమితి (League of Nations) కి
బదులుగా ఏర్పడింది. ప్రపంచ శాంతికి కృషి చేసి,
దాన్ని పరిరక్షించడం ఐక్యరాజ్య సమితి బాధ్యత.
మొత్తం మీద చూసిన దృష్ట్యా, నానాజాతి సమితి కంటె
ఐక్యరాజ్య సమితి ఎక్కువ విజయవంతమైనదని
చెప్పవచ్చు.

10. సైనిక రక్షణ సంధుల ఏర్పాటు: కమ్యూనిజాన్ని
అరికట్టుటకు USA నాటో (North Atlantic
Treaty Organisation (NATO)) ను ఏర్పాటు చేయగా
USSR, USA లు వివిధ ఒప్పందముల ద్వారా కూటములని
ఏర్పాటు చేసినవి. ఆగ్నేయాసియా సీటో, సెంటో,
వార్సా పాక్ట్ అనువంటి రక్షణ సంధులు వెలిసినవి.
వీటి నేపథ్యంలో తటస్థ రాష్ట్రాల కూటమి ఏర్పడింది.

ఈ విధంగా రెండో ప్రపంచ యుద్ధం, ప్రపంచంలో అనేక మార్పులు తెచ్చినది.

11. ఇజ్రాయిల్ ఏర్పాటు: హిట్లర్ మారణకాండ వల్ల బలైపోయిన యూదులకు ప్రపంచ వ్యాప్తంగా సానుభూతి లభించినది. అందువల్ల యూదులకోసం పాలస్తీనా ప్రాంతంలో (15) "ఇజ్రాయిల్" అను పేరుతో యూదు రాజ్యం ఏర్పాటు చేయబడినది.

(16)

12. సమగ్ర శాంతి ఒప్పందం కుదరకపోవడం:
మొదటి ప్రపంచ యుద్ధానంతరం పారిస్ శాంతి సమావేశంలో మిత్రరాజ్యాల మధ్య సమగ్రమైన శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకోగలిగింది. కానీ రెండో ప్రపంచ యుద్ధానంతరం అటువంటి సమగ్ర శాంతి ఒప్పందం ఏదీ కుదరలేదు. యుద్ధం చివరి నెలల్లో, USSR కు పాశ్చాత్య దేశాలకు మధ్య కలిగిన పరస్పర (విశ్వాస రాహిత్యం) అపనమ్మకం దీనికి ముఖ్య కారణము.

అయితే పెద్ద విడివిడి ఒప్పందాలు కుదిరినవి.

వాటి ప్రకారంగా

1) ఇటలీ తన ఆఫ్రికా వలసలను కోల్పోయింది. లిబియా, అల్బేనియా (ఇథియోపియా) లపై తన హక్కును వదులుకొంది.

2) 1939 లో సోవియట్ యూనియన్ ఆక్రమించిన లాత్వియా, లిథుయేనియా, ఎస్టోనియాలను తనక్రిందే ఉంచుకున్నది. ఇంకా చెకొస్లోవేకియా లో ఉత్తర భాగాన్ని, ఫిన్లాండ్ నుండి పెట్సమొ (Petsamo) జిల్లాను, లగోడా (Lagoda) సరస్సు చుట్టూ ప్రాంతాను తీసుకున్నది.

3) హంగేరియా, యుద్ధ సమయంలో ఆక్రమించిన ఉత్తర ట్రాన్సిల్వేనియాను రుమేనియా తిరిగి పొందింది.

4) ఇటలీ, యుగొస్లేవియాలు రెండూ క్లెయిమ్ చేసిన ట్రీస్టే (Trieste), ఐక్యరాజ్యసమితి రక్షణలో స్వేచ్ఛా ప్రాంతంగా ప్రకటించబడింది.

5) ~~1951లో~~ తరువాతి కాలంలో 1951లో, శాన్‌ఫ్రాన్సిస్కో వద్ద జపాన్, చైనా నుంచి వైదొలగడం - తో పాటు, గత 90 సంవత్సరాల కాలంలో తాను సంపాదించిన ప్రాంతాలన్నింటిని వదులుకొంది.

1. ఫాసిస్టు, నాజీ శక్తుల అంతం — ప్రజాస్వామ్య విజయం.
2. కమ్యూనిజం బలం పుంజుకోవడం
3. సామాజిక ప్రజాస్వామ్యం తేరుకోవడం.
4. సంక్షేమ రాజ్యం – బెవరిడ్జ్ రిపోర్ట్
5. కమ్యూనిస్టులకు పశ్చిమ ఐరోపా దేశాల్లో సైతం మంత్రివర్గాల్లో పాలు పంచుకునే అవకాశం దక్కింది.
6. తూర్పు ఐరోపాపై రష్యా ఆధిపత్యం
7. పోట్స్‌డాం సమావేశం – జర్మనీ పై నియంత్రణలు
8. జర్మనీ విభజన
9. ఐరోపా ఆధిపత్యానికి తెర
10. అగ్రరాజ్యాల అవతరణ
11. ప్రచ్ఛన్నయుద్ధ ఆవిర్భావం
12. వలసల్లో జాతీయోద్యమాలకు ప్రోత్సాహం.
13. తృతీయ ప్రపంచ దేశాలు
14. ఐరాస
15. రక్షణ కూటములు
16. ఇజ్రాయెల్ ఏర్పాటు
17. విడి విడి శాంతి ఒప్పందాలు మంత్రాంగం కుదరడం

27.12.03

రెండవ ప్రపంచ యుద్ధమునకు కారణములు

5 M — 100 words (Imp)

1. వర్సైల్స్ (versailles) సంధి: వర్సైల్స్ సంధి షరతులే రెండో ప్రపంచ యుద్ధానికి ప్రధాన కారణము. మార్షల్ ఫోక్ మహాశయుడు నుడివినట్లు "ఇది శాంతి ఒప్పందము కాదు. ఇరవై సంవత్సరాల యుద్ధ విరామము మాత్రమే." వర్సైల్స్ సంధి వల్ల జర్మనీపై ~~1/7 వంతు భూభాగాన్ని~~ 'ఆజ్ఞాపించబడిన' శాంతి విధించబడిన ఒప్పందంగా పేర్కొన వచ్చు. ఈ జర్మనీ చర్చలలో పాల్గొనుటకు అనుమతించబడలేదు. ఒప్పందం మీసాయిదా జర్మనీకి ఇచ్చి సంతకాలు చేయమని మాత్రమే అన్నారు. జర్మనీ అభ్యంతరాలను లెక్కచేయక, సంధిపై సంతకం చేయని పక్షంలో మళ్లీ జర్మనీపై దండయాత్రను బెదిరించగా గత్యంతరం లేని పరిస్థితులలో మాత్రమే జర్మనీ సంధిపై సంతకాలు చేసింది. కనుక ఇది ఏకపక్ష ఒప్పందమే.

ఈ సంధి ప్రకారం జర్మనీ 1/7 వంతు భూభాగాన్ని, 1/10 వంతు జనాభాను కోల్పోయింది. దాదాపు 70% ఖనిజ సంపదను కోల్పోయింది. దాదాపు 15% వ్యవసాయ ధాన్యం, ఖరసాయాలు పండే భూమి కోల్పోయింది. జర్మనీ రెండు ముక్కలుగా చేయబడి, దాని గుండెల మీద తుంపటివలె పోలిష్ నడవ (polish corridor) ఏర్పాటు చేయబడింది. సైనిక బలం ఒక లక్షకు కుదించబడింది.

* [illegible]

బ్రిటన్ లార్డ్ రెండో స్థానంలో ఉన్న దాని నౌకా
బలం ద్వారా నిర్ణయించబడింది.* మొత్తానికి
యుద్ధ నష్టపరిహార భారం దాన్ని మరింత క్రుంగ
దీసి, దాని ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం
చేసింది. వీటన్నిటికీ తోడు నానాజాతి సమితిలో జర్మనీకి సభ్యత్వం ఇవ్వబడలేదు.
మొత్తం దానిని మరింతగా విభేదించింది. ఈ
విధంగా వర్సైల్స్ సంధి నిబంధనలు రాజకీయంగా,
భౌగోళికంగా, సైనికంగా, సామాజికంగా జర్మనీని
కించపరచడం వల్ల జర్మనీలో తీవ్ర ప్రతిచర్యలు
ఏర్పడింది. వర్సైల్స్ సంధిలోని అనేక అంశాలు విజేత
రాజ్యాలకు లాభం కలిగేటట్లు, ఓడిపోయిన జర్మనీకి
నష్టం కలిగించి, దానిపై కక్ష సాధింపు ధోరణిలో
ఉన్నాయి. జర్మనీపై నిరాయుధీకరణ విధించ
బడిందిగాని, మిత్రరాజ్యాలు వల్లనే అంగీకరి
చేసినాగాని మీరు నిరాయుధీకరణను స్వయంగా
పాటించలేదు. ఈ కారణాలన్నింటి మూలంగా
జర్మనీ, అసంతృప్తి, అవమానం, ద్వేషం, క్రోధాలతో
జర్మనీ సతమతమైంది. ఈ పరిణామాల వల్ల
జర్మనీలలో వచ్చిన ప్రతీకార భావాన్ని పట్టుదలను
గ్రహించిన హిట్లర్ వారిలో ప్రగాఢ జాతీయ
భావాన్ని ~~రగిలించి~~ కలిగించి సంఘటిత శక్తిగా
రూపొందించాడు. ఈ ప్రగాఢ జాతీయ భావమే
జాతి మహాంకారాన్ని ప్రోది చేసి, ఇరుగు
పొరుగు రాష్ట్రాలపై దురాక్రమణకు దారితీసింది.

* జర్మనీ ఈ విధంగా నిరాయుధీకరణకు ఒప్పుకుంటే, మిత్రరాజ్యాలు కూడా స్వల్పంగా నిరాయుధీకరణ చేయాలని అంగీకరించాయి. కాని తర్వాత అవి మాట తప్పాయి.

రెండో ప్రపంచ యుద్ధానికి కారణమైంది.

IMP Q. 200 words.

ఇందువల్లనే వర్సైల్స్ సంధిని శాంతిని అంతం చేసే శాంతి సంధిగా కొందరు వర్ణించారు.

2. ప్రజాస్వామ్యాల వైఫల్యం - నియంతృత్వ ప్రభుత్వాలు.

విల్సన్ 14 అంశాలననుసరించి, పారిస్ సంధి ప్రకారం పరాజిత రాజ్యాలలో రాచరికాలు పోయి, జాతీయ రాజ్యాలు అవతరించి ప్రజా ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. కానీ యుద్ధం వల్ల ఏర్పడిన ఆర్థిక స్థితి పూర్తిగా ధ్వంసం అయినది. ముఖ్యంగా జర్మనీ తన సామ్రాజ్యాన్ని పోగొట్టుకున్నది. ఇందువలన ప్రజలపై విపరీత పన్నులు విధింపబడి ప్రజా జీవితం దుర్భరం అయినది. ఆ ప్రభుత్వాలు అంతర్గత ఆర్థిక సమస్యలను పరిష్కరించలేక విఫలమైనవి. జర్మనీలో దామాషా ప్రాతినిధ్య పద్ధతి ప్రవేశపెట్టడంతో రాజకీయ పార్టీల సంఖ్య బాగా పెరిగి, అంతర్గతంగా వాటి మధ్య సమస్యలు సహకారాలు కొరవడి మంత్రివర్గాలు తరచూ మారడంతో ప్రజలకు కూడా ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకం పోయింది. అందువల్ల జర్మనీలో హిట్లర్ నేతృత్వంలో నియంత ప్రభుత్వం ఏర్పడింది.

ఇటలీ మొదటి ప్రపంచ యుద్ధంలో గెలిచినప్పటికి, శాంతి ఒప్పందాలలో దానికి ఆశించినంతగా భూభాగాలు పొందలేక పోవడం ఇటలీ ప్రజలను తీవ్ర నిరాశ కల్గించింది. ఆ యుద్ధం కారణంగా దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభానికి గురైనది. [illegible] ఆ సమయంలో గల ఉదారవాద ప్రభుత్వాలు, విప్లవ వాదులైన

[illegible]

సామ్రాజ్య స్థల ఆరాటములను గూడ [illegible]
విఫలమైనది. ఫలితంగా ముస్సోలినీ నేతృత్వంలో
నియంతృత్వ ప్రభుత్వం 1922 లో ఏర్పడినది.

జర్మనీ, ఇటలీలో ఈ నియంతృత్వ ప్రభుత్వాలు ప్రజలలో తీవ్ర జాతీయవాదమును రెచ్చగొట్టి సామ్రాజ్యవాద కాంక్షలతో యుద్ధ [illegible] విధానాలను అనుసరించి దురాక్రమణలు జరిపి రెండో ప్రపంచ యుద్ధానికి కారణమైనవి. రష్యాలో స్టాలిన్ నియంతృత్వము, స్పెయిన్‌లో ఫ్రాంకో నియంతృత్వం కూడా [illegible]

3. తీవ్ర జాతీయవాదము – సామ్రాజ్యవాదము: వర్సైల్స్ సంధిలో జర్మనీకి జరిగిన అవమానము జర్మనీలో బలమైన జాతీయోద్యమాన్ని రెచ్చగొట్టింది. హిట్లర్ విదేశాంగ(?) [illegible] ప్రచారాన్ని నిర్వహించటం ద్వారా, అఖిల జర్మన రాజ్యసిద్ధాంతంతో మూడవ సామ్రాజ్యము (Third Reich) నెలకొల్పుతానని తీవ్ర జాతీయవాద భావాన్ని జర్మనులలో రెచ్చగొట్టాడు. అట్లే ముస్సోలినీ పూర్వపు రోమన్ సామ్రాజ్య వైభవాన్ని ప్రజలకు తెలియజేసి, ఆ వైభవాన్ని పునరుద్ధరించాలని ప్రజలలో తీవ్ర జాతీయవాద భావాన్ని రెచ్చగొట్టాడు. ఈ జాతీయవాదం ఆసియా ఖండానికి కూడా వ్యాపించినది. 'ఆసియా ఆసియా వాసులకే' అను నినాదాన్ని జపాన్ మొదలు పెట్టినది. ఈ తీవ్ర జాతీయవాదము సామ్రాజ్యవాదానికి దారితీసింది. హిట్లర్ జర్మనులు నివసించు ప్రాంతాలను (జర్మనీ వెలుపల ఉన్నవాటిని) జర్మనీలో కలుపుకొనుటకు నిశ్చయించుకున్నాడు. ముస్సోలినీ ప్రాచీన రోమన్ సామ్రాజ్యాన్ని [illegible]

4. జాత్యహంకారము: రెండో ప్రపంచ యుద్ధానికి జర్మనీ, ఇటలీ, జపానులలో వెల్లువెత్తిన జాత్యహంకారం (racial superiority) కూడ ఒక కారణమే. హిట్లర్,

ఫాసిస్టులనీ, నాజీలు తమ జాతులు ప్రపంచంలోని మిగతా అన్ని జాతుల కంటే గొప్పవి కనుక, వాటిని (ఇతర జాతులను) జయించి పాలించే హక్కు తమకు ఉందని ప్రకటించి, తమ దేశాల ప్రజలను ఆ ప్రాతిపదికపై రెచ్చగొట్టి పబ్బం గడుపుతున్నారు. కానీ వారు ముగ్గురూ మిత్రులుగానే ఉండేవారు. తమ మూడు జాతులలో ఏ జాతి గొప్పదనే విషయం వారెన్నడూ తేల్చుకోలేదు. తమ దేశాల ప్రజలను మాత్రం జాత్యహంకార భ్రమలో ముంచి, ఇతర రాజ్యాలపై దురాక్రమణలకు దారితీసేలా చేసిన యుద్ధాలకు సమిధలుగా ఉపయోగించుకున్నారు.

వలసవాదము: జర్మనీ, ఇటలీ, జపాన్లు పారిశ్రామికంగా అభివృద్ధి అయిన దేశాలు. అవి ఉత్పత్తి చేసే సరుకులకు మార్కెటింగ్ కోసము, వాటి పరిశ్రమలకు అవసరమైన ముడిసరుకులను సరఫరాచేసే నిమిత్తం వాటికి వలస ప్రాంతాల అవసరం చాలా ఉంది. అయితే జర్మనీకి వర్సైల్స్ సంధి వల్ల 1919 లో ఉన్న వలసలన్నీ కోల్పోయింది. వలసలపై ఆశలతో మొదటి ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న ఇటలీ, విజేత అయినప్పటికీ కూడా అదనంగా ఏమీ లభించక తీవ్ర ~~నిరాశ~~ ఆశాభంగం చెందివుంది. ~~జపాన్‌కు లభించిన~~ వలసలు ఆసియా, ఆఫ్రికాలలో విస్తృత వలస రాజ్యాలున్న బ్రిటన్, ఫ్రాన్స్‌లు తమ వలస రాజ్యాలను కోల్పోవటానికి ఏ మాత్రం ఇష్టపడలేదు. ఇహ జపాన్ విషయానికి వస్తే, దానికి లభించిన వలసలు చాలవు. కనుక అవి వలస ప్రపంచాన్ని

తిరిగి పంపించి చెయ్యాలని డిమాండ్ చేస్తూ యుద్ధాస్త్రములను అమ్మనుకోవడంతో రెండో ప్రపంచ యుద్ధం తప్పనిసరైంది.

పసిఫిక్ ప్రాంతంలో తమ సామ్రాజ్యాలను విస్తరింపజేయాలని కోరిక అమెరికాను, జపాన్‌కు కూడా ఉంది. ముఖ్యంగా ప్రపంచం మొత్తంలో అతిపెద్ద మార్కెట్‌గల చైనాపై ఆ రెండు దేశాలు దృష్టి సారించాయి. చైనా మార్కెట్‌లో అమెరికాతో పాలు పంచుకోవటానికి జపాన్ అంగీకరించలేదు. కొరియా, చైనాలను తనతో వదలి, యూరోపియన్ సామ్రాజ్యవాదుల చేతిలోనున్న మిగతా ఆసియా ఖండ వలసల్లో దేశాల్లో తన ప్రాబల్యాన్ని విస్తరింపజేసుకోవాలని జపాన్ USA కు సూచించింది. దీనికి అమెరికా అంగీకరించలేదు. తన ప్రాబల్య విస్తరణ కోసం అది బ్రిటన్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ వంటి దేశాలతో ఘర్షణకు దిగదలుచుకోలేదు. దీని ఫలితంగా జపాన్, అమెరికాల మధ్య వైషమ్యం చివరకు వాటి మధ్య యుద్ధానికి దారి తీసింది.

28.12.03

ప్రజాస్వామ్య, నియంతృత్వాల మధ్య భావసంఘర్షణ:

మొదటి ప్రపంచ యుద్ధానంతరము పాశ్చాత్య రాజ్యములలో ప్రజాస్వామ్య, నియంతృత్వ ప్రభుత్వాల మధ్య తీవ్రమైన భావ సంఘర్షణ (idiological conflict) జరిగినది. నియంతృత్వాలను ప్రజాస్వామ్య దేశాలైన అమెరికా సం.రా., ఇంగ్లండ్, ఫ్రాన్సులు

బద్ధ శత్రువులుగా భావింప, ప్రజాస్వామ్య వ్యవస్థలు నియంతృత్వ దేశాలైన జర్మనీ, ఇటలీ, రష్యా బద్ధ శత్రువులుగా భావించెను. ముస్సోలిని మాటల్లో చెప్పవలెనన్న " ఈ రెండు ప్రపంచాల (ప్రజాస్వామ్య, నియంతృత్వ ప్రపంచాల) సంఘర్షణ మధ్య ఎట్టి సమన్వయానికి రాజీకి తావు లేదు. మేమో (నియంతృత్వాలు) లేక వారో (ప్రజాస్వామ్యమో) ఉండవలెను"

S. Q. 200 words

[The struggle between the two worlds can permit no compromise, either we or they - Mussolini]

కమ్యూనిజమ్ వ్యాప్తి : రష్యాలో లెనిన్ నాయకత్వాన ఏర్పడిన కమ్యూనిస్టు ప్రభుత్వము 1919లో కమ్యూనిజమును విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యంగా ప్రకటించడంతో అంతర్జాతీయ భావ సంఘర్షణ తీవ్రతరమైన మలుపు తిరిగెను. ప్రజాస్వామ్య వ్యవస్థలను, పెట్టుబడి దారీ వ్యవస్థ ప్రాతిపదికగా ఏర్పడిన ఫాసిస్టు, నాజీస్టు నియంతృత్వాలను రష్యా బద్ధశత్రువులుగా పరిగణించెను. కమ్యూనిజమ వ్యాప్తి నరికట్టుటకు, ఇతర దేశాలు రష్యా ప్రాబల్యమునకు లొంగకుండా నిరోధించుటకు హిట్లర్, ముస్సోలిని బద్ధసంకల్పులైరి. జపాన్ కూడ

ఆసియాలో కమ్యూనిజం వ్యాప్తి అరికట్టు నెపంతో
(అంతర్జాతీయ కమ్యూనిస్ట్ వ్యతిరేక)
1936 లో జర్మనీ, జపానులు (Anti-Comintern)
ఒప్పందం చేసుకున్నాయి. 1937 లో ~~ఇటలీ~~
ఇటలీ ~~...~~ జర్మనీ, జపానులతో చేరాయి
కలపడంతో మూడు దేశాలు కలసి రోమ్-బెర్లిన్-టోక్యో
అక్ష రాజ్యాల కూటమి (Axis Powers) గా ఏర్పడ్డాయి.
అక్షరాజ్యాలలోని ప్రతి రాజ్యం ప్రపంచంలో ఒకభాగాన్ని
నిర్దేశించుకొని దురాక్రమణ చేసి జయించాలనే
ప్రయత్నం చేయటం రెండో ప్రపంచ యుద్ధానికి
దారితీసింది.

స్పెయిన్ అంతర్యుద్ధం: స్పెయిన్‌లో (ఫిబ్రవరి) 1936 లో జరిగిన
ఎన్నికల్లో అతివాదులు విజయం సాధించి అధికారం
చేపట్టారు. కమ్యూనిస్టులు, సిండికాలిస్టులు, అనార్కిస్టులు,
సోషలిస్టులు, బాస్క్ (Basque) వేర్పాటు వాదులు,
కార్మిక నాయకులు మొదలైన వారు అతివాదులలో
ముఖ్యులు. కానీ అతివాదుల ఎన్నికల ప్రజాస్వా
మ్యం జరగకుండా చేయడానికి మితవాదులు
బల ప్రయోగానికి కూడా సిద్ధపడ్డారు. ఉన్నత శ్రేణి
వర్గ అధికారులు, సైనికాధికారులు, భూస్వాములు, ఫాసిస్టులు
రాజపక్షవాదులు మితవాదులలో ముఖ్యులు. 1936
అక్టోబరులో సైనికాధికారులు జనరల్ ఫ్రాన్సిస్కో ఫ్రాంకో
నాయకుడిగా ఎన్నుకొని అతని నాయకత్వంలో
ఈ మితవాదులు తిరుగుబాటు చేయడంతో
స్పెయిన్‌లో భయంకరమైన అంతర్యుద్ధం

ప్రారంభమైంది. ప్రభుత్వ పక్షం వారిని లాయలిస్టులని, రిపబ్లికనులని పేరు. తిరుగుబాటుదారులకు నేషనలిస్టులని పేరు. నేషనలిస్టులు ఫాసిజం వైపు మొగ్గు చూపారు.

సోవియట్ యూనియన్, స్పెయిన్ లోని అంతర్యుద్ధాన్ని అవకాశంగా తీసుకుని దాన్ని కమ్యూనిస్టు రాజ్యంగా మార్చాలని ఆశించింది. అది అవసరమైన సరఫరాలు అందించటమే కాక, సలహాదారులను కూడా స్పెయిన్‌కు పంపించింది. స్పానిష్ రిపబ్లిక్‌ను అభిమానించేందుకు ఇతర దేశాల కమ్యూనిస్టులు కూడా స్వచ్ఛంద సైనికులను స్పెయిన్‌కు పంపించారు. అలాగా స్లావియా, ఇతర దేశాలు కూడా స్పానిష్ రిపబ్లిక్‌కు చాలా మద్దతు అందించాయి. పశ్చిమ ఐరోపియన్ దేశాల నుంచి లాయలిస్టులకు

స్పెయిన్‌లో యుద్ధం చేస్తుంటే యుద్ధం తలెత్తే లాభాలను అక్షరాజ్యాలు గ్రహించాయి. నేషనలిస్టులు అంతర్యుద్ధంలో విజయం సాధిస్తే ఫ్రాన్స్‌తో వారు తప్పనిసరిగా శత్రుభావం వహిస్తారు కనుక స్పానిష్ - ఫ్రెంచ్ సరిహద్దున ఫ్రెంచి సైన్యం తరలవలసి ఉంటుంది తమక రైన్ (Rhine) వద్ద ఫ్రెంచి వారి స్థితి బలహీనపడుతుంది స్పెయిన్‌లో ఫాసిస్ట్ ప్రభుత్వం ఏర్పడితే మెడిటరేనియన్‌లో ఫ్రెంచి, బ్రిటిష్ వారికి

అన్ని విధాలా అంతరాయం కలుగకుండ నిర్బంధం లాంటివి పెండిటురానియనే పైన, ఉత్తర ఆఫ్రికాపైన ఆరాను తేని అధికారం సంపాదించాలనో వచ్చుని ముస్సోలినీ ఆశించాడు. అంతే కాక స్పెయిన్ లో లభ్యమయ్యే ముడి ఇనుము, రాగి, సీసం, నాగం, పాదరసం, ఇతర ఖనిజ సంపద అవసరాల వారికి అందుబాటులోకి వస్తుంది. అందువల్లనే ఫ్రాంకోకు సహాయంగా హిట్లర్, ముస్సోలినీలు స్పెయిన్ లో సైన్యాన్ని యుద్ధ సామగ్రిని విపరీతంగా తరలించారు. వీరు శతఘ్నులను, విమానాలను, మందుగుండు సామగ్రిని భారీగా స్పెయిన్ లోకి దార్లించారు. సైనికశిక్షితుల సహాయం చేయడానికి ఇటలీ, జర్మనీల నుంచి పెద్ద సంఖ్యలో సాంకేతిక నిపుణులు, వాలంటీర్లు స్పెయిన్ పై వచ్చిపడ్డారు. 2 రెండు లక్షలమంది ఇటాలియన్ సైనికులు స్పెయిన్ అంతర్యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారని ఒక బ్రిటిష్ పాత్రికేయుడు రాశాడు. జర్మనీ యొక్క వాయుసేన కు అంతర్యుద్ధంలో ప్రముఖపాత్ర నిర్వహించింది. ఈ పరిస్థితుల వల్ల స్పానిష్ అంతర్యుద్ధం అంతర్జాతీయ సంఘర్షణగా మారింది. కమ్యూనిస్టు వ్యతిరేక పోరాటంగా దీన్ని పరిగణించారు. ఇలాంటి పరిస్థితులలో బ్రిటన్, ఫ్రాన్సులలో ప్రజాభిప్రాయం, స్పెయిన్ అంతర్యుద్ధం పట్ల చీలి ఉన్నది. కాథలిక్కులు స్పెయిన్ లో కమ్యూనిస్టు రాజ్యస్థాపనకు ప్రయత్నిస్తారు కావున వారి ప్రయత్నాలు సాగనీయరాదని మత వాదులు భావించారు.

② ముస్సోలినీ శతఘ్నులను, విమానాలను, స్పెయిన్, ఇటాలియన్ సైన్యాన్ని తరలించాడు.

ఇటువంటి పరిస్థితులలోను ఫాసిస్టు శక్తులను
స్పెయిన్లో అధికారానికి రాకుండా చేయాలని
ఉదారవాద రాజకీయ వేత్తలు పట్టు బట్టారు.
(బ్రిటన్లో అధికారంలో ఉన్న చాంబర్లిన్, ఫ్రాన్సులో
అధికారంలో ఉన్న డాలడియర్ (Daladier)
నాజీలను, ఫాసిస్టులను ప్రతిఘటించకుండా,
వారినేవిధంగానైనా బుజ్జగించాలనే మనస్తత్వం
గలవారు. స్పెయిన్లో జరుగుతున్న యుద్ధం
అంతర్యుద్ధంగా భావించి, ప్రత్యక్షంగా కానీ,
పరోక్షంగా కానీ, ఏ పక్షానికీ ఎలాంటి సహాయం
చేయకూడదనే సిద్ధాంతాన్ని వారు ప్రతిపాదించారు.
ఈ సిద్ధాంతాన్ని నాజీలు, ఫాసిస్టు గౌరవిస్తే
లాయలిస్టులకు తప్పనిసరిగా విజయం లభించేది.
కాని వారు నేషనలిస్టులకు అన్నిరకాల సహాయాలను
తరలించారు. చివరకు స్పానిష్ అంతర్యుద్ధంలో
ఫ్రాంకో నాయకత్వంలోని నేషనలిస్టులకే విజయం
ప్రాప్తించింది. (1939 లో).

బ్రిటిష్, ఫ్రెంచి విధానాన్ని అమెరికా
స్పెయిన్లో అనుసరించింది. ~~ఆంతరంగికంగా~~
~~(internally)~~ ఈ విధానం వల్ల ఆంతరంగికంగా
అమెరికన్ ప్రభుత్వం విమర్శలకు గురైంది.
ఫ్రాంకో 1939 లో అధికారం చేపట్టిన నెలలోపలే
ఫ్రాంకో ప్రభుత్వాన్ని అమెరికా గుర్తించింది. ద్వితీయ

అమెరికన్ ప్రజాస్వామ్యవాదులలోని వారి మనస్సులో స్పానిష్ అంతర్యుద్ధం పట్ల ఏ విధంగా ఉన్నదో అర్థం అవుతుంది.

స్పానిష్ అంతర్యుద్ధంలో నానాజాతి సమితి ఏ మాత్రం చొరవ చూపలేదు. సామ్యవాదులు అనేక విజ్ఞాపనా పత్రాలు పంపుకున్నా, యూరోపియన్ శక్తులపై ఉన్న నానాజాతి సమితి, స్పెయిన్‌లో విదేశీ జోక్యం పనికిరాదనే బ్రిటిష్, ఫ్రెంచ్ ప్రతిపాదనను సమర్థించి, అంతటితో తన పాత్ర ముగిసిందని భావించి ఊరుకున్నది.

<u>స్పానిష్ అంతర్యుద్ధ పరిణామాలు</u>: మూడు సంవత్సరాలు పాటుసాగిన స్పానిష్ అంతర్యుద్ధం (1936-39) వల్ల 10 లక్షల మంది దాకా మరణించటమో, క్షతగాత్రులు కావటమో, దేశ బహిష్కరణకు గురికావటమో జరిగింది. <u>ఆస్తినష్టం</u> మిలియనుల డాలర్లలో ఉంటుందని అంచనా. ఎనిమిది సంవత్సరాల అనంతరం స్పెయిన్‌లో రెండో రిపబ్లిక్ అంతరించింది. ఫాసిస్టు పోకడలున్న మిలిటరీ నియంతృత్వం స్పెయిన్‌లో ఏర్పడింది. ప్రజల నిస్పృహ, నిస్సహాయత, ఆర్థిక ఇబ్బందులు భరించరానివయ్యాయి.

అంతర్జాతీయ సంబంధాలు, ఈ అంతర్యుద్ధం వల్ల పూర్తిగా చెడిపోయాయి. జర్మనీ, ఇటలీలు

సాయం ~~అందించిన~~ అందించిన సోషలిస్టులు
విజయం సాధించడంతో ఆ దేశాల ప్రతిష్ట
ఇనుమడించింది. ఇది ఆ దేశాల భవిష్యత్తులో
జరుగనున్న దురాక్రమణలకు నాంది మాత్రమేనని
మరువరాదు. కామింటర్న్ వ్యతిరేక కూటమిలో
చేరడానికి ఫ్రాంకో అంగీకరించినందువల్ల
బెర్లిన్-రోమ్-టోక్యో అక్షరాజ్య కూటమికి
బలం చేకూరినట్లయింది. ఫాసిస్టు ఫ్రాంకోను
సమన్వయంతో ఎదిరించలేక పోయినందువల్ల
సోవియట్ యూనియన్, బ్రిటన్, ఫ్రాన్స్‌ల మధ్య
సైద్ధాంతిక, రాజకీయ భేదాలున్నట్లు పరిశీలకుల
తేటతెల్లమయింది. ఫ్రాన్స్, బ్రిటన్, అమెరికా
ఫ్రాంకో ప్రభుత్వానికి గుర్తింపు ఇచ్చినందువల్ల, లాంఛ
వారు పరోక్షంగా ఫాసిజానికి ప్రోత్సాహం
ఇచ్చినట్లు పరిశీలకులు భావించారు. ఇది
తరువాతి కాలంలో ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా
పరిణమించింది. స్పెయిన్‌లో కమ్యూనిస్టు
రాజ్యం ఏర్పడక పోయినప్పటికి సోవియట్
యూనియన్ నిరుత్సాహం చెందింది.

⊗ స్పానిష్ అంతర్యుద్ధం, ప్రాబల్యశక్తి
రాజకీయాల (power politics) ప్రధాన పాత్ర
వహించి, రెండో ప్రపంచ యుద్ధ కారణాల్లో

⊗ స్పెయిన్ అంతర్యుద్ధం 1936 జూలై 18-19న స్పెయిన్ ప్రభుత్వం ప్రారంభించారు.
గా సైన్యం తిరుగుబాటు చేసింది.

చిత్రపడింది. ఈ అంతర్యుద్ధం వల్ల అక్షరాజ్యాల సంఘీభావం దృఢమైంది. జర్మనీ, ఇటలీలను ఉపేక్షించే విధానం అవలంబించినందువల్ల ఫ్రాన్స్, బ్రిటన్ పరిస్థితి బలహీనమైంది. పైగా అక్షరాజ్యాలు భవిష్యత్తులో తమ దురాక్రమణలను అడ్డు ఉండదనే అభిప్రాయానికి వచ్చి వీలుపడింది. స్పానిష్ అంతర్యుద్ధంలో తమ దేశాల్లో ఉత్పత్తి అవుతున్న ఆయుధాలను, తమ సైనిక వ్యూహాలను పరీక్షించి పెట్టడానికి జర్మనీలకు, ఇటాలియన్లకు మంచి అవకాశం లభించింది. అందువల్లనే ఈ అంతర్యుద్ధాన్ని, త్వరలో భారీ స్థాయి మీద భారీ స్థాయిలో (ప్రపంచవ్యాప్తంగా) అతిపెద్ద యుద్ధానికి (రెండవ ప్రపంచయుద్ధానికి) డ్రెస్ రిహార్సల్ లాంటిదని కొందరు విమర్శకులు వర్ణించారు. స్పెయిన్ లో ఫాసిజం విజయం, జపాన్ కు మధ్యప్రాచ్యంలో దురాక్రమణ జరపడానికి ప్రోత్సాహమిచ్చింది. చైనాలో జపాన్ దురాక్రమణను అడ్డుకునేవారు లేకుండా పోయింది. చివరకు చైనాలో జపాన్ దురాక్రమణ రెండవ ప్రపంచ యుద్ధంలో అంతర్లీనమైంది.

అందువల్ల అక్షరాజ్యాలవారి విజృంభణకు, పశ్చిమదేశాలవారు స్పానిష్ అంతర్యుద్ధంలో రిపబ్లికన్ల పట్ల అనుసరించిన అనుచిత వైఖరి కూడా కారణమని విజ్ఞులు భావించడంలో తప్పులేదు.

జాతీయ మైనారిటీల (national minorities) సమస్య:

వర్సైల్స్ సంధి, ~~మరి~~ మరికొన్ని శాంతి సంధులు (1919-20) ఎన్నో అల్ప సంఖ్యాక జాతులను సృష్టించాయి. చాలా సందర్భాల్లో విభిన్న జాతులను ఒకే దేశంలో ఉంచడం జరిగింది. దీని ఆసరాగా తీసుకొని తరువాత కాలంలో ఫాసిస్టు సిద్ధాంతకర్తలు వారి మధ్య పరస్పర విద్వేషాన్ని, అసంతృప్తిని రెచ్చగొట్టారు. చాలా దేశాల్లో అల్పసంఖ్యాక జాతుల్లో ద్వేషం, అసంతృప్తి ప్రబలాయి. జర్మన్ జాతివారు నివసించే ఆస్ట్రియా, డాన్జిగ్, సుడెటెన్‌లాండ్ మొదలైన ప్రాంతాలన్నింటిని జర్మనీలో కలిపేయాలనే లక్ష్యంతో హిట్లర్ ఒక పథకం ప్రకారం పనిచేశాడు. జర్మనీ అసంతృప్తిని ఆసరాగా తీసుకొని ఆస్ట్రియా, సుడేటెన్‌లాండ్, జెకోస్లోవేకియాలను కబళించాడు. పిమ్మట పోలాండ్‌పై దండెత్తటంతో రెండో ప్రపంచ యుద్ధం అనివార్యమైంది.

war of nerves

ఆర్థిక మాంద్యం - ఆర్థిక జాతీయవాదం: మొదటి ప్రపంచ యుద్ధం ఐరోపా ఆర్థిక వ్యవస్థను బాగా దెబ్బతీసింది. దీనికి తోడు 1929లో ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడిన ఆర్థిక మాంద్యంతో ఆర్థిక సంక్షోభం ఏర్పడింది. దీని అధిగమించి ఆర్థిక ప్రగతిని సాధించడానికి అనేక ఐరోపా రాజ్యాలు దిగుమతులపై ఎక్కువ సుంకాలను విధించాయి. తద్వారా తమ పరిశ్రమలను కాపాడు-కోవాలనుకున్నాయి. స్వదేశీ వస్తువులను వాడేటట్లు

వాదాలని విదేశీ వస్తువులను బహిష్కరించాలని
నిషేధించినవి. రష్యా విధానం జాతీయతను వృద్ధిపరచి
వివిధ దేశాల రాజకీయ సత్సంబంధాలను సన్నగిల్ల
చేసినది.

జర్మనీ ఆయుధీకరణ: రెండవ ప్రపంచ యుద్ధమునకు
ప్రముఖ కారణము జర్మనీ ఆయుధీకరణ. వర్సైల్స్ సంధి
నిబంధనలను లోసిరాజని హిట్లర్ ఆయుధ బలమును
పెంపొందింప సాగెను. జర్మనీ యందు నిర్బంధ సైనిక శిక్షణ
ప్రవేశ పెట్టి సైనిక బలమును దాదాపు 7 లక్షలకు పెంచెను.
యుద్ధనౌకలను, జలాంతర్గాములను సమకూర్చుకొని నౌకాబలంలో
ఇంగ్లాండ్ తర్వాత రెండో శక్తిగా జర్మనీ తయారైంది.
అట్లే విమానాలను, ఆపాకులు, ఫిరంగులు టాంకులను
కూడ సమకూర్చుకొని జర్మనీని ప్రపంచములోనే
బ్రహ్మాండమైన శక్తిగా రూపొందించెను. జర్మనీ
ఆయుధీకరణను పసిగట్టినంతనే ప్రతి రాజ్యము నిరాయుధీకరణ,
శాంతి అను నినాదములను ప్రవచించినను స్వీయ రక్షణార్థము
అను నెపమున తమ సాయుధ బలమును పెంపొందించుకొనసాగెను.
ఉదాహరణకు జర్మనీ తయారు చేసే ప్రతి యుద్ధనౌకకు,
ఇంగ్లండ్ రెండు యుద్ధనౌకలను తయారుచేసింది. ఇట్లు
విరోధాలతో ఆయుధ పోటీ ప్రారంభమైంది. జర్మన్ రక్షణ
శాఖ మంత్రి గోరింగ్ ఆహారం కంటే తుపాకులు ముఖ్యం
అని బహిరంగంగా ప్రకటించాడు.

ఆయుధీకరణ తప్పనిసరిగా యుద్ధాలకు
దారి తీస్తుంది. ఆయుధం కొంతవరకే మానవుని మాట
వింటుంది. ఆ తరువాత మానవుడు దాని ఆదేశాలను

కరసావహించవలసి వస్తుంది. ఎంతో ధనాన్ని వెచ్చించి ఆయుధ సంపదను ఉత్పత్తి చేసిన తర్వాత దానికి పని చెప్పకపోతే అది ఊరుకోదు. ఏ ఇతర దేశంపైనైనా ప్రయోగిస్తే లబ్ధి కలుగుతుందని ఉత్పత్తిదారునికి ప్రబోధిస్తుంది. అతని అహంకారాన్ని, దురాక్రమణ బుద్ధిని ప్రకోపింపజేస్తుంది. హిట్లర్ విషయంలో ఇదే జరిగింది.

నిరాయుధీకరణ ఒప్పందాల విఫలం: శాంతి ఒప్పందం (1919-20) జర్మనీని పూర్తిగా నిరాయుధీకరణ గావించింది. మిత్రరాజ్యాలు తాము కూడ అట్టి నిరాయుధీకరణను చేపడతామని ప్రతిజ్ఞ పూని దీని కోసం ఒక సాధారణ పథకం తయారు చేసేందుకు చర్చలు జరపాలని నిర్ణయం చేశాయి. నిరాయుధీకరణ గురించి నానాజాతి సమితి ఆధ్వర్యంలోను, విడివిడిగా చాలా సమావేశాలు జరిగినవి కాని ఫలితం శూన్యమే. జర్మనీ, తన విషయంలో జరిగినట్లుగానే, వారి విషయంలో కూడ నిరాయుధీకరణ జరగాలని మిత్రరాజ్యాలను కోరింది కాని ఏమీ ఫలితం లేదు. అగ్రరాజ్యాలు నిరాయుధీకరణను పట్టించుకోక పోవడంతో జర్మనీ ఆయుధీకరణ చేపట్టి శక్తివంతమైన దేశంగా ఎదిగింది. ఇదే ప్రపంచ యుద్ధానికి దారితీసింది.

సంధుల ఉల్లంఘన: మరో ప్రపంచ యుద్ధ నివారణ-కోసం వివిధ దేశాలు అనేక సంధులు చేసుకున్నాయి. కాని అవే వాటిని ఉల్లంఘించాయి. ఈ సంధుల ఉల్లంఘనే

రెండో ప్రపంచ యుద్ధానికి ఒక కారణం. జర్మనీ దాడి
నుంచి సమిష్టిగా ఎదుర్కోవాలనే ధ్యేయంతో
ఫ్రాన్స్ వివిధ దశలలో పోలెండ్, రుమేనియా,
చెకోస్లోవేకియా, యుగోస్లేవియా, సోవియట్
యూనియన్‌తో రక్షణ ఒప్పందాలు చేసుకొంది.
అంతర్జాతీయ వివాదాల పరిష్కారానికి ఏ
పరిస్థితులలోనూ యుద్ధాన్ని సాధనంగా ఉపయోగించకూడదని
1928లో అ.సం.రా తో ఫ్రాన్స్ ఒక ఒప్పందం
చేసుకొంది. దీనినే కెల్లాగ్-బ్రియాండ్ ఒప్పందం
అంటారు. తొలుత ఇది ద్వైపాక్షిక ఒప్పందం అయినా,
తర్వాత బహుళ దేశాల మధ్య ఒప్పందంగా మారింది.
1930 నాటికి ఈ ఒప్పందంపై 65 దేశాలు సంతకం
చేశాయి. కాని జపాన్, ఇటలీ, జర్మనీ దేశాలు
యుద్ధానికి దిగితే ఫ్రాన్స్‌తో సహా ఏ దేశమూ
కిక్కురుమనలేదు. యుద్ధాలను నివారించడానికి
1924లో బ్రిటన్, ఫ్రాన్స్‌లు జెనీవా ప్రోటోకాల్ అనే
ఒప్పందాన్ని చేసుకున్నాయి. కాని ఆ మరుసటి
సంవత్సరమే 'లోకర్నో' ఒప్పందం ద్వారా వెర్సైల్స్
సంధికి తిలోదకాలిచ్చి. ఆ సంధి (వెర్సైల్స్)
నిర్ణయించిన తన తూర్పు సరిహద్దును అతిక్రమించడానికి
జర్మనీకి పచ్చజెండా ఊపాయి. జర్మనీ కమ్యూనిస్టు
రష్యాపై దాడి చెయ్యాలని కాంక్షిస్తూ, చేస్తుందని
ఆశిస్తూ ఆ రెండు రాజ్యాలు చేసిన ఘోర తప్పిదమిది.
అదే విధంగా జర్మన్ దురాక్రమణను నివారించడానికి

లూను (ప్రయున, ఫ్రాన్సులతో చేసుకున్న ఒప్పందాలను ముస్సోలినీ పాటించలేదు. వాషింగ్టన్ సమావేశాలలో చైనా సర్వస్వతంత్ర ప్రతిపత్తికి, ప్రాదేశిక సమగ్రతకు హామీ ఇస్తూ ఒప్పందాలు చేసుకున్న జపాన్ వాటిని ఆ తరువాత ఖాతరు చెయ్యలేదు. ఇక హిట్లర్ విషయంలో వేరే చెప్పనవసరమే లేదు. వర్సైల్స్ సంధిని ఉల్లంఘించి ఆయుధీకరణను చేపట్టాడు. రైన్‌లాండ్ ను సైనికీకరించాడు. ఆస్ట్రియా, జెకోస్లోవేకియాలను ఆక్రమించాడు. పోలెండ్‌తో చేసుకున్న 10 సం॥ నిరాక్రమణ సంధిని ఉల్లంఘించి దానిపై దాడి చేశాడు. సంధుల ఉల్లంఘనను పట్టించుకున్న నాథుడే లేకపోయాడు.

అంతర్జాతీయ సమస్యల్లో దురాక్రమణలు: ఆర్థిక, సైనిక శక్తులను కూడగట్టుకున్న నియంతృత్వ రాజ్యాలు తమ ఆశయానుసారంగా సామ్రాజ్యాలు స్థాపించడానికి దురాక్రమణలకు పూనుకున్నవి.

a) జపాన్ చే మంచూరియా ఆక్రమణ: ఈ దురాక్రమణలను మొదట జపాన్ ప్రారంభించినది. జపాన్ 1931లో చైనాను ఆక్రమించి, మంచూరియాను జయించినది. ఈ చర్యను నానాజాతి సమితి విమర్శించగా, జపాన్ సమితినుంచి వైదొలగినది.

29.12

ఇటలీచే ఇథియోపియా (అబిసీనియా) ఆక్రమణ: 1935లో ముస్సోలినీ ఇథియోపియాను ఆక్రమించెను.

ఇథియోపియా రాజు ఇటలీ దురాక్రమణను నానాజాతి
సమితికి నివేదించగా, ఇటలీ సమితి నుంచి వైదొలగినది.

హిట్లర్ దురాక్రమణలు : లోకార్నో కాలంలో. ఇట్టి స్థితిలో జర్మనీ కోల్పోయిన భాగాలను తిరిగి సంపాదించవలెనని 1935లో హిట్లర్ తటస్థ ప్రాంతమైన రైన్‌లాండ్‌ను ఆక్రమించుకున్నాడు. 1938లో ఆస్ట్రియాపై దండెత్తి దాన్ని జర్మనీలో కలిపినాడు. తరువాత జెకొస్లోవేకియా రాజ్యంలోని సుడెటన్‌లాండ్ ప్రాంతంలో జర్మనులు ఎక్కువ ఉన్నారని, ఆ ప్రాంతాన్ని తనకు దత్తం చేయవలసినదిగా జెకొస్లోవేకియాను కోరాడు.

మ్యూనిక్ సమావేశము : జెకొస్లోవేకియాలో యుద్ధప్రమాదాన్ని తొలగించడానికి. బ్రిటిష్ ప్రధాని ఛాంబర్లేన్ ఐరోపా రాజ్యాలతో ఒక సమావేశాన్ని మ్యూనిక్‌లో ఏర్పాటు ~~చేశాడు~~ చేసి, సుడెటన్‌లాండ్‌ను జర్మనీకిచ్చి మిగిలిన జెకొస్లోవేకియా స్వాతంత్ర్యానికి భంగం లేకుండా ఉండునట్లు అందరిచేత అంగీకరింపజేశాడు. కాని హిట్లర్ ఆ ఒప్పందాన్ని తోసిరాజని 1939 జెకొస్లోవేకియానంతటిని ఆక్రమించాడు. దీనితో బ్రిటిష్ విధానం విఫలమైనది.

29.12.03 నానాజాతి సమితి వైఫల్యం : వర్సెయిల్స్ సంధిని పరిరక్షించే బాధ్యత నానాజాతి సమితిది. కాని అది బ్రిటన్, ఫ్రాన్సుల చేతిలో కీలుబొమ్మగా మారినందున ఆ రెండు దేశాలు జర్మనీ, ఇటలీ, జపానుల పట్ల మెతక వైఖరి ప్రదర్శించడం వలన, ఆ దేశాలు చేపట్టిన దురాక్రమణలను నివారించలేకపోయింది. జపాన్ 1931లో

మంచూరియాపైన, 1937 లో చైనాపైన దాడి చేసినా, ఇటలీ 1936 లో అబిసీనియా (ఇథియోపియా) పైన దాడి చేసినా, జర్మనీ 1938 లో ఆస్ట్రియా పైన, 1939 లో జకోస్లోవేకియా పైన దురాక్రమణను జరిపినా నిస్సహాయస్థితిలో చూస్తూ కూర్చుంది. అట్లే 1936-39 మధ్య జరిగిన స్పెయిన్ అంతర్యుద్ధంలో రిపబ్లికన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం చేస్తున్న సేనలకు విదేశాలు సహాయం చేస్తున్నా నానాజాతి సమితి ఏ చర్య తీసుకోలేక పోయింది. విదేశీ జోక్యాన్ని నివారించలేక పోయింది. నిరాయుధీకరణను ప్రభుత్వాలు కూడ ప్రోత్సాహించలేక పోయింది. అమెరికా అణ్వాయుధాలు కూడా తయారు చేసినది. బ్రిటన్, ఫ్రాన్సులను విడిచించి నిలవగలిగిన అమెరికా, సోవియట్ యూనియన్లు నానాజాతి సమితిలో సభ్యదేశాలు కాకపోవడం ఆ సంస్థ బలహీన పడటానికి కారణమైంది. సమితికి స్వంత సైన్యం, ఆర్థిక స్తోమత లేక అది ఏమీ చేయలేక పోయినది. దాని నిస్సహాయకత్వం బయటపడగా హిట్లర్ కూడ దురాక్రమణను ప్రారంభించుకున్నారు. ప్రపంచ యుద్ధాలను నివారించాలంటే బలీయమైన అంతర్జాతీయ సంస్థ ఉండాలి. అటువంటి సంస్థ లేకపోవడం రెండో ప్రపంచ యుద్ధానికి దారితీసింది.

ఇంగ్లండ్ ఫ్రాన్సుల బుజ్జగింపు వైఖరి: ప్రత్యేకించి చూస్తే హిట్లర్ చేపట్టిన దురాక్రమణ: యుద్ధ ప్రారంభం:

[illegible] లిథువేనియా, మెమెల్ నగరు ఆక్రమించి.

హిట్లర్ పోలెండ్ పై దాడి చేశాడు. మ్యూనిక్ ఒప్పందాన్ని
లూసిరాజన్న హిట్లర దురాక్రమణలను. ఇంగ్లాండ్
ఎదిరించ నిశ్చయించుకొంది. తన సంతృప్తిపరచే
వైఖరిని విడనాడింది. ఈ కారణంగా పోలెండ్ పై
దాడి చేస్తే సహించనని ఇంగ్లాండ్ ప్రకటించింది.
అయినప్పటికి ఇంగ్లాండ్ మాటను ఖాతరు చేయకుండా
1939 ఆగష్టులో ఈ సోవియట్ యూనియన్ తో
నిర్వ్యూహ సంధి (Treaty of Non-agression) చేసుకొని
1939 సెప్టెంబరు 1న పోలెండ్ పై దండెత్తాడు. పోలెండ్ పై
దురాక్రమణను ప్రతిఘటించుటకు ఫ్రాన్స్, ఇంగ్లాండులు
1939 సెప్టెంబర్ 3 వతేదీన జర్మనీ పై యుద్ధం
ప్రకటించినవి. దీనితో రెండవ ప్రపంచ యుద్ధం
ప్రారంభమైనది. హిట్లర్ దురాక్రమణలు రెండవ
ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణమైనవి.

ఇంగ్లాండ్, ఫ్రాన్స్ల తృప్తిపరచే వైఖరి లేదా బుజ్జగించే
వైఖరి (appeasement policy): అంతర్జాతీయ
సంధులను ఉల్లంఘించి నానా [illegible] సమితిని ధిక్కరించి
జర్మనీ, ఇటలీ, జపానులు దురాక్రమణ చర్యలకు
పూనుకొని నెత్తుకురాగలగటానికి, బ్రిటన్, ఫ్రాన్స్లు
ఆ దేశాలపట్ల వహించిన తృప్తిపరచు వైఖరి లేదా
బుజ్జగింపు విధానమే కారణమని చెప్పవచ్చు.
కమ్యూనిజం నాశనం కావడమే బ్రిటన్, ఫ్రాన్స్లకు
ఆనందం. హిట్లర్, అతని అనుచరులు కమ్యూనిస్టు రష్యాను

మున్ని బరువులూ కమ్యూనిజాన్ని రూపుమాపడమే
తమ లక్ష్యమని ప్రగల్భాలు పలుకుతూ ఉండేవారు.
జపాన్ సైనిక నియంతృత్వ వాదులు, ముస్సోలినీ
కూడా ఇదే విధంగా ప్రసంగించేవారు. దీనికి
సాక్ష్యంగా ఆ మూడు దేశాలు కమ్యూనిస్టు వ్యతిరేక
కూటమిని ఏర్పరచాయి. దీనిలో ఆనందపడిపోయిన
బ్రిటిష్ ప్రధాని, ఫ్రెంచి ప్రధానులు (నెవిల్లీ ఛాంబర్ లేన్,
దలదియరలు) వెర్సైల్స్ సంధిని పాతిపెట్టి, చైనాను
జపాన్‌కి, అబిసీనియాను (ఇథియోపియాను) ఇటలీకి,
ఆస్ట్రియా, జెకోస్లోవేకియాలను జర్మనీకి ఇచ్చివేశారు.
ప్రజాస్వామ్య దేశాలైన బ్రిటన్, ఫ్రాన్సులు అడుగడుగునా
లొంగుబాటు వైఖరి ప్రదర్శించాయి. మ్యూనిక్
ఒప్పందం లొంగుబాటు వైఖరికి పరాకాష్ఠ.
కమ్యూనిజంపై ద్వేషమే ఈ ఒడంబడికకు కారణం.
ఈ ఒప్పందంవల్ల ఫ్రాన్స్ సైనిక పాటవం పూర్తిగా
తగ్గిపోయింది. మ్యూనిక్ ఒప్పందమే రెండవ
ప్రపంచ యుద్ధానికి దారితీసిందని చెప్పవచ్చు.
జెకోస్లోవేకియాను హిట్లర్‌కు అప్పగించి ఇంగ్లాండ్,
ఫ్రాన్సులు ప్రపంచశాంతికి, ప్రజాస్వామ్య విలువలకు
చాలా ద్రోహం చేశాయి. స్వేచ్ఛా ప్రపంచానికి
ప్రతినిధులమని గొప్పలు చెప్పుకున్న బ్రిటన్,
ఫ్రాన్సులు చిన్న చిన్న దేశాలను జర్మనీకి
అప్పచెప్పారు. బ్రిటన్, ఫ్రాన్సులపై చిన్న చిన్న దేశాలకు
నమ్మకం పోయింది.

— o —

Q: What is meant by appeasement? How could such a policy be justified?

Q: What part did it play in international affairs, 1933-9?

Give some examples of appeasement.

జ: ~~దురాక్ర~~ ఆక్రమణదారు రాజ్యాలు (aggressive powers) అయిన జపాన్, ఇటలీ, జర్మనీ-లతో యుద్ధము నివారించుటకు, వాటి అసమంజసం-కాని వాటి కోర్కెలు తీర్చుటకు సిద్ధపడినట్టి (బ్రిటన్, ఫ్రాన్స్) ల వైఖరిని ప్రత్యేకించి వైఖరి లేదా బుజ్జగింపు విధానము అని అన్నారు. (appeasement policy).

ఈ బుజ్జగింపు విధానములో రెండు స్పష్టమైన దశలున్నాయి. అవి:

1. [illegible] దశాబ్దం అర్ధభాగం 1925 నుండి 1937 వరకు మొదటి దశ. ఈ దశలో ఏ విధంగానైనా యుద్ధాన్ని నివారించాలనే ఒక అస్పష్టమైన భావనతో అనేక దురాక్రమణ చర్యలను, వర్సైల్స్ సంధి నిబంధనల ఉల్లంఘనలను బ్రిటన్, ఫ్రాన్సులు అంగీకరించాయి. బ్రిటన్ ఫ్రాన్స్ కు అంగీకారానికి అంత సుముఖంగా ఉండేది కాదు.

ఉదా: a) జపాన్ చే 1931 లో మంచూరియా దురాక్రమణ
b) 1935 లో ఇటలీచే అబిసీనియా (ఇథియోపియా) ఆక్రమణ.
c) జర్మనీ ఆయుధీకరణ.
d) రైన్‌లాండ్ ను తిరిగి ఆక్రమించటం మొదలైనవి.

2. రెండవ దశ 1937 మే లో నెవిల్లే చాంబర్లేన్ (బ్రిటిష్ ప్రధాన మంత్రి) అయిన దగ్గర నుండి 1939 Aug. వరకు అనిచెప్పవచ్చు. చాంబర్లేన్ ఈ బుజ్జగింపు విధానానికి నూతన ఊపిరిని అందించాడు. అతను నియంతలు ఏమి కోరుతున్నారో తెలుసుకొని, అటువంటి సమంజసమైన claims క్లైయిమ్ లను ~~చర్చల ద్వారా~~ బలప్రయోగం ద్వారా కంటే చర్చల ద్వారా తీర్చవచ్చునే విషయం పట్ల గురితో శాంతి కల్లోలం చేయకుండా చూడవ లేనుకునే విధానాన్ని అవలంబించాడు.

బ్రిటన్ యొక్క ఈ బుజ్జగింపు విధాన ప్రారంభం మనకు డావేస్ ప్లాన్ & యంగ్ ప్లాన్ (1929) లలో కనిపిస్తుంది. మొదటి డావేస్ ప్లాన్ ద్వారా జర్మనీ నష్టపరిహారం చెల్లించే విషయం పరిశీలించటానికి ప్రవేశపెట్టబడింది. యంగ్ ప్లాన్ తరువాతి భారంగా ఉన్న యుద్ధ నష్టపరిహారాన్ని £ 6600 మిలియన్ల నుండి £ 2000 మిలియన్లకు తగ్గించింది. లొకార్నో ఒప్పందం (1925) కూడా బుజ్జగింపు విధానానికి మంచి దృష్టాంతము. ఎందుకంటే ఈ ఒప్పందం వెర్సైల్స్ సంధికి విరుద్ధమైనది, అది (వర్సైల్స్ సంధి) నిర్ణయించిన సరిహద్దులను జర్మనీ అతిక్రమించటానికి పచ్చ జండా ఊపినట్లు ఉంది. మ్యూనిక్ సమావేశంలో (1939) ఈ బుజ్జగింపు విధానము పరాకాష్టకు ~~చరమాంకానికి~~ చేరింది. జర్మనీ లో యుద్ధాన్ని నివారించాలని బ్రిటన్, ఫ్రాన్స్

ఎంత పట్టుదలతో ఉన్నాయంటే, చివరకు హిట్లర్‌కి సుడెటెన్‌లాండ్‌ను కానుకగా సమర్పించి, చెకోస్లోవేకియా పతనానికి తెర తీసినవి. ఇటువంటి భారీ రాయితీలు తప్పించినప్పటికీ, ఈ బుజ్జగింపు విధానము విఫలమైంది.

Q: ఈ బుజ్జగింపు విధానము ఎంతవరకు సమంజసము?

జ: ~~జర్మనీని బుజ్జగించినప్పటి సమయంలో~~

జర్మనీ పట్ల బుజ్జగింపు వైఖరి అనుసరించిన సమయంలో దీనికి అనుకూలముగా పెక్కు మంచి కారణములు కలవని పించింది. బుజ్జగించేవారు కూడా (మెక్‌డొనాల్డ్, బాల్డ్విన్ (Baldwin), సైమన్, హోరే మరియు నెవిల్లే చాంబర్లేన్) ఈ వైఖరి సరియైనదేనని విశ్వసించారు. దీనికి క్రింది కారణాలను పేర్కొనవచ్చు.

1) స్పెయిన్ అంతర్యుద్ధంలో జరిగిన భయంకరమైన వినాశనం దృష్ట్యా, మళ్లీ ప్రపంచ యుద్ధం సంభవిస్తే చరిత్ర కనీవినీ ఎరుగని వినాశనం కలుగుతుందనే ఉద్దేశంతో యుద్ధాన్ని నివారించటం అత్యావసరం అని భావించారు. రక్షణలేని నగరాలమీద బాంబులు కురుస్తాయనేది ఒక పెద్ద భయం.

2) మొదటి ప్రపంచ యుద్ధ కారణంగా ఇంకా ఆర్థిక సంక్షోభంలో ఉన్న బ్రిటన్ భారీగా ఆయుధీకరణ చేపట్టే స్థితిలో లేదు. ఇంకో పెద్ద యుద్ధం వస్తే, క్రుంగదీసే [illegible] ఖర్చు భరించే స్థితిలో కూడా లేదు. బ్రిటిష్ ప్రజల అభిప్రాయం కూడా బ్రిటిష్ ప్రభుత్వానికి మద్దతు నిచ్చిందని చెప్పవచ్చు. ఆక్స్‌ఫర్డ్ యూనియన్

1933లో రాజు కొరకు దేశం కొరకు యుద్ధము చేయనని ఓటు వేసినది. 1935 నవంబరులో, భారీ ఆయుధీకరణ చేపట్టబోమని హామీ మీద బాల్డ్విన్ ఆధ్వర్యాన గవర్నమెంటు ఎన్నికలలో భారీ మెజారిటీ గెలిచారు.

2. చాలామంది జర్మనీ, ఇటలీల బాధలు (grievances) యదార్థమైనవేనని భావించారు. వెర్సైల్స్ సంధి జర్మనీకి వెళ్ళ కఠినాతరమైనంగా ఉంటే, గెలిచిన సంధిలో ఇటలీ మోసగింపబడింది. కనుక ఇరు దేశాలపట్ల బ్రిటన్ ఓపిక చూపాల్సిన అవసరం ఉంది. జర్మనీ పరంగా తీవ్రతరమైనంగా ఉన్న వర్సైల్స్ సంధి నిబంధనలను మార్చ వలసివుంది. ఇట్లు చేయటం వల్ల జర్మనీ తిరుగుబాటు చేయవలసిన అవసరం ఉండదని, కాగా ఇది బ్రిటన్-జర్మనీ స్నేహానికి దారితీస్తుందని భావించబడినది.

3. నానా జాతి సమితి నిస్సహాయస్థితిలో ఉంది గనుక, తగవులను (కలహములను) పరిష్కరించుకొనుటకు నాయకుల మధ్య వ్యక్తిగత చర్చలే ఉత్తమ మార్గమని చాంబర్లైన విశ్వసించారు. ఈ విధంగా అతడు హిట్లరను నియంత్రించి, నాగరికునిగా మార్చి, అట్లే ముస్సోలినీ తో బేరసారాలాడి, ఇద్దరినీ అంతర్జాతీయ చట్టములను గౌరవించేట్లు చేయగలమని భావించారు.

4. బ్రిటన్, జర్మనీల మధ్య ఆర్థిక సహకారము ఇరు దేశాలకు మంచిది. బ్రిటన్ గనుక జర్మనీ ఆర్థికంగా పుంజుకోవడానికి తోడ్పడితే, జర్మనీలో అంతర్గత

హింస తగ్గుతుందని భావించబడింది.

5. బ్రిటన్‌లో ముఖ్యంగా బ్రిటిష్ కన్సర్వేటివ్‌లలో (మితవాదులలో) కమ్యూనిష్టు రష్యా అన్న భయము ఉన్నది. వీరిలో చాలామంది హిట్లర్ వల్ల ఉన్న ప్రమాదం కంటే కమ్యూనిష్టుల వల్ల ప్రమాదమే హెచ్చు అని విశ్వసించారు. కమ్యూనిజం పశ్చిమదిశగా వ్యాపించకుండా జర్మనీ రక్షక రాజ్యము వలె అడ్డుకుంటుంది గాన, నాజీజంలో ఇష్టపడని అంశాలేమైనా ఉంటే వాటిని విడిచిపెట్టి కొందరు బ్రిటిష్ రాజకీయవేత్తలు సుముఖత చూపారు. నిజానికి చాలామంది హిట్లర్ అనుకూలవాదులున్నారు. అతని ఘనకార్యాలను శ్లాఘించారు.

6. ఈ వ్యక్తి భావాలన్నింటి వెనుక ఒక నమ్మకం ఉన్నది. అదేమంటే బ్రిటన్ మిలటరీ పరంగా ఎటువంటి చర్యలు తీసుకొనరాదు. ఎందుచేతనంటే ఒకవేళ అట్టి చర్య కనుక ప్రపంచ స్థాయి యుద్ధానికి దారితీస్తే అట్టి యుద్ధానికి బ్రిటన్ ఏ మాత్రం సన్నద్ధంగా లేదు. ఒకే సమయంలో బ్రిటన్ ఒకటి కంటే ఎక్కువ దేశాలతో యుద్ధం చేయగల సత్తా కలిగిలేదని ఈ బ్రిటన్ మిలటరీ ప్రముఖులు చాంబర్లేన్ (ప్రధాని)కి చెప్పారు. USA ఇంకా ఒంటరిగానే ఉండటానికి ఇష్టపడుతున్నది. కాగా ఫ్రాన్స్ ఐకమత్యం లోపించి బలహీనంగా ఉంది. బ్రిటన్‌ని ఎవరూ గౌరవహీనంగా చూడటానికి వీల్లేకుండా చాంబర్లేన్ బ్రిటన్ ఆయుధీకరణను చేపట్టాడు.

30.12.03 ***అంతర్జాతీయ సంబంధాలలో బుజ్జగింపు వైఖరి విఫలం..**

అంతర్జాతీయ సంబంధాలు రూపుదిద్దుకోవటంపై బుజ్జగింపు చాలా బలమైన ప్రభావాన్ని చూపింది. హిట్లరు కాకుండా వేరే ఎవరైనా జర్మనీ ప్రభుత్వాధినేతగా ఉండి ఉంటే ఈ విధానము సఫలమై ఉండేదేమో కాని, హిట్లరుతో ఇది విఫలమైనది. హిట్లర్, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ ల ఈ బుజ్జగింపు వైఖరిని ఆ దేశాల బలహీనతగా భావించి చివరకు పోలెండ్ పై దురాక్రమణకు పాల్పడి రెండో ప్రపంచ యుద్ధం ~~ప్రారంభమవ్వ~~ ప్రారంభించే స్థాయి వరకు వెళ్ళాడని అనేకమంది చరిత్రకారుల నమ్మకం.

ఈ బుజ్జగింపు ముఖ్యంగా బ్రిటిష్ విధానమని చెప్పుకోవాలి. ~~రక్ష విధానంలో~~ విధానానికి ఫ్రాన్స్ ఎల్లవేళలా ఒప్పుకొనలేదు. ~~జర్మనీ~~ రేమండ్ పోయినకేర్ (ఫ్రాన్స్ ప్రధాని) జర్మనీ పట్ల వ్యతిరేక భావంతోనే ఉన్నారు. లూయిస్ బార్తో (Barthou) (1934 లో ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి) హిట్లర్ పట్ల దృఢ వైఖరి ప్రదర్శించి, ~~జర్మనీ వ్యతిరేక గ్రూపును~~ ఇటలీ, USSR లను కలుపుకుంటూ జర్మనీ వ్యతిరేక గ్రూపును ఏర్పాటు చేయాలని అనుకున్నారు. అందువల్లనే అతడు USSR నానాజాతి సమితిలో చేరటానికి ఒత్తిడి చేశాడు. ఫలితంగా USSR 1934 సెప్టెంబర్ లో

సమితి సభ్యురాలైంది. వర్సైల్స్ సంధికి విరుద్ధంగా జర్మనీ ఆయుధీకరణను చట్టబద్ధం చేయడాన్ని ఫ్రాన్స్ తిరస్కరిస్తుందని బ్రిటన్‌కు తెలియజేసింది. దురదృష్టవశాత్తు బార్తౌ హత్యకు గురయ్యాడు (1934 అక్టోబరులో). బార్తౌ తరువాత ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి అయిన పియర్ లావెల్ 1935 మేలో రష్యాతో ఒక సంధి కుదుర్చుకున్నాడు. అయితే ఈ సంధిలో మిలటరీ సహకారానికి ప్రస్తావన లేకపోవటం వల్ల (కమ్యూనిస్టుల పట్ల లావెల్‌కు నమ్మకం లేదు) అది బలహీనమైనది. లావెల్ ముస్సోలినితో మైత్రికి ఆశలు పెట్టుకున్నాడు కాని హోరే-లావెల్ ఒప్పందం విఫలమవడంతో అది నెరవేరలేదు. [బ్రిటిష్ ఫారిన్ సెక్రటరీ అయిన సర్ శామ్యూల్ హోరే, ఫ్రెంచి విదేశాంగ మంత్రి లావెల్‌తో అబిసీనియాలో అధిక భాగం ఇటలీకి ఒప్పగించేందుకు రహస్య ఒప్పందం (హోరే-లావెల్) చేసుకున్నారు గాని, బ్రిటన్‌లో ప్రజావ్యతిరేకత వల్ల అది అర్ధాంతరంగా విరమించుకున్నారు]. దీనితోటి ఫ్రెంచి ప్రజలు వారిలో అతివాద, మితవాద భావాలతో తీవ్రంగా విడిపోయి చీలిక రావడంతో నిర్ణయాత్మక-మైన విదేశాంగ విధానము సాధ్యం కాలేదు. ఫ్రాన్స్‌లో మితవాదులు హిట్లర్‌ను మెచ్చుకోవడంతో, ఫ్రాన్స్ బ్రిటిష్ బుజ్జగింపు వైఖరిని అనుసరించింది.

బుజ్జగింపు వైఖరికి ఉదాహరణలు :-

1) జర్మనీ ఆయుధీకరణను నిలుపు చేయుటకు ఏ విధమైన ఎటువంటి చర్యలు చేపట్టలేదు. లార్డ్ లోథియన్ (Lord Lothian) అను బ్రిటిష్ పెద్దమనిషి 1935 జనవరిలో సందర్శించి "హిట్లర్ యుద్ధం చేయడని నేను నమ్ముతున్నాను. జర్మనీలు బలమైన సైన్యాన్ని రష్యాను ఎదుర్కొనేందుకు సిద్ధం చేస్తున్నారు" అని చెప్పిన దాన్ని బట్టి మనం వారి (బ్రిటిష్) అంతరంగం తెలుస్తుంది.

2. జర్మన్ నౌకాబలం నిర్మాణాన్ని ~~సమర్థిస్తూ~~ పరోక్షంగా అంగీకరిస్తూ ~~కుదుర్చుకొని~~ ఆంగ్లో-జర్మన్ నావల్ అగ్రిమెంట్ (ఫ్రాన్స్ నుగాని, ఇటలీని గానీ సంప్రదించకుండానే) కుదుర్చుకొనబడింది. దీని ఫలితంగా స్ట్రెసా (Stresa) ఫ్రంట్ విఫలమయ్యింది. బ్రిటన్ పట్ల ఫ్రాన్స్ విశ్వాసాన్ని దెబ్బతీసింది. దాంతో లావల్ ముస్సోలినీ, హిట్లర్ లతో అవగాహనకు ~~ప్రయత్నించాడు~~ ప్రయత్నాలకి ఉద్యుక్తుడయ్యాడు.

3. అబిసీనియాపై ఇటలీ దురాక్రమణ జరిపినప్పుడు బ్రిటన్ అర్ధమనస్సుతో చర్యలు తీసుకుంది.

4. రైన్ లాండ్ ను 1936 మార్చిలో జర్మనీలు తిరిగి ఆక్రమించగా, బ్రిటన్, ఫ్రాన్స్ ఆందోళన చెందినది గాని లేని బలగాలను మోహరించలేదు. ఫ్రెంచి వారు మెజినాట్ కోటలు వెనుకనే ఉన్నారు. వారి అంతర్జాతీయ ప్రతిష్ఠ పోయింది.

కాగా వారికి బ్రిటిష్ వారినుండి మద్దతు లభించలేదు. ఎందుకంటే బ్రిటన్, హిట్లర్ ల పట్ల సంవత్సరాల నుండి చేయు బాటలం పట్ల నమ్మకం తరిగింది.

5. <u>స్పెయిన్ అంతర్యుద్ధంలో (1936-39) ఇటలీ, జర్మనీలు ఫ్రాంకోకు నిర్ణయాత్మకమైన సహాయ సహకారాలను అందిస్తుంటే, బ్రిటన్ గాని, ఫ్రాన్స్ గాని ఎట్టి ప్రతిక్రియలను చేసుకొనలేదు.</u> ఈ ~~అబిసీనియా~~ ఇటలీ చే అబిసీనియా ఆక్రమణను అధికారికంగా గుర్తిస్తూ (~~1938~~ ఏప్రిల్ 1938), బ్రిటన్ ముస్సోలినీని, స్పెయిన్ నుంచి తన సేనలను ఉపసంహరించుకునేటట్లు చేయాలని ఒప్పందం చేసినది కాని, ముస్సోలినీ ముందుకు రాకపోవడంతో ఈ పాచిక పారలేదు.

6. <u>జర్మన్ ఆస్ట్రియాను కలుపుకోవడాన్ని</u>, బ్రిటన్, ఫ్రాన్స్ లు తీవ్రంగా నిరసించినప్పటికీ, బ్రిటన్ లో చాలామంది ఇది ఒక జర్మన్ గ్రూపు ఇంకొక జర్మన్ గ్రూపుతో సహజ కలయికగా భావించారు. అయితే బ్రిటన్ ఎటువంటి చర్యను ఉపక్రమించక పోవడంతో హిట్లర్ జకోస్లోవేకియా పై దాడి చేయడానికి ~~[illegible]~~ ఉద్యుక్తుడైనాడు. ఫలితంగా మ్యూనిక్ సమావేశంలో చాంబర్లేన్ ముఖ్యగంపు వైఖరి లాంఛనప్రాయకి చెంది సుడెటన్ లాండ్ ను హిట్లర్ కు కానుకగా ఇచ్చేందుకు ఒప్పందం జరిగింది. హిట్లర్ కు ఇది ఘనవిజయం

Q: one of the most important impacts of the Second World War was the division of Europe" eastern and western. comment (200 words)

2: Emergence of Two Blocks

జర్మనీతో 1939 ఆగష్టులో నిరాక్రమణ సంధి కుదరగానే, సోవియట్ యూనియన్ సేనలు తూర్పు (1) పోలెండ్ లో అధిక భాగాన్ని ఆక్రమించాయి. 1940 జూన్ లో బాల్టిక్ రాజ్యాలైన (2) ఎస్టోనియా, లాట్వియా, లిథుయేనియాలను సోవియట్ యూనియన్ ఆక్రమించింది. 1945 యాల్టా సమావేశంలో చర్చిల్, రూజ్‌వెల్ట్ లు, తూర్పు యూరప్ పై పట్టు సాధించిన స్టాలిన్ ను ఎదుర్కొన వలసి వచ్చినది. తూర్పు యూరప్ కి స్వేచ్ఛ నివ్వడానికి, పోలెండ్ లోను, మిగతా చోట్లను ఎన్నికలు స్వేచ్ఛా వాతావరణంలో నిర్వహించడానికి అంగీకరిస్తూ స్టాలిన్ చేసిన సంతకంతో సంతృప్తి చెందవలసి వచ్చింది. యాల్టా ఒప్పందాలకు విరుద్ధంగా (3) పోలెండ్, చెకోస్లోవేకియా, హంగరీ, రుమేనియా, బల్గేరియా లను సోవియట్ యూనియన్ ఉపగ్రహ రాజ్యాలుగా (satellite states) మార్చివేసినది. (4) ఆస్ట్రియా ~~ప్రాంతాన్ని~~ (ప్రాంతాన్ని) రష్యనలు సీలు (seal) వేసినట్లు చేసినారు. తూర్పు యూరప్ సోవియట్ యూనియన్ ఆధీనంగా ఉంటున్నట్లు ఉంది. ఓడర్ (Odor) ~~నది~~ (బాల్టిక్ ...

స్టెటిన్ నుండి అడ్రియాటిక్ తీరం వరకు (ట్రీస్ట్ వరకు)
కంచెం (అయా ఇనుప) గా గీయబడిన రేఖను (దీనినే
చర్చిల్ ఇనుప తెరగా అభివర్ణించాడు)
పశ్చిమంగా, దక్షిణంగా పాశ్చాత్య ప్రజాస్వామిక
దేశాలున్నాయి. ఈ విభజన రేఖను
కాబట్టి చూస్తున్నట్లయితే జర్మనీ ఓడింపబడి,
విభజింపబడింది. జర్మనీ తూర్పు ప్రాంతాలు
రాజధాని బెర్లిన్ తో సహా సామ్యవాద రష్యా అధీనంలోను, దక్షిణ
ప్రాంతాలు అ.సం.రా. అధీనంలోను, పశ్చిమ ప్రాంతాలు
ఫ్రాన్స్ చేతిలోను, పశ్చిమోత్తర ప్రాంతాలు బ్రిటన్
అధీనంలోను ఉంచబడినాయి. బెర్లిన్ నగరాన్ని
కూడ తాము ఆక్రమించిన ప్రాంతాల నిష్పత్తిలో
నాలుగు రాజ్యాలు పంచుకున్నాయి. తూర్పు ఐరోపాలో
పెత్తనం (సైన్యాల) రష్యా, దాని ఉపగ్రహ రాజ్యాల
సేనలు ఉండటం వల్ల ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని
పరిగణలోకి తీసుకొని, పశ్చిమ ఐరోపాదేశాలు
పెరుగు (అమెరికా సహాయమున్నను) రక్షణ
నిమిత్తము, ఆర్థిక సహకార నిమిత్తం ఏర్పాటు
చేశాయి.

ఈ విధంగా రెండవ ప్రపంచ యుద్ధ ఫలితంగా
ఐరోపా తూర్పు భాగము, పశ్చిమ భాగంగా
విభజన చేసినట్లయింది. యుద్ధ ఫలితాల్లో ఇదికూడా
ముఖ్యమైనదని చెప్పవచ్చు.

Q: "Untill December 1941, the battle field of Second World War was exclusively European and Atlantic; thereafter it became also Asiatic and Pacific." Comment in 200 words.

A: 1941 డిసెంబరు వరకు, రెండవ ప్రపంచ యుద్ధం యూరోపు, అట్లాంటిక్ ప్రాంతాలకు మాత్రమే పరిమితమై ఉన్నది. 1939 సెప్టెంబర్ 1న హిట్లర్ పోలెండ్ పై దురాక్రమణ చేయడంతో యుద్ధం అనివార్య పరిణామం [illegible] చెందింది. సెప్టెంబర్ 3న బ్రిటన్, జర్మనీ పై యుద్ధం ప్రకటించడం-తో ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. ఫ్రాన్స్ కూడా వెంటనే జర్మనీపై యుద్ధం ప్రకటించినది. ఒక నెలలోగా పోలెండ్(1) లోనవశం ~~[illegible]~~ జర్మనీ వశం అయినది. ఫ్రాన్స్ ~~వెంటనే~~ అనతికాలంలోనే ఓటమి తప్పించు, స్వీడన్, స్పెయిన్, పోర్చుగల్, ఐర్ (Eire) లో సహా అన్ని యూరోపు దేశాలు యుద్ధ వినాశనాన్ని చవిచూశాయి. జర్మనులు డెన్మార్క్(2), నార్వేను(3) ఆక్రమించారు. బెల్జియం, హాలెండ్‌లు కూడ జర్మనీకి దాసోహం అయ్యాయి. (ఫ్రాన్స్‌లో ఉన్న బ్రిటిష్, ఫ్రెంచ్ సేనలు ఓడింపబడి, ఫ్రాన్స్ జూన్‌లో ~~[illegible]~~ లొంగిపోయింది. అటుపై బ్రిటన్ యుద్ధం (battle of Britain) గగనతలం-లో చాలా కాలం జరిగింది. లండన్ నగరం పై బాంబుల

కుదింపబడ్డాయి. జర్మన సేనలు బాల్టిక్ ద్వీప(5)
కల్పాన్ని ఆక్రమణం చేసుకున్నాయి. అప్పుడు
(6) రష్యాపై జర్మన్ దాడి ప్రారంభమైంది. ప్రారంభంలో
జర్మనులు విజయాన్ని చవిచూశారు. ఒడెస్సా (odessa),
ఖర్కోవ (Kharkov) లు జర్మన్ల వశమై,
వారు మాస్కో చేరువలోకి వచ్చారు. 1941
డిసెంబరు 7 న జపాన్, హవాయి దీవులలోని
USA కి స్థావరంపై దాడి చేయటంతో
అ.సం.రా. యుద్ధంలోకి లాగబడింది.
అంతవరకు అమెరికా తటస్థంగానే ఉంది. తటస్థంగా
ఉండటానికే ఇష్టపడింది. పెరల్ హార్బర్ పై దాడితో
జపాన్ పసిఫిక్‌లో తాత్కాలికంగా పైచేయి
సాధించింది. దీనిలో రెండో ప్రపంచ యుద్ధం
పసిఫిక్ ప్రాంతానికి, ఆసియాకు విస్తరించినట్లయింది.
ఆసియాలో ఉత్తర చైనా ఫిలిప్పైన్స్ దీవులనుండి
పశ్చిమాన ఉన్న బర్మా వరకు అన్ని ప్రాంతాలపై
జపాన్ సేనలు కదం తొక్కాయి.

మార్చి వీక్

Q: The Treaty of Versailles was merely an armistice (యుద్ధవిరమణ) for twenty years. comment in 200 words.

జ: సంధి అనేది శాంతి కి ప్రతిరూపము. ఆ సంధి న్యాయమైనదిగా ఉంటేనే శాంతి వర్ధిల్లు టకు వీలు ఉంది. వర్సైల్స్ సంధి న్యాయ సూత్రాలను ... ను సూత్రాన్ని ఉల్లంఘించబడిందని మిత్ర రాజ్యాలు, వాటి మద్దతు రాజ్యాలు ... జర్మనీకు న్యాయబద్ధంగా ఉందని చెప్పుకొన్నారు. జర్మనీకి ఈ సంధి వల్ల అన్యాయం జరిగిందని చూపిన ఉదాహరణలు: జర్మన్ ప్రాంతమైన సార్ లోయ ను 15 సంవత్సరాల పాటు ఫ్రాన్స్ ఆధీనంలో ఉంచటం, అల్సేస్‌లారెన్ ఫ్రాన్సు స్వాధీనం చేయటం, రైన్ కు తూర్పున 50 కి.మీ. వరకు ప్రాంతాన్ని నిస్సైనికీకరణ, డాన్జిగ్ స్వేచ్ఛా నగరం చేయటం, జర్మనీ నుండి పై కుంపటిలాగా 'పోలిష్ నడవ' ఏర్పాటు చేసి జర్మనీని రెండు ముక్కలుగా చేయటం, మెమెల్ (Memel) ను లిథువేనియాకు ఇవ్వటం, స్వీయ నిర్ణయ సూత్రానికి విరుద్ధంగా ఆస్ట్రియాను జర్మనీలో విలీనం కాకుండా చేయటం, ఐరోపా వెలుపల జర్మనీ వలసలను జర్మనీ నుంచి లాగివేసుకోవటం, చైనా లాంటి ప్రాంతాల్లో ఉన్న ప్రత్యేక హక్కులు జర్మనీ కోల్పోవడం, జర్మనీని

నిరాయుధీకరణ[10] చేసి, మిత్ర రాజ్యాలు నిరాయుధీకరణను చేపట్టకపోవడం, మొదటిది

నష్టపరిహార[11] భారాన్ని (£ 6600 మిలియన్లు) జర్మనీ పై రుద్దటం, అప్పటికి యింకా 'యుద్ధ నేరం[12]' జర్మనీ పై వేసి అవమానించడం, సంధి షరతులు అమలు జరుగుతున్నాయని గ్యారంటీ కోసం 15 సంవత్సరాల పాటు రైన్ నది పడమర వైపు అంతర్జాతీయ[13] సేనలు ఆక్రమించి వుండటం నానాజాతి సమితిలో జర్మనీకి సభ్యత్వం కల్పించక[14] పోవడం మొదలైనవి.

విజేత రాజ్యాలకు లొంగిపోయి గాను, ఓడిన జర్మనీకి నష్టం కలిగించేది కాదు అవమానకరంగా ఉన్న వర్సైల్స్ సంధి షరతుల వల్ల జర్మన్లు ఆగ్రహావేశాలు వ్యక్తపరిచారు. మిత్ర రాజ్యాల పట్ల ద్వేషం, పగలతో రగిలిపోయారు. అవకాశం కోసం మెల్లగా బలం పుంజుకుంటూ హిట్లర్ నాయకుని లోని రాజకీయ నాయకత్వంలో బలమైన సైన్యాన్ని (రాడార్ గల్గినలు వంటివి), గొప్ప నౌకా బలాన్ని (బ్రిటన్ తర్వాత స్థానం) నిర్మించుకొని అతి బలీయమైన శక్తిగా ఎదిగి 1939లో ఆక్రమణలకు పాల్పడటంతో రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది.

కనుక 1919 - 1939 వరకు అనగా 20 సం॥ పాటు యుద్ధం లేకుండా ఉండటానికి మాత్రమే వర్సైల్స్ సంధి ఉపకరించింది.

Q: The treaties made at the Paris Peace conference in 1919-20 were replete with unstable compromises, reflecting more materialism than idealism. Elucidate.

ప్ర: వర్సైల్స్ సంధి విమర్శ రాయండి.

Brilliant Material ~~[illegible]~~ p- [illegible]

ప్రచ్ఛన్న యుద్ధం (Cold War)

రెండవ ప్రపంచ యుద్ధం జరుగుతున్న సమయంలోనే సోవియట్ యూనియన్‌కు, పశ్చిమ రాజ్యాలకు మధ్యగల అవగాహన, సహకారం యుద్ధం చివరి దశకు వచ్చేసరికి లోపించడం ప్రారంభించింది. యుద్ధం చివరి దశలో యాల్టా అగ్రనాయక సమావేశం (1945 ఫిబ్రవరి) జరిగిన తర్వాత కొద్ది రోజులలోనే యుద్ధకాలంలో "విడదీయరాని మిత్రులైన" పాశ్చాత్య దేశాలకు, సోవియట్ యూనియన్‌కు మధ్య అవగాహన లోపించడంతో వీటి మధ్య అపోహలు తలెత్తాయి. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచంలో అ.సం.రా(*) యుద్ధానంతరం తూర్పు యూరోపు దేశాలలో సోవియట్ యూనియన్ 1948 నాటికి తన ప్రాబల్యాన్ని విస్తరింపచేయటంతో అ.సం.రా. ఇతర పాశ్చాత్య దేశాలకు కంటగింపైంది. పశ్చిమ దేశాలను (ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలోను / ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికాలలో) కమ్యూనిస్టు వ్యాప్తిని నిరోధించే ఉద్దేశంతో USA తన ఆధిపత్యాన్ని నెలకొల్పే ప్రయత్నం చేయటంతో USA, USSR ల మధ్య అపనమ్మకం, అనుమానాలు ఎక్కువయ్యాయి. వాటి మధ్య సంబంధాలు చెడిపోయి ఉద్రిక్తత తలెత్తింది. ఒకదానికొకటి పరస్పరం శత్రువుల్లా భావించటంతో యుద్ధ భయం, ఉద్రిక్తత యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ పరిస్థితే

* రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత [illegible] ప్రపంచ అగ్రరాజ్యాలుగా అవతరించాయి (పెట్టుబడిదారీ, [illegible]) [illegible]

※ అమెరికా సంయుక్త రాష్ట్రాలు

అంతర్జాతీయ సంబంధాల పరంగా ప్రచ్ఛన్న యుద్ధం (Cold war) గా అభివర్ణించ బడింది. మొట్టమొదట ఈ పదాన్ని అమెరికా ఆర్థిక వేత్త అయిన బెర్నార్డ్ బారుచ్ (Bernard Baruch) ప్రయోగించాడు. తరువాత వాల్టర్ లిప్‌మన్ అనునతడు దీనిని బహుళ వ్యాప్తి చేసినాడు.

ప్రచ్ఛన్న యుద్ధం అనగా పరోక్ష యుద్ధం. సైనిక యుద్ధ పరంగా కాక పరోక్ష చర్యల ద్వారా ప్రత్యర్థులను దెబ్బతీసి, బలహీన పరచటంతో పాటు అంతం చేయటానికి చేసే కృత్యాలను (ప్రయత్నాలను) ప్రచ్ఛన్న యుద్ధమంటారు. బాహ్యంగా సామాన్యంగా ఉండే దౌత్య సంబంధాలను కొనసాగిస్తూనే, విరోధ భావంతో మెలగుతూ ఉంటారు. USA USSR లమధ్య పోటీ, రాజకీయ, ఆర్థిక, మానసిక రంగాలలో కొనసాగిన మనోద్వేగ పోరాటమే ప్రచ్ఛన్న యుద్ధం. *

ఇది ఆయుధాలతో జరిగే యుద్ధం కాదు కాని భావజాలంతో జరిపే యుద్ధంగా భావించవచ్చు. రాజకీయ ప్రచారం ద్వారా ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతుంది. అందువల్ల దీన్ని ప్రచారపు యుద్ధం (propaganda war) అంటారు. ఇది భౌతికమైన యుద్ధం కానప్పటికీ, నిజమైన యుద్ధానికుండే శక్తి కలిగి ఉంటుంది.

ప్రచ్ఛన్న యుద్ధం కేవలం USA, USSR
లకు పరిమితం కాక ఇది ప్రపంచాన్ని రెండుగా చీల్చి
వేసినది. జర్మనీ సమస్య కాని, అరబ్-ఇజ్రాయిల్
సమస్య కాని, ఇండో-పాక్ సంబంధాలు కాని
ప్రపంచంలోని ప్రతి సమస్య దాదాపు ప్రచ్ఛన్న
యుద్ధం వల్ల ప్రభావితమైనవే. ఈ
ప్రచ్ఛన్న యుద్ధం రెండవ ప్రపంచ యుద్ధం
ముగిసాక రెండు దశాబ్దాల పాటు ప్రబలంగా
ఉండి, 1989-90 వరకు అనగా సోవియట్
యూనియన్ విచ్ఛిన్నమయ్యే వరకు అంతర్జాతీయ
సంబంధాలను ప్రభావితం చేస్తూనే ఉంది.

ప్రచ్ఛన్న యుద్ధంపై నెహ్రూ భావాలు: నెహ్రూ అభిప్రాయంలో ప్రచ్ఛన్న యుద్ధం అనేది కేవలం, పాత అధికార సమతౌల్య భావనకు కాల్పనీకరణమే వ్యాఖ్యానమే. ఈ యుద్ధం రెండు గొప్ప శక్తుల (అగ్ర రాజ్యాల) మధ్య సంఘర్షణ గాని, రెండు ఆదర్శాల మధ్య జరిగిన పోరాటం కాదు. కమ్యూనిజం, సామ్రాజ్యవాదం అనే నినాదాలను, సంఘర్షణను విస్తరించడానికి తోడ్పడటం జరిగింది. కానీ ఘర్షణకు అవి మూలం కాదు.

ప్రచ్ఛన్న యుద్ధం కారణంగా మూడో ప్రపంచ యుద్ధం అనివార్యమని ప్రజలు విశ్వసించారు. నెహ్రూ పేర్కొన్నట్లు వారు 'యాంత్రికంగా రక్తపాత మరణాలు' లో జీవించారు. ప్రచ్ఛన్న యుద్ధం అనేది ఆలోచనలను, అనుభూతులను, మానసిక భావాలను పతనం చేయడంతో బాటు అనాగరికంగా రూపొందిస్తుంది కాబట్టి ఇది ప్రత్యక్ష యుద్ధం కంటే ప్రమాదకరమని నెహ్రూ పేర్కొన్నారు. యుద్ధం సంభవిస్తుందనే ఆలోచన నుంచి జనించిన 'హింస', 'మానసిక ఒత్తిడి' కారణంగా ప్రజలు మొరటుగాను, నీచంగాను రూపొందడం జరుగుతుంది.

తత్ఫలితంగా సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అభివృద్ధి చెందిన యుగంలో ప్రచ్ఛన్న

యుద్ధం అనేది ప్రజలకూ, ప్రభుత్వానికీ మధ్య
తర్కానికీ భావనల పరంగా అవరోధం కల్పించింది.
ఈ అవరోధాలు "గాజు తెరలు, ఇనుప తెరల
కంటే బలమైన మానసిక అవరోధాలు అని
నెహ్రూ అభిప్రాయపడ్డారు
ప్రచ్ఛన్న యుద్ధం అనేది అంతర్జాతీయ
సంబంధాలలో సైనిక దృక్పథం ఏర్పాటుచేసింది.
ఒక సందర్భంలో నెహ్రూ "ప్రస్తుతం కొన్ని దేశాలలో
(బహుశా పాశ్చాత్య కూటమి దేశాలు కావచ్చు)
శాంతి అనే దాన్ని ప్రమాదకరమైన పదంగా
పరిగణించటం జరుగుతుంది. శాంతిని
నిరంతరం కోరుకున్నట్లయితే ఆ వ్యక్తిని విద్రోహిగా
శంకించడం జరుగుతుంది. మరోవైపు
శాంతిని నిరంతరం అత్యంత తీవ్రంగా, దాదాపు
యుద్ధాన్ని ధ్వనింపజేసే స్వరంలో మాట్లాడే
దేశాలు (బహుశా కమ్యూనిస్టు దేశాలు కావచ్చు)
ఉన్నాయి. ప్రస్తుతం శాంతి అంటే యుద్ధం!
అని అర్థం" అని చాలా కటువుగా చెప్పారు.

Origin of the cold war: అంతర్జాతీయ రాజకీయాల చరిత్ర పరిశీలించినట్లయితే, సోవియట్ యూనియన్, పశ్చిమ రాజ్యాల మధ్యగల భేదాభిప్రాయాలు చారిత్రకమైనవని తెలుస్తుంది.

19వ శతాబ్దంలో, 20వ శతాబ్దం ప్రారంభం వరకు USA మన్రో సిద్ధాంతానికి అనుగుణంగా అంతర్జాతీయ వ్యవహారాలకు దూరంగా ఉంటూ వచ్చింది. పాశ్చాత్య రాజ్యాల్లో బ్రిటన్, ఫ్రాన్స్ రష్యాలు ముఖ్య విరోధులు. 19వ శతాబ్దం చివర్లో జర్మనీ, ఇటలీల వంటి ఉగ్ర రాజ్యాలను సవాలు చేయటంతో ఈ మూడు రాజ్యాలు ఒకటయ్యాయి. మొదటి ప్రపంచ యుద్ధంలో బ్రిటన్, ఫ్రాన్స్‌లు జర్మనీపై యుద్ధం గెలవడం కష్టమైన తరుణంలో అ.సం.రా. మొదటి ప్రపంచ యుద్ధంలో పాలు పంచుకుంది.

1917లో రష్యాలో సంభవించిన బోల్షివిక్ విప్లవం పాశ్చాత్య దేశాలకు ఆందోళన కల్గించింది. ఈ విప్లవాన్ని విఫలం చేయటానికి, రష్యాలోని విప్లవ ప్రతిఘటన శక్తులకు పాశ్చాత్య దేశాలు చేతనైనంత వరకు సహాయం చేశాయి కాని వారి ప్రయత్నం వ్యర్థం అయింది. బోల్షివిక్ విప్లవం విజయం సాధించింది. ఈ విధంగా 1917 బోల్షివిక్ విప్లవం తర్వాత ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభమైనదని చెప్పవచ్చు. రష్యాలో బోల్షివిక్ ప్రభుత్వాన్ని పాశ్చాత్య దేశాలు గుర్తించటానికి నిరాకరించాయి

సామ్రాజ్యవాద దేశాలలో శక్తికి
విరోధం, ఘర్షణలకు దారితీసిందని చెప్పవచ్చు.
1933 వరకు అ.సం.రా. సోవియట్
యూనియన్‌ను గుర్తించలేదు. నానాజాతిసమితి
సభ్యత్వం సోవియట్ యూనియన్‌కు 1934లో
మాత్రమే లభించింది.

రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు
~~పెద్ద సంరక్షణలో~~ సామ్రాజ్యవాద దేశాలలో ఏర్పడి
భద్రతను, నిరాయుధీకరణను, శాంతి సంరక్షణలలో
ప్రయత్నించి విఫలమైనది. సామ్రాజ్యవాద
మద్దతు పొందలేకపోయినది. జర్మనీ, ఇటలీ
పట్ల బ్రిటన్, ఫ్రాన్సులు చూపిన బుజ్జగింపు
వైఖరికి అనేకమార్లు తన నిరసన వ్యక్తపరచినది.
బ్రిటన్, ఫ్రాన్సులు, సోవియట్ యూనియన్ కన్నా
అమితంగా ఉంటున్న బలమైన ప్రత్యర్థి
జర్మనీ ఉపయోగంగా ఉంటుందని
జర్మనీ పట్ల బుజ్జగింపు వైఖరిని అవలంబించారు
ముఖ్యకారణము. అయితే బ్రిటన్ ఫ్రాన్సులు
వైఫల్యం చెందాయి. హిట్లర్ అనుసరించిన
సామ్రాజ్యవాదంలో దురాక్రమణకు భయపడి
రెండవ ప్రపంచ యుద్ధం మొదలయినది. అలాగే
సోవియట్ యూనియన్ జర్మనీ ~~తో~~ సంధిపై
ఉన్నది. కాని 1941 జూన్‌లో జర్మనీ లాక్కొని

వాడి చేసే సరికే, రష్యా పాశ్చాత్య దేశాలలో కలిసి
ఉమ్మడి శత్రువును ఎదుర్కొంది. యుద్ధ కాలంలో
సోవియట్ యూనియన్, పాశ్చాత్య దేశాలు
మంచి మిత్రదేశాలుగానే వ్యవహరించాయి.
కానీ యుద్ధం చివరి దశలో ఉన్నప్పుడే
రష్యా కి పాశ్చాత్య దేశాలకు మధ్య అనుమానాలు,
అపోహలు మొదలయినవి. యుద్ధానంతరం
~~సోవియట్ యూనియన్~~ సూపర్ అధికార సమతౌల్యానికి
సంబంధించిన ప్రపంచ రాజకీయాలలో భాగంగా జర్మనీని
విభజించే సందర్భంలో తలెత్తిన సమస్యల్లోనే
ప్రచ్ఛన్న యుద్ధానికి బీజాలు పడ్డాయి. ప్రపంచ
విఖ్యాతి చెందిన బ్రిటీష్ రాజనీతి వేత్త, మాజీ
ప్రధాని, ప్రతిపక్ష నాయకుడు అయిన విన్స్టన్ చర్చిల్
1946 మార్చి 5న ఫుల్టన్ లో అమెరికా
అధ్యక్షుడు ట్రూమన్ సమక్షంలో జరిగిన సభలో
పెరుగుతున్న సోవియట్ ప్రభావంపై హెచ్చరిక
చేశాడు. బాల్టిక్ లోని స్టెటిన్ నుండి ఏడ్రియాటిక్
లోని ట్రీస్టీ వరకు యూరప్ ఖండాన్ని చీలుస్తూ
ఇనుప తెర (Iron curtain) ఏర్పడింది. ఈ ఇనుప
తెరను బద్దలు కొట్టి కమ్యూనిజం వ్యాప్తికి అడ్డుకట్ట
వేయాలంటే బ్రిటన్ అమెరికా కలసి కట్టుగా పనిచేయాలని
చర్చిల్ పిలుపు నిచ్చాడు. ఈ ప్రసంగంలో చర్చిల్ యుద్ధానంతర
రాజకీయాల్లో ప్రచ్ఛన్న యుద్ధ ప్రమాదాన్ని హెచ్చరించాడు.
ఈ ప్రకటన ప్రచ్ఛన్న యుద్ధానికి అంకురార్పణ చేసింది.

ప్రచ్ఛన్న యుద్ధానికి కారణాలు:

1. **సిద్ధాంతాలలో భేదము:** కమ్యూనిస్టు దేశాలు, పెట్టుబడిదారీ వ్యవస్థగల దేశాలు లేదా ఉదార-ప్రజాస్వామ్య వ్యవస్థగల దేశాల మధ్యగల సైద్ధాంతిక భేదమే ప్రధానమైన మూల కారణము.

[కమ్యూనిస్టు వ్యవస్థలో రాజకీయ, సామాజిక నిర్మాణాలు కారల్ మార్క్సు భావజాలంపై ఆధారపడి ఉంటుంది. అతడు దేశ ఆర్థిక సంపద, ఉత్పత్తి ప్రజలందరి ఉమ్మడి ఆస్తిగా ఉండాలని, ప్రతి వ్యక్తికి అందులో భాగం ఉండాలని విశ్వసించాడు. ఆర్థిక నిర్మాణాలు కేంద్ర ప్రణాళిక ఉండాలని, శ్రామిక వర్గ ప్రయోజనాలు, సంక్షేమం కోసం సామాజిక విధానాలు పరిరక్షించాలని ఉద్బోధించాడు.

అయితే పెట్టుబడిదారీ వ్యవస్థలో దేశ సంపద ప్రైవేటు వ్యక్తుల ఆస్తిగా ఉండే విధానంపై పనిచేస్తుంది. ప్రైవేటు వ్యాపార వర్గాలు (enterprises) లాభాలు గడించి తమ పనితీరుతో అధిక ప్రైవేటు వ్యక్తుల సంపద శక్తిని పరిరక్షించడం పెట్టుబడిదారీ వ్యవస్థ మూల విధానం.]

1917లో రష్యాలో (USSR) ప్రపంచంలోనే మొట్టమొదటి కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పెట్టుబడిదారీ వ్యవస్థగల దేశాల ప్రభుత్వాలు, ఆ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని అనుమానంతో చూసేవారు. తమ దేశాలలో కూడా కమ్యూనిజం వ్యాప్తి చెందుతుందేమోనని

భయపడే వాళ్ళు. సంపదపై ప్రైవేటు యాజమాన్యం (143)
తొలగించివేయడం, సంపన్నవర్గాలకు రాజకీయ
అధికారం లేకుండా పోవడం లాంటి పర్యవసానాలు.
1918లో రష్యాలో తీవ్ర అంతర్యుద్ధం చెలరేగినప్పుడు,
పెట్టుబడిదారీ వ్యవస్థగల దేశాలైన అ.సం.రా., బ్రిటన్
ఫ్రాన్స్, జపాన్, కమ్యూనిస్టు వ్యతిరేక శక్తులకు
సహాయంగా సైన్యాన్ని పంపాయి. అయినప్పటికీ ఆ
అంతర్యుద్ధంలో కమ్యూనిస్టులే విజయం సాధించారు.
1929లో ~~అప్ప~~ రష్యా నాయకుడైన స్టాలిన్, రష్యాలో
కమ్యూనిజాన్ని నాశనం చేయడానికి ~~ఈ~~ కాపిటలిస్టు శక్తులు
ఎప్పుడూ ప్రయత్నం చేస్తాయని భావించాడు. 1941లో
రష్యాపై జర్మనీ దండెత్తడం అతని ఆలోచన
సరైనదేనని ఋజువు చేసింది. జర్మనీ, జపాన్ల
నుండి స్వీయ రక్షణార్థం, భయ విభేదాలు మరచి
అ.సం.రా., బ్రిటన్, USSR లు కలిసి పనిచేశాయి.
అయితే జర్మనీ ఓటమి తథ్యమని తేలినప్పటినుంచే
ఇరు వర్గాలు ముఖ్యంగా స్టాలిన్ యుద్ధానంతర
~~ప్ర~~ ప్రణాళికను రూపొందించుకోవడం ప్రారంభించాడు.

2. తూర్పు యూరోపుపై సోవియట్ యూనియన్ ఆధిపత్యం - స్టాలిన్ విదేశాంగ విధానము. ఇటువంటి పరిస్థితిని
అనుకూలంగా తీసుకొని యూరోపులో రష్యా ఆధిపత్యాన్ని గట్టి
పరచడం స్టాలిన్ లక్ష్యం. రెండవ ప్రపంచ యుద్ధం
మొదటి ఘట్టంలో రష్యా, జర్మనీలు కలిసి ఒక కూటమిగా
పోరాడినవి. జర్మనీ పోలెండ్పై దురాక్రమణ చేసి ఆక్రమి

పశ్చిమ భాగాన్ని ఆక్రమిస్తే, అదే సమయంలో రష్యా
తూర్పు నుంచి దండెత్తి, ఆ దేశపు తూర్పు ప్రాంతాలను
ఆక్రమించింది. తరువాత రష్యా బాల్టిక్ ప్రాంతాలపై
దాడి చేసింది. ఫిన్‌లాండ్‌ను ఓడించి దాని నుంచి
కొంత భూ భాగాన్ని తీసుకుంది. తరువాత లాట్వియా,
ఎస్టోనియా, లిథువేనియాలపై దండెత్తి వాటిని కూడ
ఆక్రమించింది. తరువాత రుమేనియా నుండి కూడ
రూ 21,000 చ.మై ప్రాంతాన్ని ఆక్రమించుకుంది.
ఈ విధంగా రెండు సంధుల రూపాంతరం తర్వాత,
1.04
తూర్పు యూరప్ దేశాలలో చాలా వాటిపై సోవియట్ రష్యా
అయితేని రాజకీయ ఆర్థిక పెత్తనం సంపాదించింది.
తూర్పు యూరప్ ప్రాంతాలపై సోవియట్ యూనియన్
ప్రాబల్యాన్ని పశ్చిమ రాజ్యాలు సహించలేదు. విముక్తి చెందిన
యూరప్ తూర్పు, పశ్చిమ దేశాలలో జాతీయ స్వాతంత్ర్య
ప్రాతినిధ్యం వహిస్తూ ప్రజాస్వామిక ప్రభుత్వాలు ఏర్పడాలని,
ఒక అంగీకారం కుదిరింది. పశ్చిమ రాజ్యాలు తమపై నమ్మకం
కలిగించడానికి సోవియట్ యూనియన్ ఈ ప్రతిపాదనను
లేక అంగీకారం తెలిపింది. అయితే ఈ ప్రజాస్వామిక
ప్రభుత్వాలను భావాలలో తమకు నిష్ఠ
3.
నియంతృత్వాన్ని నెలకొల్పడానికి ఉపకరణాలుగా
USSR వాడుకొంది. ప్రభుత్వాలలో ఉన్న కమ్యూనిస్టేతరులను
ఒక్కొక్కరిని బహిష్కరించి, ప్రతిపక్షాలను క్రమంగా
అణచివేసింది. 1947 నాటికి ఈ ప్రక్రియ పూర్తయింది.
దీని తర్వాత జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టులు

ప్రతి విషయంలోను పూర్తి ఆధిక్యత సాధించారు. 1948 చివరి నాటికి తూర్పు యూరోప్ అంతటా (ఫిన్‌లాండ్ తప్ప) బూర్జువా డెమోక్రసీ పతనమై, దాని స్థానంలో పీపుల్స్ డెమోక్రసీ లేక కమ్యూనిజం ప్రతిష్ఠించబడింది. దాదాపు 100 కోట్ల మంది ప్రజలు నివసించే దేశాలు కమ్యూనిస్టు ప్రపంచం క్రిందకు వచ్చాయి. విస్తారాలను ఆక్రమించి చేయటం ద్వారా తన ప్రాబల్యాన్ని మరింత విస్తరింప చేయాలని సోవియట్ రష్యా ప్రయత్నించింది. పశ్చిమ దేశాలు సోవియట్ యూనియన్ ఆక్రమణ విధానం పట్ల ~~పశ్చిమ~~ ఆందోళన చెందాయి. ఈ దేశాలు సోవియట్ భూమండలంపై వీలైనంత మేరకు కమ్యూనిజం వ్యాప్తికి కంకణం కట్టుకున్నదని విశ్వసించాయి. ప్రపంచ ఆధిపత్యాన్ని ఆశిస్తున్న USA, ఈ పరిణామం తన భవిష్యత్ ప్రయోజనాలకు భంగం కలిగించగలదని భావించింది. ఉమ్మడి శత్రువులైన జర్మనీ, జపానులు యుద్ధంలో ఓడిపోయి నాశనమవడంతో USA, USSR లు ఒకదానిపై ఒకటి అపనమ్మకంతో ఉండేవి. ఫలితంగా వీటి మధ్య ఘర్షణ ప్రారంభమైంది.

3. యూరోపియన్ సామ్రాజ్యవాద దేశాల వైఖరి: మాజీ వలస దేశాలలో కొనసాగుతున్న తమ ఆర్థిక ప్రయోజనాలపై అమెరికా, సోవియట్ యూనియన్లు సమిష్టిగా కానీ, విడివిడిగా కానీ, దాడి చేయగలవని భయపడిన యూరోపు సామ్రాజ్యవాద దేశాలు USA, USSR ల మధ్య ఘర్షణకు ఆజ్యం పోశాయి. ప్రపంచ

ఆధిపత్యాన్ని! ప్రపంచ చమురులోనే అత్యంత విస్తృతమైన వనరు సామ్రాజ్యంపై రాజకీయాధికారాన్ని కోల్పోయిన బ్రిటన్ దానికి కొంత వరకు కారణమై అమెరికా, సోవియట్ రష్యాల మధ్య ఘర్షణ తీవ్రతరం కావడానికి తనవంతు కృషి చేసింది. దీంతో అమెరికా, రష్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభమైనది.

4. <u>ఇరాన్ నుంచి సేనల ఉపసంహరణకు రష్యా నిరాకరణ</u>:

రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో మిత్ర రాజ్యాల సేనలు ఇరాన్‌ను ఆక్రమించాయి. ఉత్తర ఇరాన్ సోవియట్ రష్యా అధీనంలో ఉంది. 1942 లో కుదిరిన ఒక ఒప్పందం ప్రకారం జర్మనీ లొంగిపోయిన తర్వాత 6 నెలల్లో మిత్ర రాజ్యాల సేనలు ఇరాన్ నుంచి వైదొలగాలని నిర్ణయించబడింది. అయితే ఉత్తర ఇరాన్‌లో సోవియట్ యూనియన్ ఒక తిరుగుబాటు చెలరేగేట్లు చేసి, 1946 వసంతంలో ఇరాన్‌ను ఒక ఒప్పందాన్ని బలవంతంగా అంగీకరించేటట్లు చేసింది. ఆ ఒప్పందం ప్రకారం ఉత్తర ఇరాన్ లోని చమురు నిక్షేపాలపై సోవియట్ యూనియన్‌కు 25 సంవత్సరాల పాటు ప్రాబల్యం కలిగి ఉంటుంది. అనంతరం బ్రిటన్, USA తమ బలగాలను ఉపసంహరించాయి కాని USSR దీనికి నిరాకరించింది. చివరకు ఐక్యరాజ్య సమితి జోక్యంతో USSR తన సేనలను ఉపసంహరించింది.

5. గ్రీస్, టర్కీలపై సోవియట్ యూనియన్ వత్తిడి:

1944లో గ్రీస్ ను నాజీ పాలన నుంచి బ్రిటన్ విముక్తి చేసింది. జర్మన్ సేనలు గ్రీస్ నుండి వైదొలగగానే బ్రిటిష్ సేనలు గ్రీసులో ప్రవేశించాయి. USSR, బ్రిటన్ ల మధ్య కుదిరిన ఒక ఒప్పందానుసరించి గ్రీస్ ను బ్రిటన్ ప్రాబల్య ప్రాంతంగా USSR గుర్తించింది. ఇదిలా ఉండగా గ్రీస్ లో కమ్యూనిస్టులు, రాయలిస్టుల (రాజరిక వాదులు) మధ్య బహిరంగ పోరాటం ప్రారంభమైనది. 1945 ఎన్నికలలో రాయలిస్టులు విజయం సాధించారు గాని, కమ్యూనిస్టులు గ్రీకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధాన్ని ప్రారంభించారు. ఇది క్రమంగా అంతర్యుద్ధంగా రూపుదిద్దుకుంది. బల్గేరియా, అల్బేనియా, యుగోస్లేవియాల నుండి గ్రీస్ లోని కమ్యూనిస్టులకు సాయం అందడం ప్రారంభమైంది. బ్రిటన్ ఉగ్రవాదులను అణచివేసి గ్రీస్ నుండి వైదొలగాలని భావించింది. కమ్యూనిస్టు విప్లవం వెనుక సోవియట్ యూనియన్ హస్తం ఉందని పాశ్చాత్య దేశాలు దృఢంగా విశ్వసించాయి. బ్రిటన్ ఐక్యరాజ్య సమితి సహకారాన్ని కోరింది. గ్రీకు ప్రభుత్వం 1947లో USA సహాయాన్ని కోరింది.

యుద్ధానంతరం, టర్కీ లో రెండు ప్రాంతాల్ని రష్యనకు ధారాదత్తం చేయవలసిందిగా USSR, టర్కీపై వత్తిడి తీసుకువచ్చింది కాని టర్కీ అందుకు

నిరాకరించింది. ఒక వేళ సోవియట్ యూనియన్ గ్రీస్, టర్కీలపై వారి ఒత్తిడి తెస్తే ఆపుకోవడానికి USA సిద్ధముగా ఉన్నది.

~~USA సోవియట్ యూనియన్~~

6. నష్ట పరిహారం. జర్మనీకి సంబంధించిన ఇతర సమస్యలు:

యుద్ధంలో జర్మనీ చేయడం జరిగిన నష్టానికి [illegible] సోవియట్ యూనియన్ యాల్టా సమావేశంలో 10,000 million డాలర్ల నష్టపరిహారాన్ని కోరింది. యుద్ధానంతరం రష్యా జర్మనీలో పరిశ్రమలను నాశనం చేసి, యంత్రాలను జర్మనీ నుండి రష్యాకు తరలించింది. అనేక [illegible] జర్మనీ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా [illegible] చేసింది. బ్రిటన్, USA లు జర్మనీ ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించుటకు [illegible] ఆర్థిక సహాయం చేయవలసి వచ్చింది.

పోట్స్‌డామ్ సమావేశంలో జర్మన్ ప్రజల రాజకీయ స్వేచ్ఛకు భంగం కలుగరాదని అంగీకరించడమైనది. కానీ USSR జర్మనీలో తాను ఆక్రమించిన ప్రాంతంలో ప్రజాస్వామ్య జర్మనీలను జైళ్లలో నిర్బంధించి వారి రాజకీయ స్వేచ్ఛను హరించినది. యాల్టా, పోట్స్‌డామ్ సమావేశాలలో జర్మనీ-పోలాండుల మధ్య సరిహద్దు రేఖ నిర్ణయించబడలేదు. భవిష్యత్తులో దీనిని నిర్ణయించడానికి అంగీకరించారు. అయితే దీనికి విరుద్ధంగా USSR ఓడర్ నీస్సే రేఖను జర్మనీ-పోలాండుల మధ్య సరిహద్దు రేఖగా నిర్ణయించి

8

తను మద్దతునిస్తున్న లుబ్లిన్ ప్రభుత్వాన్ని తదను-
-గుణంగా భాగస్వాములను ఆమోదించేటట్లు
చేసింది.

7. శాంతి ఒప్పందాలపై భేదాభిప్రాయాలు: శాంతి ఒప్పందాలపై సోవియట్ యూనియన్, పశ్చిమ దేశాల మధ్య విపరీతమైన భేదాభిప్రాయాలు తలెత్తాయి. ఇటలీ, యుగస్లోవియా దేశాల మధ్య సరిహద్దు, ట్రీస్టు, ఇటలీ పూర్వపు వలసలు, నష్టపరిహారాలు మొ॥ అంశాలు భేదాభిప్రాయాలు తలెత్తిన వాటిలో ముఖ్యమైనవి. బల్గేరియా, రుమేనియా ప్రభుత్వాలను గుర్తించవలసిందిగా సోవియట్ యూనియన్ పశ్చిమ దేశాలను కోరింది. కానీ ఆ ప్రభుత్వాలకు జనబాహుళ్య మద్దతు లేదనే కారణంతో పశ్చిమ దేశాలు వాటిని గుర్తించటానికి నిరాకరించాయి.

~~(బ్రిటన్, USA ల రాజకీయ నాయకుల USSR పట్ల~~

8. USSR పట్ల బ్రిటన్, USA రాజకీయనాయకుల ప్రతికూల వైఖరి: యుద్ధ సమయంలో ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ నాయకత్వంలో USA, అన్ని రకముల యుద్ధ సామగ్రిని USSR కు లీజ్-లెండ్ పద్ధతిలో అందజేసింది. రూజ్‌వెల్ట్, స్టాలిన్ పట్ల నమ్మకాన్ని కలిగి ఉన్నాడు. 1945 రూజ్‌వెల్ట్ మరణానంతరం USA ప్రెసిడెంట్ అయిన ట్రూమాన్ కమ్యూనిస్టులను అనుమానంతో చూచి, వారిపట్ల కఠిన వైఖరి నవలంబించాడు. జపాన్ పరాజయం అంచునవుండి, లొంగిపోవటం ఖాయమని తెలిసినప్పటికీ

ఆ దేశంపై దాన్ని ప్రయోగించాలని నిర్ణయంతో అణుబాంబులు వేయటానికి అసలు కారణము, USSR మరి ముందుకు బాహ్యశక్తులవస్తే దానికి అదే గతి పట్టుతుందని హెచ్చరించటం కోసమే అని కొందరు చరిత్రకారుల అభిప్రాయము. జర్మనీ లొంగిపోగానే, ప్రెసిడెంట్ ట్రూమన్ 'లెండ్-లీజ్' సహాయాన్ని హఠాత్తుగా నిలిపివేశాడు. సోవియట్ యూనియన్ నష్టపరిహార కోరికను పశ్చిమ దేశాలు వ్యతిరేకించాయి.

యుద్ధకాలంలో జర్మన్ సేనలు సోవియట్ యూనియన్‌లోకి బాగా లోతుగా చొచ్చుకుపోయినప్పుడు వాగ్దానం చేసిన సెకండ్ ఫ్రంట్ ('Second Front') (పాశ్చాత్యదేశాలు జర్మన్ ఆక్రమణలో ఉన్న (ఫ్రాన్స్) పై దాడి చేయటం ద్వారా) స్టాలిన్, చర్చిల్, రూజ్‌వెల్ట్‌లను పదే పదే కోరినప్పటికీ వారు దాని ఆలస్యం చేశారు. చివరకు 1944 జూన్‌లో కాని అది జరగలేదు. దీని వల్ల స్టాలిన్ USA బ్రిటన్‌లు కమ్యూనిజాన్ని నాశనం చేయాలని కృతనిశ్చయంతో ఉన్నారని అనుమానించాడు. ఆ కారణం చేతనే సెకండ్ ఫ్రంట్‌ను సాధ్యమైనంత మేరకు ఆలస్యం చేసి రష్యా యుద్ధంలో బాగా బలికి పోయేట్లు కావాలనే చేశారని భావించాడు. అంతేకాక జపాన్‌పై అణుబాంబులు ప్రయోగించడంతో కొద్ది వ్యవధి ముందే స్టాలిన్‌కు అణుబాంబుల ఉన్నట్లు చెప్పటం జరిగింది. అప్పటి వరకు ఈ విషయం గోప్యంగా ఉంచబడింది. ~~అంతేకాక~~ కాగా జపాను

అగ్రరాజ్యాలలో ఆయుధ పోటీ USSR వారు ఇష్టపడి అడగగా బ్రిటన్, USA లు నిరాకరించాయి. అప్పటికి మరియు USA కి అణుబాంబు ఉంది. USSR కి అణుబాంబు లేదు. USSR తన భద్రత పట్ల ఆందోళన చెందింది.

7. USA లో కమ్యూనిస్టుల కార్యకలాపాలు: USA లో సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుల కార్యకలాపాలను, గూఢచర్యాన్ని ప్రోత్సహించింది. 1945 లో అమెరికన్ ప్రభుత్వ సైనిక వ్యవహారాల అధికారులు, కొన్ని రహస్య పత్రాలు ఒక కమ్యూనిస్టు పత్రికకు దొంగలించగా అరెస్టయినట్లు కనుగొన్నారు. అంతేకాక 1946 లో కెనడియన్ రాయల్ కమీషన్ దీని వెనుక సోవియట్ యూనియన్ హస్తం ఉన్నదని నిర్ధారించింది. ఈ కమీషన్ కొందరు ఉన్నత స్థాయి అధికారులు అణుబాంబు రహస్యాలను USSR కు లీక్ (leak) చేసినట్లు గాక, కొన్ని యురేనియం శాంపిల్స్‌ను సోవియట్ యూనియన్ కు రహస్యంగా పంపించినట్లు కనుగొంది. దీంతో USA సోవియట్ యూనియన్ పట్ల తీవ్ర వైఖరి అవలంబించింది.

ప్ర: ప్రచ్ఛన్న యుద్ధానికి ఎవరు నిందార్హులు?

జ: 1950 దశకంలో అమెరికాకు చెందిన జార్జ్ కెన్నన్ (George Kennan) వంటి పెక్కు మంది చరిత్రకారులు స్టాలిన్ యుద్ధ ఆలోచనలు కలవాడని, కమ్యూనిజంను యూరోప్, ఆసియాలలో వీలైనంత మేరకు వ్యాపింపజేసి, కాపిటలిజంను నాశనం చేయాలనుకుంటున్నాడని, అతనిని నిందించారు. నాటో (NATO) ను విస్తరించటం, 1950లో కొరియాన్ యుద్ధంలో USA పాల్గొనటం, కమ్యూనిజంకు వ్యతిరేకంగా పాశ్చాత్య దేశాల ఆత్మ రక్షణార్థం అని పేర్కొనబడింది.

ఇంకో వైపున సోవియట్ చరిత్రకారులు, 1960 దశకంలోను, 1970 దశకం తొలి సంవత్సరాలలోను కొందరు అమెరికన్ చరిత్రకారులు కూడ ప్రచ్ఛన్న యుద్ధానికి రష్యా నేతలను, స్టాలిన్‌ను నిందించటం సరికాదని వాదించారు. యుద్ధకాలంలో రష్యా విపరీతంగా నష్టపోయిన కారణంగా, 1945లో ఎంతో బలహీనమైనందు దృష్ట్యా ప్రయోజనాల స్టాలిన్ ఇరుగు పొరుగు దేశాలు స్నేహపూర్వకంగా ఉండాలని కోరుకోవటం సహజమని వారి సిద్ధాంతీకరించారు. స్టాలిన్ చర్యలు ఉద్రిక్తంగా రక్షణాత్మకమైనవని, USSR నుంచి పాశ్చాత్య దేశాలకు నిజమైన భయం ఏదీ లేదని వారు విశ్వసించారు. కొందరు అమెరికన్లు, USA ఇంకా కొంత అర్థం చేసుకొనే ధోరణిని ప్రదర్శించవలసిందని, యూరప్ ఖండంలో USSR ప్రాబల్యాన్ని ఛాలెంజ్ చేయకుండా ఉండవలసిందని అభిప్రాయపడ్డారు. అమెరికన్

రాజకీయనాయకులు ~~[illegible]~~ ముఖ్యంగా ట్రూమన్ లాంటి
చర్యల ద్వారా అనవసరంగా రష్యా ప్రతిక్రియలను
రెచ్చగొట్టారు. చరిత్రకారుల పరిభాషలో దీని
'రివిజనిస్టు వ్యూ' (revisimist view).

ఈ కొత్త అభిప్రాయానికి ముఖ్య కారణం 1960
దశకంలో అమెరికన ప్రజలలో ~~[illegible]~~ చాలామంది
అమెరికన్ విదేశాంగ విధానాన్ని, ముఖ్యంగా వియత్నాం
యుద్ధంలో అమెరికా పాల్గొనటాన్ని విమర్శించారు. ఇది
కమ్యూనిజం వల్ల, కొందరు చరిత్రకారులు తమ సాధారణ వైఖరిని పునః పరిశీలన
~~కలిసింది~~ చేసుకొనేటట్లు చేసింది. వారి
కమ్యూనిస్టు దేశాల వల్ల US ప్రభుత్వం మొత్తంగా
ప్రతిచర్యలపై అతిగా ప్రతిస్పందిస్తుందని భావించారు,
రెండవ ప్రపంచ యుద్ధానంతరం స్టాలిన ఎదుర్కొన్న
సమస్యల వల్ల సానుభూతి దృష్టిని పొందించటము
సిద్ధపడ్డారు.

తరువాత కొందరు అమెరికన చరిత్రకారులచే
మూడవ అభిప్రాయం వ్యక్తపరచబడింది. దీనికి
'రివిజనిస్టు అనంతర వ్యాఖ్యానము' post-revesionist
interpretation) అని పేరు వచ్చినది. ఇది 1980
దశకంలో పాపులర అయింది. దీనికి కారణం
చరిత్రకారులకు అందుబాటులో లేని పెద్ద కాగి
పత్రాలు పరిశీలించే అవకాశం, వారి చూడని
పురావస్తు లేఖలను చూసే అవకాశం కలిగింది.
ఈ కాలపు ముఖ్యవ్యక్తులు, రెండవ ప్రపంచ యుద్ధం చివర

ఉన్న పరిస్థితులు, ఆర్థిక చారిత్రకాలు అనుకున్న దానికంటే చాలా క్లిష్టంగా ఉన్నాయని తెలిపాయి. ఇది వారి వ్యవస్థ అభిప్రాయాల రావటానికి దోహదం చేసింది. వారు ఇరు వర్గాలు ప్రచ్ఛన్న యుద్ధ నిందను పోరాండే మోయవలసి ఉంటుందనే అభిప్రాయానికి వచ్చారు. మార్షల్ ప్లాన్ వంటి అమెరికన్ ఆర్థిక విధానాలు పాశ్చాత్య అమెరికా ప్రాబల్యాన్ని పెంపొందించటం కోసం ఉద్దేశపూర్వకంగా ప్రవేశపెట్టబడినవని భావించారు. అయితే వారు స్టాలిన్ కమ్యూనిజాన్ని వ్యాపింపచేయటానికి తీర్మానాత్మక ప్రణాళికలు లేవని, కాని అతడు పాశ్చాత్య దేశాలు ఏ మార్గం బలహీనంగా చూపిస్తే దాన్ని ఉపయోగించుకొని USSR ప్రాబల్యాన్ని విస్తరించటానికి వెనుకాడని అవకాశవాది అని విశ్వసించారు. USA, USSR లు రెండూ స్థితిలో, ఒకరిపై ఒకరికి గల తీవ్ర అపనమ్మకం వల్ల, ప్రతి అంశాన్ని చర్యను రెండు విధాలుగా వ్యాఖ్యానించే వాతావరణాన్ని సృష్టించారు. ఒక వైపు వారు రక్షణాత్మకం అనుకొనే చర్య అవతలి పక్షం భావిస్తే, రెండో వైపు వారు ఆ చర్య ఆక్రమణ ధోరణితో కూడినదని భావించారు. అయితే ప్రచ్ఛన్న యుద్ధం నివారించబడింది, దీనికి కారణం ఎవరూ నేరుగా దాడి జరిగితే తప్పు [illegible]

ఉమ్మడిగాను ప్రయోగం జరుపరాదని అమెరికా తో సోవియట్ యూనియన్ భావించడం, రష్యా అణ్వ శస్త్ర సామర్థ్యం సంపాదించడం.

Q: ~~How did the cold war develop between 1945 and 1953?~~

Q: "The cold war began while the hot war was still raging" – substantiate.

(These are the words of {Possony} (పొసాని))

A: రెండవ ప్రపంచయుద్ధం జరుగుతున్న సమయంలో సోవియట్ యూనియన్‌కు, పశ్చిమ రాజ్యాలకు మధ్య గల అవగాహన, సహకారం, యుద్ధం ముగిసే వరకు కొనసాగినట్లు కనిపించడం (వారి ఐక్యత ...). యాల్టా సమావేశం (1945 ఫిబ్రవరి) లో పైకి అంగీకారం కుదిరి, అప్పటికే విభేదాలు మొదలైనట్లు అనిపించింది. అంటే పోలండ్ విషయంలో ఏమి చేయాలి అనే అంశంపై సమస్య తలెత్తినప్పుడు సంకేతాలు వెలువడ్డాయి. జర్మన్ సేనలను వెనుకకు తిప్పికొట్టి, పోలండ్‌లోకి రష్యన్ సేనలు చొచ్చుకుపోయినప్పుడు, లుబ్లిన్ (Lublin) లో తాత్కాలిక ప్రభుత్వాన్ని USSR ఏర్పాటు చేసింది. పోలిష్ ప్రభుత్వం అప్పటికే లండన్‌లో ప్రవాసంలో ఉన్నది USSR గుర్తించడం నిరాకరించింది. యాల్టాలో, ప్రవాస ప్రభుత్వంలోని

కొందరు కమ్యూనిస్టు లందరిని బట్టిన ప్రభుత్వాలను
చెప్పుకొనేందుకు అంగీకారం కుదిరింది.
దీనికి ప్రతిఫలంగా రష్యా, తను 1939లో ఆక్రమించిన పోలాండ్ లోని కొంత
భాగాన్ని అట్టిపెట్టుకొనుటకు అనుమతించబడింది.
కాని ఓడర్ (Oder), నీస్సే (Neisse) నదులకు
తూర్పున ఉన్న జర్మన్ భూ భాగాన్ని దానికి పోలాండ్ కు
(2) ఇవ్వాలని స్టాలిన్ కోరినప్పుడు, "రూజ్ వెల్ట్" (అమెరికా
ప్రెసిడెంట్), చర్చిల్ (బ్రిటిష్ ప్రధాన మంత్రి) లు అసంతృప్తికి
లోనయ్యారు.

1945 జూలైలో జరిగిన పోట్స్ డామ్ (potsdam)
సమావేశం మిత్రపక్షాల మధ్య సంబంధాలలో (6) దోషాన్ని
విషయాన్ని బహిర్గతం చేసింది. జర్మనీ లో యుద్ధం
అంతం అయినప్పటికి దాని దీర్ఘకాలిక భవిష్యత్తు పై
(అనగా నాలుగు జోన్లు గా విభజింపబడిన జర్మనీకి
ఐక్యత వికేంద్రీకృతం చేయాలి అనే అంశంపై) అంగీకారం
కుదరలేదు. పోలాండ్ పై ముఖ్యంగా అనంగీకారం
ఏర్పడింది. ఓడర్ - నీస్సే నదులకు తూర్పువైపున
భూ భాగాన్ని రష్యన్ సేనలు ఆక్రమించాయి. కమ్యూనిస్టు
అనుకూల పోలిష్ ప్రభుత్వ అజమాయిషీ లోకి
(3) తీసుకురావటం "ట్రూమాన్" (అమెరికా అధ్యక్షుడు), చర్చిల్
లకు ఆగ్రహం కల్గించింది. ఆ ప్రాంతం నుండి పోలిష్
ప్రభుత్వం 5 మిలియన్ల జర్మన్ వాసులను గెంటి
వేసినది. యాల్టా సమావేశం లో దీనికి అంగీకారం లేదు.
"ట్రూమన్", స్టాలిన్ కు అణుబాంబు యొక్క
అసలైన స్వభావం గురించి (4) తెలియజేయ లేదు. చర్చిల్ కి

మాత్రం చెప్పినాడు. పోట్స్‌డామ్ సమావేశం
జరిగిన కొద్ది రోజులలోనే జపాన్ పై రెండు
అణుబాంబులు ప్రయోగించబడ్డంతో యుద్ధం రష్యా సహకారం అవసరం లేకుండానే
ఆగష్టు 10 కి త్వరగా ముగిసింది. ఆగష్టు 8న
రష్యా జపాన్‌పై యుద్ధం ప్రకటించి మంచూరియాపై
దాడి చేసింది. యాల్టా ఒప్పందాలు అమలు కాగా
రష్యా దక్షిణ సఖాలిన్ (Sakhalin) ను ఆక్రమించింది.
కానీ రష్యా, జపానులు ఆ భూభాగాన్ని ఆక్రమించటానికి
పాశ్చాత్య దేశాలు (5) అంగీకరించలేదు.

[* * * యుద్ధ సమయంలో జర్మన్ సేనలు
సోవియట్ యూనియన్‌లోకి బాగా లోపలికి చొచ్చుకు
వచ్చినప్పుడు, పశ్చిమాన సెకండ్ ఫ్రంట్ (1) (Second Front)
ప్రారంభించమని (జర్మనీ ఆధీనంలో ఉన్న ఫ్రాన్స్‌పై
దాడి చేయటం ద్వారా) స్టాలిన్, చర్చిల్, రూజ్‌వెల్ట్
లను పదేపదే కోరినప్పటికీ వారు బాగా
ఆలస్యం చేశారు. చివరకు 1944 జూన్‌లో గాని
Second Front ఏర్పాటు చేయబడలేదు. దీని వల్ల
స్టాలిన్, అమెరికా బ్రిటన్లు రష్యాని కొంత నాశనం
చేయాలనే కుట్ర నిశ్చయంతో ఉన్నారని అనుమానించాడు.
ఆ కారణం చేతనే సెకండ్ ఫ్రంట్ సాధ్యమైనంత మేరకు
ఆలస్యం చేసి, రష్యా యుద్ధంలో బాగా బలహీనపడాలని
కావాలనే చేశారని భావించాడు.]

పై పరిణామాలను బట్టి చూస్తే
Hot war (రెండవ ప్రపంచ యుద్ధం) జరుగుతుండగానే
(Cold war) (ప్రచ్ఛన్న యుద్ధం మొదలైనదని చెప్పవచ్చు.

16.1..

16.1.04

Q: How did cold war develop between

జ: (ఇటీవలి కొంత కాలం పేపర్ల విషయాలను చూసి కొన్ని భాగాలు వ్రాయవలెను)

తూర్పు ఐరోపాలో కమ్యూనిజంను విస్తరింపజేయడం: తూర్పు ఐరోపాలో కమ్యూనిస్టు ప్రభుత్వాలను విస్తరింపజేయడం పాశ్చాత్య దేశాలకు ఆందోళన కల్గించింది. పోట్స్‌డామ్ సమావేశం జరిగిన తర్వాత నెలల్లో తూర్పు ఐరోపా దేశాల్లో రష్యన్ల సైన్యాలు ప్రకారం జోక్యం చేసుకొని కమ్యూనిస్టు అనుకూల ప్రభుత్వాలు ఏర్పడేలా చేశారు. పోలాండ్, హంగరీ, బల్గేరియా, రుమేనియా, చెకోస్లోవేకియా దేశాల్లో ఇదే జరిగింది. కొన్ని సందర్భాల్లో వారి ప్రత్యర్థులను జైల్లో నిర్బంధించడమో, చంపడమో జరిగింది. ఉదాహరణకు హంగరీలో రష్యన్లు స్వేచ్ఛా ఎన్నికలు జరగనిచ్చారు. కమ్యూనిస్టులకు 20% కంటే తక్కువ ఓట్లు వచ్చినప్పటికీ, కాబినెట్ ముఖ్య స్థానాలు కమ్యూనిస్టులకు దక్కేటట్లు చేయగలిగారు. కాగా స్టాలిన్ 1946 ఫిబ్రవరిలో ప్రసార సాధనాల్లో ప్రముఖంగా ప్రచురించిన ఒక కొత్త తన ప్రసంగంలో కమ్యూనిజం, కాపిటలిజం కలిసి శాంతియుతంగా జీవించడం అనేది కల్ల అని, కమ్యూనిజానికి అంతిమ విజయం లభించే వరకు భవిష్యత్తులో యుద్ధాలు అనివార్యమని పేర్కొనడం పాశ్చాత్య దేశాలను భయభ్రాంతులకు గురిచేసింది.

చర్చిల్ 1946 మార్చిలో ఫుల్టన్, మిస్సోరి (USA) వద్ద చేసిన తన ప్రసంగం ద్వారా దీనికి స్పందించాడు.

అలాగ "బాల్టిక్‌లోని స్టెటిన్ నుండి అడ్రియాటిక్
లోని ట్రీస్టి వరకు ఒక ఇనుప తెర ఖండమునకు
అడ్డముగా నిలిచినది" అని పేర్కొన్నాడు. రష్యన్లు
తమ ప్రాబల్యాన్ని, సిద్ధాంతాలను భూగోళం అంతా
వ్యాపింప జేయాలని దృఢ నిశ్చయంతో ఉన్నారని,
ఈ కమ్యూనిజమ్ సవాలును ఎదుర్కొనడానికి పాశ్చాత్య
దేశాలు ఐక్యంగా నిలవాలని (సంఘటితమవాలని)
పిలుపు నిచ్చాడు. ప్రాక్పశ్చిమాల మధ్య గల
అగాధం మరింత పెరగడానికి ఇది దోహదం చేసింది.
స్టాలిన్, చర్చిల్‌ను 'యుద్ధపిపాసి'గా అభివర్ణించాడు.

యూరప్ ఖండంపై పట్టు మరియు ఆధిపత్యం కై రష్యా కృషి
కొనసాగింపు : 1947 అంతానికి యూరప్ దేశాలలోని
ప్రతి దేశంలో (చెకొస్లోవేకియా తప్ప) పూర్తి కమ్యూనిస్టు
ప్రభుత్వం ఏర్పడింది. ఎన్నికలలో రిగ్గింగ్ పాల్పడటం,
సంకీర్ణ ప్రభుత్వాల నుండి కమ్యూనిస్టేతర సభ్యులను
తొలగించటం, బలమైనవారిని అరెస్టు చేయటం
లేదా చంపివేయటం మున్నగు చర్యల ద్వారా
ఇతర రాజకీయ పార్టీలన్నీ అణచివేయబడ్డాయి.
ఇదంతా రహస్య పోలీసులు, రష్యన్ సేనల
కనుసన్నలలో జరిగింది. దీనికి తోడు రష్యా ఆధీనంలో
ఉన్న జర్మనీ భూభాగాన్ని స్టాలిన్ రష్యన్ భూభాగం
మాదిరిగా పరిగణించాడు. అక్కడ ఒక కమ్యూనిస్టు
పార్టీని కూడా ఏర్పాటు చేయటమే గాక, ఆ ప్రాంతం

యుద్ధ వనరుల తరలింపును వ్యతిరేకించాడు. అయితే స్టాలిన్ ఆ దేశం పై కోపం యుగోస్లావియా విషయంలో జోక్యం చేసుకోలేదు. టిటో, స్టాలిన్ ఆధిపత్యాన్ని సహించలేదు.

బాల్కన్ సమాఖ్యలో స్వేచ్ఛా వ్యక్తులను అంగీకరించని స్టాలిన్, యుగోస్లావియా దేశాల్లో ఈ విధంగా చీలికలు పాశ్చాత్య దేశాలకు మరింత ఉత్తేజం కలిగించింది. అయినా జరుగుతున్న దానికి వారు ఎంతగా ఆశ్చర్యపోలేదు. 1944లోనే యుగోస్లావియా రష్యా ప్రాబల్యం ప్రాంతంగా ఉండటానికి చర్చిల్ కూడా ఆమోదం తెలిపాడు. అయితే రష్యాకు పొరుగున ఉన్న దేశాల్లో మిత్రత్వంతో కూడిన ప్రభుత్వాలు ఉండటం అవసరం అని స్టాలిన్ వాదించవచ్చు. పైగా ఆ దేశాల్లో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పాటు అయ్యాయి అన్నట్టు చేస్తే. కమ్యూనిజం ఆ విధంగా వచ్చిన దేశాలలో జరుగుతున్న అభివృద్ధి తెలుసుకోగలరని అతని వాదన కావచ్చు. అయితే నిజాయతీని సాధించటానికి స్టాలిన్ అనుసరిస్తున్న పద్ధతులే పాశ్చాత్య దేశాలను కలవరపెట్టాయి. ఇది చివరి వరకు సంఘటనలకు దారితీసింది.

ట్రూమన్ సిద్ధాంతం (The Truman Doctrine):

గ్రీస్‌లో జరిగిన సంఘటనల కారణంగా ఈ సిద్ధాంతం రూపుదిద్దుకొంది. గ్రీస్‌లో కమ్యూనిస్టులు రాచరికాన్ని కూలదోయటానికి ప్రయత్నించారు. జర్మనీ నుండి 1944లో గ్రీస్‌ను విముక్తి చేసిన బ్రిటన్ ఆ దేశంలో రాచరికాన్ని తిరిగి ప్రతిష్ఠించింది.

కానీ బ్రిటన్ ను స్థానంలో ఆ అంతర్జాతీయ వ్యవస్థ ను
కమ్యూనిస్టుల నుంచి కాపాడటం అమెరికా మీదకు
భారం అయింది. గ్రీస్ లోని కమ్యూనిస్టులకు
అల్బేనియా, బల్గేరియా, యుగోస్లావియాలు నుండి
సహాయం అందుతుంది. గ్రీస్ లో కమ్యూనిస్టు తిరుగుబాటు
వెనుక సోవియట్ యూనియన్ హస్తం ఉందని పాశ్చాత్య
దేశాలు విశ్వసించాయి. అందువలన బ్రిటిష్ విదేశాంగ
మంత్రి బెవిన్ కోరిన USA ను సహాయం కోసం
అభ్యర్థించగా ట్రూమన్ 1947 మార్చిలో "సాయుధులైన మైనారిటీల ద్వారా, విదేశీ వత్తిడుల
ప్రతిఘటించి స్వేచ్ఛ కోసం పోరాడే ప్రజలకు అ.సం.రా.
మద్దతునిస్తుంది" ప్రకటించారు. ఈ విధానమే
ట్రూమన్ సిద్ధాంతంగా పేరుపొందింది.
టర్కీ కమ్యూనిస్టుల పట్టుబడి పెరిగి, ఆ దేశానికి
ప్రమాదం ఏర్పడనట్టుంది. గ్రీస్, టర్కీలలో
కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టడానికి అమెరికా కాంగ్రెస్
400 మిలియన్ డాలర్ల ఆర్థిక సహాయాన్ని మంజూరు
చేసింది. కమ్యూనిస్టులను అణచటానికి గ్రీస్
ప్రభుత్వానికి అమెరికా సైనిక సహాయం కూడా
చేసింది.

మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత అ.సం.రా.
అంతర్జాతీయ రాజకీయాలలో క్రియాశీల పాత్ర తగ్గించుకొని
ఒంటరిగా ఉండే విధానాన్ని కొనసాగించింది. కానీ
ట్రూమన్ సిద్ధాంతం USA కొత్త అయినంతటి

విధానాన్ని కొనసాగించదని స్పష్టపరిచింది. వియత్నాంలోనే గాక ప్రపంచం అంతటా (కొరియా, విముక్తి ఉద్యమాలలో సహా) తమ్మిని జోన్ని [illegible] విధానానికి USA తప్పుబడి వుందనే విషయం దీని ద్వారా తేటతెల్లమవుతుంది.

విమర్శ: గ్రీస్, టర్కీ దేశాలకు సహాయం చేసి నియంతృత్వానికి వ్యతిరేకంగా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కాపాడటానికి సంఘర్షిస్తున్న [illegible] USA కొనసాగిస్తుందన్న ట్రూమన్ ప్రకటన సమంజసం కాదు. ఎందువల్లనంటే గ్రీస్, టర్కీలు ప్రజాస్వామిక దేశాలు కావు. ట్రూమన్ సిద్ధాంతం ద్వారా USA సామ్రాజ్యవాదాన్ని నిర్వహణం చేసిందని. గ్రీస్, టర్కీలకు సహాయం చేసి మరింత అమెరికా సామ్రాజ్యవాదాన్ని సంప్రదించి ఉండవలసిందని కొందరు విమర్శకులు భావించారు.

బాల్కన్ ప్రాంతంలో సోవియట్ యూనియన్ ప్రభావాన్ని అదుపులో ఉంచడానికి, సమీప ప్రాచ్య (Near East), మధ్య ప్రాచ్యాలలో (Middle East) అపారంగా ఉన్న చమురు నిల్వలు మాస్కో ప్రభావ పరిధిలోకి పోకుండా నిరోధించడానికి వ్యూహాత్మకంగా గ్రీస్, టర్కీలపై అమెరికా ఆధిపత్యం అవసరమని ప్రెసిడెంట్ ట్రూమన్ భావించాడు. ట్రూమన్ సిద్ధాంతం యొక్క ఉద్దేశం స్వేచ్ఛ, ప్రజాస్వామ్య రక్షణ కాదని, సమీప ప్రాచ్యం, మధ్యప్రాచ్యాలలో చమురు నిల్వలు సోవియట్ యూనియన్ ఆధీనంలోకి పోకుండా కాపాడాలనేదే ప్రధానాంశమని స్పష్టమవుతుంది. ట్రూమన్ ప్రకటన ప్రపంచం రెండు ప్రత్యర్థి శిబిరాలుగా చీలిపోయిందని స్పష్టత తెలిపింది. ట్రూమన్ ప్రకటనలో రష్యాలో అమెరికా
(రష్యా బలం అడ్డుకోవడానికి దిగింది.)

మార్షల్ ప్లాన్: ఇది 1947 జూన్‌లో ప్రకటించబడిన ట్రూమన్ సిద్ధాంతానికి ఆర్థిక పరమైన పొడిగింపుగా భావించవచ్చు. అమెరికన్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ జార్జ్ మార్షల్ (George Marshall) తన ఐరోపా పునర్నిర్మాణ కార్యక్రమాన్ని (European Recovery programme) ~~ప్రకటించాడు~~ రూపొందించాడు. ఈ కార్యక్రమం ఎక్కడ అవసరమైతే అక్కడ ఆర్థిక పరమైన, ద్రవ్య ~~సహా~~ పరమైన సహాయాన్ని అందిస్తుంది. తమ విధానము ఏ దేశానికి కాని, ఏ సిద్ధాంతానికి కాని వ్యతిరేకంగా ఉద్దేశించినది కాదని, ఆకలి, పేదరికం, నిస్పృహ, అరాచకాలకు వ్యతిరేకంగా ఉద్దేశించబడినదని ప్రకటించాడు. ఐరోపా ఆర్థిక పునర్నిర్మాణము దీని లక్ష్యాలలో ఒకటి. తద్వారా అమెరికా వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం ఏర్పడుతుంది. కానీ దీని ముఖ్య లక్ష్యం రాజకీయ పరమైనదని భావించవచ్చు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఐరోపా రాజ్యాలన్నీ ఆర్థికంగా చాలా నష్టపడినవి. అవి కోలుకోలేని స్థితిలో ఉన్నవి. అట్టి సందర్భంలో దాదాపు అన్ని దేశాలలో కమ్యూనిస్టు ఉద్యమాలు ప్రారంభమైనవి. ఐరోపాలో కమ్యూనిస్టు ఉద్యమాలకు అంతం చేయాలన్న ఐరోపా ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దవలెనని అమెరికా అర్థం చేసుకున్నది. ~~1947 సెప్టెంబర్~~ అందువల్ల అమెరికా ఐరోపాకు ఉదారంగా ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చింది. 1947 సెప్టెంబర్ నాటికి (బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీ, బెల్జియం, లక్సెంబర్గ్, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్, పోర్చుగల్, ఆస్ట్రియా, గ్రీస్, టర్కీ, ఐస్‌లాండ్, నార్వే, స్వీడన్, డెన్మార్క్, జర్మనీ పశ్చిమ జోన్లు) 16 దేశాలు అమెరికా సహాయాన్ని

P-571

ఉపయోగించుకొనుటకు ఒక ఉమ్మడి ప్రణాళికను రూపొందించుకొనవి. తరువాత నాలుగు సంవత్సరాల కాలంలో 13,000 మిలియన్ డాలర్లకుపైగా మార్షల్ సహాయం క్రింద పశ్చిమ యూరోపుకు ప్రవహించింది. ఈ కారణంగా యుద్ధానంతరం అరాచకంలో కొట్టుకుపోతూ ఉన్న చాలా దేశాలు పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా పునర్నిర్మించబడినాయి. ఆ దేశాల ఆర్థిక పరిస్థితి బాగుపడింది.

మార్షల్ సహాయం కేవలం జాలి పడి ఇచ్చినది కాదని, దాని వెనుక గల అసలు ఉద్దేశం వేరని రష్యన్లకు బాగా తెలుసు. తూర్పు యూరోపుకు కూడా ఈ మార్షల్ సహాయం (అందే వీలున్నప్పటికి, రష్యా విదేశాంగమంత్రి) మొలొటోవ్ (Molotov) ఈ పథకం ఉద్దేశాన్ని డాలర్ సామ్రాజ్యవాదంగా అభివర్ణించాడు. పశ్చిమ యూరోపుపై నియంత్రణ సాధించడానికి అమెరికా కావాలని చేసిన యత్నంగా దాని అతడు భావించాడు. అంతేకాక రష్యా ప్రాబల్య ప్రాంతమైన తూర్పు యూరోపులో జోక్యం చేసుకొనుటకు ఉద్దేశించబడినదని భావించబడింది. USSR ఈ మార్షల్ ప్లాన్‌ను తిరస్కరించినది. చెకొస్లోవేకియాలో సహా రష్యా ఉపగ్రహ దేశాలను కూడ ఈ ప్లాన్ క్రింద లబ్ధిపొందకుండా చేసింది. 'ఇనుప తెర' అనునది ఒక నిజమైనది. తరువాత సంఘటనలు ఈ భావనను బలీయం చేశాయి. సోవియట్ యూనియన్ మార్షల్ ప్రణాళికను తీవ్రంగా దుయ్యబట్టింది. మార్షల్ ప్రణాళిక

ద్వారా అమెరికా పాశ్చాత్య దేశాల అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటోందని సోవియట్ యూనియన్ విమర్శించింది. మార్షల్ ప్రణాళిక ను అమెరికా సామ్రాజ్యవాద చర్యగా USSR అభివర్ణించింది.

ఈ విధంగా అమెరికా అనుసరించిన ట్రూమన్ సిద్ధాంతం, మార్షల్ ప్రణాళిక సోవియట్ యూనియన్ కు ఆగ్రహం కలిగించాయి. అమెరికా, సోవియట్ యూనియన్ల మధ్య సంబంధాలు క్షీణించటం లో రెండు దేశాల మధ్య ఉద్రిక్తత ఇంకా పెరిగింది.

17.1.04 **కామిన్ ఫామ్ (Cominform)**: దీనిని కమ్యూనిస్టు సమాఖ్య గా పేర్కొనవచ్చు. 1947 సెప్టెంబర్ లో స్టాలిన్ చేత ఏర్పాటు చేయబడినది. తూర్పు ఐరోపా లోని వివిధ కమ్యూనిస్టు పార్టీలను కలిపేందుకు ఈ వ్యవస్థ ఉద్దేశము. ఇది/ ఉపగ్రహ దేశాలు అన్నియూ సభ్యులే. ఫ్రాంసు, ఇటాలియన్ కమ్యూనిస్టు పార్టీలు కూడా ప్రాతినిధ్యం పొందాయి. స్టాలిన్ యొక్క లక్ష్యం ఉపగ్రహ దేశాలపై తన పట్టు మరింత బిగించడం. ప్రతి దేశం కమ్యూనిస్టు దేశం అనుసరించే మార్గాలు చూపటం. రష్యన్ శైలి కమ్యూనిజాన్ని కలిగి ఉండాలనే స్టాలిన్ ఉద్దేశం. తూర్పు ఐరోపా పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలి. ఉమ్మడి గా ఉండాలి. కేంద్రీకరించబడాలి. తూర్పు ఐరోపా దేశాలు ప్రాథమికంగా కామిన్ ఫామ్ సభ్య దేశాలలో

వర్తక వాణిజ్యాలు నిర్వహించాలి. కమ్యూనిస్టేతర దేశాలతో సంబంధాలను నియంత్రణ పరచాలి. యుగోస్లేవియా ఇందుకు అభ్యంతరం తెలుపగా అది కమ్యూనిస్టు దేశమైన ప్రతికి కామిన్‌ఫామ్ నుండి బహిష్కరింప బడినది (1948లో).

మొలటావ్ ప్రణాళిక: తూర్పు యూరప్ దేశాలకు రష్యా సహాయం అందించేందుకు 1949లో మొలటోవ్ ప్రణాళిక రూపొందించ బడినది. మార్షల్ ప్రణాళికలో రష్యా అధీనంలో ఉన్న కమ్యూనిస్టు రాజ్యాలను చేరక పోవుట వలన, జెకొస్లోవేకియా వంటి రాజ్యాలు అందులో చేరవలెననుకున్నను, రష్యా చేరనివ్వక, అందుకు ప్రత్యామ్నాయంగా రష్యా విదేశాంగ మంత్రి మొలటోవ్ ప్రణాళికను ప్రవేశ పెట్టెను. ఇందు కమ్యూనిస్టు రాజ్యాలు (రష్యా, బల్గేరియా, పోలెండ్, రుమేనియా, హంగేరియా, తూర్పు జర్మనీ మొదలగునవి) పరస్పరము ఆర్థిక సహాయము చేసికొనుటకు నిశ్చయించుకొనెను.

కమ్యూనిస్టు దేశాల ఆర్థిక వ్యవహారాలను సమన్వయ పరచుటకు కామెకాన్ (Comecon) [Council of Mutual Economic Assistance] అను మరియొక వ్యవస్థ ఏర్పాటు చేయబడినది.

జెకొస్లోవేకియా కమ్యూనిస్టుల వశమగుట: (1948 ఫిబ్రవరి):
1947 చివరి నాటికి తూర్పు యూరప్‌లో ప్రజాస్వామ్య ఉన్న దేశము జెకొస్లోవేకియా ఒక్కటే. దీనిలో

కమ్యూనిస్టుల, ~~ఇ~~ కొందరి వామపక్ష పార్టీల సహకారం
ప్రభుత్వం ఉంది. ఇది 1946 స్వేచ్ఛా ఎన్నికలలో
విజయం సాధించింది. కమ్యూనిస్టులు 38% ఓట్లు
గెలుచుకొని 300 సీట్ల పార్లమెంటులో 114 సీట్లు
సాధించారు. కాబినెట్ మంత్రులలో 1/3 వంతు సభ్యులు
కమ్యూనిస్టులు. ప్రధాన మంత్రి అయిన క్లిమెంట్
గాట్‌వాల్డ్ కమ్యూనిస్టు. బెనెస్ అను ప్రెసిడెంట్,
జాన్ మసరిక్ (Jan Masaryk) అను విదేశాంగ
మంత్రి) కమ్యూనిస్టేతరులు. వీరు పారిశ్రామికంగా
బాగా అభివృద్ధి చెందిన చెకోస్లోవేకియా పాశ్చాత్యులతో
వారధిగా ఉండగలదని ఆశించారు.

1948 ప్రారంభంలో సంక్షోభం తలెత్తింది.
1948 May లో ఎన్నికలు జరగవలసి ఉంది. కమ్యూనిస్టులు
విజయం సాధించే అవకాశాలు తక్కువ అని సూచనలు
కానవచ్చినవి. చెకోస్లోవేకియా మార్షల్ ప్లాన్ ను
నిరాకరించటంలో కమ్యూనిస్టులే కారణమని ప్రజలు విశ్వసించారు.
ఆ సాయం అందుకొంటే కూడ నానాటికి ఆహారకొరత
సమస్య పరిష్కారానికి అవకాశం ఉండేదని వారు
భావించారు. ఎన్నికలకు ముందే చర్యలు తీసుకోవాలని
కమ్యూనిస్టులు భావించారు. అప్పటికే పోలీసు వ్యవస్థపైన,
పౌరసేవ వ్యవస్థపైన వారికి నియంత్రణ ఉంది.
సైన్యం తటస్థంగా ఉండటంతో వారు అధికారాన్ని హస్తగతం
చేసుకున్నారు. ఎన్నికలు మేలో జరిగాయి కాని

కేవలం కమ్యూనిస్టు సభ్యులు బంటులా వ్యవహరించే మాత్రమే ఉంది. బెనెస్ రాజీనామా చేయగా, గాట్వాల్డ్ అధ్యక్షుడైనాడు.

అయిన బలం ద్వారా జెకొస్లొవేకియా అంతరంగిక వ్యవహారం గనుక, రష్యన్ జోక్యాన్ని ఋజువు చేసే అవకాశం లేదు గనుక, పాశ్చాత్య దేశాలు, పశ్చిమ రాజ్య సమితి ఆగ్రహం (protest) వ్యక్తం చేసినవి గాని ఏమీ చర్య తీసుకోలేక పోయినవి. అయితే పాశ్చాత్య దేశాలలో జెకొస్లొవేకియా సంబంధాలు తెగిపోవటం ఇష్టంలేదు. అట్లే మార్షల్ సహాయం వల్ల జెకొస్లొవేకియా ఆసక్తి చూపటం జీర్ణించుకోలేని స్టాలిన్ జెకొస్లొవేకియాలోని కమ్యూనిస్టుల ప్రభుత్వ చర్యల వెనకాల ఉంటాడని అనుకోవడంలో ఎట్టి సందేహం లేదు. అట్లే ఆస్ట్రియాలో ఉన్న రష్యన్ దళాలు పెద్ద దిగనవు, జెకొస్లొవేకియా సరిహద్దు దగ్గర సమీకరించబడటం కూడా కాకతాళీయంగా జరిగిందని భావించలేము. పశ్చిమ, తూర్పులకు మధ్యనున్న వారధి మాయమయ్యింది. ఇనుప తెర ద్వారా పరచుకున్న ~~అయింది~~.

బెర్లిన్ దిగ్బంధం: (జూన్ 1948 - మే 1949): ఈ సంక్షోభం జర్మనీని ఏకీకృతం చేయాలన్న అంశంపై అంగీకారం కుదరక లేవెత్తినది. ఇది ప్రచ్ఛన్న యుద్ధాన్ని మొదటి పరాకాష్ఠాయికి చేర్చినది.

యుద్ధం సమాప్తమైన పిదప, యాల్టా, పోట్స్‌డామ్

ఒప్పందాల మేరకు జర్మనీ, బెర్లిన్ లు నాలుగు ముక్కలుగా విభజించారు. మూడు పాశ్చాత్య దేశాలు (USA, బ్రిటన్, ఫ్రాన్స్ లు) తమ ముక్కల్ని కలిపేసి, ఆర్థిక పునర్నిర్మాణానికి సహకరించేలా కృషి చేశాయి. సోవియట్ మాత్రం తన పరిధిలోని భూభాగం ను ఉపగ్రహంలా పరిగణించింది. రష్యాకు జర్మనీ యుద్ధ సమయంలో కలిగించిన నష్టానికి ప్రతీకారం తీర్చుకున్నట్లు, జర్మనీ వనరులను రష్యాకు తరలించారు.

1948 ప్రారంభంలో జర్మనీలోని మూడు పశ్చిమ ముక్కలను విలీనం చేసి ఒకే ఆర్థిక యూనిట్ గా చేశారు. మార్షల్ పథకం వల్ల ఈ భాగం బాగా అభివృద్ధి సాధించింది. అయితే రష్యా జోన్ మాత్రం వెనకంజలోనే ఉంది. పాశ్చాత్య దేశాలు నాలుగు ముక్కల విలీనం చేసి, ఒంటి ప్రాంతానికి తోడు త్వరగా పథకం ద్వారా మార్కెట్ ప్రజాస్వామ్య ఏర్పాటు చేసుకుని వీలు కల్గించాలనుకున్నాయి. కాని స్టాలిన్, రష్యాకు అనుకూలంగా ఉండే కమ్యూనిస్టు ప్రభుత్వంతో రష్యన్ జోన్ ను విడిగా ఉంచితేనే రష్యాకు రక్షణ అని భావించాడు. మూడు పశ్చిమ ముక్కల విలీనం అన్యాయమని విధానం స్టాలిన్ కు ఆందోళన కల్గించింది ఎందుకంటే అలా ఏర్పడే పశ్చిమ జర్మనీ, పశ్చిమ దేశాల తొత్తులా చేరుతుందని అనుమానం కలగడం.

1948 జూన్ లో పాశ్చాత్య దేశాలు, పశ్చిమ జర్మనీలో ధరల నియంత్రణను

ఎత్తివేసి కొత్త కరెన్సీని ప్రవేశ పెట్టారు. దీనితో
రష్యనులు బెర్లిన్‌లో అసంభవ పరిస్థితులు నెలకొన్నాయని
నిర్ణయానికి వచ్చారు. బెర్లిన్ నగరం పశ్చిమ భాగం
కాపిటలిజం ద్వీపం వలె రష్యన్ జోన్ లోనికి
100 మైళ్ళు పైగా చొచ్చుకు వచ్చినట్లు ఉంది.
ఒకే నగరంలో రెండు రకాలుల కరెన్సీలు ఉండటం
అసంభవమనే భావించారు. పశ్చిమ బెర్లిన్
ప్రజాస్వామ్య పద్ధతి కలిగి ఉండటం, రష్యన్ పరిధిలో ఉన్న
తూర్పు బెర్లిన్ పేదరికంలో మగ్గుతూ ఉండి రెండింటికీ
స్పష్టమైన తేడా ఉండటం కూడ రష్యనులకు
ఇబ్బంది కరంగా పరిణమించింది.

దీనితో రష్యా వెంటనే, పశ్చిమ బెర్లిన్‌కు, పశ్చిమ జర్మనీకి మధ్యగల రోడ్డు మార్గాలు,
రైలు మార్గాలు, జల మార్గాలను మూసివేసి పశ్చిమ
బెర్లిన్‌ను దిగ్బంధం చేసింది. పశ్చిమ బెర్లిన్ లోని
ప్రజలకు ఆహార సరఫరాలు ఆగిపోయేటట్లు చేసి,
వారు ఆకలికి అలమటిస్తే, పాశ్చాత్య దేశాలు
పశ్చిమ బెర్లిన్ నుంచి వెనుకకు మరలి పోతాయని
రష్యనులు ఆశించారు. కానీ పాశ్చాత్య దేశాలు పశ్చిమ
బెర్లిన్ నుంచి మరలి పోతే, రష్యా పశ్చిమ జర్మనీపై
దాడి చేయగలదని విశ్వసించాయి. తమకు ఎలాగైనా
సరే పశ్చిమ బెర్లిన్ పై తమ పట్టు ఉండాలని
దృఢంగా నిర్ణయించుకొని, వాయు మార్గం గుండా
సరఫరాలు కొనసాగించాలని నిర్ణయించుకున్నారు.

అలా సరఫరాలు చేరవేసి విమానాలు రష్యా కుట్రను ఛేదించి దిగ్బంధనానికి ప్రాముఖ్యత లేదని ఈ దేశాలు భావించారు. బ్రిటన్ భూభాగంలో B29 బాంబర్ల సమూహాన్ని (fleet) ను (అమెరికా వైమానిక కేంద్రాలకు తరలించారు. తరువాత 10 నెలల కాలంలో 2 మిలియన్ టన్నుల సరఫరాలు వాయు మార్గం నుండి దిగ్బంధంపై ఉన్న పశ్చిమ బెర్లిన్ కు తరలించబడి, అయితే నిత్యం 2.5 మిలియన్ల ప్రజలు తిండికి, చలికి బాధపడకుండా చేయగలిగారు. 1949 లో రష్యా ఈ దిగ్బంధాన్ని ఎత్తివేసింది. దీంతో రష్యా యొక్క వైఫల్యాన్ని అంగీకరించినట్లయింది.

బెర్లిన్ దిగ్బంధ ఫలితాలు 1) దీని వల్ల రష్యాతో పాశ్చాత్య దేశాల సంబంధాలు అత్యంత క్షీణదశకు చేరుకున్నప్పటికీ, దీని ఫలితంగా పాశ్చాత్య దేశాల మానసికంగా చాలా దగ్గరయ్యాయి.

2) దీని పర్యవసానంగా పాశ్చాత్య దేశాలు లేదా రష్యాను సవాలు చేస్తూ, NATO ఒప్పందం చేసుకొనే దిశగా అడుగులు వేసినాయి.

3) ప్రపంచంలో అమెరికా, సోవియట్ యూనియన్ నేతృత్వంలో సైనిక కూటములు ఏర్పడే పరిస్థితులు ఏర్పడ్డాయి. అంటే ప్రపంచంలో రెండు సైనిక కూటములు - పాశ్చాత్య రాజ్యాల కూటమి - కమ్యూనిస్టు కూటమి ఏర్పడ్డాయి.

4) ఈ రెండు సంఘటనలతో ప్రచ్ఛన్న యుద్ధం రెండు అగ్ర రాజ్యాల మధ్య విభేదాలను మరింత తీవ్రతరం చేసింది.

5) ఈ సంఘటన పరిణామక్రమంలో ఒక ముఖ్య ఘట్టం జర్మనీ రెండు ముక్కలుగా విడిపోవలసి వచ్చింది (పశ్చిమ జర్మనీ తూర్పు జర్మనీ)

WORLD HISTORY

Vol - (4)

పల్లవి. [illegible]

NATO ఏర్పాటు: 1949 ఏప్రిల్‌లో ఉత్తర అట్లాంటిక్ ఒప్పంద వ్యవస్థ ఏర్పడింది. బెర్లిన్ దిగ్బంధము, పాశ్చాత్య రాజ్యాలు మిలిటరీ పరంగా సన్నద్ధంగా లేవని ఎత్తిచూపినది. సైనిక సన్నద్ధత లేని ఆ దేశాలు ఐక్యమైన చర్యల ద్వారానే రక్షణ పొందగలుగుతాయి. అప్పటికే 1948 మార్చిలో (బ్రిటన్, ఫ్రాన్స్, హాలండ్, బెల్జియం, లక్సెంబర్గ్ దేశాలు యుద్ధం తలెత్తే సందర్భంలో మిలిటరీ పరంగా సహకరించుకుంటామనే ఉద్దేశంతో (బ్రస్సెల్స్) రక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ దేశాలతో పాటు USA, కెనడా, పోర్చుగల్, డెన్మార్క్, ఐర్(Eire), ఇటలీ, నార్వే లాంటి ఇతర దేశాలు కలిసి ఉత్తర అట్లాంటిక్ ఒప్పంద వ్యవస్థ (NATO) ను ఏర్పాటు చేశాయి. ఆ తర్వాత గ్రీస్, టర్కీలు కూడా సభ్యత్వం పొందాయి (1952). ఈ సంధి ప్రకారం సభ్యరాజ్యాలలో దేనిపైన దాడి జరిగినా ఆ దాడి అన్ని రాజ్యాలపై దాడిగా పరిగణిస్తామని నాటో ఒడంబడిక ప్రకటించింది. ఈ దేశాలు తమ రక్షణ సేనలను, పాశ్చాత్య దేశాల రక్షణను సమన్వయపరిచేందుకు ఏర్పాటైన నాటో కమాండ్ వ్యవస్థ క్రింద ఉమ్మడిగా ఉంచుకొనినవి. నాటో ఏర్పాటు ఒక ముఖ్యమైన పరిణామము. అమెరికా "ఏ ఐరోపా సంధి బంధనలకు చిక్కుకోదు" అనే సాంప్రదాయాన్ని త్యజించి మొదటిసారిగా ఈ ఒప్పందంలో పాలుపంచుకుంది, అవసరం మిలిటరీ చర్యలకు కూడా వాగ్దానం చేసింది. ఊహించినట్లుగానే సోవియట్ దీనిని సవాలుగా స్వీకరించారు. దాంతో ఉద్రిక్తతలు మరింత పెరిగినవి.

వార్సా

రెండు జర్మనీల విభజన: జర్మనీ యొక్క తూర్పు, పశ్చిమ భాగాలను కలిపి ఏకీకృత జర్మనీని ఏర్పాటు చేయాలని రష్యా ఒప్పుకొని ఒప్పందం చేయగానే, పశ్చిమ దేశాలు 1949 ఆగష్టులో మూడు పశ్చిమ జోన్లను కలిపి జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ (పశ్చిమ జర్మనీ) ని ఏర్పాటు చేశాయి. ఎన్నికలు జరిగి నాజీ ప్రెసిడెంట్ అధికారం చేపట్టాడు. రష్యన్లు తమ జోనును జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ (తూర్పు జర్మనీ) గా 1949 అక్టోబరులో ఏర్పాటు చేశారు. 1989 డిసెంబర్‌లో తూర్పు జర్మనీలో కమ్యూనిజం పతనం చివరి వరకు జర్మనీ ఇలాగ రెండుగా విడిపోయి ఉంది. 1990 అక్టోబర్‌లో రెండు జర్మనీలు ఏకీకృతమై ఒకే జర్మనీగా రూపొందింది.

అణ్వస్త్రాల పెంపు: 1949 సెప్టెంబర్‌లో USSR అణుబాంబు పాటవ పరీక్షను విజయవంతంగా జరిపినట్లు వెల్లడి కాగానే అమెరికాలో ఆందోళన ఎక్కువైంది. దీనికి స్పందనగా ట్రూమన్, అణుబాంబు కంటే పెద్దదైన, అధిక శక్తివంతమైన హైడ్రోజన్ బాంబు సృష్టించడానికి USA శాస్త్రజ్ఞులకు పచ్చజెండా ఊపాడు. ఇతని సలహాదారులు ఒక రహస్య పత్రాన్ని రూపొందించారు. దీనిని NSC-68 అని అంటారు. దాని ప్రకారం రష్యా కమ్యూనిజాన్ని ప్రపంచం అంతటా వ్యాపింపజేసే వరకు విశ్రమించదని అందులో పేర్కొని, కమ్యూనిజాన్ని నిరోధించాలంటే సైన్య వ్యయం మూడు రెట్లు పెంచాలని సలహా ఇచ్చారు.

అమెరికాను చైనాలో పరిణామాలు కూడా కలవరపెట్టాయి. 1949 అక్టోబర్‌లో చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పాటు చేయబడింది. అమెరికా మద్దతిచ్చిన

చియాంగ్ కై షేక్ (నేషనలిస్టు నాయకుడు), మావో
సే టుంగ్ చేతిలో పరాజయం పొంది తైవాన్ ద్వీపమైన
ఫార్మోసాకి పారిపోయినాడు. 1950 ఫిబ్రవరిలో USSR,
చైనా మిత్రసంధి ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. దీనితో
~~USA~~, కమ్యూనిస్టు తరంగం ముంచుకు వస్తున్నదని
USA ~~[illegible]~~ ఆందోళన చెందింది.

ఇట్టి అమెరికా కలవర పాటులో ఉండగా, 1950
జూన్‌లో కమ్యూనిస్టు దేశమైన ఉత్తర కొరియా, కమ్యూనిస్టేతర
దేశమైన దక్షిణ కొరియాపై దండెత్తినది. దీనితో ప్రచ్ఛన్న
యుద్ధం ముక్కోణీయ కొరియాకు పాకినది.

కొరియా యుద్ధం: రెండవ ప్రపంచ యుద్ధం చివరి దశలో సోవియట్
యూనియన్ జపాన్‌పై యుద్ధం ప్రకటించిన కొద్ది రోజులలోనే
మంచూరియా, ఉత్తర కొరియా ప్రాంతాలను, జపాన్‌కి ఉత్తరంగా
ఉన్న కొన్ని ద్వీపాలను ఆక్రమించగలిగింది. ఇదే విధంగా
అమెరికన్ సైన్యాలు దక్షిణ కొరియా ప్రాంతాలను ఆక్రమించాయి.
జర్మనీ విషయంలో చేసినట్లే, కొరియా విషయంలో కూడ
ఆ దేశ భవిష్యత్తు తేలే వరకు ఏ దేశం ఆక్రమించిన
ప్రాంతాన్ని, ఆ దేశ స్వాధీనంలోనే ఉంచుకోవాలని, అమెరికా
రష్యాల మధ్య అవగాహనకు వచ్చాయి. 1949 జూన్‌లో
అమెరికన్ సైన్యాలు దక్షిణ కొరియా నుండి వైదొలిగాయి.
అంతకు ముందే ఉత్తర కొరియా నుండి సోవియట్ సైన్యాలు
వైదొలిగాయి. అయితే ఉత్తర కొరియాలో కమ్యూనిస్టు
ప్రభుత్వము, దక్షిణ కొరియాలో కమ్యూనిస్టేతర ప్రభుత్వము
ఏర్పడినాయి. ఈ రెండు ప్రభుత్వాల మధ్య పెరిగిన
వైషమ్యం చివరకు 1950లో యుద్ధరూపం దాల్చింది.
ఐక్యరాజ్యసమితి భద్రతాసమితి ఉత్తర కొరియాను ఆక్రమణదారుగా

ప్రకటించి, ఉమ్మడి సైన్యాన్ని (తొలుత ముఖ్యంగా USA సేనలే ఉన్నాయి) ఉత్తర కొరియాలో యుద్ధానికి పంపింది. ఈ యుద్ధంలో అమెరికా ప్రధాన పాత్ర వహించగా, బ్రిటన్ సహచర దేశాలు తమ వంతు పాత్ర పోషించాయి. ఉత్తర కొరియాకు మద్దతుగా చైనా తన సేనలను యుద్ధంలోకి దింపింది. సోవియట్ యూనియన్ పరోక్షంగా చైనా, ఉత్తర కొరియాలకు ఆయుధాల ద్వారా సహాయం చేసింది కాని తాను ప్రత్యక్షంగా యుద్ధంలోకి దిగలేదు. దీనిబట్టి ప్రచ్ఛన్న యుద్ధం ఒక రకంగా ప్రత్యక్ష యుద్ధంగా మారినట్లు భావించవచ్చు. అనేక దేశాలు, ముఖ్యంగా భారతదేశం యుద్ధ విరమణను పదే పదే ఒత్తిడి చేయడం వలన, ఉభయ పక్షాలకు భారీ నష్టం వాటిల్లినందున, చివరకు 1953 జూలైలో యుద్ధ విరమణ ఒప్పందం జరిగింది. చివరకు పరిస్థితి యథాస్థితికి వచ్చింది. యుద్ధాల వలన నష్టాలు కలిగినప్పటికీ కొరియా యుద్ధం ముగింపు పలికింది. కొరియన్ యుద్ధకాలం 1950-53 లో ప్రచ్ఛన్న యుద్ధం ఒకరకంగా ఆయుధ యుద్ధంగా మారిందని చెప్పవచ్చు.

ఐక్యరాజ్యసమితి ప్రచ్ఛన్నయుద్ధం వల్ల ప్రభావితమైందని కొరియా యుద్ధం నిరూపించింది. అమెరికా విధాన నిర్ణేతల వల్ల (American policy makers) ప్రభావితమైన ఐక్యరాజ్యసమితి ఉత్తరకొరియా, చైనాలపై యుద్ధం చేసింది.

కొరియా యుద్ధం వివరంగా కావాలంటే చూడండి

P - 526 ఆధునిక ప్రపంచ చరిత్ర తెలుగు అకాడమీ.

(ఐక్యరాజ్యసమితి తరఫున సాగిన ఈ యుద్ధంలో [illegible] H I [illegible] 17 దేశాలకు చెందిన సైనికులు పాల్గొన్నారు.)

20.1

20.1.04

Q: To what extent there was a thaw after 1953? (సడలింపు)

(ప్రచ్ఛన్న యుద్ధం - సడలింపు)

జ: 1953 కాలం నుండి ప్రపంచ రాజ్యాల సంబంధాలలో కొన్ని విధాలుగా మెరుగైనపడినవి అనటంలో ఎట్టి సందేహం లేదు కాని ఇంకా కొన్ని అంశాలలో అనంగీకారం కొనసాగింది. అట్లే ఈ సడలింపు ఒక క్రమ విధానంలో అభివృద్ధి చెందలేదు.

ప్రచ్ఛన్న యుద్ధం సడలింపుకు 1954 జెనీవా నగరంలో జరిగిన అమెరికా, సోవియట్ యూనియన్, బ్రిటన్, ఫ్రాన్స్ విదేశాంగ మంత్రుల సమావేశం నాంది పలికింది. విదేశాంగ మంత్రులు ఈ సమావేశంలో ఇండో-చైనా, కొరియా సమస్యల గురించి విస్తృతంగా చర్చించారు. జెనీవా సమావేశంలో మైత్రీ భావాన్ని పెంపొందించటంలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఈడెన్ ఎంతో కృషి చేశాడు. జెనీవా సమావేశంలో ప్రచ్ఛన్న యుద్ధం తగ్గుముఖం పట్టింది. 1954 జెనీవా ఒప్పందం ఆసియాలో ఒక గడ్డు పరిస్థితిని తాత్కాలికంగా పరిష్కరించింది. పరస్పర వైషమ్యాలతో కత్తులు దూసిన రెండు సైనిక కూటములు ఒప్పందాన్ని కుదుర్చుకోవటంతో ప్రచ్ఛన్న యుద్ధ విరామానికి ఇది నాంది అయినది.

జెనీవా ఒప్పందంవల్ల కలిగిన ఆశాభావం అగ్రరాజ్యాల ప్రభుత్వాధినేతల సమావేశానికి దారితీసింది (జూలై 1955). ఈ సమావేశంలో ఈడెన, ఐసెన్ హోవర్, బుల్గానిన్, ఫౌరే బ్రిటన్, అమెరికా, సోవియట్ యూనియన్, ఫ్రాన్స్‌ల తరఫున పాల్గొన్నారు. జెనీవా శిఖరాగ్ర సమావేశంలో రెండు సైనిక కూటముల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించడానికి

ప్రయత్నాలు జరిగాయి. ఈ సమావేశంలో కీలకమైన
సమస్యలేవీ పరిష్కారం కాలేదు. కానీ ప్రాక్-పశ్చిమ
కూటముల మధ్య సాంస్కృతిక సంబంధాలను నెలకొల్పారు.
శిఖరాగ్ర సమావేశం ఆశాజనకమైన నూతన
వాతావరణాన్ని సృష్టించింది.

20వ శతాబ్దం 6వ దశాబ్ది రెండవ భాగంలో cold
ప్రాశ్చాత్య ప్రచ్ఛన్న యుద్ధంలో సడలింపు క్రమంగా
వృద్ధి పడుతూ వచ్చింది. 1959లో నికిటా కృశ్చేవ్, ఐసెన్
హోవర్ల మధ్య మరొక శిఖరాగ్ర సమావేశం జరిగింది
ఈ విధంగా అమెరికా, సోవియట్ యూనియన్ల మధ్య
సంబంధాలు మెరుగైనాయి. కాని మే నెలలో 1960లో
జరిగిన U-2 విమాన సంఘటన రెండు దేశాల మధ్య
సంబంధాలను తలకిందులు చేసింది. U-2 విమానం
పాకిస్తాన వైమానిక స్థావరం నుంచి సోవియట్ యూనియన్
గగనతలంలోకి చొచ్చుకు వెళ్లింది. అది గూఢచర్యం
కోసం ఉద్దేశించబడదని, అమెరికా క్షమాపణ చెప్పాలని
USSR పట్టుబట్టింది కాని, అమెరికా తిరస్కరించింది.
అమెరికా గూఢచర్యంపై సోవియట్ యూనియన్
ఆగ్రహం వ్యక్తం చేయటంతో పారిస్లో అగ్రరాజ్యాల
శిఖరాగ్ర సమావేశం (USA, USSR, బ్రిటన్, ఫ్రాన్సులమధ్య)
అర్ధాంతరంగా ముగిసింది.

1961లో అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు
స్వీకరించిన జాన్ ఎఫ్. కెన్నడీ ప్రచ్ఛన్న యుద్ధాన్ని,
ప్రాక్-పశ్చిమ ప్రత్యర్థి భావనను సడలించడానికి కృషి
చేశాడు. 1961 జూన్లో వియన్నాలో కృశ్చేవ్, కెనడీలు

చర్చలు జరిపారు. ఈ సమావేశం వల్ల అగ్రరాజ్యాల మధ్య పరస్పర విశ్వాసం పెరిగింది.

1962 నాటి క్యూబా క్షిపణుల సంక్షోభం కారణంగా USA, USSR ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అయితే సంపూర్ణంగా వినాశకర పోకడలు తప్పిపోయాయి.

coldwar సడలింపుకు కారణాలు లేదా ప్రచ్ఛన్న యుద్ధ ఉపశమనం

I స్టాలిన్ మరణం: స్టాలిన్ మరణం (1953) ప్రచ్ఛన్న యుద్ధం సడలింపునకు ప్రారంభం అని చెప్పవచ్చు. ఎందుకంటే అతని తరువాత వచ్చిన రష్యా నాయకులైన మాలెంకోవ్, బుల్గానిన్, క్రుశ్చేవ్ లు USA తో సంబంధాలు మెరుగు పడాలని కోరుకున్నారు. 1953 ఆగస్టు నాటికల్లా రష్యనలు అమెరికన్లు హైడ్రోజన్ బాంబు తయారు చేయగలగడమే ఉద్రిక్తతకు కారణంగా పేర్కొనవచ్చు. రెండు దేశాలు ఇరువురు భయంకరమైన సామర్థ్యాలతో ఉన్నాయి. న్యూక్లియర్ యుద్ధాన్ని నివారించాలంటే అంతర్జాతీయ ఉద్రిక్తతలను సడలించవలసిన ఆవశ్యకత ఉందని రెండు దేశాలు గుర్తించాయి.

1956 ఫిబ్రవరిలో క్రుశ్చేవ్ తన ప్రఖ్యాతి పొందిన ప్రసంగంలో నూతన విధానాన్ని వివరించాడు. అతడు స్టాలిన్ని విమర్శించి, పశ్చిమ దేశాలతో "శాంతియుత సహజీవనం" సంభవం మాత్రమే కాదని, అత్యావశ్యకమని పేర్కొన్నాడు. "రెండే రెండు మార్గాలున్నాయి - శాంతియుత సహజీవనము లేదా చరిత్రలో ఎరుగని వినాశకరమైన యుద్ధం. అంతేకాని మూడవ మార్గం అనేది లేదు." అన్నాడు. దీనితో క్రుశ్చేవ్ ప్రపంచం పై కమ్యూనిస్టు ఆధిపత్యం కలిగి ఉండాలనే భావనకు తిలోదకాలిచ్చాడని అనుకోవాలి.

అది సాధించబడలేదు. పశ్చిమ దేశాలు సోవియట్ ఆర్థిక విధానం యొక్క శ్రేష్టతను గుర్తించనప్పుడు అంతేకాని ఆ దేశాలు యుద్ధాలు ప్రేరేపించబడినప్పుడు మాత్రం కాదు. అదే విధంగా అలాగే యుద్ధంగా అన్య దేశాలను పూర్తిస్థాయిగా ఆర్థిక సహాయం అందించటం ద్వారా తనవైపు త్రిప్పుకోవాలని చూశారు.

(ii) మెకార్తీ (McCarthy) కి పతనకాలం ప్రారంభం:

సెనేటర్ మెక్‌కార్తీ USA లో కమ్యూనిస్టు వ్యతిరేక భావాలను రెచ్చగొట్టాడు. అతనిని 1954 లో పనికిమాలిన వానిగా ప్రకటించటంతో ఈ కమ్యూనిస్టు వ్యతిరేక భావన కొంచెం తగ్గుముఖం పట్టింది. అయినాక వాతావరణ క్రమంగా తేటతెల్లమైంది. ప్రముఖ జనరల్స్ అలాగే కమ్యూనిస్టు సామ్రాజ్యవాదాలను నిందించటంలో సెనేట్ అత్యధిక మెజారిటీతో అతనిని పనికిమాలిన వానిగా ప్రకటించింది. వెంటనే ఐసెన్ హోవర్ అమెరికా ప్రజలు, సోవియట్ యూనియన్ ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండాలని కోరుకుంటున్నట్లు ప్రకటించాడు.

సడలింపు ఏ విధంగా వ్యక్తమైంది? A-ముఖ్య సంఘటనలు

1) పాన్ మున్ జాన్ వద్ద కుదిరిన సంధి ఒప్పందంతో కొరియా యుద్ధం అంతమైంది (1953 జులై).

2) 1954 లో ఇండో-చైనా యుద్ధం అంతం అవడం సడలింపునకు ముఖ్య ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

B: రష్యా తప్పించిన కొన్ని వివాదాలు

1) రష్యనులు ఫిన్‌లాండ్ ఉన్న తమ సైనిక స్థావరాలను వదులుకోవడం

2) 16 నూతన సభ్య దేశాలు UNO లో ప్రవేశించడం పై విధించిన వీటో ను ఉపసంహరించింది.

3) కృశ్చేవ్ యుగోస్లేవియా సందర్శించి టిటో ను కలవడంతో ఆ దేశంతో USSR కున్న గొడవ సర్దుమణిగింది

4) ఫిన్లాండ్ ను రక్షణ పరచి, ఉపగ్రహ దేశాలకు మరింత స్వేచ్ఛ నివ్వడం

III 1955 మే లో ఆస్ట్రియా దేశ సంధి ఒడంబడిక: ఇది చాలా ముఖ్యమైనది. 1945 లో యుద్ధానంతరం, ఆస్ట్రియా నాలుగు మిత్రుల జోన్లు గా విభజింపబడినది. వియన్నా రాజధాని రష్యన్ మిత్రుల ప్రాంతంలో ఉంది. ఆస్ట్రియాను పరాజిత రాజ్యంగా చూడలేదు. నాజీల నుంచి విముక్తి పొందిన దేశంగా చూడటం జరిగింది. అది సొంత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని అధికారం చేపట్టారు, కాని మిత్రుల అధికారం మాత్రమే కలిగి ఉంటుంది. పాశ్చాత్య దేశాల ఆధీనంలో ఉన్న జోనలలో పునర్నిర్మాణం జరుగగా, రష్యన్ మిత్రుల ప్రాంతంలో మాత్రం యుద్ధ నష్టపరిహారం ముఖ్యంగా ఆహార పదార్థాల రూపంలో ఆస్ట్రియా నుంచి రవాణా జరిగింది. (x) అయితే పశ్చిమ దేశాల మిత్రుల జోనలను, పశ్చిమ జర్మనీలో కలిపే అవకాశం ఉందని ఆస్ట్రియా భయపడి, USSR ను సమస్య పరిష్కారానికి సహకరించమని అర్థించింది. ఆ విధంగా 1955 మే లో ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం, నాలుగు దేశాల సైన్యాలు ఆస్ట్రియానుండి

(x) [illegible]

ఉప సంహరించబడి, 1937 సరిహద్దులతో స్వతంత్ర ఆస్ట్రియా దేశం ఏర్పడింది. తూర్పు-పశ్చిమాల మధ్య ఏదైనా తగాదా వచ్చినప్పుడు ఆస్ట్రియా తటస్థంగా ఉండవలెనని అంగీకరించబడినది. అంటే అది NATO లో గాని, యూరోపియన్ ఆర్థిక కమ్యూనిటీలో గాని చేరరాదు.

<u>సరళింపు వ్యూహం</u>: ఒకవైపు సహకారానికి ముందడుగు వేస్తూనే, తూర్పు వారివైపు ఏదైనా ప్రమాదం అనిపించినప్పుడు వెంటనే స్పందించటం వంటి మిశ్రమైన విధానంతో క్రుశ్చేవ్ పాశ్చాత్య నాయకులకు అంత తేలికగా అర్థం అయ్యేవాడు కాదు. ఉపగ్రహ దేశాలపై రష్యా పట్టు సడలించే ఉద్దేశం కూడ అతనికి లేదు. 1956 లో హంగేరియన్ కమ్యూనిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు జరిగినప్పుడు, రష్యన్ టాంకులు దాన్ని నిర్దాక్షిణ్యంగా అణచివేయటం ద్వారా తేటతెల్లం చేసింది. క్రుశ్చేవ్ అయితే పాశ్చాత్య అమెరికన్ల యొక్క సహకారాలు వంటి వాటిని ముందుకు కదిలించవచ్చునని ప్రయత్నించేవాడు.

నాటో లోకి పశ్చిమ జర్మనీ చేరిన తర్వాత 1955లో వార్సా ఒప్పందం రష్యాకు, దాని ఉపగ్రహ దేశాలకు మధ్య కుదిరింది. ఇది రక్షణ ఒప్పందం. పాశ్చాత్య దేశాలు పశ్చిమ జర్మనీకి NATO లో సభ్యత్వమివ్వటానికి స్పందనగా దీనిని పరిగణించాలి.

రష్యనేలు లేదా అణ్వాయుధాలను పెంపొందించు-
కుంటూనే ఉన్నారు. బెర్లిన్ లో పరిస్థితి ఇంకా
ఉద్రిక్తంగానే కొనసాగుతోంది. అప్పటినుంచి 1962 లో
USSR క్యూబాలో క్షిపణులను నెలకొల్పటం. ఇది అమెరికా కోస్తాకు
100 మైళ్ళ లోపు దూరంలోనే ఉంటుంది.

బెర్లిన్ లో పరిస్థితి: అణ్వాయుధ పోటీలో USSR
కొంతకాలం ముందు వరకు నడిపించినట్లు దృశ్యాలు కల్పించు-
-నేమో, 1958 లో క్రుశ్చేవ్, పశ్చిమ బెర్లిన్ లో
పాశ్చాత్య దేశాల హక్కులను గుర్తించేది లేదని
ప్రకటించాడు. అమెరికన్లు [illegible] లేదని [illegible]
సంపత్తుల్ని (పశ్చిమ బెర్లిన్ నుంచి) చేసే ప్రయాణ-
-ల్లైనా ఆటంకాలు కలిగిస్తానని ప్రకటించటం లో క్రుశ్చేవ్
ఆస్తిత్వం నుంచి వత్తిడి చేయటం మానినాడు.

1960 లో U-2 అనే గూఢచర్య విమానం
రష్యా గగన తలంలోకి 1000 మైళ్ళ లోపలి వరకు రాగా దాన్ని
కూల్చివేసిన సందర్భంలో క్రుశ్చేవ్ మనస్తాపం చెందాడు.
గూఢచర్య విమానాలు లేకుండా చేయటం. అమెరికా పాకిస్తాన్
గూఢచర్యను సమర్థించు కుంటూ, ఐసెన్ హోవర్ క్షమాపణ
చెప్పటానికి నిరాకరించాడు. ఈ ఉదంతం లో పారిస్
శిఖరాగ్ర సమావేశం అర్ధాంతరంగా రద్దయింది.

1961 లో అమెరికా నూతన అధ్యక్షుడైన
కెనడీ కి బెర్లిన్ నుంచి వైదొలగవలసిందిగా హెచ్చరించాడు.
తూర్పు జర్మనీ నుంచి ఏటా సగటున ప్రజలు వలసలు
(ప్రతి సంవత్సరం 2 లక్షలమంది) పశ్చిమ జర్మనీకి వలస

వెళ్లడం రష్యాకు ఇబ్బందికరంగా పరిణమించింది. కెనడీ అందుకు అంగీకరించక పోవడంతో 1961 ఆగష్టులో బెర్లిన్ గోడ కట్టబడింది. (తూర్పు బెర్లిన్ నుండి, పశ్చిమ బెర్లిన్ కు తప్పించుకుపోవటానికి వీలు లేకుండా)

అణ్వాయుధాల పోటీ - క్యూబా క్షిపణుల సంక్షోభం (1962)

రెండో ప్రపంచయుద్ధం చివరి దశలో అమెరికా అణుబాంబులను జపాన్ లోని హిరోషిమా, నాగసాకిల మీద ప్రయోగించి ఆ నగరాలను ధ్వంసం చేసినప్పుడు యావత్ ప్రపంచం దిగ్భ్రాంతి చెందింది. అనాటి అణుబాంబు గుట్టు USA కు మాత్రమే తెలుసు. 1949 లో సెప్టెంబరు లో సోవియట్ యూనియన్ అణ్వస్త్రాన్ని విజయవంతంగా పరీక్షించడంతో అణ్వస్త్రాలపై అమెరికా ఏకస్వామ్య ఆధిపత్యానికి తెరపడింది కాని, అణ్వస్త్రాల రంగం అసలు సిసలైన ఆయుధ పోటీ అప్పుడే ప్రారంభమైనదని చెప్పవచ్చు. అప్పటికే ఈ రకమైన బాంబులను ముందుగానే వేసిన అమెరికాతో పోటీ పడటానికి రష్యా తన ఆర్థిక వనరులను పణంగా పెట్టి కూడా తీవ్ర దీటుగా పోటీ పడింది. 1952 లో USA హైడ్రోజన్ బాంబు ను తయారు చేసింది. మరుసటి సంవత్సరం లోనే అంటే 1953 లో హైడ్రోజన్ బాంబును తయారు చేయడమే కాక, USA చేరగలిగేంత సామర్థ్యం గల బాంబర్లను కూడ అభివృద్ధి చేసింది.

అయితే అమెరికా అణుబాంబుల సంఖ్య, బాంబర్ల సంఖ్యలో USSR కంటే బాగా ముందులో ఉంది.

కానీ 1957లో ఒక కొత్త రకమైన ఆయుధాన్ని అనగా ఖండాంతర క్షిపణి [inter-continental ballistic missile (ICBM)] ని తయారు చేసి USA కంటే ముందుగా అంతరిక్షంలోకి వెళ్ళింది. ఖండాంతర క్షిపణి అనగా రాకెట్ చేత నడుప బడే అణు ఆయుధ ఆయుధం ఈ అస్త్ర ఆయుధం. USSR లో తయారు చేసినప్పటికి కూడా USA ని చేరేంతటి శక్తి వంతమైనదిగా రూపొందించబడింది. వెనకబడటానికి ఇష్టపడని USA వెంటనే తన తరహా ICBM ని తయారు చేసింది. దీనికి అట్లాస్ అని పేరు. అనతి కాలంలోనే క్షిపణుల సంఖ్యలో అమెరికా USSR ని అధిగమించింది. USA దాదాపు పేల్చగల క్షిపణులను తయారు చేసింది. వీటిని జూపిటర్స్ అని థోర్స్ అని అంటారు. ఈ మిసైల్స్, టర్కీలోని స్థావరాల నుంచి (launching sites) USSR చేరగల సామర్థ్యం కలిగి ఉంటాయి.

అగ్ర రాజ్యాల మధ్య ఆయుధ పోటీ:

చూడండి పేజి - 532 ఆధునిక ప్రపంచ చరిత్ర తె.అ.

క్యూబా క్షిపణుల సంక్షోభం (1962):

1959 లో క్యూబా ప్రచ్ఛన్న యుద్ధం లో అంతర్భాగమయింది. అప్పుడే (1959 లో) ఫిడెల్ కాస్ట్రో, అమెరికా అండ దండలున్న అవినీతి పరుడైన నియంత బటిస్టా నుండి అధికారం కైవశం చేసుకున్నారు. కాస్ట్రో అమెరికన్ సొంతమైన పరిశ్రమలను, వ్యాపారాలను జాతీయం చేసి USA ఆగ్రహం కల్గించారు. అమెరికాతో క్యూబా సంబంధాలు క్షీణించగా క్యూబా USSR తో మెరుగైనాయి. 1961 జనవరిలో USA క్యూబాతో దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకుంది. USSR క్యూబాకు ఆర్థిక సహాయాన్ని పెంపుదల చేసింది.

క్యూబా నుండి బహిష్కృతులై తప్పించుకున్న దేశభక్తులని విశ్వసించిన కెన్నెడీ, బటిస్టా అనుయాయులు అమెరికాకు చెందిన స్థావరాల నుండి క్యూబాపై దాడి చేయడానికి వినూత్న ప్రణాళికను ఆమోదించారు. అమెరికాకు చెందిన సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజన్సీ (CIA) కి (రహస్య గూఢచారి దళం) ఈ ప్రణాళికలో ప్రమేయం ఉన్నది. 1961 ఏప్రిల్ లో బే ఆఫ్ పిగ్స్ వద్ద 1400 మంది దళం దిగింది. కానీ దాడికి చేసిన వ్యూహ రచన, అమలు చేసిన విధానం సరిగా లేకపోవటంతో కాస్ట్రో సైనికులు, రెండు జెట్ విమానాలు దాడిని తేలికగా అణచివేశాయి. ఆ సంవత్సరంలోనే కాస్ట్రో తాను మార్క్సిస్టునని, క్యూబా సామ్యవాద దేశమని ప్రకటించారు.

సోవియట్ అధినేత క్రుశ్చేవ్, అణు క్షిపణుల లాంచర్లను క్యూబాలో USA ను ఎదుర్కొనేందుకు

మోహరించాలని నిశ్చయించాడు. క్యూబా నుండి అతిసమీప USA ప్రాంతం 100 మైళ్ళ దూరం లోనే ఉంది. క్రుశ్చేవ్ 2000 మైళ్ళ రేంజి గల క్షిపణులను మోహరించాలను కున్నాడు. అంటే USA లోని నగరాలైన న్యూయార్క్, వాషింగ్టన్, చికాగో, హూస్టన్ మొదలైనవాటికి చేరుకోగలవన్నమాట. ఇది అమెరికాను కలవరపెట్టిన నిర్ణయము. 1962 అక్టోబర్లో నిఘా విమానాల ద్వారా తీసిన ఫోటోలలో క్యూబాలో స్థావరాలు నిర్మాణంలో ఉన్నవని తెలిసి అమెరికా భీతి చెందినది. క్రుశ్చేవ్ అటువంటి నిర్ణయము తీసుకొనుటకు కారణములు:

1) ICBM క్షిపణులలో రష్యా అమెరికా కంటే వెనుకబడి ఉంది. ఈ విధంగా ఖర్చు లేనిది పై చేయి సాధించాలని రష్యా భావించింది.
2) టర్కీలో క్షిపణులను మోహరించి రష్యాకు ఏ విధంగా USA భయాన్ని కలిగించిందో అదే విధమైన భయాన్ని రష్యా కూడా USA కు కలిగించవచ్చు.
3) ~~కాస్ట్రోకు~~ USA నుంచి నిరంతరం ప్రమాదాన్ని ఎదుర్కొనే అవకాశం ఉన్న కాస్ట్రోకు సంఘీభావం తెలిపినట్లు ఉంటుంది. అమెరికన్ దళాలు క్యూబా పై దాడి చేయటానికి ప్రయత్నిస్తే వాటిపై ప్రయోగించేందుకు ఈ క్షిపణులు ఉపయోగపడతాయి.
4) నూతనంగా ప్రెసిడెంట్ అయిన యువకుడు కెనడీ ఏ విధంగా స్పందిస్తాడు? ఏ మేరకు దృఢంగా ఉంటాడో తెలుసుకొనే అవకాశం దీని ద్వారా లభిస్తుంది.
5) ఇకపోతే అమెరికన్ క్షిపణులను తొలగించాలని బేరసారాలాడేందుకు కూడా బలాన్ని పొందవచ్చు. అట్లే బెర్లిన్ నుండి పాశ్చాత్య దేశాలను వైదొలగేలా ~~చేయ~~ చేయవచ్చు

చేసేందుకు ఈ చర్య ఉపయోగకారిగా
ఉండగలదని కృశ్చేవ్ భావించి ఉండవచ్చు.

కెనడీ మిలిటరీ సలహాదారులు క్యూబాలోని
క్యూబాలోని ఈ క్షిపణి స్థావరాలను వాయుసేనలతో
వెళ్ళి నాశనం చేయించమని సలహా ఇచ్చారు కాని
కెనడీ ~~సంయమనం పాటించారు~~ చాలా జాగ్రత్త
~~అవలంబించారు~~ అడుగేశారు. అంతేకాదు అమెరికన్
సేనలను అప్రమత్తం చేశారు. క్యూబాను చుట్టుముట్టి
లోపలకు వస్తున్న 25 రష్యన్ నౌకలను క్యూబాకు
చేరకుండా, క్యూబాను దిగ్బంధం చేశారు. రష్యా
క్యూబాలో ఉన్న క్షిపణి స్థావరాలను ~~తొలగించాలని~~ చెదరగొట్టాలని,
క్యూబాలో అప్పటికే ఉన్న క్షిపణులను తొలగించాలని
డిమాండ్ చేశారు.

పరిస్థితి చాలా ఉద్రిక్తంగా మారింది. ప్రపంచం
అణుయుద్ధం అంచున ఉండటం భయాందోళన కలిగించింది.
U.N. సెక్రటరీ జనరల్ ఊథాంట్ ఇరుపక్షాలను
సంయమనం పాటించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.
కృశ్చేవ్ క్యూబాలో క్షిపణి స్థావరాలను,
చెదరగొట్టి, క్షిపణులను తొలగిస్తానని వాగ్దానం
చేయగా ప్రతిగా కెనడీ క్యూబాపై
భవిష్యత్తులో ఎప్పుడూ దాడి చేయబోమని,
టర్కీ నుండి జూపిటర్ క్షిపణులను తొలగిస్తానని
వాగ్దానం చేశారు.

ఈ సంక్షోభం అప్పటికి సమసిపోయింది కాని
పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా ఉంది. దీనికి ముఖ్య

పరిమితులు కూడా ఉన్నాయి. ఇరు వర్గాలు ఏదో రకంగా 17
ప్రయోజనాన్ని సాధించామని చెప్పుకొన్నాయి. అయితే
ముఖ్యంగా ఇరు వర్గాలు అణు ఆయుధ పోటీ లేకుండా
ప్రారంభించవచ్చు, దాని వినాశకర, విధ్వంసక
శక్తి ఏ మేరకు ఉంటుందో నన్న విషయాన్ని అవగాహన
చేసుకున్నాయి. దీంతో రెండు వర్గాలు విజ్ఞతను
ప్రదర్శించి, ఉద్రిక్తత సడలింపుకు దోహదపడ్డాయి.
మాస్కో - వాషింగ్టన్ మధ్య ఒక టెలిఫోన్ లింక్
(హాట్ - లైన్) ఏర్పాటు చేయబడింది. తద్వారా
ప్రత్యక్షంగా సంప్రదింపులకు అవకాశమేర్పడింది.
కాగా 1963 జూలైలో USSR, USA, బ్రిటన్లు NTBT
(Nuclear Test Ban Treaty) పై సంతకాలు చేశాయి.
తద్వారా అణు పరీక్షలను వాతావరణంలో కాకుండా
జరగకుండా అడ్డుకున్నా, భూగర్భంలోనే చేయడానికి
ఈ మూడు దేశాలు అంగీకరించాయి.
క్యూబా క్షిపణి సంక్షోభాన్ని కెనడీ
handle చేసిన తీరు ప్రశంసించబడినా
తన పరిపాలనలో చాలా కాలం ప్రపంచంలో
అమెరికా ప్రతిష్టను కాపాడుతుందా క్రుశ్చేవ్ పై
దాడి చేసి, కాస్ట్రోను పడగొట్టి ఉండవలసిందని
అభిప్రాయపడ్డారు. మరి కొంత మంది విమర్శకులు,
క్రుశ్చేవ్ కెనడీని విమర్శిస్తూ, సోవియట్ నౌకల తిరోగమనం
USSR నుండి USA ను చేరే శక్తి కలిగినంతగా
క్షిపణులు ఉన్న పోటీలను అమెరికాకు కావచ్చిన
ముప్పు ఏమీ లేదు గనుక, అసలు యెలాంటి ఉద్రిక్తత

ఎదురు కాకుండా అతిలోనే ప్రయోగించేలా -
- వలసి వుంటుందని అభిప్రాయ పడ్డారు.

20వ శతాబ్దం 80వ దశకంలో కూడా కొనసాగిన ఆయుధ పోటీ:

అన్నీ క్షిపణి పరీక్షల్లో విజయం సాధించినప్పటికీ బలమైన రష్యా ప్రదర్శించినా, ఎక్కువ USA కు సమీపంలో క్షిపణులు మోహరించాలని ప్రయత్నంలో విఫలమైనామని అభిప్రాయపడింది. అమెరికా ఉత్తర నుండి ఆక్రమించు, ధర్మ క్షిపణుల లాంగిరించడం వల్ల రష్యాకు పెద్ద ప్రమాదం ఏర్పడింది. అందువల్లనే అంటే అణు అమెరికా ద్వీపాల సమీపంలో (SLBMs) సబ్ మెరైన్ల నుండి ప్రయోగించే బాలిస్టిక్ క్షిపణులు ఉన్నాయి. వీటిని పోలారిస్ (polaris), పోసిడాన్ (poseidon) క్షిపణులుగా పిలుస్తారు వీటిని అత్యంత ఆధునిక రూపంలో మోహరించింది వచ్చారు.

రష్యా ICBMs, SLBMs ల సంఖ్యలో అమెరికాను సమానంగా నిర్మించుకొంది. రష్యా లేన ఖర్చులే తగ్గుతున్నప్పటికీ. ఈ క్షిపణుల సంఖ్యలో అమెరికాతో సమానంగా పెరిగితే, అణు అణ్వాయుధ (197 ఆయుధాల పరిమితి విషయంలో అమెరికా దిగి వస్తుందని, ఆయుధాల తగ్గింపు కారణంగా చేయవచ్చని రష్యా భావించింది. అమెరికా వియత్నాం యుద్ధంలో చాలా నష్టపోయిన తర్వాత (1961-75) అణ్వాయుధాలపై పెద్ద ఖర్చు పెట్టలేక

పెట్టారు. ఇంతలో మెల్లగా, క్రమంగా రష్యా సైతం అమెరికా తన క్షిపణుల సంఖ్యా పరంగా లెవెల్లో సరి సమాన స్థాయికి వచ్చింది. 1970 దశకం మొదటి సంవత్సరాల్లోనే రష్యా ICBMs, SLBMs సంఖ్యా పరంగా, USA దాని మిత్ర రాజ్యాలను అధిగమించింది. రష్యన్లు యాంటి-బాలిస్టిక్ క్షిపణి (ABM) అనే నూతన ఆయుధాన్ని కనిపెట్టారు. ఇది శత్రువులు రష్యా పైకి వదిలిన క్షిపణిని, అది లక్ష్యం చేరే లోపలే నాశనం చేస్తుంది.

అయితే ఇతర విభాగాల్లో అమెరికన్లు ముందంజ వేశారు. వారు ఇంకా భయంకరమైన ఆయుధాన్ని సృష్టించారు. దాని multiple independently targetable re-entry vehicle (MIRV) అని అంటారు. ఇది ఒకే సారి 14 వేర్వేరు వార్‌హెడ్స్‌ను మోసుకెళ్ళగల సామర్థ్యం కలిగిన క్షిపణి. ఆ 14 వార్‌హెడ్స్ వివిధ లక్ష్యాలను ఛేదించగలవు. రష్యన్లు కూడా వెంటనే (1977) నాటికల్లా MIRV లను తయారు చేశారు. వీటిని SS-20 అంటారు. వీటిని యూరప్ వైపు మోహరించారు. కాని ఇవి అమెరికన్ MIRV అంత సామర్థ్యం కలిగినవి కావు. వీటికి కేవలం 3 వార్‌హెడ్స్‌ను మాత్రమే మోసుకెళ్ళగల శక్తి ఉంది. 1970 దశకం చివర్లో అమెరికన్లు

క్రూయిజ్ క్షిపణులు (cruise missiles)
మొదలైనవి చేరాయి. ఇవి విమానాల ద్వారా వదలబడతాయి.
ఈ క్షిపణుల ప్రత్యేకత. ఏమిటంటే ఇవి
లక్ష్యాల వద్దకు ప్రయాణం చేసి తమంతట తామే
లక్ష్యాన్ని ఛేదిస్తాయి. శత్రువు వద్దకు
ప్రయాణం చేయటం వల్ల [struck out] రక్షణ
రాడార్ వ్యవస్థను ఛేదించి తప్పించుకొనగలవు.

ఈ విధంగా ఆయుధ పోటీ కొనసాగింది.
ఈ పోటీ, రెండు వర్గాల ప్రపంచాన్ని వ్యాప్తంగా
నాశనం చేయగల ఆయుధాలు కలిగి ఉన్నాయి.
సమస్య ప్రమాదం ఏమిటంటే ఒక వర్గం మీద
[struck out] మరొక వర్గం కాని మొదటగా ప్రత్యర్థి
వర్గంపై ప్రమాదం జరిపి, ప్రత్యర్థి వద్ద
ఆయుధాలను నాశనం చేసి, యుద్ధంలో
లో గెలుపు సాధించే ప్రయత్నం [struck out]
[struck out] చేయగలిగే శక్తి లేదు.

అణ్వాయుధాల వ్యతిరేకంగా నిరసన: పెద్ద
దేశాలు గల ప్రజలు, అగ్రరాజ్యాలు కూడా ఈ
విధంగా అత్యంత తీవ్రంగా అణ్వాయుధాల
ఉత్పత్తి పెంపొందించడం, [struck out] వాటిని నిల్వ-
-చేయటం వలన ప్రపంచ శాంతి భంగానికి
కలత చెందారు. ప్రజా ఉద్యమాలు అణ్వాయుధాల

విసర్జించాలని ఉద్యమాలు తీవ్రమైనాయి. బ్రిటన్లో
అణ్వస్త్ర నిరాయుధీకరణ ప్రచారం
[Campaign for Nuclear Disarmament (CND)]
1958 లోనే ప్రారంభించబడింది. వీరు బ్రిటిష్
ప్రభుత్వమే అణ్వాయుధాలను విసర్జించాలని
పట్టుబడి చేస్తున్నారు. అణ్వాయుధాలను విసర్జించిన
మొదటి దేశం బ్రిటన్ కావాలన్నది వీరి
ఆశయం. దీన్ని unilateral disarmament
అంటారు. (అంటే నిరాయుధీకరణ చేసేటప్పుడు
ఒక దేశం ఏకపక్షంగా చేయడం
అన్నమాట). అయితే USA, USSR లు బ్రిటన్ను
అనుసరించి తమ అణ్వస్త్రాలను విసర్జిస్తాయని
వీరి నమ్మకం. వీరు ప్రదర్శనలను, ఊరేగింపులను
జరిపారు. ప్రతి సంవత్సరం ఈస్టర్ పండుగనాడు
లండన్ నుంచి ఆల్డర్మాస్టన్ (ఇక్కడ అణ్వస్త్ర
పరిశోధన స్థావరం ఉంది) వరకు [illegible] నిరసన ప్రదర్శనలు
జరిపారు. అయితే ఏ బ్రిటిష్
ప్రభుత్వం కూడా అణ్వస్త్రాలను విసర్జించాలని
సాహసం ప్రదర్శించలేదు. అట్లా చేస్తే USSR, బ్రిటన్పై
దాడి చేస్తే [illegible] బ్రిటిష్ ప్రభుత్వం
భావించింది. అగ్ర రాజ్యాలలో నిరాయుధీకరణ
జరిగితే బ్రిటన్ కూడా నిరాయుధీకరణ చేసే
అవకాశాన్ని పరిశీలిస్తామని బ్రిటిష్ ప్రభుత్వం
అన్నది. 1980 దశకంలో USA లోను, పశ్చిమ

క్షిపణుల వ్యాప్తికి, హాలండ్ దేశాలలో సహా పశ్చిమ దేశాల్లో నిరసన ప్రదర్శనలు జరిగాయి. (ఇంగ్లండులోని బెర్క్‌షైర్ (Berkshire) దగ్గర గ్రీన్‌హామ్ కామన్ (Greenham Common) వద్ద వేలాది మంది మహిళలు నిరసన ప్రదర్శన జరిపారు. బ్రిటన్‌లో అమెరికన్ క్రూయిజ్ క్షిపణులు దించబడ్డాయి. ప్రజల భయం ఏమంటే ఒకవేళ అమెరికా గనుక బ్రిటన్‌లో పెట్టిన క్షిపణులను గనుక రష్యాపై ప్రయోగిస్తే, రష్యా బ్రిటన్ పైన అణ్వాయుధాలు ప్రయోగించి బ్రిటన్‌ను నాశనం చేస్తుందేమోనని. బ్రిటన్‌లో ప్రారంభమై ప్రపంచ వ్యాప్తమైన ఈ అణ్వాయుధ నిరసనల ప్రభావం వల్ల రెండు అగ్రరాజ్యాలు సంప్రదింపులు జరిపి అణునాశనం కల్పించే వాటిలో చాలా వాటిని నిర్మూలించాయి.

ప్రచ్ఛన్న యుద్ధ ఫలితాలు: 1) 1945లో రెండో ప్రపంచ యుద్ధం ముగిసినా వాస్తవానికి ప్రచ్ఛన్న యుద్ధం వల్ల ప్రపంచానికి నిజమైన శాంతి లభించలేదు.

2. 1945 నుండి 1965 వరకు 20 సం|| ప్రచ్ఛన్న యుద్ధం ప్రపంచంలో ఎన్నో సమస్యలను సృష్టించాయి. ప్రపంచంలో వివిధ చోట్ల సంఘటనలు జరిగినా అందు రెండు కూటాలు జోక్యం పెట్టుకొని దాని నిజు సమస్యగా మార్చారు.

3. రెండు అగ్రరాజ్యాలు ఉగ్రంగా యుద్ధభావం ప్రదర్శించిన విషయాలలో శాంతియుత మార్గాలు లభించకుండా పోయింది.

4) ప్రపంచంలో కమ్యూనిజం వ్యాప్తికి అడ్డుకట్టు వేయబడినది

5) ప్రచ్ఛన్న యుద్ధం వల్ల వసుధైక ప్రభుత్వాన్ని స్థాపించవలెనని శాంతి కాముక రాజ్యాల వాంఛ కలగా మిగిలెను.

6) ప్రచ్ఛన్న యుద్ధం మూలంగా జర్మనీ రెండుగా చీలిపోయినది. కొరియా రెండుగా చీలిపోయినది. వియత్నాంలో 30 సం|| యుద్ధాలు జరిగి వియత్నాంలు అనేక బాధలు పడ్డారు.

7) అణ్వాయుధాల పోటీ పెరిగి ఉభయ కూటములు విపరీతంగా అణ్వాయుధాలు తయారు చేసి పెట్టుకున్నారు.

8) అందువల్ల ప్రపంచంలో ఏ మూల ఏ క్షణాన యుద్ధం వచ్చునో నని భయాందోళనలలో ప్రజలు తల్లడిల్లిపోయారు.

9) యుద్ధము జరిగితే అణ్వాయుధాల వల్ల ప్రపంచం మొత్తం బూడిద అయ్యే ప్రమాదం ఏర్పడింది.

10) కాశ్మీరు సమస్య, పాలస్తీనా సమస్య నేటివరకు పరిష్కరింపబడకుండా ఉన్నాయి.

11. ప్రపంచ శాంతిని స్థాపించాలనే ఐక్యరాజ్యసమితి ప్రయత్నాలన్నింటిని ప్రచ్ఛన్న యుద్ధం విఫలం చేసినది. అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడవలసిన ఐక్యరాజ్యసమితి ప్రచ్ఛన్న యుద్ధ ఫలితంగా ప్రపంచ వాగ్వివాద వేదికగా తయారైనది.

12. నిరాయుధీకరణకు బదులు ఆయుధాల పోటీ విపరీతంగా పెరిగింది. బడుగు దేశాలు కూడా ఈ పోటీ నుండి తప్పించుకోలేక పోయినవి.

13. ప్రచ్ఛన్న యుద్ధం ప్రపంచాన్ని కమ్యూనిస్టులు, కాపిటలిస్టులను రెండు కూటములుగా చేసినది.

14. రెండు కూటములకు దూరంగా, ప్రశాంతంగా ఉండవలెనను బర్మా, శ్రీలంక, ఇండియా నాయకత్వంలో తటస్థ కూటమిగా రూపొందినవి.

15. ప్రచ్ఛన్న యుద్ధం ఏ సమస్యను పరిష్కరించలేదని, పైగా ప్రతి సమస్యను ఇంకా జటిలం చేస్తుందని అగ్రరాజ్యాలను వొప్పించడంలో అలీన విధానం వాస్తవ దృక్పథం రుజువైంది.

16. పశ్చిమ రాజ్యాలకు, అలీన రాజ్యాలకు మధ్య అవగాహన లోపించి అనుమానాలు పెరగడంతో ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని చాలా దేశాలు సోవియట్ యూనియన్ సన్నిహితమైనాయి.

17. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో రాజకీయ సుస్థిర

4 [illegible] P-444 of Unique Quintessence for impact of cold war

Q. Effect of cold war on Inter-national Relations:

Ans: page 434 of unique Quintessence book.

Q: వార్సా ఒప్పందం: p-576 కృష్ణారెడ్డి book.

Ans: [illegible] p-525 ఆధునిక ప్రపంచ చరిత్ర తె.అ.

Q: ఆంజస్ ఒప్పందం. p-572 కృష్ణారెడ్డి book

Ans: p-530 ఆధునిక ప్రపంచ చరిత్ర తె.అ.

Q: SEATO . వివరించు p-574 కృష్ణారెడ్డి book

Ans: p-530 ఆధునిక ప్రపంచ చరిత్ర తె.అ.

Q: CENTO . వివరించు p-573 కృష్ణారెడ్డి book

Ans: p-530 ఆధునిక ప్రపంచ చరిత్ర. తె.అ.

Q: ప్రచ్ఛన్న యుద్ధంలో [illegible] సంస్థల పాత్ర

Ans: p-533 ఆధునిక ప్రపంచ చరిత్ర తె.అ.

Q. సూయజ్ సంక్షోభం: p-534 ఆ.ప్ర.చ. తె.అ.

Q: హంగేరి సంక్షోభం: p-538 ఆ.ప్ర.చ. తె.అ.

Q: ప్రచ్ఛన్న యుద్ధం - [illegible] (Detente) అ.

Ans: p-544 . ఆ.ప్ర.చ తె.అ.

Q: [illegible] (Detente) దశను [illegible] వివరించుము.

వివరించు Norman Lowe book p-157.

23-1-04

Cold War
Integration of West Europe and the U.S. Strategy:

ఐరోపా సమైక్యతను ఉద్యమించాలనే భావన మధ్యయుగాల నుంచి ఉన్నప్పటికీ, రెండవ ప్రపంచ యుద్ధ సమయంలోను, ఆ తరువాత మాత్రమే అది ఒక స్థిరమైన రూపాన్ని సంతరించుకొంది.

Q: ఐరోపా సమైక్యతా ఉద్యమాలు ప్రారంభానికి దోహదం చేసిన అంశాలేవి?

జ: 1. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన సమయానికి USA, USSR దేశాలు అగ్రరాజ్యాలుగా ఆవిర్భవించాయి. ఐరోపా ప్రాబల్యం తగ్గి, దాని స్థానంలో ప్రపంచ ద్విధ్రువ వ్యవస్థ ఆవిర్భవించినా, ఐరోపా ముప్పు ... యుద్ధభూమిగా మారే అవకాశం ఏర్పడింది.

2. శాంతి కోసం సహజంగానే ఐరోపా ప్రజలు తపించారు. ఐరోపా ఉద్యమ నాయకుడు రాబర్ట్ షూమన్ (Robert Schuman) ఫ్రాన్స్, జర్మనీల మధ్య అవగాహన కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ఇది పెద్ద ఐరోపా దేశాల మధ్య భాగస్వామ్యం ఏర్పాటుకు దారితీస్తుందని విశ్వసించారు. ఫ్రాన్స్, జర్మనీల మధ్య గత మూడు శతాబ్దాలలో మూడు యుద్ధాలు జరిగాయి.

3. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని స్వతంత్ర దేశాలు వలసలపై ఐరోపా దేశాల పట్టు సడలింది. ఈ ఐరోపా దేశాల సాంప్రదాయిక ఆధిపత్యాన్ని సవాలు చేసి, స్వతంత్ర రాజ్యాలు ...

4. వేగంగా మారుతున్న ప్రపంచంలో ఐరోపా దేశాలు మధ్య [illegible] అవకాశం లేకపోయింది. ఐరోపా దేశాలు

వలస వ్యతిరేకయుద్ధాలుగా ఈ మాదిరి అంతరంగిక ప్రభావితం
ఆర్థికాభివృద్ధికి వినియోగించే అవకాశమేర్పడింది. (27)
ఆర్థిక రంగంలో విశాలమైన పెద్ద భూభాగాలు, పెద్ద మార్కెట్లు
మంచి అవకాశాలు కల్పిస్తాయని అవగాహనకు రావటం
జరిగింది. అందువల్ల ఆర్థిక ప్రతిపత్తితో సంబంధాలు
కలిసుకోబడ్డాయి. ఆర్థిక సమైక్యత, రాజకీయ సమైక్యతకు
దారితీసే స్థిరమైన వేదికగా రూపొందినది. అంతర్గత
ఆర్థిక స్థితులు, సమాజాల విదేశీ సంబంధాల సంబంధించి
రాజకీయపరమైన నిర్ణయాలు తీసుకోవటం తప్పనిసరి
కనుక, ఆర్థిక సమైక్యతకు రాజకీయ సమైక్యతకూడ
అవసరము.

4. 1948 తర్వాత నాటోకి పెరుగుతున్న సోవియట్
ప్రమాదము. పశ్చిమాసియా ప్రజాస్వామ్య మనుగడకే ముప్పు
కలిగించేటట్లు తయారైనది. 1939 నుండి రష్యా 24 మిలియన్ల ప్రజలను
దాదాపు 50,000 చ. కి.మీ. భూభాగాన్ని కలుపుకొన్నది.
దీనికి తోడు క్రమ క్రమంగా అది జకోస్లోవేకియా, తూర్పు
జర్మనీ, మొదలైన దేశాలపై తిరుగులేని ఆధిపత్యాన్ని
చెలాయించింది.

5. కాగా U.S.A నిరంతరం తన సైన్య మద్దతు, పశ్చిమ
పాశ్చాత్య దేశాలు సమైక్యతకు కృషి చేయటానికి
ప్రోత్సహించింది.

6. అణుబాంబులు, హైడ్రోజన్ బాంబులు, ఖండాంతర క్షిపణి ప్రయోగాలు
కలిగిన USA, USSR ల ప్రపంచాధిపత్య రాజకీయాలలో
ప్రాబల్యానికి తగిన పాత్రను పోషిస్తున్నాయి. ద్వితీయ శ్రేణిగా
మిగులుతున్నాయి. ఇది సహజంగా ప్రపంచ రాజకీయాల్లో

ఐరోపా ప్రభుత్వాల్ని లొంగింపజేసింది. ఐరోపా రాజనీతిజ్ఞులు ఐరోపా ప్రాముఖ్యాన్ని అంతగా పాతకాలపు [illegible] నిర్లక్ష్యం చేయసాగారు.

7. ఆర్థిక పరంగా చూసినప్పుడు కూడ ఐరోపా దేశాల సమైక్యత అవసరమని తోచింది. ఐరోపా ఆర్థిక వ్యవస్థలు రాజకీయంగా అది [illegible] అని రాజనీతిజ్ఞులు గుర్తించటం వచ్చారు. స్వేచ్ఛా వర్తకము వలన విశాలమైన భూభాగము న విస్తరించటం, ఉత్పత్తి పెరుగుబడి, కూలీలు స్వేచ్ఛగా కదలగలగటం ఉద్యోగాలని పెంచి, అన్ని దేశాల ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచగలదని.

8. మిలిటరీ పరంగా కూడా ఐరోపా దేశాలు ఏకమైనగాని ఏకత్రాటిపైనిలిచి, USSR నుంచి ఏదైనా ముప్పు వస్తే ఎదుర్కోవటం మంచిదనే నిర్ణయానికి వచ్చారు. ఒకవేళ USSR దాడి చేస్తే తమ రక్షణకు దీర్ఘకాలపు [illegible] అవసరమని భావించారు. ఏ ఒక్క ప్రాంతాన్ని రక్షించాలన్నా ఇతర దేశ రక్షణ దళాలను సమన్వయం పరచటం కాక ప్రాథమిక అవసరమైన మౌలిక దళాలను ఏర్పరచటం, సరఫరాలు అందజేయటం, యుద్ధ సామగ్రి ఉత్పత్తులను విస్తరింపజేయటం, రవాణాను సమన్వయం పరచటం మొదలైనవి ఒక దేశాన్ని వ్యక్తిగతంగా చేయగలిగేవి కాక, ఐరోపా పరంగా ఉండాలనే అభిప్రాయానికి వచ్చారు.

24.1.04

Integration of West Europe

ఐరోపా సమైక్యంగా ఉద్యమించాలనే భావన మధ్య యుగాల నుంచి ఉన్నప్పటికీ రెండవ ప్రపంచ యుద్ధ సమయంలోను, ఆ తరువాత మాత్రమే అది ఒక స్థిరమైన రూపాన్ని సంతరించుకుంది.

1940 జూన్‌లో ఫ్రాన్స్ - బ్రిటన్ కలయికను బ్రిటన్ ప్రతిపాదించింది కాని దీనిలో ప్రయోగాత్మ ఏవీ కనబడలేదు. 1947లో అమెరికా సహాయంతో ఐరోపా దేశాల పునరావాసమునకు (పునర్నిర్మాణమునకు) మార్షల్ ప్రణాళిక చేపట్టబడింది. 1948లో, పదహారు (16) ఐరోపా దేశాలు, పాశ్చాత్య దేశాల ఆధీనంలో నున్న జర్మనీ జోన్లు, ట్రీస్ట్ ఆర్గనైజేషన్ ఆఫ్ యూరోపియన్ ఎకనమిక్ కో ఆపరేషన్ (OEEC) ను ఏర్పాటు చేశాయి. స్విట్జర్లాండ్, స్పెయిన్ తరువాత కొన్నాళ్ళకి సభ్యులుగా చేరాయి. కెనడా, USA అసోసియేట్ సభ్య దేశాలు. మార్షల్ ప్లాన్ సహాయం అందుకుంటున్న దేశాల మధ్య సమన్వయం కోసం OEEC కృషి చేస్తుంది. పశ్చిమ ఐరోపా కలయికకు "బ్రసెల్స్ సంధి (ఒప్పందం)" (Brussels Pact) నుంచి పునాది ఏర్పరచింది. 1949 మార్చిలో బెల్జియం, నెదర్లాండ్స్, లక్సెంబర్గ్, బ్రిటన్, ఫ్రాన్స్ దీనిపై సంతకాలు చేశాయి. ముఖ్యంగా ఇది సైనిక పరమైన సంధి అయినప్పటికీ, ఆర్థిక, ద్రవ్య, సామాజిక, సాంస్కృతిక సహకారానికి కూడా సభ్య దేశాల మధ్య అవకాశం కల్పించింది. ఉమ్మడి రక్షణ వ్యూహ రచనలో సహా అన్ని వ్యవహారాలను

సమన్వయ పరచడానికి ఒక రాజకీయ వేదిక
"సంప్రదింపుల కౌన్సిల్" ఏర్పాటు చేయబడింది.
1954 నాటికి బ్రస్సెల్స్ సంధి స్థానంలో
ఆర్థిక వ్యవహారాలు OEEC కి ~~అప్పగించారు~~
అప్పగించారు. సైనిక వ్యవహారాలు NATO కు
25.1.04 అప్పగించారు. 1954 లో లండన్ లో జరిగిన సమావేశంలో
పశ్చిమ జర్మనీ, ఇటలీలను కూడా చేర్చుకొని బ్రస్సెల్స్ సంధి
వ్యవస్థలు విస్తరించి, విశాల [illegible] రూపానికి
నిర్ణయించబడింది. ఇలా విస్తరించబడిన
వ్యవస్థను పశ్చిమ యూరోప్ యూనియన్ Western
European Union (WEU) అందురు.

WEU సంధి సభ్యదేశాల సైనిక సంస్థ
పైన, ఆయుధాల పైన పరిమితులు విధించింది.
WEU కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం చేస్తే గాని
ఈ పరిమితులలో సడలింపు జరుగదు. WEU కు
NATO తో చాలా దగ్గర సంబంధాలున్నాయి. WEU
సభ్యదేశం NATO కు కష్టమైన సైనిక [illegible]
[illegible] చేయబడ్డాయి. Council of Europe యొక్క
Consultative Assembly WEU కు కూడా Assembly
వలె పనిచేయును.

యూరోపా కౌన్సిల్ (The Council of Europe)

సమైక్యతకు పాటుపడిన యూరోప్ [illegible]
WEU లోని సభ్యదేశాలతో పాటు ఆస్ట్రియా,
సైప్రస్, డెన్మార్క్, గ్రీస్, ఐస్‌లాండ్, ఐర్లాండ్

నార్వే, స్వీడన్, స్విట్జర్లాండ్, టర్కీలు ఇందులో సభ్య దేశాలు.. దీని తొలి సమావేశము 1949 లో ఫ్రాన్స్‌లోని స్ట్రాస్‌బర్గ్‌లో జరిగింది. సార్ (Saar) అసోసియేట్ సభ్య రాజ్యం. దీని అంగాలలో ముఖ్యమైనవి మంత్రుల కమిటీలు (Committees of Ministers) మరియు సంప్రదింపుల అసెంబ్లీ (Consultative Assembly). * ఇవి ఉమ్మడిగా సంస్కృతి, సమాజం, ఒప్పందం, చట్టం, వంటి విషయాలపై మూడు కన్వెన్షన్లు ఏర్పాటు చేయబడినాయి. వీటిలో మానవహక్కుల కన్వెన్షన్ ఆన్ హ్యూమన్ రైట్స్ ఒకటి. ఈ కన్వెన్షన్ అమలు జరుగునట్లు చూసేందుకు మానవహక్కుల కమిషన్ ఆన్ హ్యూమన్ రైట్స్, మానవహక్కుల కోర్ట్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఏర్పాటు చేయబడినాయి.

కన్సల్టేటివ్ అసెంబ్లీ, కౌన్సిల్ ఆఫ్ యూరోప్ యొక్క చర్చావేదిక. ప్రతి సభ్య దేశం నుండి దీనికి ప్రతినిధులు ఉంటారు. ఈ ప్రతినిధులు వారి స్వంత అభిప్రాయాలు వెల్లడి చేస్తారు తప్ప దేశం తరఫున కాదు. ఈ అసెంబ్లీలో స్టాండింగ్ కమిటీలు ఉంటాయి. సాధారణ విషయాలు, ఆర్థిక విషయాలు మొదలైన వాటిపై కమిటీలుంటాయి. కమిటీ ఆఫ్ మినిస్టర్స్, కన్సల్టేటివ్ అసెంబ్లీలకు సహాయపడేందుకు ఒక సెక్రటేరియట్ కలదు. స్ట్రాస్‌బర్గ్ వద్ద కేంద్ర కార్యాలయము గల దీనికి ఒక సెక్రటరీ జనరల్ ఉంటారు.

కౌన్సిల్ ఆఫ్ యూరోప్ అధికారాలు తక్కువైనప్పటికీ ఐరోపా సమైక్యత సహకారాలు చాలా తక్కువ మేరకే దీని వల్ల జరిగినాది అవకాశం ఉన్నప్పటికీ, పెరుగు ... ఉద్యమాల

ప్రేరణను ఇది దోహదం చేసింది.

బెర్లిన్ రష్యా అంశం తప్ప అన్ని అంశాలలో

యూరోపియన్ సహకారానికి ఇది ఒక

సాధారణ చట్రమును (frame work) ను అందించినది.

ఆలోచనలు, అభిప్రాయాల సంగ్రహానికి ఇది వనరైన

కేంద్రమును అందించినది. 1964లో ఈ కౌన్సిల్ పాశ్చాత్య

కమ్యూనిస్ట్ దేశాలపట్ల సానుకూల వైఖరి ప్రకటించారు,

ఆ దేశాలు సాంస్కృతిక విద్యా చర్చలకు కలిసి

వస్తేనంటే ఆహ్వానం పలుకుతామని ప్రకటించింది.

కౌన్సిల్ ఆఫ్ యూరోప్ ప్రయోజనకరమైన

సేవలను అందించినప్పటికి, దీని వ్యవస్థాపకులు

దీని నుండి ఆశించిన ఉద్దేశ్యములను నెరవేర్చుటలో వైఫల్యం

చెందినది. ఇతర ఉద్యమాలు, వ్యవస్థలు దీని [illegible]

పైచేయిగా ఉండి దీని ప్రాముఖ్యతను బాగా

తగ్గించివేశాయి. నిజము కాని కలగానే ఇది మిగిలిపోయింది.

అట్లాంటిక్ మహాసముద్రమునకు, USSR ద్వారా

తరచు ముప్పున్న కొంత భూభాగమే దీనికి ఉమ్మడిగా

కలం పశ్చిమ దేశాల ఆర్థిక సమస్యలు పరిష్కరించుట

సాధ్యం కాదని తెలుసుకున్న పాశ్చాత్య దేశాలు, అట్లాంటిక్

కమ్యూనిస్టు దేశాలతో కూడ లేమని అవినాభావ సంబంధాలు [illegible]

తప్పనిసరి అని గ్రహించి ఆ దిశలో ప్రయత్నాలు

సాగించాయి. దీని ఫలితమే ఉత్తర అట్లాంటిక్ సంధి.

యుద్ధకాలం

[illegible] సంబంధాలు 12 దేశాలు

1949 ఏప్రిల్ 4 న ఉత్తర అట్లాంటిక్ సంధి కుదుర్చుకున్నాయి.

12 దేశాలు పాల్గొన్న సంస్థలో [illegible] వారసత్వం

పంచుకున్నవి. నిజానికి అట్లాంటిక్ కమ్యూనిటీ గురించి
మొదట 30 సం|| నుంచి ఉన్నది. తన ఉనికి,
స్వేచ్ఛను రెండు ప్రపంచ యుద్ధాలను రుజువు చేసినది.
ఈ సంబంధం క్రియగా బాధ్యతలు తీసుకోవటం
అరుదు కాదు కాని, (ప్రపంచ రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహించగల) ఈ కొత్త రాజకీయ వ్యవస్థ ను
మధ్య విస్తృతం జరిగింది.

1949 ఏప్రిల్ ఏర్పడిన NATO ను ఉత్తర అట్లాంటిక్ ఒప్పంద సంస్థ అంటారు —

ఆర్థిక సమైక్యత
రాజకీయ "
సైనిక "

OEEC — 1948 — మార్షల్ ప్లాన్ సాయం

బ్రసెల్స్ సంధి — 1949 మార్చి — సైనిక సాయం

- సంప్రదింపుల కౌన్సిల్
- 1954 నాటికి బ్రసెల్స్ సంధి ఆర్థిక - OEEC కి సైనిక NATO కి

Western European Union — 1954 — (బ్ర.సం + ప.జర్మ + ఇటలీ)

The Council of Europe — 1949 — France లోని స్ట్రాస్‌బర్గ్ లో

- కమిటీ ఆఫ్ మినిస్టర్లు
- కన్సల్టేటివ్ అసెంబ్లీ
- కమీషన్లు (European Convention on Human Rights)

NATO — 1949 ఏప్రిల్ —

US strategy : (USA వ్యూహం) :

ఉత్తర అట్లాంటిక్ ఒప్పందము నుండి ప్రారంభించి
ద్వారా పశ్చిమ ఐరోపా సమైక్యం కోసం USA
సహాయ్యంలోని పెద్ద కార్యాలు ఉన్నాయి. అమెరికా యొక్క
స్వంత భద్రతకు ఐరోపా యొక్క బలము, స్వాతంత్ర్యము
ఎంతో అవసరం గ్రహించింది. స్వాతంత్ర్య దేశాలైన
ఐరోపా దేశాలు తమ స్వయం రక్షణ కొనసాగించ-
గలిగే శక్తి ఉండగలిగితే, స్వాతంత్ర్య (1) ప్రపంచం యొక్క
ఉమ్మడి శక్తి, ఏ రాజకీయ ఆగ్రహ దేశానికైనా
ఎదుర్కొనగల శక్తివంతంగా ఉంటుంది. అట్లు గాక
కమ్యూనిస్టులు ఐరోపా దేశాలను తమలో
కలుపుకొనుటకు, వారి వనరులను (2) కమ్యూనిస్టుల
పాలైనట్లైతే ప్రపంచ శాంతికి పెద్ద ముప్పు ఉంది.
ముఖ్యంగా స్వేచ్ఛా ప్రపంచం యొక్క
అది USA భద్రతపై తీవ్రమైన ప్రభావాన్ని
చూపుతుంది. ప్రపంచంలోని పెద్ద భూభాగాలు భారీ
స్థాయిలో సామగ్రీల ఉత్పత్తి, నిర్వహణ, ఉపయోగించడం
లో సామర్థ్యం తో కూడుకొని ~~పశ్చిమ ఐరోపా~~
ప్రాథమికమైన ప్రధాన (3) సైనిక శక్తి కలవాలి
అయిన పశ్చిమ ఐరోపా రాజకీయ సమైక్యంలో రష్యా
ను చేర్చి హానికరంగా ఉంటుంది. NATO
సభ్యులైన ఐరోపా దేశాలు తమ ఆయుధాలను
పైన సైనిక శక్తిని, అందరి
ఆధునిక ఆయుధాల ఉత్పత్తి పరిశ్రమలను కలిగి
ఉన్నాయి. వీరికి కావలసిన ట్రైనింగ్ ను (శిక్షణ)

ఆయుధ సామగ్రిని అందజేస్తూ వారు పటిష్టమైన
ప్రభావవంతమైన శక్తిగా రూపొందింది, తద్వారా స్వే
బలాలను ఎలాంటివి ఎదిగేలా ఉంచారు.

స్వేచ్ఛా యూరోప్: మానవవనరుల పరంగాను,
సహజవనరుల పరంగాను పటిష్ఠంగా ఉంది. స్వేచ్ఛా
యూరప్ లో 335 మిలియన్ల మంది ప్రజలున్నారు.
ఈ సంఖ్య అమెరికా జనాభాను మించింది. పశ్చిమ
యూరోప్ లో అత్యంత అభివృద్ధి చెందిన (4) పారిశ్రామిక
యంత్రాంగాలను కలిగి ఉంది. ఈ పారిశ్రామిక బలాన్ని
U.S.A తో కలిపి చూసినట్లయితే, తద్వారా స్వే
ప్రపంచ పారిశ్రామిక బలాన్ని అధిగమిస్తుంది.
అంతేకాక పశ్చిమ యూరోప్ ప్రాథమిక మిలిటరీ శక్తికి
ముఖ్య ఆధారం (source) గా నిలిచింది. ఇది యుద్ధ సమయంలో
రక్షణ చక్రగా ఉపయోగపడుతుంది. సోవియట్ రష్యా
గుండెలకు దగ్గరగా ఉన్న పెద్ద అణ్వస్త్రమైన (5)
క్షిపణాస్త్ర కేంద్రాలు, వైమానిక స్థావరాలను పశ్చిమ
యూరోప్ కలిగి ఉంది. యుద్ధం గనుక సంభవిస్తే
సోవియట్ యూనియన్ కు వ్యతిరేకంగా పోరాడడానికి, ఎదురు
(అడ్డుకోవడానికి), ఈ పోర్టులు, వైమానిక స్థావరాలు ఎంతో అనువుగా
ఉంటాయి. అట్లాగే ఒక వేళ ఈ పోర్టులు, వైమానిక
స్థావరాలు సోవియట్ యూనియన్ హస్తగతమైతే, (6) వ్యూహ
సంబంధమైనవి. అట్లాంటిక్ మహాసముద్ర ప్రాంతంలో
ఓడల రాకపోకలను, విమానాల రాకపోకలను ధ్వంసం
చేసి, ఉత్తర అమెరికన్ నగరాలపై భయంకరమైన

దాడులు జరిపే అవకాశం లేదు. U.S.A. ~~...~~ కి రా
ప్రపంచ రంగంలోకి, భద్రతా కై సోవియట్ కమ్యూనిస్టుల
నుండి పొంచి ఉన్న ప్రమాదాన్ని ఎదుర్కొన దానికి
U.S.A. చేసుకున్న రక్షణ సంధిలలో NATO ~~...~~
ప్రాథమికంగా ఉంది, విదేశీ విధానాలను చెప్పవచ్చు.
NATO లో లేని వారు పరస్పర సహాయం ద్వారా పశ్చిమ
యూరోపా సైనిక బలాన్ని పెంచి, సోవియట్ అనుచరుల
పశ్చిమదిశగా ~~...~~ (7) విస్తరణను గట్టిగా
అడ్డుకట్ట వేయడంతో పాటు పరస్పర సహాయ
సహకారాలకు పశ్చిమ యూరోపా త్వరలోనే ఉద్దేశ్య
సాధించడం USA లక్ష్యం (strategy). UNO
భద్రతామండలిలో ప్రయోగించడానికి కలిసిన మద్దతును
~~శక్తివంతమైన source గా NATO ...~~
~~USA భావించింది బలపడిన~~ పశ్చిమ యూరోపా ను
~~...~~ బలపరచి దాని
సైనిక బలాన్ని పెంచి, రష్యా విస్తరణను పశ్చిమ
దిశ వైపుగా ఆపడం అవసరమని USA భావించింది.

NATO ఏర్పడటం వల్ల కలిగిన లాభాలు:

~~1)~~ NATO ఏర్పడిన దగ్గర నుండి యూరోపాలో యుద్ధం
సంభవించలేదు. అప్పటి నుండి పశ్చిమ యూరోపాలో గాని,
~~2) యూరోపా~~ అట్లాంటిక్ లో గాని కమ్యూనిస్టులు
ఎటువంటి భూభాగాలను ఆక్రమించుకో లేక
పోయారు. 1949 నుండి నాటో సభ్య దేశాలలో

కమ్యూనిస్టు పార్టీలకు మాలవ్యే ఏట్ల సంస్థ
క్రమంగా ఆగ్రహాలు వచ్చింది. పర్యవసానంగా నాటక
ప్రజాపోరాటాల వల్ల, రాజకీయ పరమైన సాహిత్య
వృద్ధి చెందడానికి దోహదపడింది.

27.1.04

Chapter - 23 . Unification of Europe

Post war Foundations : NATO

The Brussels Treaty 1948 :

200 words

Q. The Brussels Treaty of 17 March 1948 paved the way for the formation of NATO (200 words)

2003 Mains

Ans: రెండవ ప్రపంచ యుద్ధానంతరం, కమ్యూనిజం వల్ల పెరుగుతున్న ముప్పు, పశ్చిమ యూరోపా దేశాల మధ్య సైనిక (మిలిటరీ) సహకారాన్ని ఆవశ్యకం చేసింది. 1948 జనవరిలో ఎర్నెస్ట్ బెవిన్, బ్రిటిష్ విదేశాంగ సెక్రటరీ, బ్రిటన్, ఫ్రాన్స్, బెనెలక్స్ (Benelux) దేశాల పశ్చిమ యూనియన్‌ను ప్రతిపాదించారు. చెకొస్లోవేకియాలో కమ్యూనిస్టు ప్రభుత్వ ఏర్పాటు, ఈ కోరిక మరింత బలపడింది. U.S.A. ప్రెసిడెంట్ ట్రూమన్ పశ్చిమ యూరోపా దేశాలను ఈ దిశగా ప్రోత్సహించారు.

1948 మార్చి 17న బ్రిటన్, ఫ్రాన్స్, బెల్జియం, నెదర్లాండ్స్, లక్సెంబర్గ్ బ్రస్సెల్స్ వద్ద ఒక ఒప్పందం చేసుకున్నాయి. దీనినే బ్రస్సెల్స్ ఒప్పందం (1948) అంటారు. ఈ ఒప్పందాన్ని అనుసరించి, ఒప్పందంలో పాల్గొంటున్న ఏదైనా ఒక దేశంపై ~~ఏ ఇతర దేశం~~ గనుక దాడి జరిగితే, ఈ ఒప్పందంలోని ఇతర సభ్యదేశాలు ఆ దేశానికి మిలిటరీ పరంగాను, ఇతరత్రాను సహకారాన్ని అందజేస్తాయి. సోవియట్ యూనియన్ పేరు ప్రత్యేకంగా ప్రస్తావించబడనప్పటికీ, ఈ ఒప్పందం

ముఖ్యంగా సోవియట్ యూనియన్‌ను దృష్టిలో ఉంచుకొని చేసుకున్నది. ఐక్యరాజ్య సమితి చార్టర్ ప్రవచించిన ప్రాథమిక[2] మానవ హక్కుల పట్ల తమ విశ్వాసాన్ని ఈ ఒప్పందంపై సంతకం చేసిన దేశాలు వ్యక్తం చేశాయి. ప్రజాస్వామ్య[3] సిద్ధాంతాన్ని బలోపేతం చేసేందుకు తంతగా (?) బద్ధులైనాయి. తమ ఆర్థిక విధానాలలో వైరుధ్యాన్ని నివారించి, సమిష్టి ఆర్థిక పునర్నిర్మాణానికి[4] వారు కృషి చేయదలిచారు. వర్తక వినిమయ వృద్ధికి[5] కృషి చేయాలనుకున్నారు. తమ తమ దేశాలలో సాంఘిక, ఇతర రంగాలలో సేవలను వృద్ధి చేయడం ద్వారా, తమ ప్రజల జీవన ప్రమాణాన్ని[6] పెంపొందింప చేయాలనుకున్నారు. 50 సంవత్సరాలకు[7] ఈ ఒప్పందం కుదుర్చుకొనబడింది. ఏ ఇతర దేశమైనా[8] ఈ ఒప్పందంలో చేరే అవకాశం ఉంది.

తరువాత బ్రసెల్స్ ఒప్పందం కుదుర్చుకొన్న దేశాలు పశ్చిమ యూనియన్ రక్షణ వ్యవస్థ (Western Union Defence organisation) అనే మిలిటరీ వ్యవస్థను ఏర్పాటు చేశాయి. ఇది ఉమ్మడి దేశాల ఉమ్మడి దళాల సమస్యలను పరిశీలించి, వాటి మధ్య సమన్వయానికి కృషి చేస్తుంది. USA, కెనడా దేశాలను కూడా ఈ యూనియన్‌లో చేరేటట్లు చేయటానికి ప్రయత్నాలు జరిగాయి. తత్ఫలితంగానే ఉత్తర అట్లాంటిక్

ఒప్పంద వ్యవస్థ రూపుదిద్దుకుంది. ఒక పద్ధతిని
ప్రకారం పశ్చిమ యూనియన్ రక్షణ వ్యవస్థ
ఆయుధ సామగ్రిని ప్రామాణీకరించుటకు, ఉమ్మడి
ఉత్పత్తిని సమన్వయం పరచుటకు, సైన్య సమీకరణను
సన్నద్ధం చేయుటకు ఉమ్మడి ప్రణాళికను రచించుటకు
నడుము కట్టినది. జాతీయ రక్షణకు సంబంధించిన
అంశాలను కొంతమేరకు ఒక ఉమ్మడి వ్యవస్థలో
పొందుపరచుటకు ఈ ఒప్పందంలోని నిబంధనలు ప్రత్యే
కంగా తోడ్పడినాయి. ఈ పశ్చిమ యూనియన్ రక్షణ
వ్యవస్థ వల్ల పెద్ద ప్రయోజనమేమీ ఒనగూడలేదు.
కాని లార్డ్ ఇస్మే (Lord Ismay) అను మహాశయుని
ప్రకారం దీనిని ఒప్పుకొనక తప్పదు. ఇస్మే "స్వేచ్ఛా ప్రపంచ"
రక్షణకు బ్రసెల్స్ ఒప్పంద వ్యవస్థ (అనగా పశ్చిమ
WUDO యూనియన్ రక్షణ వ్యవస్థ) ~~[illegible]~~ ఎంతగానో
దోహదం చేసిందని, ఇది వేసిన పునాదులు, NATO కు
పటిష్టమైన రక్షణను, ఆ తరువాత దశలను ఎంతగానో
ఉపయోగ పడినాయని అభిప్రాయ పడ్డాడు.

*[illegible] 1948 [illegible]

28

28.1.04 NATO:

Chapter - 23

రెండవ ప్రపంచ యుద్ధానంతరం, సోవియట్ యూనియన్ కమ్యూనిజం వ్యాప్తికి నిశ్చయించుకున్నట్లు పశ్చిమ రాజ్యాలు భావించాయి. కమ్యూనిజం వల్ల పెరుగుతున్న ముప్పు, పశ్చిమ యూరోపా దేశాల మధ్య ఐకమత్యానికి సమైక్యతను ప్రోత్సాహం చేసింది. 1948 మార్చి 17న బ్రిటన్, ఫ్రాన్స్, బె... మొదలైన ... బ్రసెల్స్ ఒప్పందం వల్ల మొదటి అడుగు పడింది. కమ్యూనిజం వల్ల పెరుగుతున్న ముప్పు, పశ్చిమ దేశాల మధ్య ఐకమత్యానికి సమైక్యతను ప్రోత్సాహం చేసింది* బ్రసెల్స్ ఒప్పందం ఇంకా అమలులోకి రాకముందే, సోవియట్ ప్రభావాన్ని అరికట్టేందుకు పశ్చిమ రాజ్యాలు NATO కూటమిగా ఏర్పడ్డాయి. బ్రసెల్స్ ఒప్పంద పర్యవసానమే నాటో అని కూడా అంటారు.

1949 ఏప్రిల్ 4న అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీ, కెనడా, బెల్జియం, నెదర్లాండ్, లక్సెంబర్గ్, డెన్మార్క్, నార్వే, పోర్చుగల్, ఐస్‌లాండ్ లు వాషింగ్టన్‌లో 14 సూత్రాల ఉత్తర అట్లాంటిక్ సంధి వ్యవస్థ (North Atlantic Treaty organisation) పై సంతకాలు చేశాయి. ఈ సంధి ప్రకారం సభ్య రాజ్యాలలో దేనిపై దాడి జరిగినా, ఆ దాడి అన్ని రాజ్యాలపై జరిగినట్లుగా పరిగణిస్తామని నాటో కూటమి ప్రకటించింది* ఈ దేశాలు తమ సైనిక బలగాలను

(ఈ దేశాలు యుద్ధ ప్రమాదం ... నాటో ... [illegible])

ఉమ్మడిగా NATO అధీన వ్యవస్థ క్రింద ఉంటాయి. ఈ ఉమ్మడి వ్యవస్థ పాశ్చాత్య రక్షణను సమన్వయం చేస్తుంది. NATO ఏర్పడినప్పటినుండి (వాషింగ్టన్) సంఘటనలను గమనిస్తే అంతకుముందు వరకు కొనసాగుతున్న సంధులలో పాలు పంచుకోక ఉండగా కొనసాగిన USA తన సంప్రదాయక విధానానికి విరుద్ధంగా మొదటిసారిగా యూరోపియన్ వ్యవహారాల లో ఉండడానికి వాగ్దానము చేసినది.

ఈ కాలంలో 1952 లో గ్రీసు, టర్కీలు కూడా సభ్యత్వము పొందాయి. 1955 లో పశ్చిమ జర్మనీ NATO లో సభ్యరాలిగా చేరింది. వార్సా సంధి రద్దు చేయబడినప్పుడు పశ్చిమ జర్మనీ NATO లో చేరింది. 1982 లో స్పెయిన్, 1999 లో చెకొస్లొవేకియా, హంగరీ, పోలాండ్ 'నాటో' లో చేరడంతో దీని సభ్యత్వం 19 కి పెరిగింది.

రాజకీయ, సైనిక, ఆర్థిక, శాస్త్ర, సైనికేతర రంగాలలో చర్చలు, సహకారం ద్వారా సభ్య రాజ్యాలకు ఉమ్మడి భద్రత కల్పించడమే ఈ సంధి యొక్క ముఖ్య ఉద్దేశము. ఈ సంధి యొక్క ఉద్దేశములు NATO ద్వారా అమలు చేయబడతాయి.

సమైక్య సంప్రదాయబద్ధ శక్తి ద్వారా ~~సోవియట్ సైనిక దురాక్రమణ~~ పశ్చిమ ఐరోపా దేశాలకు, అమెరికా అణునిరోధక రక్షణ కల్పించడం ద్వారా సోవియట్ సైనిక దురాక్రమణ భయాన్ని తొలగించడం ఈ మిత్ర దేశాల ప్రధాన లక్ష్యం. నాటో తన కార్యక్రమాలను సైనిక వ్యవస్థల ద్వారా నిర్వహిస్తుంది.

ఉత్తర అట్లాంటిక్ కౌన్సిల్ (North Atlantic council).

ఈ సంధి ~~యొక్క~~ కి సంబంధించిన అత్యున్నత

అధికారాలు కలిగివుంటది ఈ కౌన్సిల్. వివిధ అంశాల
విధానాలను నిర్దేశిస్తుంది. ఇది సభ్య దేశాలనుండి
ప్రతినిధులను కలిగివుంటుంది.
శాశ్వత ప్రతినిధులు, విదేశాంగ మంత్రులు, ప్రభుత్వాధి
నేతలు లేదా దేశాధినేతల స్థాయిలలో సమావేశాలు
జరుగుతాయి. అన్ని స్థాయిలలోను సమానంగా,
నిర్ణయాత్మకంగా అధికారాన్ని ఈ కౌన్సిల్ కలిగివుంది.

'నాటో' సెక్రటరీ జనరల్ ఈ కౌన్సిల్‌కు ఛైర్మన్.
ఇంగ్లీషు వర్ణమాల క్రమంలో ఒక్కొక్క సభ్యదేశం యొక్క
విదేశాంగ మంత్రి ఒక్కో సంవత్సరం ఈ కౌన్సిల్‌కు
గౌరవ అధ్యక్షుడిగా (President) నామినేట్ చేయబడతారు.
నిర్ణయాలు మెజారిటీ ఓటును బట్టి తీసుకోబడక
అన్ని దేశాల ఉమ్మడి అంగీకారాన్ని బట్టి తీసుకోబ
బడతాయి. రాజకీయ, మిలిటరీ, ఆర్థిక మొదలైన
విషయాలపై విస్తృత స్థాయిలో సభ్యదేశాల మధ్య
చర్చలు జరిగేందుకు ఈ కౌన్సిల్ ఒక చక్కని
వేదికగా పనిచేస్తుంది. ఈ కౌన్సిల్‌కు రాజకీయ కమిటీ,
సైనిక (మిలిటరీ) కమిటీ, రక్షణ ప్రణాళిక కమిటీ
వంటి అనేక ఇతర కమిటీలు దాని విధి
నిర్వహణలో సహాయపడతాయి.

అంతర్జాతీయ సెక్రటేరియట్: నార్త్ అట్లాంటిక్ కౌన్సిల్‌కు,
రక్షణ ప్రణాళిక కమిటీకి, అణు ప్రణాళిక గ్రూపునకు,
సమాజ సవాళ్ళపై కమిటీకి సెక్రటరీ జనరల్
ఛైర్మన్‌గా వ్యవహరిస్తాడు. అంతర్జాతీయ సెక్రటేరియట్
లోని సభ్యదేశాలనుండి వచ్చిన సిబ్బంది పని చేస్తారు. ఈ

సిబ్బందితో అధినేత సెక్రటరీ-జనరల్. 'నాటో'
చర్చించవలసిన అంశాలను గుర్తించి ప్రతిపాదిస్తాడు.
సభ్య దేశాల మధ్య ఏవైనా అభిప్రాయభేదాలు
వచ్చినప్పుడు, స్వయంగా వాటిని సర్దుబాటు చేసేందుకు
చొరవ తీసుకొనే అధికారం అతనికి ఉంది.

<u>సైనిక కమిటీ</u>: 'నాటో' సైనిక కమిటీలో సభ్యదేశాల
సైన్యాధ్యక్షులు (chief of staff) సభ్యులు. నాటో
సైనిక కమిటీ, నాటో దేశాల సైనిక విధానాలను
నిర్ణయించి, సాధారణ కార్యక్రమాల నిర్వహణను
సైనిక ప్రతినిధుల కమిటీకి అప్పగించింది. సైనిక
ప్రతినిధుల కమిటీలో సభ్యదేశాల సైన్యాధ్యక్షుల
ప్రతినిధులు సభ్యులు. ~~ఈ~~ కమిటీ వాషింగ్టన్‌లో
నిరంతరం సమావేశాలను నిర్వహించేది. 1952లో
పారిస్‌లో 'నాటో' కొత్త కార్యాలయం ప్రారంభమైంది.

29.1.04

1950-53 లో సంభవించిన కొరియన్ యుద్ధం
కారణంగా USA, నాటో బలగాలను కేంద్రీకృత
నాయకత్వంలోకి చాలా వేగంగా తీసుకురాగలిగింది.
పారిస్ వద్ద సుప్రీమ్ హెడ్‌క్వార్టర్స్ అలైడ్ పవర్స్
యూరోప్ (SHAPE) ఏర్పాటు చేయబడి, అమెరికన్ జనరల్
అయిన డ్వైట్ డి. ఐజన్‌హోవర్ నాటో బలగాలకు
సుప్రీమ్ కమాండర్‌గా నియమించబడినాడు.
1955 చివరి వరకు 'నాటో' బాగా అభివృద్ధిచెందినట్లు
కనిపించినది. పశ్చిమ యూరోప రక్షణకు సిద్ధంగా
ఉన్న బలగాల సంఖ్య నాలుగురెట్లు పెరిగినది.
కొందరు 'నాటో', USSR పశ్చిమ జర్మనీపై

దాడి జరగకుండా నివారించగలిగిందని భావించారు.
అయితే 1958లో ఫ్రాన్స్ లో అధికారంలోకి వచ్చిన
డి గాల్లే (De Gaulle) NATO కు వ్యతిరేకంగా
పరిస్థితి కల్పించాడు. నాటోలో USA ఆధిక్యతతో
కూడిన వ్యవహారాన్ని విరోధించడం ఫ్రాన్స్ కు నచ్చలేదు.
1959లో డి గాల్లే ~~ఫ్రాన్స్~~ ఫ్రెంచి స్థావరాలలో అమెరికన్
అణ్వాయుధాలను నిషేధించాడు. "నాటో"లో ఫ్రాన్స్ కు
మరింత పట్టు ఉండేటట్లుగా నాటోలో మార్పులు
తేవాలని ~~పట్టు~~ పట్టుదలతో సూచించాడు.
కానీ USA, బ్రిటన్ అందుకు సుముఖత చూపలేదు.
డి గాల్లే పశ్చిమ జర్మనీతో మైత్రి సంబంధాలు
కోరుకున్నాడు. కాని USSR నుంచి ఎలాంటి ముప్పు లేకుండా
ఉన్నదంటే దానికి USA మద్దతే కారణమని
భావించిన పశ్చిమ జర్మనీ, USA ను నొప్పించడానికి
ఇష్టపడక, ఫ్రాన్స్ తో మైత్రి సంబంధాలకు
ముందుకు రాలేదు. దీనితో డి గాల్లే స్వతంత్ర
విధానాన్ని అనుసరిస్తున్నాడు. ఇది 1966 వరకు
కొనసాగింది. 1966లో నాటో సమైక్య మిలిటరీ
నిర్మాణం నుండి ఫ్రాన్స్ ను తప్పించేందుకు డి గాల్లే
నిర్ణయం తీసుకున్నాడు. దీని వల్ల ఫ్రెంచి బలగాలు,
ఫ్రెంచి అణు ఆయుధాలపై విదేశీ జోక్యానికి, నియంత్రణ
అవకాశమే లేకుండా చేశాడు. ఫ్రాన్స్ నాటో
సమైక్య అణు నిర్మాణం నుండి వైదొలగుటను
~~ఇష్టపడక~~ నిరాకరించి, పసిఫిక్‌లో

తన విడిగా తన అణ్వాయుధాలను
పరీక్షించుకుంది.

కమ్యూనిస్టు వార్సా సంధి (ఒప్పందం) లో
పోల్చినపుడు NATO బలహీనమైనది. నాటో లక్ష్యం
96 డివిజన్ల సైన్యముండగా 1980 నాటికి కేవలం
60 డివిజన్లు మాత్రమే ఏర్పాటు చేయగలిగి
లక్ష్యాన్ని అందుకోలేక పోయినది. ఇదే సమయంలో
కమ్యూనిస్టు బ్లాక్ 102 డివిజన్ల సైన్యాన్ని
ఏర్పాటు చేసుకోగలిగింది; నాటో కంటే 3 రెట్లు
సంఖ్యగల యుద్ధ ట్యాంకులను కూడ ఏర్పాటు
చేసుకున్నది.

1981లో USA జీరో ఆప్షన్ (zero option)
కు మొగ్గు చూపినదిగాని, దీని వల్ల ఫలితం లేకపోవడంతో
1983లో USSR కు బెదిరింపుగా క్షిపణుల నిర్మాణం
చేపట్టింది. ఎట్టకేలకు 1987 డిసెంబర్‌లో
రీగన్, గోర్బచేవ్‌ల మధ్య వాషింగ్టన్‌లో జరిగిన
శిఖరాగ్ర సమావేశంలో రెండు అగ్రరాజ్యాలు మధ్యంతర,
తక్కువ రేంజి గల క్షిపణులను తొలగించడానికి నిర్ణయించాయి.

మూడవ ప్రపంచ యుద్ధ భయం తొలగి
పోయినను, 1990లో ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిందని
అధికారికంగా ప్రకటించబడినను, USA కు, USSR
ఉన్న దాని స్థానంలో ఏర్పడిన రష్యన్
సంప్రదాయక ఆయుధాలు, అణ్వాయుధాలను గణనీయంగా
తగ్గించడానికి జరిగిన చర్చలలో ప్రముఖమైన

క్రమంగా సాధించబడినవి, 1991లో వార్సా ఒప్పందం రద్దు అయినప్పటికి NATO కొనసాగుతూనే వుంది. అయితే అంతర్జాతీయంగా సంభవించిన ఈ పరిస్థితుల వల్ల నాటో సిద్ధాంతాలు విధులలో చాలా మార్పువచ్చినది.

నాటో మధ్య, తూర్పు ఐరోపాకు కూడ విస్తరించబడి. రష్యా నుంచి వ్యతిరేకత ఉన్నా, పోలెండ్, చెకొస్లొవేకియా, హంగేరీలు 'నాటో' సభ్యత్వానికి 1997 లో ఆహ్వానించబడ్డాయి. క్రితం ఈ దేశాలలో కమ్యూనిస్టు (సభ్యత్వం ఇవ్వనున్నారు) అణ్వాయుధాలు ప్రయోగించబడవని, ఐరోపాలో ఉన్న USA బలగాల 2/3 వంతు తగ్గించబడి 100,000 కు పరిమితం చేయబడతాయని మాట ఇవ్వడంతో రష్యా అభ్యంతరాలను ఉపసంహరించింది. చివరికి 1999 లో పోలెండ్, చెకొస్లొవేకియా, హంగేరీలు NATO సభ్యదేశాలైనాయి. తదనంతరం రష్యా-నాటో భాగస్వామ్య కౌన్సిల్ ఏర్పాటు చేయబడింది. ఏది ఏమైనప్పటికి రష్యన్ ఆక్రమణాత్మకతకు నాటో బీమా (insurance) వలె పనిచేయునని అందరూ అంగీకరించినది. ~~నాటో~~ రాపిడ్ జగడాలు గొడవలు వచ్చినప్పుడు ఎదుర్కొనుటకు, సభ్య దేశాలకు అవసరమైతే పంపుటకు 'నాటో' రాపిడ్ రియాక్షన్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. బాస్నియాలో యుద్ధం సంభవించినప్పుడు ఇది ఉపయోగించబడింది.

ఉత్తర అట్లాంటిక్ సహకార మండలి [North Atlantic cooperation council-NACC]:

ఇది 1991 లో నాటో సభ్యులలో ఒక అంతర్భాగంగా ఏర్పాటు చేయబడినది. మధ్య, తూర్పు యూరోపా దేశాల (ఇంతకు పూర్వమున్న సోవియట్ రిపబ్లిక్ లతోసహా) తో రాజకీయపరమైన, భద్రతా సంబంధమైన అంశాల పర్యాలోచనకు ఇది ఒక వేదికగా ఉంటుంది. అంతేకా ఆయుధాలను, శాస్త్ర, పర్యావరణ పరిరక్షణ అంశాలలో పరస్పర సహకారం దోహదం, సమాచారం ఇచ్చి పుచ్చుకోవడానికి సహాయం చేస్తుంది.

Partnership for Peace (PfP) programme

'నాటో' సభ్య దేశాల విదేశాంగ మంత్రులు 1993 డిసెంబర్ లో Partnership for peace (PfP) కార్యక్రమాన్ని ఆమోదించారు. పూర్వం వార్సా ప్యాక్ట్ లో ఉన్న దేశాలు, ఇతర CSCE లో పాలుపంచుకుంటున్న దేశాలతో, NATO లో సభ్యత్వం లేని ప్రస్తుతముండు, నాటో తో సంబంధాలను మెరుగు పరచుకొనేందుకు ఈ ప్రోగ్రామ్ ఉద్దేశించబడినది. 1994 జనవరి లో 'నాటో' సభ్య దేశాల ప్రభుత్వాధినేతల (ప్రభుత్వ శిఖరాగ్ర) సమావేశంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. NACC చట్రం పరిధిలో రూపొందించబడిన ఈ కార్యక్రమం (పరిశీలనలో) సైనిక, రక్షణ సంబంధమైన వ్యవహారాలలో సహకారానికి ఉద్దేశించబడింది.

PfP లో పాలుపంచుకోవడానికి, ముందుగా ఒక framework అగ్రిమెంట్ పై సంతకం చేయవలె. భాగస్వామ్య ఉమ్మడి సూత్రాలు, ఉద్దేశాలు, భాగస్వామ్యం యొక్క రాజకీయ, సైనిక అంశాలు, భాగస్వాముల సహకార విధానము, ఒక దేశం యొక్క నిర్దిష్ట ఉద్దేశాలను వ్యక్తపరిచే డాక్యుమెంట్, వ్యక్తిగత భాగస్వామ్య ప్రోగ్రాములను అభివృద్ధి పరచడం వంటి అంశాలు ఈ అగ్రిమెంటు లో ఉంటాయి. రష్యా ఈ విధానం NATO విస్తరించడానికి ఉద్దేశించ-బడినదని భావించి విముఖంగా ఉన్నా, 1994 జూన్ లో PfP ఫ్రేమ్ వర్క్ పత్రంపై సంతకం చేసింది. జార్జియా నుండి విస్తృత చర్చలు జరిపిన తరువాత ఇందులో ప్రవేశం కల్పించబడింది. 1995 మే లో PfP వ్యక్తిగత భాగస్వామ్య ప్రోగ్రామ్ సంతకం చేయడానికి రష్యా అంగీకరించింది. 1996 నాటికి సుమారు 27 దేశాలు PfP లో పాలుపంచుకున్నాయి.

Peace-keeping Activities of NATO:

చూడుము P-600 of Quintessence book

ఉత్తర అట్లాంటిక్ ప్రాంతంలో కమ్యూనిస్టు దురాక్రమణను వ్యతిరేకమైన పాశ్చాత్య రక్షణ వ్యవస్థగా నాటో బాగా సమర్థవంతంగా పనిచేసింది. దీని రాజకీయ- సైనిక వ్యవస్థ, మిత్రదేశాల లో తలెత్తిన అనేక సమస్యలను పరిష్కరించే సాధనంగా పనిచేసింది. నాటో సభ్య దేశాల విదేశీ, రక్షణ విధానాలను పరిష్కరించడంలో కూడా తోడ్పడుతుంది.

సోవియట్ బహుకేంద్రవాదం (polycentrism) ప్రబలడం, అమెరికా మధ్య ప్రాచ్య వ్యవహారాలలో నిమగ్నం కావడం, అణు వ్యూహం, విధానాల పట్ల విభేదాలు తలెత్తడం, పశ్చిమ యూరప్ లో స్వాతంత్ర్య స్ఫూర్తి ప్రబలి పోవడం వంటి అంశాల కారణంగా ఈ మిత్రమండలి (నాటో) బలహీనపడింది. 1960 లలో సంఘటిత నాటో కమాండ్ నుంచి తన దళాలను ఫ్రాన్స్ ఉపసంహరించుకొంది. అంతేకాదు, నాటో ఉపరితల తంత్రాల నుంచి తన నౌకాదళాలను కూడా ఫ్రాన్స్ ఉపసంహరించుకొంది. 1966లో నాటో ప్రధాన కార్యాలయాలను, స్థావరాలను ఫ్రెంచి భూభాగం నుంచి ఉపసంహరించుకోవాలని లేదా ఫ్రెంచి అధీనంలోనైనా ఉంచాలని చార్లెస్ డిగాల్లే కోరాడు. నాటో ఉత్తర దురాక్రమణ వాదాలకు వ్యతిరేకంగా ఉమ్మడి చర్య తీసుకొనే విషయంలో ఫ్రాన్స్ తన నిబద్ధతను కొనసాగించినప్పటికీ, దాని దళాలు మాత్రం నాటో సమైక్యత నుంచి

ఉపయోగించారు. పశ్చిమ యూరోప్ కు సోవియట్ యూనియన్ నుంచి ప్రమాదం ఉందని పశ్చిమ దేశాల ప్రజలు విశ్వసించడం మరింత నాటో ప్రాధాన్యం ఎక్కువగా దోహదపడింది.

<u>విమర్శ</u>: సోవియట్ యూనియన్ ప్రాబల్యాన్ని ఎదుర్కొనేందుకే పశ్చిమ రాజ్యాలు 'నాటో'ను ఏర్పడినప్పటి విమర్శకులు వ్యతిరేకించారు. నాటో'లో చేరిన దేశాలు విదేశాంగ విధాన నిర్ణయాలను స్వేచ్ఛగా తీసుకోలేకపోయాయని, నాటో దేశాల అంతర్జాతీయ సంబంధాలను అమెరికా నియంత్రించిందని కొందరు విమర్శించారు.

<u>నాటో ఏర్పడడం వల్ల కలిగిన ఫలితాలు</u>:

ఈ యూనిట్‌లో పేజి - 36 చూడండి.

ఐరోపాలో నాటో సైన్యాల సర్వసైన్యాధ్యక్షులుగా (Supre Allied commanders in Europe) గా ప్రముఖ సేనానులు ఐసెన్ హోవర్ (Eisenhower), రిడ్జ్వే (Ridgway), గ్రుంథర్ (Gruenther), నార్స్టడ్ (Norstad)లు లాంటి బాధ్యతలను తమ సమర్థవంతంగా నిర్వహించారు.

Chapter-23 European Community / European Union:

రెండవ ప్రపంచ యుద్ధానంతరము ఐరోపా సమైక్యత అంశం అధిక ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఐరోపా ఆర్థిక రంగం విషయంలో ఈ దిశగా గట్టి ప్రయత్నం జరిగింది. జర్మనీ ఇనుము, బొగ్గు, స్టీల్ సముదాయాలలో సమగ్రమైన అగ్రిమెంటు కుదుర్చుకుంటే ఫ్రెంచ్ భారీ పరిశ్రమలకు పోటీ సమానంగా ఉంటుందని, అంతేకాక జర్మనీ ఎవరికీ తెలియకుండా, ఎవరి నియంత్రణ లేకుండా ఆయుధీకరణ జరిపే అవకాశం కూడ ఉండదని ఫ్రాన్స్ భావించింది. ఇటువంటి విధానం వల్ల, పశ్చిమ జర్మనీ నుంచి సార్ బొగ్గు గనులను వేరుచేయాల్సిన అవసరం కాకుండానే, ఫ్రాన్స్‌కు సార్ బొగ్గు గనుల ఉపయోగాలు లభిస్తుంది. ఈ దృష్టిలో ఉంచుకొని ఫ్రాన్స్ షూమన్ ప్రణాళికను 1950 మేలో ప్రతిపాదించింది. ఈ షూమన్ ప్రణాళిక ప్రకారం ఫ్రాన్స్, జర్మనీ దేశాలు ఉత్పత్తి చేసిన బొగ్గు, ఇనుము & స్టీలు ఉమ్మడిగా పంచుకుంటాయి. దీనిలో చేరదలచే సభ్యులుగా ఉన్న ఐరోపా దేశాలు కూడా ఈ షూమన్ ప్రణాళికలో చేరవచ్చు. ఈ ప్రణాళికలో ముఖ్యమైన అంశం ఏమిటంటే ఒక దేశ స్థాయిలో కాక, సమైక్యం కాబడిన పరిశ్రమల బాగోగులను మొత్తం మీద దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు చేసే ఒక శక్తివంతమైన ఉన్నతస్థాయి అథారిటీని ఏర్పాటు చేయడం. పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ అయిన అడినాయర్ ఈ దీనికి

ప్రతిపాదించిన set 12 p-49

ఉపయోగకరమేనని భావించి దీనికి అంగీకరించారు
దీన్ని బట్టి పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సులు సమఉజ్జీగా
ఎంచబడుతుంది. అప్పటికే పశ్చిమ జర్మనీకి పూర్తి
సార్వభౌమాధికారము లభించినట్లు ఉంది.
ఇటలీ, బెనెలక్స్ దేశాలు (బెల్జియం, నెదర్లాండ్, లక్సెంబర్గ్లు)
ఈ స్కీములో చేరాయి. ఈ విధంగా యూరోపియన
కోల్ అండ్ స్టీల్ కమ్యూనిటీ (ECSC) ఆవిర్భవించింది.
ECSC ఈ ఆరు పశ్చిమ యూరోపా రాజ్యాలలోని, ఆర్థిక
రాజకీయ సమన్వయం దిశగా నడిపించటంలో ప్రముఖ
పాత్ర వహించటమే గాక, జర్మనీ
సమస్యను అదుపులో ఉంచగలిగేటట్లు చేసింది.
అప్పటి నుంచి ఈ స్కీములో భాగస్వాములైన దేశాలు
త్వరితా అభివృద్ధి చెందేటట్లు చేసింది. ఈ ECSC
విజయవంతం కావడానికి దాని ప్రారంభదశలో లక్ష్యాలు
చాలా పరిమితం కావడమే.
పారిశ్రామిక రంగం వంటి కీలకమైన సెక్టార్లలో
ప్రారంభించి, యూరోపియన్ రాజకీయ, ఆర్థిక
యూనియన్ ఏర్పాటు చేయటం ప్రయోజనం అనే
భావన తప్పని ECSC ఏర్పాటు నిరూపించింది.
ఈ స్కీము ఆరు దేశాలను సృష్టించిన వ్యవస్థలు
క్రింది ముఖ్య లక్షణాలు కల్గివున్నాయి. అవి ఏమిటి
ఒక దేశ సార్వభౌమాధికారమును
దాటిన సుప్రా నేషనల్ హై అథారిటీ (Supranational
High Authority) నిర్మాణాన్ని ప్రవేశపెట్టడం.
కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్, ఒక ఉమ్మడి అసెంబ్లీ,

ఒక న్యాయస్థానము, పై అధికారాలు గల మంత్రిమండలి దానికి ఏర్పాటు చేయబడినాయి.

1955లో బెనెలక్స్ దేశాలకు చెందిన విదేశాంగ మంత్రులు మెస్సీనా లో ఆర్థిక సహకారానికి ప్రతిపాదన చేశారు. ECSC విజయవంతంగా పనిచేయడంతో తరువాత రెండు సంవత్సరాలు ఈ అంతర-ప్రభుత్వ సమావేశాలు చర్చలు జరిగాయి. ఫలితంగా 1957 మార్చి లో రోమ్‌లో యూరోపియన్ ఎకనామిక్ కమ్యూనిటీ (EEC) మరియు యూరోపియన్ అటామిక్ ఎనర్జీ కమ్యూనిటీ (Euratom) ఏర్పాటు చేస్తూ పై ఆరు దేశాలు సంతకాలు చేశాయి. ఈ ఒప్పందాలు 1958 జనవరి 1 నుండి అమలులోకి వచ్చాయి.

ఈ ఆరు దేశాల మధ్య స్వేచ్ఛా వర్తకము జరగాలంటే, అనేక ఆర్థిక అంశాల నిర్వహణ విధానములను మార్పు చేయవలసి ఉంటుంది. అందువల్ల ఈ దేశాల మధ్య స్వేచ్ఛావర్తకము జరుగుటకు వీలుగా అన్ని సుంకాలు 12-15 సంవత్సరములలో దశల వారీగా తగ్గించాలని అంగీకరించారు. ఈ ఆరు దేశాల మధ్య అంతరంగికంగా ఉండే వర్తక అవరోధాలు తొలగించటమే గాక, EEC బయట దేశాలకు సంబంధించిన అంశం మీద ఉమ్మడి సుంకము (common tariff) విధించారు. ఉమ్మడి వ్యవసాయ, పారిశ్రామిక మరియు వ్యాపారాలకు ఉత్పత్తులను అనుమతి చేసే సభ్యులు కాని ఇతర దేశాలవారు దీనిని చెల్లించాలి. ఈ అంశం ఆరు దేశాలకు అవసరమైన రక్షణ కల్పిస్తుంది.

ఉమ్మడి మార్కెట్ పాలన సాగించటంలో EEC కి కొంత పాత్ర అవసరం. కనుక సభ్య దేశాలను కొంత చెల్లింపు చేయవలసిందిగా కోరటమైనది. ఉమ్మడి మార్కెట్ ను సరుకులు ఎగుమతి చేసే సభ్యులు కాని దేశాలపై విధించే సుంకాలు కూడా EEC కి కొంత ఆదాయాన్ని సమకూర్చి పెడతాయి. ఉమ్మడి మార్కెట్ నిర్వహణ ఖర్చులు పోగా మిగులు సొమ్మును ఆయా సభ్య దేశాలలో EEC చేపట్టే ఆర్థిక, అభ్యుదయ పరమైన కార్యక్రమాలకు వినియోగించేవారు. ఉమ్మడి వ్యవసాయక విధానాన్ని [Common Agriculture policy (CAP)] అనుసరించి కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ ప్రతి వ్యవసాయక ఉత్పత్తికి నిర్దిష్ట ధరను నిర్ణయిస్తుంది. ఈ ధర రైతుకు గ్యారంటీ ఇవ్వబడి ఉంటుంది. ఉమ్మడి మార్కెట్లో అమ్ముడవని ఉత్పత్తులను EEC కొనుగోలు చేస్తుంది. కాగా సభ్యులు కాని ఇతర దేశాలకు ఎగుమతులు చేస్తుంటే ప్రకటించిన నిర్దిష్ట ధర రైతులకు లభించేటట్లుగా EEC సబ్సిడీని ఇస్తుంది. పాలం ఖర్చులు EEC భరించేది. దీని కోసం భారీ ఎత్తున బడ్జెట్ కేటాయింపులు జరిగేవి. CAP వల్ల రెండు అవాంఛనీయ పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇది రైతు సభ్య అధికంగా గల దేశాలకు లబ్ధి చేకూర్చింది కాని ఆహారం దిగుమతి చేసుకొనే దేశాలకు నష్టం తెచ్చి పెట్టింది. ఈ ఇబ్బంది ఎందుకంటే ప్రపంచ ధరలు తరచూ కామన్ మార్కెట్ నిర్ధారించిన ధరలకంటే తక్కువ ఉండేవి. ఈ విధానంలో సభ్య దేశాలలోని

వినియోగదారులు ఈ సరకులకు ఎక్కువ ధరలు చెల్లించాలి. కాని ఈ నిర్ణీత ధరలకు ప్రభుత్వాలు మిగిలిన ఉత్పత్తులను EEC కొనుగోలు చేయాలి. దీని ఫలితంగా అధిక ధరలు చెల్లించి కొన్న ధాన్యాలు, మాంసం, వెన్న గుట్టలు గుట్టలుగా పేరుకొని పోయాయి. ఈ విధానం USA లో కూడ అమలులో కలిగింది. ఎందువల్లనంటే USA వ్యవసాయ ఉత్పత్తి మార్కెట్ లో ఆదుకునే లేదు లేవు గనుక. ఏది ఏమైనప్పటికీ ఉత్పత్తి మార్కెట్ ప్రయోజనాలు ప్రజల మద్దతు పొందగలిగింది. ఈ ఆర్థిక సహకారం మూలంగా వారు ప్రయోజనాలు సాధించారు.

యూరోపియన్ కమీషన్ ఆఫ్ సివిల్ సర్వెంట్స్ చేత EEC నడుపబడు చుండెడిది. ప్రతి సభ్య దేశం నుండి ఇద్దరు కమీషనర్లు ఈ కమీషన్ లో ఉంటారు. ముఖ్యమైన విషయాలపై ఈ కమీషన్ ప్రణాళికలను, ప్రతిపాదనలను తయారు చేస్తుంది. (ప్రతి సభ్య దేశం నుండి ఒక మంత్రి) ఉండే మంత్రి మండలి (Council of Ministers) వాటిపై నిర్ణయాలు తీసుకుంటుంది. ఆ కాలాన ప్రభుత్వాల అధికారాలు మంత్రి మండలి చేతుల్లోకి వచ్చేవి. ప్రతి సభ్య దేశం యొక్క ఆర్థిక స్థితిని బట్టి దానికి ఓట్లు కేటాయించ బడ్డాయి. ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీ, ఇటలీ కి ఒక్కొక్క దానికి నాలుగు ఓట్లు వచ్చాయి. బెల్జియం కు రెండు ఓట్లు,

నెదర్లాండ్ కు రెండు, లగ్జంబర్గ్ కు ఒక స్థలం
ఉన్నాయి. ఈ ఆరు దేశాల యూరోపియన్ పార్లమెంటుకు
నియమిత ప్రజాస్వామ్య ప్రాధికారాలు ఇవ్వబడ్డాయి.
ఈ యూరోపియన్ పార్లమెంటులో 142 సభ్యులుంటారు.
సభ్యదేశాల లెజిస్లేచర్సు నుండి, వారి చేతనే
ఎన్నుకోబడతారు. ఒక్కొక్క ~~దే~~ సభ్యదేశం నుండి
ఎంతమంది ప్రతినిధులు పంపబడతారనేది
ఆ దేశం యొక్క జనాభాను బట్టి, ఆర్థిక బలాన్ని
బట్టి ఉంటుంది. ఇది క్రింద ఇవ్వబడింది.
ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీ, ఇటలీ ఒక్కొక్కటి 36 మంది.
బెల్జియం, నెదర్లాండ్ ఒక్కొక్కటి 14 మంది.
లగ్జంబర్గ్ ~~మంది~~ 6 గురు మాత్రమే.
1979 లో ఈ పార్లమెంటుకు ~~ప్ర~~ మొదటిసారిగా
ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించారు.

న్యాయస్థానము (court of justice) 7 గురు
జడ్జిలను కలిగి ఉంటుంది. ~~సం~~ సంధులను వ్యాఖ్యానించటం
సరియైనవని ప్రకటించటం దీని ముఖ్యవిధి. దీని
తీర్పునకు చట్టమునకున్నంత శక్తి ఉంటుంది.
దీని కేంద్రకార్యాలయము బ్రసెల్స్ లో కలదు.

మూడు యూరోపియన్ కమ్యూనిటీలు —
కోల్ అండ్ స్టీల్ కమ్యూనిటీ, యూరోపియన్ అటామిక్
ఎనర్జీ కమ్యూనిటీ (Euratom), యూరోపియన్ ఎకనామిక్
కమ్యూనిటీ (కామన్ మార్కెట్ లో సభ్యులు) — సభ్యదేశాలైన
బెల్జియం, నెదర్లాండ్, లక్సెంబర్గ్, ఫ్రాన్సు, ఇటలీ,

పశ్చిమ జర్మనీల ప్రతినిధులు 1965 ఏప్రిల్ 8న
బ్రస్సెల్స్ లో కలిసి ఒక ఒప్పందంపై సంతకాలు
చేశారు. ఈ ఒప్పందం ప్రకారం ఉన్న కమ్యూనిటీస్ కు
ఒకే కౌన్సిల్, ఒకే కమీషన్ మాత్రమే ఉంటుంది.
ఇది వివిధ కమ్యూనిటీస్ చివరకు ~~ఒకే~~ ఒకే ఒక
యూరోపియన్ కమ్యూనిటీగా ఏర్పడేందుకు తొలి
మెట్టు. ఈ ఒప్పందం 1967 జూలై 1 నుండి
అమలులోకి వచ్చింది. పశ్చిమ యూరప్ దేశాల మధ్య
సన్నిహిత ఆర్థిక సహకారం సాధించేందుకు చేసే
ప్రయత్నంలో కమ్యూనిటీ ప్రతిపత్తికై సాగడం
ఒక ~~...~~ చెప్పుకోదగిన గొప్ప మార్పు. యూరప్
సమైక్యతకు జరిగే ఫెడరల్ వాదులు ఫంక్షనల్
వాదుల మధ్య ఏ విధమైన ~~ఆ~~ సంఘర్షణ లేనంత
వరకు ఆసక్తికరమైన పోరాటం ~~ఇది~~ అది
(కమ్యూనిటీ అప్రోచ్) ఇచ్చినట్లయింది. విజయం యూరప్
యొక్క రాజకీయ సమైక్యతా వ్యవస్థాపకుల లక్ష్యాలు,

chapter-23

Consolidation and expansion of European community / Union:

~~ఆరంభం~~ ఆరుగా ఉన్న కమ్యూనిటీ సభ్యుల సంఖ్య 1980 దశకం ~~పూర్తయ్యేనాటికి~~ చివరి నాటికి 12 కు పెరిగింది. తరువాత చేరిన ~~సభ్యులు~~ సభ్యదేశాలు బ్రిటన్, డెన్మార్క్, గ్రీస్, స్పెయిన్, పోర్చుగల్, ఐర్లాండ్ లు. ఇతర అసోసియేట్ సభ్యులు. కమ్యూనిటీ లోపల సరుకులు, పెట్టుబడి, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ వంటి సేవల స్వేచ్ఛాగమనానికి గల ఆటంకాలు తొలగించాలన్న రోమ్ ఒప్పందం (1957) ప్రధాన లక్ష్యం ఇంకా పూర్తిగా సాధించబడలేదు. కమ్యూనిస్టు సంక్షోభాల కారణంగా తాత్కాలిక వత్తిడులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

సభ్యదేశాల ప్రభుత్వాధినేతలు తీసుకున్న నిర్ణయాలపై యూరోపా కమ్యూనిటీ పనిచేసే విధానము ఆధారపడి ఉంటుంది. దాని వ్యవస్థాపకుల ఉద్దేశము అది కాకపోయినప్పటికీ 1990 దశకం మొదటి సంవత్సరాలవరకు ఇలాగే ఉండేది. ~~తొలుత~~ ఏ నిర్ణయమైన అయినా తొలుత ఏకాభిప్రాయమునకు ప్రయత్నం జరిగేది. తదుపరి క్వాలిఫైడ్ మెజారిటీ ఓటును బట్టి నిర్ణయం జరిగేది. అంటే ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ, ఇటలీ గనుక ఒప్పుకుంటే మిగిలిన చిన్న దేశాల అభ్యంతరం లెక్కచేయనక్కర్లేదు. అట్లే బెనెలక్స్ దేశాలు చిన్న కలిసి ఏదైనా నిర్ణయాన్ని అనుకూలంగా ఓటు వేసిన, మిగిలిన చిన్న దేశాలతో రెండు దేశాలు

అనుకూలంగా ఓటు వేయవలసి వస్తుంటుంది. కాగా
సభ్యదేశాలలో (ఫ్రాన్స్ గాని, జర్మనీ గాని ఏదైనా
ముఖ్యమైన (ఆయా దేశాల ప్రయోజనాలకు సంబంధించిన)
ఒక నిర్ణయాన్ని, 'వీటో' చేయడానికి లేకనందున
ఓటింగ్‌కి ఇబ్బందిగా తలెత్తేవి. 1965 లో
ఫ్రెంచ్ ప్రధాని డి గాల్లే (De Gaulle), తన దేశ
సార్వభౌమత్వాధికారాలు తక్కువ చేయబడుతున్నాయని
ఏడు నెలల పాటు కమ్యూనిటీని బహిష్కరించాడు.
1966 లో లక్సెంబర్గ్ రాజీ కుదిరింది. దాని ప్రకారం (ప్రతి సభ్య
దేశం), తన కీలకమైన జాతీయ ప్రయోజనానికి భంగకరంగా
ఏదైనా నిర్ణయం ఉంటే దాన్ని 'వీటో' చేసే అధికారం
పొందింది. ఉదాహరణకు బడ్జెట్ ధర నిర్ణయానికి
సంబంధించిన విషయం కూడ కీలకమైన జాతీయ
ప్రయోజనం క్రిందకు రావచ్చు. ఈ రాజీ,
ఫ్రాన్స్ యూరోపియన్ కమ్యూనిటీలోకి తిరిగి
చేరేందుకు దోహదం చేసింది.

యూరోపియన్ కమ్యూనిటీలో క్రొత్త దేశాలు
చేరి అధిక నిర్ణయాన్ని ఆమోదించేందుకు కావలసిన
మెజారిటీ ఓటింగ్ విషయంలో మార్పులు చేర్పులు
చేసుకున్నను, 1990 నాటి వరకు ఒక సభ్య దేశం
'వీటో' చేసే అధికారం కొనసాగుతూనే ఉంది.
1974 నుండి నిర్ణీత కాల ప్రమాణంలో జరిగే ప్రభుత్వాధి
నేతల (విదేశాంగ మంత్రులతో కలిసి
మాట్లాడేవారు) శిఖరాగ్ర సమావేశాలను
యూరోపియన్ కౌన్సిల్ గా వ్యవహరించారు. కౌన్సిల్

సంవత్సరానికి మూడు సార్లు సమావేశమౌతూ ఉంటుంది. దాని నిర్ణయాలు పూర్తి దృక్పథాన్ని నిర్దేశిస్తాయి. కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశాలలో ఇంకా వివరంగా అమలు చేయబడతాయి.

యూరోపియన్ కమ్యూనిటీ ఎదుర్కొన్న సమస్యలలో అత్యంత క్లిష్టమైనది దాని బడ్జెట్‌కు సంబంధించినది. ముఖ్యమైన ఇబ్బంది CAP లో ఉండినది. మొత్తం ఖర్చులో 2/3 వంతు CAP కి కావలసి వచ్చేది. 1980 లో బ్రిటన్ ఇచ్చే నికర అధిక చందా సామర్థ్యం తగ్గించుటకు నిర్ణయించబడింది. బ్రిటన్ ఇంత అధికంగా ఇవ్వవలసి రావటానికి కారణం ఆ దేశంలో వ్యవసాయదారుల సంఖ్య స్వల్పంగా ఉండటమే. తద్వారా బ్రిటన్ కు వచ్చే CAP యొక్క సబ్సిడీ సామర్థ్యం తక్కువగా ఉంటుంది. యూరోపియన్ కమ్యూనిటీ లోని పెద్దవైన సభ్యదేశాలలో బ్రిటన్ కూడా ఒకటి కనుక, ఆ దేశానికి అన్యాయం జరిగినట్లే. ఏటా జరిగే బేరసారాలు స్థానంలో దీర్ఘకాలిక పరిష్కారం కుదరనంత వరకు, కమ్యూనిటీ ఆర్థిక వనరుల పెంపు బ్రిటన్ ప్రభుత్వం ఒప్పుకోదని 1983 లో మార్గరెట్ థాచర్ గట్టిగా చెప్పినది. బ్రిటన్ లేబర్ పార్టీకి ఇంకా కొన్ని కారణాలు ఉన్నాయి. బ్రసెల్స్ బ్యూరోక్రసీ, దాని నియంత్రణలు మార్గరెట్ థాచర్ కు నచ్చలేదు. ప్రపంచ వర్తకము పట్ల

చేయబడిన ఎక్స్ఛేంజ్ రేట్ మెకానిజమ్ [Exchange Rate Mechanism (ERM)] లో పాలుపంచుకోలేదు. 1988లో డిలార్స్ నాయకత్వంలో ఏర్పాటుచేయబడిన నిపుణుల కమిటీ యూరోపియన్ మానిటరీ యూనియన్కి మూడంచెల పద్ధతిని చెప్పింది. ఈ కమిటీ ప్రతిపాదనలను డిలార్స్ ప్లాన్ అంటారు. ఇది ఒకే కరెన్సీ ఉండే మానిటరీ యూనియన్ను మూడు దశలలో ఏర్పాటు చేయటానికి ఉద్దేశించినది. అన్ని సభ్య దేశాలు మొదటి దశలో పాల్గొనటానికి అంగీకరించాయి. మొదటి దశలో మానిటరీ యూనియన్పై సంధికి సంబంధించిన చర్చలు ప్రారంభించటం. బ్రిటన్ రెండవ దశలో, ~~...~~ పాల్గొనటానికి నిరాకరించింది. మూడవ దశ చేరటానికి కావలసిన స్థితిని సభ్య దేశాలు పొందటానికి రెండవ దశలో ప్రయత్నించాలి. EC అంతా ఒకే కరెన్సీ ఉండే మానిటరీ యూనియన్ మూడవ దశ. థాచర్ మానిటరీ యూనియన్ ~~...~~ బ్రిటన్ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తుందని భావించింది. కాని 1990 అక్టోబర్లో అంతరంగిక శక్తుల ఒత్తిడికి లొంగి స్థిరమైన ఎక్స్ఛేంజి రేట్లు ఉన్న వ్యవస్థ (ERM) లో చేరటానికి అంగీకరించింది.

సభ్య దేశాల ఆర్థిక విధానాలలో చాలా వ్యత్యాసం ఉండటం వల్ల 1990 దశకం పూర్తయ్యే వరకు రాజకీయంగా, ఆర్థికంగా పూర్తి యూనియన్ సాధించటం కష్టం అని భావించబడింది. 1992లో ఇది స్పష్టమైంది.

దీనికి కారణం కరెన్సీ మార్పిడి దారులు (exchangers) ఇటాలియన్, బ్రిటిష్ కరెన్సీ లకు ఎక్కువ విలువ ఇవ్వబడినట్లు భావించారు. ERM లోని వత్తిడి పెరిగి, ఈ రెండు కరెన్సీలు ERM ను వదలి వెళ్లవలసి వచ్చింది.

EC లో చేరకుండా ఉన్న, చిన్నవైనా అభివృద్ధి చెందిన ఏడు దేశాలు - స్వీడన్, నార్వే, ఫిన్లాండ్, ఐస్లాండ్, ఆస్ట్రియా, స్విట్జర్లాండ్, లీచెన్‌స్టీన్ లు EC లో 1991 లో ఒక సంధి చేసుకున్నాయి. ఈ సంధి ననుసరించి ~~ఫలితంగా~~ 1993 లో విస్తృతమైన యూరోపియన్ ఎకనమిక్ ఏరియా ప్రాంతం (380 మిలియన్ల ప్రజలు ఉండే) ఏర్పాటు చేయాలి. అంతే కాక 1995 నాటికి ఆస్ట్రియా, స్వీడన్, నార్వే, ఫిన్లాండ్ లు EC సభ్యత్వం ఆశించాయి. స్విట్జర్లాండ్ కూడా చేరాలనుకుంది కాని, స్విస్ ప్రజలు రిఫరెండంలో విముఖత చూపారు.

1990 ~~ప్రారంభం~~ దశకం ప్రారంభంలో ప్రాధమికమైన సమస్యలు పరిష్కరింపబడక ~~ఆ~~ ఇంకా అల్లాగే ఉన్నాయి. వీటిలో కమ్యూనిటీ బడ్జెట్ ~~ప~~ సంస్కరణ ఒకటి. ఉమ్మడిగా వ్యవసాయం పై పెట్టే ఖర్చు. కొత్తగా స్వేచ్ఛను పొందిన తూర్పు యూరోప్, మధ్య యూరోప్ దేశాలతో సంబంధాలు పెంపొందించాలనేది అంశం ఒకటి. మిగతా ప్రపంచంతో ఈ కమ్యూనిటీ రక్షణ సుంకాలు తగ్గించమని కోరుతున్న/ USA తో వర్తక సంబంధాలు ఏర్పరచడం. కమ్యూనిటీ వ్యవస్థల పాత్రపై అంగీకారానికి రావలసిన అంశం ఇంకొకటి. అల్లాగే యూరోపియన్ పార్లమెంట్, కమీషన్లు, వీటి ప్రభుత్వాల మధ్య సంబంధం కూడా స్పష్టంగా ఉండాలి.

చివరిగా సార్వభౌమత్వాన్ని ఎంతమేరకు వదులుకోవాలో
ఉంచుకుంటూ తమ నిర్ణయించవలసి వచ్చింది.

31.1.04

1991 డిసెంబరులో కమ్యూనిటీ సభ్యదేశాల నాయకులు యూరోపా ప్రజల మధ్య ఐక్యత తీసుకురావడానికి సన్నిహిత సంబంధాల కోసం మాస్ట్రిక్ట్ (Maastricht) వద్ద ఒక సంధి చేసుకున్నారు. కాని బ్రిటన్, ఫెడరల్ యూరోపా ఆలోచనలకు, ఒకే రకమైన కరెన్సీకి వ్యతిరేకతకు నాయకత్వం వహించింది. ఉద్యోగులు పనిచేసే చోటు తగిన పరిస్థితులు, ప్రమాణాలు కల్పించాలని కోరే సామాజిక చాప్టర్ (సంధిలో) ఉండకుండా ఉండటానికి నిశ్చయించుకుంది. అలాగా పెద్దదైన సమైక్య జర్మనీ ప్రాబల్యం యూరోపియన్ వ్యవస్థలకు కట్టుబడి ఉండటం కోసమని, ఫ్రాన్స్, హాలెండ్, బెల్జియం మాస్ట్రిక్ట్ సంధికి మద్దతు నిచ్చాయి. జర్మనీ ఈ దేశాలకు ఉత్సాహపూరితమైన మద్దతు నిచ్చింది. చివరకు జాన్ మేజర్ (బ్రిటిష్ ప్రధాని) కూడా అంగీకరించాడు.

కొద్ది నెలల తర్వాత ఈ కమ్యూనిటీ నాయకులు కుదుర్చుకొన్న ఒక సంధి ద్వారా యూరోపియన్ కమ్యూనిటీ, యూరోపియన్ యూనియన్ గా మారింది. 1993లో వారి దేశాల్లో దీనిని అంగీకరించారు. సన్నిహిత సంబంధాలకు ప్రజలు బ్రిటన్ వ్యతిరేకించారు.

అయితే 1994 మార్చిలో యూరోపియన్ యూనియన్
స్వీడన్, నార్వే, ఆస్ట్రియా, ఫిన్‌లాండ్‌లను ~~సభ్య~~
~~సభ్యత్వం~~ — సభ్యదేశాలుగా చేర్చుకోవడానికి
సుముఖత వ్యక్తపరచడం, నిర్ణయాలను
ఆమోదించేందుకు సభ్యదేశాలకు గల హక్కులను
నియంత్రించటంలో బ్రిటన్ అంగీకరించక
తప్పలేదు. ప్రజాభిప్రాయ సేకరణ జరిపిన పిదప,
1995 జనవరి 1వ తేదీన స్వీడన్, ఆస్ట్రియా,
ఫిన్‌లాండ్ సభ్యదేశాలుగా చేరాయి. నార్వే ప్రజలు
యూనియన్‌లో చేరేందుకు తిరస్కరించారు.
ఏకీకృత జర్మనీ ఏర్పడిన (1990లో) ~~తర్వాత~~ పిదప అంతకు
పూర్వం తూర్పు జర్మనీ క్రింద ఉండే ప్రాంతం అంతా
కూడా EC క్రిందకు వచ్చినది. అయితే సభ్యుల
సంఖ్య ~~పెరుగ~~ పెరగలేదు. దాదాపు 340
మిలియన్ల ప్రజలు EC పరిధిలోకి వచ్చారు.

పశ్చిమ యూరోపులో పేద దేశాలైన
స్పెయిన్, పోర్చుగల్, గ్రీస్ మొదలైన వాటిలో
ప్రజాస్వామ్యం బలపడేందుకు దోహదం చేయడం
యూరోపియన్ కమ్యూనిటీ సాధించిన ముఖ్య
~~విజయాల~~ కార్యకలాపాలలో ఒకటి. నిరంకుశ
ప్రభుత్వ విధానాలను విడిచిపెట్టి ప్రభుత్వాలు,
మానవ హక్కులను గౌరవించిన దేశాలకు మద్దతు

EC లో సభ్యత్వం ఇవ్వబడుతుంది. ఈ విధంగా ప్రపంచంలో EC స్వేచ్ఛాయుత బలమైన మార్గంగా నిలిచింది. ~~పశ్చిమ~~ అంతేకాక పశ్చిమ ప్రాంతాలలో ఉన్న పేద దేశాలకును అభివృద్ధి దిశగా నడిపించుటకు కృషి చేసింది. వివిధ [illegible] EC సభ్యులు సహకారం [illegible] కాని అంతర్యాన్ని ప్రారంభి చేసింది. EC లో దేశాల మధ్య సంబంధాలలో గల భేదాభిప్రాయాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి ~~[illegible]~~ దారి చూపింది. రెండు [illegible] దశాబ్దాల కాలంలో EC, పశ్చిమ యూరోప దేశాల వైఖరిలో పెను మార్పులు చోటుచేసుకుంది. పరస్పర విరోధ భావమున్న దేశాలు ~~[illegible]~~ ఇప్పుడు ~~[illegible]~~ సహృదయత గల ఇరుగు పొరుగు దేశాలుగా మారాయి. ~~[illegible]~~ ఏదైనా ఒక అంశంపై రెండు దేశాల మధ్య ఎప్పుడైనా విభేదం తలెత్తవచ్చునేమో గాని, ఆ ఇరు దేశాల స్నేహపూర్వక సంబంధాలకు అవరోధం కాజాలదు.

11.2

11.2.04

Chapter - 24

Soviet Disintegration & Uni-polar World

1. Factors in the collapse of Soviet communism and Soviet union (1985-'91).

<u>గోర్బచెవ్, అతని విధానాలు</u>: గోర్బచెవ్ తన 54వ ఏట 1985 మార్చిలో అధికారంలోకి వచ్చారు. USSR చూసిన నాయకులలో చాలా సంవత్సరాల తర్వాత చురుకైన, మేధావి అయిన నాయకునిగా గుర్తించబడ్డారు. క్రుశ్చేవ్ పతనానంతరం స్తబ్దత నెలకొన్న దేశంలో మార్పు తీసుకువచ్చి, చైతన్యవంతం చేయాలని నిర్ణయించుకొన్నారు. గ్లాస్నోస్ట్ (glasnost) openness (బహిర్గత విధానం), పెరిస్త్రోయికా (perestroika) (ఆర్థికంగా, సామాజికంగా పునర్నిర్మించటం) అను విధానాల ద్వారా తప్పిన పార్టీని ఆధునీకరించి, సంస్కరణ పంథాలో నడపటం ద్వారా తను అనుకున్నదాన్ని సాధించ దలచారు.

1988లో జరిగిన పార్టీ సమావేశంలో, USSR వ్యవస్థలోని లోపాలను తన ప్రసంగంలో ఎత్తి చూపారు. స్థానిక వ్యక్తి చొరవకు అవకాశం లేకుండా, వ్యవస్థ చాలా కేంద్రీకృతమై ఉంది. అది దాదాపు ఎక్కువగా ప్రభుత్వ నియంత్రణ పై ఉండి, ప్రభుత్వ ఆధీనంలో ఉంది. అందువల్ల రక్షణకు, భారీ పరిశ్రమలకే బాగా శ్రద్ధ చూపటం వల్ల, సాధారణ ప్రజల వినియోగ వస్తువుల కొరత ఏర్పడింది.

గోర్బచెవ్ కమ్యూనిజం అంతం కావాలని కోరుకొనలేదు. అయితే స్టాలిన్ భావాలకు ప్రభావితంగా మారిన ~~వ్య~~ అప్పటి వ్యవస్థ స్థానంలో, మానవీయ కోణంలో ప్రజాస్వామ్యయుతంగా కూడిన సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయాలని తలపోశాడు. దేశీయ వ్యవహారాలలో సాధించిన విజయాన్ని, దేశ అంతర్గత వ్యవహారాలలో సాధించలేకపోయినాడు. అతని విధానాలు ~~అనుకున్నంత~~ అవసరమైనంత త్వరితంగా ఫలితాలను ఇవ్వకుండా విఫలం కావటంతో USSR లో కమ్యూనిజం పతనమవటం, USSR ముక్కలు కావటం జరిగి, అతని రాజకీయ జీవితం కూడ సమాప్తమయింది.

గోర్బచెవ్ కొత్త విధానాలు:

1) గ్లాస్‌నాస్త్: గ్లాస్‌నాస్త్ అనగా బహిర్గతం (openness) స్థూలంగా సంస్కరణ వాది అయిన గోర్బచెవ్ తన సొంత పార్టీని విమర్శించేందుకు వీలుకల్పించాడు.

మానవ హక్కులు, సాంస్కృతిక విషయాలలో గ్లాస్‌నాస్త్ వెంటనే ప్రభావం కనబరచింది. అనేక మంది అసమ్మతివాదులు, ప్రముఖ అణు భౌతిక శాస్త్రవేత్త సఖరోవ్ (Sakharov) తో సహా విడుదల చేయబడ్డారు. ~~జైళ్లలో ప్రవాసంలో ఉన్న~~ అసమ్మతివాదులను మానసిక వికలాంగుల సంస్థలకు పంపకుండా ఉండేటట్లు 1988 జనవరిలో చట్టం చేయబడింది. ప్రజలు అసహ్యించుకుంటున్న రహస్య పోలీసు వ్యవస్థ (KGB) యొక్క అధికారాలకు అడ్డుకట్ట వేయబడింది. 1930 దశకంలో స్టాలిన్ నిర్మూలన కార్యక్రమంలో అవమానింపబడి, చంపబడిన బుఖారిన్ (Bukharin) వంటి నాయకులు అన్ని నేరముల నుండి

నిర్దోషులుగా ప్రకటింపబడిరి. ఆ సమస్యల వారల వల్ల అతిగా ప్రవర్తించిన బ్రెజ్నెవ్ ను విమర్శిస్తూ ప్రావ్దా (Pravda) ఒక వ్యాసము ప్రచురించడమును అనుమతించబడింది. 1940 లో సామూహిక హత్యకు గురైన 4000 పోలిష్ సైనికాధికారుల ఉదంతం మొట్టమొదటి సారిగా ఒక సోవియట్ నాయకునిచేత అంగీకరించబడింది. గోర్బచేవ్ దీనిని నిజమని నిర్ధారించడమే గాక ఈ తప్పిదం పట్ల క్షమాపణలు చెప్పాడు. ప్రచార మాధ్యమాలను పార్టీ సమావేశాలు, సదస్సుల నుంచి వెలువడే విషయములను అనుమతించారు. అంతవరకు ఇవి రహస్య సమాలోచనలుగా సాగేవి. 1988 లో జరిగిన 19వ పార్టీ సమావేశము, పీపుల్స్ డెప్యూటీస్ కాంగ్రెస్ మొదటి సమావేశం (1989 మే) వంటి ప్రాముఖ్యత గల రాజకీయ సంఘటనలు టెలివిజన్ లో ప్రసారం చేయబడ్డాయి.

సాంస్కృతిక రంగంలోను, ప్రచార మాధ్యమాల రంగంలో పెను మార్పులు చోటుచేసుకున్నాయి. 1986 లో సోవియట్ ఫిల్మ్ మేకర్స్ యూనియన్, రైటర్స్ యూనియన్ లకు లోగామి భావాలున్న పాత ప్రగతినిరోధక భావాలుగల నాయకులను తొలగించి, స్వతంత్ర ఆలోచనలు గల నాయకులను ఎన్నుకొనే అవకాశం కల్పించబడింది. దీర్ఘకాలం నిషేధంలో ఉన్న స్టాలిన్ వ్యతిరేక సినిమాలు ప్రదర్శనకు నోచుకున్నాయి. స్టాలిన్ వ్యతిరేక నవలలు ముద్రించబడ్డాయి. 1938లో లేబర్ క్యాంప్ (labour camp)లో మరణించిన ఒసిప్ మండెల్‌స్టామ్ (Osip Mandelstam)

అనే గొప్ప కవి రచనలు ముద్రించేందుకు చర్చలు జరిగిన బడ్డాయి. శైవం, ఆధ్యాత్మిక భావాలు కాక దశాబ్దాలుగా అణచివేయబడిన గద్దెపై, ప్రజలకు మతస్వేచ్ఛ ఇవ్వబడింది.

వార్తలు ప్రచురించటంలో నూతన స్వేచ్ఛ ఇవ్వబడింది. 1986లో కొన్ని వందల మంది ఖైదీలు విడుదల కాని, విఫలమైన తప్పిన అణుధార్మిక విస్ఫోటం జరగటానికి కారణమైన చెర్నోబిల్ అణురియాక్టర్ ప్రమాదాన్ని ఇటువంటి దాపరికం లేకుండా పత్రికలు ప్రచురించటం ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఈ [illegible] అవినీతి అసమర్థతలే కారణం అని బహిర్గతం చేయడం ఒక కమ్యూనిస్టు దేశంలో మొట్టమొదటి సారి జరిగింది. ఈ నూతన పంథా యొక్క ముఖ్యోద్దేశాలు:

1) అవినీతి అసమర్థతలను ప్రదర్శనలను ప్రోత్సహించే [illegible] చేయడం. ఎందుకంటే ప్రభుత్వం వీటిని నిర్మూలించాలనే ఆలోచనలో ఉంది.
2) ప్రజాభిప్రాయాన్ని చైతన్యవంతం చేయడం
3) నూతన విధానాలకు మద్దతు కూడగట్టటం.

పార్టీని ఎవరు విమర్శించకుండా ఉన్నంతవరకు గ్లాస్‌నోస్త్ ప్రోత్సహించబడింది.

పెరిస్త్రోయికా: పెరిస్త్రోయికా అనగా పునర్నిర్మాణము.
అంటే ఆర్థిక పరంగా సాంఘిక పరంగా పునర్నిర్మాణము
గోర్బచెవ్ నాటి బడుగుదేశాలకు లోనై ఉన్న ఆర్థిక వ్యవస్థ
వారసత్వంగా వచ్చినది. ప్రతి వస్తువుకు కొరత ఏర్పడినది.
అలాగే సోవియట్ ఆర్థిక వ్యవస్థను, ~~సాంకేతిక రంగాలను~~
పరిశ్రమలను పట్టి పీడిస్తున్న సమస్యలను విశ్లేషించి,
కొన్ని బాగా వేళ్ళూనుకొన్న ఆ సమస్యలను గుర్తించాడు.
ఈ సమస్యలను తొలగించకపోతే సోవియట్
మనుగడకే ముప్పు తప్పదు అని నిర్ధారణకొచ్చాడు.

USSR ఆర్థిక వ్యవస్థ క్లిష్టమైనది. ప్రభుత్వము
అవసరమైనప్పుడు కరెన్సీని ముద్రించేది. తత్ఫలితంగా
డబ్బుకు, వస్తువుల అందుబాటుకు మధ్య పొంతన
లేకుండా పోయింది. ప్రతివస్తువు సర్వత్ర కరువైపోయి,
దైనందిన జీవితానికి అవసరమైన సాధారణ వస్తువుల కోసం
కూడ సాధారణ పౌరులు దుకాణాల ఎదుట
గంటల తరబడి బారులు తీరి నిలబడ వలసివచ్చేది.

గోర్బచెవ్ ప్రభుత్వానంలో క్రమశిక్షణను
ప్రవేశపెట్టినాడు. పెద్ద ముఖ్యమైన మార్పులను
చేపట్టాడు. చిన్న స్థాయి వ్యాపారాలను ప్రైవేటు వ్యక్తులు
చేసుకొనేందుకు ప్రోత్సహించి ఆర్థిక వ్యవస్థ పుంజుకు-
నేందుకు అతడు ప్రయత్నం చేశాడు. ఫామిలీ రెస్టారెంట్లు,
కుటుంబాలతో చేసుకొనే వ్యాపారాలు - వస్తువుల
తయారీ, వస్త్ర కుట్టించడాలు - మొదలైనవి, కారు రిపేరు
T.V. రిపేర్లు, పెయింటింగ్, అలంకరణ, ప్రైవేటు
[illegible]

చేసుకోవటానికి అనుమతించబడింది. గరిష్టంగా
50 మందికి మించకుండా రైతులు సహకార
సంఘాలుగా ఏర్పడటానికి కూడ అనుమతి ఇవ్వబడింది.
ప్రభుత్వం చే అందించబడే నిదానమైన, అసమర్థమైన
సేవల స్థానంలో ప్రైవేటు వ్యక్తుల మధ్య పోటీ
ఉండట్లు చూసి పరిస్థితి మెరుగుపడటం చేసి
ఆర్థిక రంగం తన్ను త్వరితగతిని అభివృద్ధి
చెందాలన్నది ~~ఆశయం~~ అని వెనుకగల ఆశయం.
ఫ్యాక్టరీలలో, ఆఫీసులలో ~~[illegible]~~ [illegible] దగ్గరలో
తీసుకువస్తున్న మార్పులు అనగా ఆటోమాటిక్‌గా పనిచేసే
యంత్రాలు, కంప్యూటరీకరణ మొదలైన వాటివల్ల
మనుషుల, శ్రామికుల అవసరం తగ్గిన కారణంగా.
ప్రత్యామ్నాయ ఉద్యోగావకాశాలు కల్పించాలనే
ఉద్దేశం కూడా ప్రైవేటు వ్యాపారాలు ప్రోత్సహించటం
వెనుక ఉంది. ఆటోమాటిక్ యంత్రాలు, కంప్యూటరీకరణ
~~[illegible]~~ చేపట్టి సామర్థ్యం పెంచేందుకు ప్రయత్నం చేశారు.
ఇంకా ముఖ్యమైన మార్పు ఏమిటంటే పరిశ్రమలలో
ముఖ్యంగా చిన్న క్వాలిటీ కంట్రోలు బాధ్యత ఫ్యాక్టరీ
మేనేజ్‌మెంటుకు కాక స్వతంత్ర సంస్థలకు అప్పగించ
బడింది.
~~ఇంకా~~ మరొక ముఖ్యమైన సంస్కరణ
ఏమనగా 1987 జనవరిలో చేసిన ప్రభుత్వ వ్యాపార సంస్థలపై చట్టం (Law
on State Enterprises). ఈ చట్టం ముడి పదార్థాలు,
ఉత్పత్తి కోటాలు, వ్యాపారం ~~మొదలైన~~ పై
ప్రభుత్వ నియంత్రణను సడలించి, ~~[illegible]~~

వ్యాపార సంస్థల(లేదా ఫ్యాక్టరీల) యాజమాన్యానికి మార్కెట్ వాస్తవికతలను దృష్టిలో ఉంచుకొని వినియోగదారుల అవసరాలకనుగుణంగా పనిచేసేట్లు చేసింది.

ఆర్థిక వ్యవస్థపై పార్టీకి ఉన్న గట్టి పట్టు తగ్గించబడుతూ వచ్చింది.

రాజకీయపరమైన మార్పులు: 1987 జనవరిలో గోర్బచెవ్ పార్టీలో ప్రజాస్వామ్యీకరణను తీసుకురావాలనే చర్చలు ప్రతిపాదించటంతో ఈ ప్రక్రియ ప్రారంభమైనది. స్థానిక సోవియట్ సభ్యులను, స్థానిక కమ్యూనిస్టు పార్టీ నియామకంలో విధానానికి స్వస్తి చెప్పి, ప్రజలే వారిని ఎన్నుకొనే విధానం ప్రవేశపెట్టబడింది. అనగా ఒకే పార్టీ అయినప్పటికి అభ్యర్థుల మధ్య పోటీ వుంటుంది. పార్టీలో ఉన్నత పదవులకు రహస్య ఎన్నికలు అట్లే ఫ్యాక్టరీలలో మేనేజర్లను కూడ ఎన్నుకొనే విధానం ప్రవేశపెట్టబడింది.

1988లో కేంద్ర ప్రభుత్వంలో రాజకీయ మార్పులు తీసుకొనిరాబడినాయి. యూనియన్ పార్లమెంట్ (సుప్రీం సోవియట్) ప్రతి సంవత్సరం కేవలం రెండు వారాలు మాత్రమే సమావేశమయ్యేది. దీనిలో 1450 మంది ప్రతినిధులుండేవారు. ఇది 33 మంది గల ప్రెసిడియం, 71 మందిగల కౌన్సిల్ ఆఫ్ మినిష్టర్స్ ను ఎన్నుకొనేది. ఈ రెండు కమిటీలు అన్ని ముఖ్య నిర్ణయాలు తీసుకొని, విధానాలు అమలు జరిగేట్లు

చూసేది.. ఇప్పుడు సుప్రీమ్ సోవియట్ స్థానంలో
~~కాంగ్రెస్~~ 2250 మంది సభ్యులతో కాంగ్రెస్ ఆఫ్
పీపుల్స్ డిప్యూటీస్ ఏర్పాటు చేయబడింది. దీని సభ్యు
లలో నుంచి 450 మంది (ఉభయ సభలు) ~~సభ్యులు~~ మాత్రమే గల
నూతన సుప్రీమ్ సోవియట్‌ను ఎన్నుకోవటం.
ఈ సుప్రీమ్ సోవియట్ సంవత్సరంలో ఎనిమిది నెలలు
సమావేశమవుతుంటుంది. సరియైన పార్లమెంట్ వలె
పని చేస్తుంది. సుప్రీమ్ సోవియట్ చైర్మన్,
దేశాధినేతగా ఉంటారు.

ఎన్నికలు జరిగి 1989 మేలో మొదటి
కాంగ్రెస్ ఆఫ్ పీపుల్స్ డిప్యూటీస్ ఏర్పాటు అయింది.
దీని రెండవ సమావేశం (1989 డిసెంబర్లో) కమ్యూనిస్టు
పార్టీకి ఆధిక్యత సత్వం రద్దు చేయబడినాయి.
సోవియట్ యూనియన్ ప్రెసిడెంట్‌గా గోర్బచెవ్
ఎన్నికైనాడు (1990 మార్చి). అతనికి రెండు కౌన్సిల్స్
సలహాలనిస్తాయి. ఒకదానిలో అతని వ్యక్తిగత
సలహాదారులుంటారు. రెండవ కౌన్సిల్‌లో 15 రిపబ్లిక్ల
నుండి ప్రతినిధులుంటారు. ఈ రెండు కౌన్సిల్స్
పాత వ్యవస్థను పూర్తిగా పెకలించి వేసినవి.
~~ఈ~~ దీంతో కమ్యూనిస్టు పార్టీ తనకున్న ప్రత్యేక
స్థానాన్ని కోల్పోయే స్థితికి చేరుకొంది.

Q: గోర్బచెవ్ విధానాలలో ఏమి తప్పు ఉంది?
(what went wrong with Gorbachev's policies?)

గోర్బచెవ్ ధైర్యంతో సంస్కరణలను చాలావ తీసుకున్నప్పటికి, చెప్పిన దీర్ఘ ఫలితాలను సాధించటంలో విఫలమయ్యాడు. సంస్కరణల ఫలాలు ప్రారంభమయ్యే సరికే సమస్యల వలయంలో చిక్కుకున్నాడు.

పార్టీలో రాడికల్స్ నుంచి, సంప్రదాయవాదుల (సాంప్రదాయ వాదుల నుంచి) వ్యతిరేకత: ఆ నాటి పార్టీ నాయకుడైన బోరిస్ యెల్సిన్ (Boris Yeltsin) వంటి కొందరు పార్టీ సభ్యులు గోర్బచెవ్ తరువాత ఎక్కువ రాడికల్ భావాలు కలిగి ఉండి, సంస్కరణలు అవసరమైనంత తీవ్రంగా లేవని విమర్శించారు. వారు ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా పాశ్చాత్య శైలిలో ఉండే మార్కెట్ ఎకానమీకి మారాలని కోరుకున్నారు. ఇది సోవియట్ ప్రజలకు లాభకరంగా కొంత కాలంపాటు తప్పనిసరిగా తలెత్తుతుందని వారికి తెలుసు. ఇంకో వైపు సంప్రదాయ (సంప్రదాయవాదులైన లిగచెవ్ వంటి తప్పనిసరిగా ఈ సంస్కరణలు చాలా తీవ్రంగా ఉన్నాయని, పార్టీ నాయకత్వం పట్టును కోల్పోతుందని భావించారు. ఇది పార్టీలో ప్రమాదకరమైన చీలికను తెచ్చి, ఇరు పక్షాలను సంతృప్తి పరచటం గోర్బచెవ్ కు కష్టమైంది.

పార్టీలో వ్యతిరేకతల మధ్యంలో భారీగా ఉండటం వల్ల 1989 మేలో కాంగ్రెస్ ఆఫ్ పీపుల్స్ డిప్యూటీస్ నూతన సుప్రీమ్ సోవియట్ ను ఎన్నుకున్నప్పుడు

అది తన పొజిషన్స్ లో నుండి పోయింది. ఎల్సిన్ ఇంకా చాల మంది రాడికల్స్ ఎన్ను కొనబడ్డారు. ఎల్సిన్ మాస్కో కమ్యూనిస్టు పార్టీని అవినీతి నుంచి ప్రక్షాళన చేసి ప్రజాభిమానానికి దారితీసే సందర్భాన, మాస్కోలో నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఇంతకు మునుపు ఈ ప్రదర్శనలు అనుమతించబడినవి కావు. కానీ గ్లాస్నోస్ట్ ప్రజలను వారి విమర్శ అభిప్రాయాలను వ్యక్తపరిచేందుకు ప్రోత్సహించింది. ఇది కమ్యూనిస్టు పార్టీకి వ్యతిరేకంగా పని చేయటం ప్రారంభించింది.

2. ఆర్థిక సంస్కరణలు అవసరమైనంత వేగవంతంగా ఫలితాలనివ్వలేకపోవడం:

USSR లో 1988, 1989 సంవత్సరాలలో ఆర్థిక వృద్ధి రేటు అంతకు ముందు సంవత్సరాలలో ఉన్నంతే ఉన్నది. 1990 లో జాతీయాదాయం తగ్గింది. 1991 లో ఈ తగ్గుదల 15% అయింది. కొందరు ఆర్థిక శాస్త్రవేత్తలు 1930 దశకంలో USA కు ఎదురైన ఆర్థిక మాంద్యాన్ని USSR చవిచూడవచ్చునని భావించారు.

2. లా ఆన్ స్టేట్ ఎంటర్‌ప్రైజెస్ అమలు విపర్యయ ఫలితాల సంక్షోభానికి బాగా కారణమని చెప్పవచ్చు. ఈ చట్టం క్రింద కార్మికుల జీతభత్యాలు ఉత్పత్తికి ముడి పెట్టబడ్డాయి. ఉత్పత్తి, ఉత్పత్తుల విలువ (రూబుల్స్‌లో) కొలబద్ద కావడంలో,

సౌకర్యాలు మొత్తం మీద ఉద్యోగాలను పెంచేందుకు ప్రయత్నించక, చౌకగా ఉండే వస్తువుల ఉత్పత్తిని తగ్గించి, ఖరీదైన వస్తువుల ఉత్పత్తిని ~~పెంచే ప్రయత్నం చేశారు~~ పెంచటంపై దృష్టి కేంద్రీకరించారు. ఇది కార్మికుల జీతాలు పెరగడానికి దోహదం చేసింది. వీటిని చెల్లించడానికి ప్రభుత్వం ఎక్కువ డబ్బును ముద్రించవలసి వచ్చింది. ద్రవ్యోల్బణం పెరిగింది. అలానే బడ్జెట్ లోటు కూడా పెరిగింది. నిత్యావసరాలైన సబ్బులు, వాషింగ్ పౌడర్, రేజర్ బ్లేడ్స్, సిగరెట్లు, సాసేజ్, టీవీ సెట్లు, ఆహార పదార్థాల సరఫరా బాగా తగ్గిపోయి, దుకాణాలలో వీటి కోసం ప్రజలు పొద్దుటి నుండి బారులు తీరి పడిగాపులు కాశారు.]

3 [గోర్బచెవ్ విధానాలపట్ల ఆశలు పెంచుకున్న ప్రజలు ఈ నిత్యావసర సరుకుల కొరతతో అలాగే సంస్కరణల పట్ల క్రమేణా అసహనం ఆగ్రహం వ్యక్తం చేశారు. 1989 సైబీరియాలో మొదలైంది బొగ్గుగని కార్మికుల [illegible] ప్రయాణిక శుభ్రం చేసుకోవటానికి సబ్బులు లేకపోవడంతో ప్రారంభమైంది సమ్మె ఇది. ఇది సైబీరియాలోని కుజ్‌బాస్ ప్రాంతంలో మొదలై ఉక్రెయిన్ ప్రాంతాలకు ప్రాకి, [illegible] ప్రాంతాల నుండి గని కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. 1917 తర్వాత USSR లో ఇదే పెద్ద ఎత్తున సమ్మె. కరగండ [illegible] మొదలయ్యాయి. గని కార్మికులు అంతా [illegible] మొత్తం దుకాణాలలో [illegible] ప్రధాన

కార్మికులను ముందు సమావేశాలు నిర్వహించారు.
వారు మెరుగైన జీవన ప్రమాణం, పని చేసే
పరిస్థితులు, ఆహార సరఫరాల మెరుగుదలను,
లాభాలలో వాటా కావాలని మొదలైన కోర్కెలు
ప్రభుత్వం ముందుంచారు. పోలాండ్ లోని వలె
సాలిడారిటీ వలె స్వతంత్రమైన ట్రేడ్ యూనియన్లు
కావాలని, కమ్యూనిస్టు పార్టీకి గల ప్రత్యేక స్థానానికి
స్థానానికి స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం
వీనిలో అనేక చాలా డిమాండ్లను ఆమోదించింది.
పారిశ్రామికులను పునర్వ్యవస్థీకరిస్తామని, వాటిపై కేంద్రీయ
నియంత్రణను క్రమంగా తొలగిస్తామని వాగ్దానం చేసింది.
జూలై చివరికి సమ్మె విరమించబడినప్పటికీ,
సాధారణ ఆర్థిక పరిస్థితిలో మార్పేమీ రాలేదు. 1990 లో
అంచనా ప్రకారం ¼ వంతు జనాభా దారిద్ర్యరేఖకు
దిగువన ఉన్నారు. గోర్బచేవ్ తాను ప్రారంభించిన
సంస్కరణోద్యమంపై పట్టును త్వరగానే
కోల్పోవటం ప్రారంభమైంది. కాని కార్మికుల ఆందోళన
తృప్తిలేని సంస్కర్తలు రాడికల్స్, ఇంకా పెను మార్పులకు
వత్తిడి చేసేందుకు అవకాశం కల్గింది.

3. జాతీయవాదుల వత్తిడులు Nationalist pressures)

ఇవి కూడా గోర్బచేవ్ వైఫల్యానికి, USSR విచ్ఛిన్నమవ
-టానికి దోహదం చేశాయి. (సోవియట్ యూనియన్,
15 వేరువేరు రిపబ్లిక్‌లు (కలిసిన ఫెడరల్ రిపబ్లిక్) కు
ఫెడరల్ రిపబ్లిక్‌లలో (ఉదా. [illegible] లేన సొంత

పార్లమెంట్ కలిగి ఉంది. రష్యన్ రిపబ్లిక్ కూ 15
రిపబ్లిక్‌లలో ఒకటి. దీని పార్లమెంట్ మాస్కోలో
ఉంది. మాస్కోలోనే సెపరేట్ సుప్రీమ్ సోవియట్,
కాంగ్రెస్ ఆఫ్ పీపుల్స్ డిప్యూటీస్ సమావేశాలు జరుగుతాయి.
ఈ రిపబ్లిక్‌లు స్టాలిన్ కాలంలో ఉత్త నామమాత్రంగా
ఉంచబడినవి. అయితే గ్లాస్‌నోస్త్, పెరిస్త్రోయికాల
కారణంగా ఈ రిపబ్లిక్‌లు తమ పార్లమెంట్‌లకు విస్తృత
అధికారాలు కావాలని, మాస్కో నుండి [illegible] విస్తృత
స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కావాలని కోరుకుంటూ ఉద్యమిస్తున్నాయి.
కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ సోవియట్ యూనియన్ (CPSU)
అయితే నామమాత్రంగా ఉంచబడి వాటికి స్వేచ్ఛ
ఇవ్వడానికి గోర్బచెవ్ కూడ సుముఖంగానే ఉన్నారు.
అయితే ఒకసారి ప్రారంభం అయ్యాక డిమాండ్లను
అదుపు చేయలేకుండా పోయింది.

నాగర్నో-కారాబాక్ (Nagorno-Karabakh)
అనునది ఒక చిన్న క్రిస్టియన్ ఆర్మీనియన్ సిటీ రిపబ్లిక్.
ఇది ముస్లింలు అధికంగా ఉండే సోవియట్ రిపబ్లిక్
అయిన అజర్‌బైజాన్‌లో అంతర్భాగం. నాగోర్నో-కారాబాక్
పార్లమెంట్, తమను క్రిస్టియన్ రిపబ్లిక్ అయిన
ఆర్మేనియాలో కలుపమని కోరింది (1988). కాని
గోర్బచెవ్ నిరాకరించాడు. అంతర్గతంగా సరిహద్దుల
మార్పు కు ప్రోత్సహించడం ఇష్టం లేదు. వారి ఇష్టానికి
వ్యతిరేకంగా చేస్తే, తమ చేపట్టిన సంస్కరణల
పురోగమనం ఎదురు తిరుగుతుందని భావించి
గోర్బచెవ్ అందుకు అంగీకరించలేదు. అయితే

అజరబైజాన్, ఆర్మీనియాల మధ్య పోరు రగుల్కొని, చివరికి అదుపు తప్పిపోయింది.

1940లో, బాల్టిక్ రిపబ్లిక్‌లు అయిన లిథువేనియా, లాట్వియా, ఎస్టోనియాల ఇష్టానికి వ్యతిరేకంగా రష్యన్ల చేత అవి ఆక్రమించబడినాయి. ఇప్పుడు స్వాతంత్ర్యోద్యమాలు త్వరగా బలం పుంజుకున్నాయి. ~~గోర్బచేవ్~~ బాల్టిక్ ప్రాంతాలు ఉపగ్రహ రాష్ట్రాలలో మార్పు చేసినట్టుగా నే ప్రేరేపించబడి, లిథువేనియా మార్చి నెల, 1990 మధ్యలో ఏకపక్షంగా స్వాతంత్ర్యం ప్రకటించుకుంది. మిగిలిన రెండు రిపబ్లిక్‌లు ఎదురుచూస్తున్నాయి. అయితే క్రమంగా స్వాతంత్ర్యం పొందాలని ఓటింగ్ ద్వారా తీర్మానించాయి. చివరకు రిపబ్లిక్‌ల స్వాతంత్ర్యాన్ని సమ్మతించుటకు అంగీకరించింది.

<u>గోర్బచేవ్, ఎల్సిన్ ల పరస్పర భిన్నాభిప్రాయాలు:</u>

ఎల్సిన్, నాటి సుప్రీమ్ సోవియట్ కు ఎన్నిక కాకపోయినా (కమ్యూనిస్టువారి వలన ఆ పార్టీ నుండి), రష్యన్ రిపబ్లిక్ పార్లమెంటు ప్రెసిడెంట్‌గా 1990 మే లో ఎన్నికైనాడు.

~~ఈ~~ పెద్ద అంశాలపై గోర్బచేవ్, ఎల్సిన్ విభేదించారు.

1) ఎల్సిన్ యూనియన్ స్వచ్ఛందంగా ఉండాలని భావించాడు. ప్రతి రిపబ్లిక్ స్వతంత్రంగా ఉండి, సోవియట్ యూనియన్‌కు ఉమ్మడి బాధ్యతలు

తలెగిస్తుండాలని, ఏదైనా రిపబ్లిక్ బలంగా
వెళ్ళిపోవాలనుకుంటే (విభజించుకోవాలనుకుంటే) దానిని
పోనివ్వాలని భావించాడు. అయితే అలాంటి
అసేది స్వచ్ఛందంగా ఉండాలని అంగీకరిస్తే, అది
ఏ విచ్ఛిత్తికి దారితీస్తుందని భావించాడు.

సాంప్రదాయ వాదులు (కన్సర్వేటివ్స్) లేదా
పక్ష ప్రతినిధులు లేరు లేదా ఏ సిరీపోటును ఇచ్చిన,
కమ్యూనిస్టు పార్టీ పై నమ్మకం ఉన్నా
కోల్పోయారు. అలాగే పార్టీ ప్రత్యేక
స్థితి ఉండటాని అనవసరమని భావించాడు.
కాని గోర్బచెవ్ కమ్యూనిస్టు పార్టీ పక్ష ధృఢ
విశ్వాసం కలిగివున్నాడు. అయితే దాన్ని మార్చేటంగా,
ప్రజాస్వామ్య యుతంగా మార్చాలని అనుకున్నాడు.

ఆర్థిక రంగంలో పెట్టుబడిదారీ
మార్కెట్ విధానమని క్రమంగా ప్రవేశ
పెట్టాలని ఇచ్చిన భావించాడు. ఇది రష్యానంటేకి
ఇది ప్రమాదకరమని అతనికి తెలుసు. అయితే
ఇది రష్యన్ ప్రజలు తీవ్ర నిరాశ్రగా నికి గురి
చేస్తుందని, ఇరువు విపరీతంగా పెరిగిపోయిని
గోర్బచెవ్ తలంచి ఆచలంచి అటువు
వేయాలనుకున్నాడు. కాని ప్రత్యర్థులైన
సంగతి గోర్బచెవ్ కు ఎరుకే. పరిస్థితి విషమిస్తే
ప్రభావం కోల్పోయి వదలి వస్తుంది.

1991 ఆగస్టు సైనిక కుట్ర

USSR లో సంక్షోభం ముదిరిపోవటంతో గోర్బచెవ్, ఎల్సిన్ కలిసి పని చేసేందుకు ప్రయత్నించారు. గోర్బచెవ్, బహుపార్టీల స్వేచ్ఛా ఎన్నికలపట్ల మొగ్గ చూపవలసి వచ్చింది. దీనిలో లిగాచెవ్ ఆర్థడాక్స్ కమ్యూనిస్టుల నుండి తీవ్రమైన విమర్శ ఎదుర్కోవలసి వచ్చింది. ఎల్సిన్ కమ్యూనిస్టు పార్టీ నుండి 1990 జూలైలో రాజీనామా చేశాడు. గోర్బచెవ్ ఇరువురి మధ్య ఊగిసలాడుతున్నాడు. పెక్కు రిపబ్లిక్‌లు స్వాతంత్ర్యాన్ని డిమాండ్ చేశాయి. సోవియట్ సైన్యాన్ని లిథువేనియా, లాట్వియాలలోని నిరసనకారులపై ప్రయోగించగా, ప్రజలు భారీస్థాయిలో ప్రదర్శనలు నిర్వహించారు. 1991 ఏప్రిల్‌లో జార్జియా స్వాతంత్ర్యమైనట్లు ప్రకటించింది. USSR పతనమవుతున్నట్లనిపించింది. అయితే మేలో 15 రిపబ్లిక్‌ల నాయకులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి వారిని కలిసికట్టుగా స్వచ్ఛంద యూనియన్‌గా ఏర్పడేందుకు ఒప్పించాడు. ఈ స్వచ్ఛంద యూనియన్‌కు రిపబ్లిక్‌లు మాస్కో నుండి చాలావరకు స్వతంత్రంగానే వ్యవహరించవచ్చు. ఇందుకు అగ్రిమెంటు 1991 ఆగస్టు 20న సంతకాలు చేయబడుతుందని నిర్ణయమైనది.

ఈ దశలో కరడుగట్టిన సంప్రదాయవాద కమ్యూనిస్టులు (వీరిలో గోర్బచెవ్ వైస్-ప్రెసిడెంట్ గెన్నడి యెనయేవ కూడా కలరు), జరిగిన దానికి విసిగిపోయి గోర్బచెవను తొలగించాలని, అటువంటి సంస్కరణలను

తిరుగుబాటు చేయడానికి కుట్ర (coup) పన్నారు.
1991 ఆగస్టు 18న,
సెలవు దినమున శ్రీ గోర్బచెవ్ క్రిమియాలో
ఉండగా, అతనిని అరెస్టు చేసి, అధికారాలను
యెనయేవ్ కు అప్పగించమన్నారు. అందుకు
గోర్బచెవ్ నిరాకరించగా హౌస్ అరెస్టు చేశారు.
మాస్కోలో కుట్ర సాగింది. ప్రజలకు గోర్బచెవ్
అనారోగ్యంగా ఉన్నాడని చెప్పి, అధికారాన్ని
8 మంది కమిటీ తన చేతుల్లోకి తీసుకుంది.
వారు అత్యయిక పరిస్థితిని ప్రకటించారు.
ప్రదర్శనలను నిషేధించారు. మాస్కోలోని ప్రభుత్వ
భవనాల చుట్టూ సైన్యాన్ని టాంకులను మోహరించారు.
రష్యన్ ఫెడరేషన్ పార్లమెంట్ భవనమైన వైట్
హౌస్ చుట్టూ యెల్ట్సిన్ ఉన్నందున దాని వద్ద కూడ
సైన్యాన్ని మోహరించారు. గోర్బచెవ్ ప్రతిపాదించిన
కొత్త యూనియన్ ఒప్పందం (1991 ఆగస్టు 20న
సంతకాలు చేయవలసినది) ను రద్దు చేశారు.

కానీ ఈ సైనిక కుట్ర చాల పేలవంగా
నిర్వహించబడింది. యెల్ట్సిన్ అరెస్టు చేయడంలో
విఫలమయ్యారు. అతడు వైట్ హౌస్ కు చేరుకొని
అక్కడ ఒక టాంక్ పై నిలబడి, ఈ కుట్రను
ఖండిస్తూ మాస్కో ప్రజలను వీధుల్లో తిరుగుబాటు
సమావేశం కావలసిందిగా విజ్ఞప్తి చేశారు.
ఏ పరిస్థితికి వీధుల్లో ఇళ్లలో తిరుగుబాటు సైన్యం

14.2.04

Q: USSR పతనానికి, సోవియట్ కమ్యూనిజం పతనానికి కారణాలు

జ: <u>రాజకీయ కారణాలు</u>:

1) 75 పేజీలోని రాజకీయ పరమైన మార్పులను సంక్షిప్తంగా వ్రాయవలె.

2) 77వ పేజీలోని రాడికల్స్ నుండి, సంప్రదాయవాదుల నుండి వ్యతిరేకతను క్లుప్తంగా వ్రాయవలె

3) జాతీయవాద (Nationalist pressures) ఒత్తిడులు 80 పేజీలోని తీసి క్లుప్తంగా వ్రాయవలె.

4) ఆఫ్ఘనిస్థాన్‌లో సోవియట్ యూనియన్ వైఫల్యం, USSR అజేయమైనదనే భ్రమను తొలగించింది. ఆఫ్ఘన్ ముజాహిదీన్‌ల ధైర్య సాహసాలు ప్రజలను ఉత్తేజపరచాయి. కమ్యూనిస్టు వ్యవస్థని సవాలు చేసి ఎదిరిస్తే అది కూలిపోతుందని తెలుసుకున్నారు. సోవియట్ ప్రజల విశ్వాసము తూర్పు బ్లాక్ దేశాలలో జరిగిన పరిణామాలతో మరింత బలపడింది.

<u>ఆర్థిక కారణాలు</u>: 1. సోవియట్ ఆర్థిక వ్యవస్థలో స్తబ్దత: 89 పే.
78వ పేజీలో [ ] గుర్తులు పెట్టిన 1, 2, 3 points వ్రాయవలె.

4. USA తో ఆయుధ పోటీ వల్లనే USSR తట్టుకొనలేకపోయినది. కొత్త ఆయుధాల కోసం జరిపే పరిశోధనలకు అవసరమైన నిధులు సమకూర్చుకోలేక USSR లో తికమకపడింది. ఉక్రెయిన్‌లోను, రష్యాలోను ఉన్న మిలిటరీ పారిశ్రామిక కాంప్లెక్సులలో కాలం చెల్లిన యంత్ర సామాగ్రి ఇతర పరికరాలను మార్చుకోవాలంటేను, రక్షణ వ్యయానికి ఎంతో అవసరమైన

వ్రాసి

ఫండ్స్ ను తరలించవలసి వచ్చింది.

5. <u>బాల్టిక్ ప్రాంత</u> <u>ఉపగ్రహ రాజ్యాలన్నీ దాదాపు 1989 నాటికి స్వతంత్రం ప్రకటించుకొన్నాయి.</u> అంతకు ముందు USSR మరియు ఈ రాజ్యాలలో లాభదాయకమైన ప్రత్యేక ప్రతిపత్తిగల వర్తక ఒప్పందము ఉండేవి. దీనివల్ల USSR ఎంతో ప్రయోజనం పొందింది. అయితే ఈ రాజ్యాలు స్వతంత్రం అయిన తర్వాత ఈ ప్రయోజనాలు తరిగిపోయాయి. దీనికి తోడు ఇండియా వంటి స్నేహపూర్వక దేశాలు ఇంతకు పూర్వం USSR తో ప్రత్యేక తరహా వ్యాపార లావాదేవీలు జరిపేవి. కాని 1990 ప్రారంభ సంవత్సరాల్లో ఆ దేశాలు కూడా ఆర్థిక రంగాల్లో సంస్కరణలు ప్రారంభించటంతో USSR కు ఇంతకు ముందు ఉండే లబ్ధి తరిగిపోయింది. (సోవియట్ తో ఇండియా నుంచి వచ్చిన రూపాయి కరెన్సీలో కాని, లేదా ఆ దేని లాభదాయకమైన మార్కెట్లలో డాలర్లలో గాని మే(రి)).

<u>సోవియట్ ఆర్థిక వ్యవస్థ ఏర్పడిన స్తబ్దత</u>: 1970 తర్వాత USSR లో రెండు పంచవర్ష ప్రణాళికలో, GDP, వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తి రేటు, పంటలలో పెట్టుబడులు, కార్మికుల ఉత్పాదకత, తలసరి ఆదాయం మొదలైనవన్నీ క్షీణించసాగాయి. 1960 USSR ముఖ్యమైన ఎగుమతులు మెషినరీ సామగ్రి, రవాణా సాధనాలు, లోహాలు, లోహ పరికరాలు మొదలైనవి. అయితే 1985 నాటికి దాని ముఖ్య ఎగుమతులు శక్తి అంటే చమురు, గ్యాసు వంటివి మాత్రమే. పైగా దాని దిగుమతులలో 60% వరకు మెషినరీ, లోహాలు, పరిశ్రమలు మరియు వాటికి కావలసిన సామగ్రి మొదలైనవి ఉన్నాయి. USSR

పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందిన దేశాలను (జెకోస్లోవేకియా, తూర్పు జర్మనీ మొ॥) శక్తిని అందించే దేశంగాను, ఆ దేశాల పారిశ్రామిక ఉత్పత్తులకు USSR అంతులేని మార్కెట్‌గాను మారిపోయింది.

అంతేకాక USSR ఆర్థిక వ్యవస్థ కృత్రిమమైనది (artificial). ప్రభుత్వము నిత్య అవసరమైన ధరల కట్టడిని నియంత్రించేది. తత్ఫలితంగా ఉత్పత్తులు, వస్తువుల అందుబాటు మధ్య పొంతన లేకుండా పోయింది. ఉత్పత్తులు సరఫరా తక్కువైపోయి, దైనందిన జీవితానికి అవసరమైన సాధారణ వస్తువులకోసం కూడా, సాధారణ పౌరులు దుకాణాల వద్ద గంటల తరబడి బారులు తీరి నిలబడవలసి వచ్చింది.

ఇతర కారణాలు:

1. USSR లో మౌలిక సామాజిక సౌకర్యాలైన మరణ రేటు మొదలైన వాటిలో పురోభివృద్ధి లేదు. సగటు జీవిత కాలం USSR పతనానికి ముందున్న 20 సంవత్సరాలు ఏ మాత్రం మార్పు లేకుండా ఒకే విధంగా ఉంది. ఇది సోషలిజం పట్ల ఉన్న నమ్మకాన్ని కోల్పోయేటట్లు చేసింది. ఎందుకంటే సామాజిక సేవ ద్వారా సాధారణ ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచే దాని సామర్థ్యం కేవలం ఎక్కువ సంపద సృష్టించే సామర్థ్యంపైన

మాత్రమే ఆధారపడలేదు.

2. నామెన్‌క్లేచుర (nomenklatura) అనే పదం
తెలుగు లోకి రావడంలో USSR [illegible]
సూచనలు [illegible]. అంతవరకూ పార్టీ
శ్రేణులలోని అధికార వర్గాలకు ప్రత్యేకాధికారాల్లో ఉండాలి
గౌరవ భావం ఉండేది. 1960 దశకంలో కూడా కమ్యూనిజం
ప్రపంచాన్ని ఇతర రంగాలకు ప్రాకటం అంటే దానికి కారణం.
ఆ పార్టీ వ్యవస్థీకృత విధానం, పార్టీ కార్యకర్తల
స్వార్థరహిత సేవ తేనని ప్రజలు దేశాలు
విశ్వసించేవి. అయితే 1980 దశకంలో నామెన్‌క్లేచుర
అనే పదం కమ్యూనిస్టు పార్టీ ఉద్యోగుల ప్రమాణ స్వభావ
వ్యక్తీకరణకి, పార్టీ బుద్ధి బలహీనతలను తెలిపే
ప్రయోగానికి వాడబడింది. బ్రెజ్నెవ్ దశకంలో పార్టీ
బ్యూరోక్రసీ అవినీతికి, అసమర్థతకు తెలిపేది
మైనది. సోవియట్ రష్యాలో మాతృకంగా ఆశ్రిత పక్షపాతం,
బంధుప్రీతి, లంచగొండితనం లో కూడిన వ్యవస్థ
పని చేస్తుందని పేట తెల్లమవుతుంది. పార్టీ శ్రేణులు,
దేశ వ్యవస్థ సంస్కరణల పట్ల [illegible]
లోలోన దాచుకొని, ఆ సంస్కరణల [illegible]
ఉదాసీనత చూపారు.

3. సోవియట్ యూనియన్ పై కమ్యూనిజం పట్టు పైపైన
(superficial) మాత్రమే ఉంది. ఆ పట్టు
బిగించిన రాజకీయ ప్రభుత్వాలు [illegible]
అదికూడా తగ్గిపోయింది. సోవియట్ కాలంలో
కమ్యూనిజం జనబాహుళ్యం పై ఆధారపడిలేదు.
అది పార్టీ కార్యకర్తల విశ్వసనీయ మాత్రమే. [illegible]

ఉన్న కమ్యూనిస్టు పార్టీలు మేధావి మైనారిటీ వర్గాలను మాత్రమే ప్రతిబింబిస్తాయి. సామాన్య జన బాహుళ్యం కమ్యూనిజాన్ని ఆమోదించటం అనేది వారి భావజాలం మీదా లేక వారి ప్రత్యక్ష సమస్యల మీదా కాక కమ్యూనిస్టు ప్రభుత్వాల హయాంలో వారి జీవితాలలో ఏమి అభివృద్ధి కనిపించింది అన్న దాని మీద, ఇతర దేశాల లోని ప్రజలతో పోల్చి తమ స్వేచ్ఛలు తమ పరిస్థితి ఎలా ఉందన్న దాని మీద ఆధారపడి వుంటుంది. ఇలా ఆలోచించే శక్తులు వారి తీర్పు సందేహాస్పదమైనది.

4. స్థిరమైన వ్యవస్థలూ కూడ USSR పతనానికి కొంతవరకు కారణమైనదని చెప్పవచ్చు. అలాగే పరస్పరం విరుద్ధమైన విషయాలనూ (భావాలనూ) ఒక్క వారధి నిర్మించడానికి ~~సామర్థ్యం~~ తెలుసుకునే స్వేచ్ఛ ఉండాలి. ప్రజాస్వామ్యాన్ని గుర్తు చేస్తున్నాయి. కానీ ఆ ప్రజాస్వామ్యం కమ్యూనిస్టు పార్టీ లోను, దాని విస్తారమైన (బ్యూరోక్రసీ, వార్తా పత్రికలు, పార్టీలను) ప్రతినిధుల లోను కలిసి వుండాలి. అలాగే రిపబ్లికులు కావాలంటే యూనియన్ ను వదలి వెళ్ళిపోవచ్చని అంగీకరించాడు కానీ బాల్టిక్ రిపబ్లికులు వెంటనే స్వాతంత్ర్యం కావాలని గొడవలు పెడితే, తన సైన్యాన్ని పంపి వారిని భయపెట్టాలని చూశాడు. అలాగే నియమాలకు సార్వభౌమ కాలం ప్రవేశానికి సులువుగా చూపారు కాని ఈ యుద్ధ, రిపబ్లికులు పూర్తి స్వాతంత్ర్యం

పొందినప్పుడు (అనుభవించే సార్వభౌమాధికారం) కంటే
బాగా తక్కువ. అతను ప్రజలకు ఆర్థిక పరమైన
వాగ్దానాలు చేశాడు కాని వాటిని నిలుపుకోవటంలో
విఫలమయ్యాడు. ఆర్థిక పరిస్థితి దిగజారింది. అలాని
రాజకీయాలకు చెడు ఫలితాలను దారితీసింది. అయితే
చివర్లో అన్నట్లు "నూతన వ్యవస్థ పనిచేయటం
ప్రారంభించక మునుపే పాత వ్యవస్థ కూలిపోయినది".

5. స్థాపించిన రోజుల నుండి వారసత్వంగా వస్తున్న సోవియట్ వ్యవస్థను పనిచేయించడం, దాన్ని రూపాంతరం
చెందించడం అనేది, ఒక్క పార్టీ మరియు రాజ్యం యొక్క
నాయకత్వ నిర్ణయానికి మించిన సాధ్యం అవుతుంది. రష్యన్
చరిత్రను పరిశీలిస్తే సంస్కరణలు ఉద్యమాలు (top)
నుండి అమలు జరగడానికి పెద్ద ఉదాహరణలు
కనబడతాయి. అయితే గోర్బచెవ్ కాలంలో సంస్కరణలు
అమలు జరిగి వ్యవస్థ రూపాంతరం చెందటానికి పార్టీ
లేదా రాజ్యమే ప్రధాన అడ్డంకి అయినది. ఎందుకంటే
పార్టీకి ~~...~~ స్వార్థపరాయణులు (vested interest)
ఉంది కనుక. సంస్కరణల పట్ల పార్టీకి ఉత్సాహం లేదు.
సోవియట్ వ్యవస్థ ప్రధానంగా మిలిటరీది కనుక
సంస్కరణలు విజయవంతంగా అమలుచేయటానికు
ప్రత్యామ్నాయంగా పౌర వ్యవస్థను ఏర్పాటు చేసి
ఉండవలసింది. ~~USSR గోర్బచెవ్ నేతృత్వంలో~~
~~...~~ గ్లాస్నోస్ట్ వ పెరిస్త్రోయికా వస్తే పెరిగిపోయిన
అగాధం కారణంగా గోర్బచెవ్ హయాంలో USSR
పతనమైనది.

చివరి కారణాలు: 1991 ఆగస్టు సైనిక కుట్ర.
పేజీ 84 లోని అంశం స్పష్టంగా వ్రాయాలి.

Q: Bring out differences between Gorbachev and ~~Yelstin~~ Yeltsin?

A: [illegible] [illegible] p-77 of Brilliant set 12 Main.
[illegible] [illegible] [illegible] p-82 of this note book

chapter

Chapter-24

Q: political changes in East Europe 1989-1992:

జ: చూడుము పేజి - 218 of contemporary world History NCERT.

[illegible] అనుబంధంగా చూడు [illegible] ప్రచురణలు.

for అనుబంధంగా చూడుము p-67 set-12 Brilliant

Q: తూర్పు ఐరోపాలో కమ్యూనిజం పతనానికి కారణాలేవి?

జ: 44 సంవత్సరాల స్వల్ప కాలంలోనే తూర్పు ఐరోపాలో కమ్యూనిజం పతనమవటానికి ముఖ్య కారణాలు

1. తూర్పు ఐరోపాలో ఉన్న దేశాలు అన్నీ స్వతంత్రమైనవి, సాంస్కృతికపరంగా ముందడుగు వేసినవి; తరతరాలుగా ఆ దేశాల ప్రజలు తమ జీవన విధానంలో అనేకరకాల స్వేచ్ఛలు అలవాటు పడి ఉన్నారు. వారు కమ్యూనిజంను సహజసిద్ధంగా తీసుకొనలేదు/అంగీకరించలేదు. రెండవ ప్రపంచ యుద్ధంలో వారు జర్మనీ చే ఆక్రమించబడినారు. సోవియట్ సైన్యం నాజీలను తరిమివేసింది కాని, మిత్రపక్షాల వలె ఆ దేశాలను ఆయా ప్రజల అభీష్టానికి వదిలివేయలేదు. స్టాలిన్ చే క్రూరంగా ఆ దేశాల ప్రజలపై కమ్యూనిజం రుద్దబడింది.

2. కమ్యూనిస్టు నిరంకుశత్వం క్రింద తూర్పు ఐరోపా ప్రజలు పెద్ద ఇక్కట్లు, బాధలు అనుభవించారు. మితవాద సోషలిస్టులు, డెమోక్రట్లు నిర్దాక్షిణ్యంగా చంపివేయబడ్డారు. ప్రముఖ నాయకుడైన లాస్లో రాజ్ (Laszlo Rajk)

జనోస్ కాదర్‌ను (Janos Kadar), స్టాలిన్ ను వ్యతిరేకించినందుకు 1949 లో ఉరి ~~తీయబడినందుకు~~ తీయబడినందుకు హంగేరియన్లు తీవ్రంగా కలత చెందారు. అదేవిధంగా 1949లో బల్గేరియా ప్రధానమంత్రి అయిన ట్రాయిచ్కో కొస్లోవ్ (Traichko Koslov) అరెస్ట్ చేయబడి కాల్చి చంపబడ్డారు. 1952 లో చెకోస్లోవేకియాలో చెకోస్ కమ్యూనిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ అయిన రుడాల్ఫ్ స్లాన్‌స్కీ (Rudolf Slansky) మరి 10 మంది కేబినెట్ మంత్రులను అంతం తొలగించవలసిందిగా స్టాలిన్ ఆజ్ఞాపించాడు. క్రమంగా ~~ఈ~~ దేశాల ప్రజలు రష్యా నాయకుల చేతిలో ఏమీ లేదని, మాస్కో మనోభీష్టాన్ని బట్టి వారు పదవిలో ఉంటారని క్రమంగా తెలుసుకున్నారు.

3. ఆర్థిక పరంగా వైఫల్యము:

అ) తూర్పు యూరోపా దేశాల ఆర్థిక రంగాలు USSR కు అనుబంధంగా ~~మారాయి~~ చేయబడినాయి. ఆ దేశాల పరిశ్రమలలో కాలం చెల్లిన టెక్నాలజీనే ఉండేవి. అట్టి పరిశ్రమలలో తయారైన ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్‌లో పోటీపడలేకపోయాయి.

ఆ) తూర్పు యూరోపా దేశాల్లో ఉన్న కమ్యూనిజము ఆర్థికపరంగా వైఫల్యం చెందింది. ఆ దేశాలలో గల విస్తారమైన వనరులను ఉపయోగించి ఆ దేశాల ప్రజల జీవన ప్రమాణము ఏ స్థాయిలో ఉండాలో అవకాశం ఉండగా ఆ స్థాయి జీవన ప్రమాణాన్ని

కమ్యూనిజం అందివ్వలేక పోయింది. ఈ దేశాల ఆర్థిక వ్యవస్థలు
అనేక కష్టనష్టాలకు లోనైనాయి. ఉదాహరణకు
ఈ తూర్పు యూరోపు దేశాలన్నీ తమ వర్తకంలో అధిక
భాగాన్ని కమ్యూనిస్టు బ్లాక్‌తోనే చేయాలి. ఈ దేశాల
ఆర్థిక వ్యవస్థలు అలాగా కేంద్రీకృతమైన,
అసమర్థతకు నిలయాలవుతాయి. 1980 దశకం
మధ్యకల్లా ప్రజాబాహుళ్య సమస్యలెదురయ్యాయి. తూర్పు
జర్మనీలో బి.బి.సి (BBC) కరస్పాండెంట్ అయిన
టిమ్ సెబాస్టియన్ కథనం ప్రకారం తూర్పు యూరోపు దేశాల్లోని
కార్మికులు పీల్చే గాలి, తాగే నీరు, పశ్చిమ దేశాల
కార్మికులు పీల్చే గాలి కన్నా, తాగే నీరు కన్నా విషపదార్థాలతో
అది ఆరోగ్యానికి హానికరంగా ఉన్నాయి. అయితే
ఈ యథార్థాన్ని, అంటే ఈ దేశాల కార్మికులు
నివసించే పరిస్థితులు పశ్చిమ దేశాల కార్మికులు నివసించే పరిస్థితుల కన్నా అనారోగ్యకరంగా ఉన్నాయని
కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఒప్పుకొనలేదు.
ఆరోగ్యం, విద్య, నివాసాలు. ఇంకా అనేక సామాజిక
సేవా అంశాలలో కమ్యూనిస్టు రికార్డు చాలా దయనీయంగా
ఉంది. చెక్‌లు, హంగేరియన్లు, పోల్స్, తూర్పు
జర్మనులు తమ పక్కలనున్న పశ్చిమ దేశాల
ప్రజలు మెరుగైన జీవన ప్రమాణం కలిగి ఉండటాన్ని
గమనించారు. 1980 దశకంలో పెరుగుతూ ఉన్న
పాశ్చాత్య సంబంధాలవల్ల తూర్పు దేశాల్లోని
ప్రజలు, పాశ్చాత్య దేశాల ప్రజలతో పోల్చినప్పుడు
ఎంతో వెనుకబడి ఉన్నామని తెలుసుకున్నారు.
పైగా తమ జీవన ప్రమాణాలు ఇంకా [illegible]

సాధించారు. అంతే కాక ~~తమ~~ లోపాలు ఎదుర్కొంటున్న తప్పులను, సమస్యలను తమనాయకులు, కమ్యూనిస్టు వ్యవస్థ కారణమనే నిర్ధారణకు వచ్చారు.

1970, 1980 దశకాలు గడిచే కొద్దీ ఈ యూరప్ సోషలిస్ట్ దేశాల ఆర్థిక వ్యవస్థలు ~~[illegible]~~ పతనం చెందటం ప్రారంభించాయి. ఏ విధ్వంసానికైనా ముఖ్యకారణమైన యువతలో నిరుద్యోగం ప్రబలటం, ఈ దేశాల్లో కూడా ~~[illegible]~~ చోటు చేసుకుంది. యువతరం నిరుద్యోగ సమస్యలతో ఆగ్రహోదగ్రులయ్యారు. [illegible] తీవ్ర ప్రయోగించిన వారు తిరుగుబాట్లు లేవదీశారు. ఈ విధంగా 1989లో ~~ఈ~~ తూర్పు బ్లాక్ లో సంభవించిన తిరుగుబాట్లకు పెచ్చరిల్లిన నిరుద్యోగ సమస్య కూడా కారణం.

4. మిఖాయిల్ గోర్బచెవ్ విధానాలు, వ్యక్తిత్వం:

1985లో USSR కు నాయకుడైన గోర్బచెవ్ వ్యవస్థలోని లోపాలను గుర్తించి, ప్రపంచంలో స్టీల్, ఇంధనం, శక్తిల ఉత్పాదనలో అగ్రస్థానం కలిగిన USSR, కొరతలలో సతమతమవడానికి కారణం పద్ధతిలోపం, అసమర్థత అవినీతి అని అంగీకరించాడు. అందుకే ఆధునీకరించటం, సాంకేతికత్వం కలిగించటం ద్వారా తప్పులనుండి కాపాడాలని

~~ఆశించాడు.~~ అతడు గ్లాస్‌నాస్ట్ (పారదర్శకత) (బహిర్గతం)

పెరిస్ట్రోయికా (ఆర్థిక, సామాజిక పునర్నిర్మాణం)
అనే క్రొత్త విధానాలను ప్రవేశ పెట్టాడు. ~~అతడు~~
ఎవరైనా కూడ కమ్యూనిస్టు పార్టీని విమర్శించవచ్చు.
వ్యవస్థను విమర్శించడం ప్రోత్సహించబడింది.
తద్వారా వ్యవస్థ మెరుగు పడుతుందని భావించ
బడింది. జనాస్వామికంలో సమాలోచన భావాలు,
తరువాత గట్టిన సంప్రదాయాల కమ్యూనిస్టు
నాయకులను పడగొట్టడానికి ~~...~~ గోర్బచెవ్
తన చేయూతనిచ్చాడు. అంతే కాక తూర్పు
జర్మనీ, రుమేనియా, బల్గేరియా దేశాల నేతలను
గద్దె దించడానికి చేసిన ప్రయత్నాల్లో
గోర్బచెవ్ హస్తం కూడ బహుశ ఉండి ఉండవచ్చు.
USSR ఉపగ్రహ దేశాలలో ప్రగతిశీల నాయకులుంటే
కమ్యూనిజంను కాపాడేందుకు అవకాశాలు
పెచ్చుతాయని అతను ~~భావి~~ ఆశించాడు.

గోర్బచెవ్ దురదృష్టం కొద్ది, సంస్కరణ
ఒకసారి ప్రారంభం అయ్యాక, దాన్ని నియంత్రించడం
అసంభవమైంది. సంస్కరణ కోసం చేసిన
రాయితీలు చాలవని విమర్శకులు కమ్యూనిస్టు
పార్టీకి ఎదురు తిరిగారు. చాల మంది ప్రజలు
గోర్బచెవ్ అవసరమైనంత వేగంగా సంస్కరణలు
అమలు చేయటం లేదని భావించి, ~~గోర్బచె~~
~~అతనికి~~ ప్రజాభిప్రాయం అతనికి వ్యతిరేకమైంది.

తమ కంటే ప్రగతిశీల భావాలు కలిగిన
నాయకులు మార్గంలో ఉన్న పరిస్థితికి, వాళ్ళు
పరోపదేశాల కల్పిస్తున్న నాయకులు తమను
తాము మలచుకోవడం కష్టంగా
పరిణమించింది. తమ మీదకి కాల్పులు జరపడానికి
సోవియట్ సైన్యాన్ని గోర్బచెవ్ పంపడని
గ్రహించిన ఆదేశాలలోని విపర్యాసాలు ఇంకా
కొలుదేలాలు. సంక్షోభం తలెత్తితే మార్గం నుండి
సహాయం ఆశించరాదని, ఈ దేశాలలో కల్పిస్తు
ప్రభుత్వాలలో వదిలరాదా (ఒక్క రుమేనియా తప్ప)
ప్రత్యర్థులపై సంపాదించినంత బలాన్ని ప్రయోగించ-
టానికి సిద్ధంగా లేరు. అయినా వాళ్ళు తలెత్తు-
నప్పుడు, అవి బాగా వ్యాపించాయి.
వాళ్ళు విరోధాలని
అన్ని దేశాల్లో వీటిని ఒకేసారి అణచుపులో
ఉంచాలంటే చాలా భారీ ఎత్తున టాంకులు,
సైన్యాలు అవసరమయ్యాయి.

ఇక ఆ కాలంలోకి రాకముందు నుంచే
రావణా కాష్టంలా రగులుతున్న ఆఫ్ఘన్ పోరు
నుంచి గోర్బచెవ్ సైన్యాన్ని ఉపసంహరింపజేశాడు.
ఈ పోరులో వేలాది మంది యువ సోవియట్
సైనికులు మరణించటం సోవియట్ ప్రజలలో
అసంతృప్తి కల్గించింది. అందుచేత వాళ్ళు పోరాట
దేశాలలో సోవియట్ సైన్యం ప్రమాదంలో

ఈ న్యూ ~~సైన్యాలు~~ సోవియట్ సైన్యాన్ని పంపి ప్రాగ్ ను చెకోస్లోవేకియాకి కొత్త చెక్ నాయకుణ్ణి చూపించారు. ప్రజలు కూడా ఈ కొత్త నాయకుణ్ణి సమర్థించారు. ఎందువల్లనంటే వారికి ప్రజాస్వామ్యం ఇష్టం కానీ తిరగటం ఇష్టం ఉండటం సమర్థించలేదు.

తూర్పు యూరోపా దేశాల్లో ప్రదర్శనలు పోలాండ్ నుంచి భారీగా తరలి వచ్చి తమ పై ఎటువంటి హింసాత్మక చర్యలు లేనప్పుడే ప్రకాశం తిరుగుబాటు చేశారు. ఎందుచేతనంటే పెద్ద పెద్ద నగరాల్లో జరిగే ప్రదర్శనలను అణచాలంటే సైన్యం చాలా భారీ ఎత్తున ప్రజలని కాల్చవలసి వస్తుంది కనుక. చివరకు ప్రజాస్వామ్య విజయం సిద్ధించింది.

5. తూర్పు బ్లాక్ దేశాల ప్రజలు కమ్యూనిజంను సహింప వీలుకానిదిగా కనుగొన్నారు. మతమునకు చోటులేని కమ్యూనిజం జీవన విధానం వారి స్వభావానికి విరుద్ధంగా పరిణమించింది. స్టాలిన్ కాలంలో మూసి వేయించబడిన చర్చిలను 1970 దశకంలో పాలకులను ఎదిరించి బలవంతంగా తెరిపించేటట్లు చేయగలిగారు. యువ కార్యకర్తలు భారీ సంఖ్యలో మతగురువులుగా మారటం ప్రారంభించారు. 1980 దశకంలో ఆఫ్ఘనిస్తాన్ చొరబడిన వారిని ఇతర మతములతో పరిచయం చేయడానికి దారితీసింది. పెద్ద తూర్పు బ్లాక్ దేశాలలో హిందూ మతానికి సంబంధించిన ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్

క్రిష్ణ కాన్షియస్‌నెస్ (ISKCON), ఆనంద మార్గ్ లు
బాగా పాపులర్ అయ్యాయి. తనను నడిపించే లేదా
తెలుసుకున్న ఏ మనిషి అయినా చెరును చదువుకో-
-దానికి బలోపేతం అవుతాడు. మతం ద్వారా
తనను తాను తెలుసుకున్న ప్రజల సంకల్పశక్తి
ముందు కమ్యూనిజం నిలువలేక పోయింది.

6. 1981 నుండి USA ప్రెసిడెంట్ గా రెండు
పర్యాయాలు పనిచేసిన రొనాల్డ్ రీగన్ కమ్యూనిజంని
అంతం చెయ్యాలని నిర్ణయించుకున్నాడు. అతడు
USSR మీద, ఈస్ట్ బ్లాక్ దేశం మీద ఆర్థిక యుద్ధం
సాగించాడు. దీని వల్ల కమ్యూనిస్టు ప్రపంచంలో
ఉత్పత్తి అయిన సరుకులు పోటీని తట్టుకొని
లేక పోయినవి. ఈ విషయంలో ~~పా~~ పశ్చిమ
యూరోప దేశాలు కూడా USA కు పూర్తిగా సహకరించాయి.
పోప్ జాన్ పాల్ II (ఇతడు పోలాండ్ దేశస్థుడు)
తో కూడ రీగన్ చేతులు కలిపాడు. పోప్
యూరప్‌లోని ప్రజలలో మతం, ఆధ్యాత్మిక
చింతనపై ప్రోత్సహించాడు.

Q. గ్లోబలైజేషన్
రాయాలి Brilliant p-71 Set 12
Quintessence p-665

Chapter 22

Decolonization & Underdevelopment

Q: Why did the European powers give up their empires?

or

Causes for the End of the Colonial Empires.

జ: 1. జాతీయోద్యమాలు (Nationalist movements):

రెండవ ప్రపంచ యుద్ధానికి ముందే, ఐరోపా దేశాలకు ఆ ఖండం వెలుపల ఉన్న వలసలలో, ముఖ్యంగా ఆసియాలో ఉన్న వలసలలో, చాలా సంవత్సరాలుగా జాతీయోద్యమాలు సాగాయి. దేశభక్తులంతా పరాయి పాలనను అంతం చేయాలనే సహజ కోరిక కలిగిన ప్రజలు. వీరు విదేశీ పాలనను చరమ గీతంపాడి తమ జాతి జనులచే నడుపబడే ప్రభుత్వం కావాలని కోరుకున్నారు. ఐరోపా రాజ్యాలు తమ వలసలలో పాశ్చాత్య నాగరికతనందించి ~~మరియు~~ అందించు మేలు చేశామని వాదిస్తే, వలస దేశాల ప్రజలలో ఐరోపా రాజ్యాలు తమను దోపిడికి గురి చేశాయనే సాధారణ భావనలో ఉన్నారు. ఐరోపా రాజ్యాలు తమ స్వప్రయోజనాలకనుగుణంగా వలస దేశాల అభివృద్ధిని, ప్రగతిని నిలువరించాయి. వలస దేశాల్లో చాలా వాటిలో ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారు. ఇండియాలో బ్రిటిష్ పాలనను వ్యతిరేకంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ

1885 నుంచి ఆందోళన చేస్తున్నది. ఆగ్నేయాసియాలో వియత్నాంలో వియత్మిన్ ఫ్రెంచి పాలనకు వ్యతిరేకంగా 1920 నుంచి ఉద్యమాన్ని నడిపారు. అయితే జాతీయవాదులు ఇతర ప్రాంతాలలో అంత బలంగా లేరు.

2. రెండవ ప్రపంచ యుద్ధ ప్రభావం:

రెండవ ప్రపంచ యుద్ధం జాతీయోద్యమాలకు పెద్ద ఎత్తున గొప్ప ఊతాన్నిచ్చి, ఊపును అందించింది.

యుద్ధానికి ముందు వలసప్రజలు, ముఖ్యంగా పరంగా ఎంతో ఉన్నతంగా ఉన్న సామ్రాజ్యాలను ఆయుధాల బలాన్ని ఓడించటం అసాధ్యమని భావించేవారు. యుద్ధం మొదటి దశలో జపాన్ విజయపరంపరలో సామ్రాజ్య సైన్యాలను ఆసియా వారు ఓడించటం సాధ్యమేనని తెలుసుకున్నారు. యుద్ధం మొదటి దశలో ఆసియా దేశమైన జపాన్, బ్రిటన్, ఫ్రాన్స్, హాలండ్ సైన్యాలను మలయా, హాంగ్ కాంగ్, డచ్ ఈస్ట్ ఇండీస్, ఇండో చైనాలలో ఓడించటంలో సామ్రాజ్యాలు అజేయమనే భ్రమ తొలగిపోయింది. మిత్రపక్షాల సేనల తర్వాత ఇండోచైనా, ఇండోనేషియా లలోని స్థానిక ప్రజలు జపాన్ సైనికులకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం మొదలుపెట్టారు. యుద్ధం అంతం అయిన తర్వాత వారు అంతకుముందు తమను పాలించిన సామ్రాజ్యాలకు తిరిగి దాసోహం అనలేదు. తమ పోరాటం కొనసాగించారు. దీనికితోడు, మిత్ర రాజ్యాలు

~~చెప్పుకున్న వారిపైన~~, ఐరోపాలో జర్మనీలలోను, ఆసియాలో జపాన్ లోను యుద్ధం చేయుటకు వలసల (b) నుండి ఆర్మీలో చేర్చుకున్న సైనికులపై ఎక్కువ ఆధారపడ్డారు. ఈ సైనికులు యుద్ధాల నుండి తిరిగి వచ్చిన తర్వాత తమ దేశాల స్వాతంత్ర్యంపై దృష్టి సారించారు. వారి ఐరోపా యజమానుల వారి ~~నుండి~~ భక్తి విశ్వాసములను మానుపట్టి తిరిగి చూపెదరనుట దుర్లభము.

ఆసియనలకు, ఆఫ్రికనలకు యుద్ధంలో [illegible] లేదా పాల్గొనడం వల్ల సామాజిక, రాజకీయ విషయాల పట్ల అవగాహన బాగా పెరిగింది. మిత్ర రాజ్యాల సైన్యాలలో కలిసి పోరాడుటానికి వెలుపటి వారి మాతృ భూమి (c) వదలి వెళ్ళిన ఆఫ్రికనలు తమ దేశంలోని పాలకుల పరిస్థితులను, ఐరోపాలోని సామ్రాజ్యవాదులైన ~~[illegible]~~ పరిస్థితులను మధ్య వ్యత్యాసాన్ని చూసి ఆశ్చర్యపోయారు. ఆసియాలో కొందరు జాతీయ వాద నాయకులు (d) జపాన్ తో సహకరించి పని చేశారు. ~~ఎందువల్ల నంటే~~ యుద్ధం ముగిసిన పిదప ఐరోపా వారి ~~స్వాతంత్ర్యం~~ కంటే జపాన్ వారు తొందర స్వాతంత్ర్యం ప్రకటిస్తారనే విశ్వాసంతో వీరందరు సిద్ధపడ్డారు. డచ్ ఇండీస్ లో Dr. సుకర్నో వంటి వాళ్ళందరు, ఆక్రమించిన జపాన్ వారి పరిపాలనలో సహాయపడి అనుభవాన్ని గడించారు. సుకర్నో తర్వాత

1949లో ఇండోనేషియాకు మొదటి ప్రెసిడెంట్ సుకర్ణో.

యుద్ధ సమయంలో ఐరోపా రాజ్యాల సామ్రాజ్యవాదాలు, ~~[illegible]~~ ~~వలస ప్రజల~~ యుద్ధం ముగిసిన వెంటనే వలస ప్రజల స్వాతంత్ర్యాన్ని అంగీకరించాలని ప్రోత్సహించినాయి. (e) ఈ ఇండోనేషియా ప్రజలు జపాన్ వారికి సహకరించేందుకు సిద్ధపడిన లేబరు బాని డచ్ ప్రభుత్వం హాక్ అన్నది. జపాన్ ఓడింపబడిన వెంటనే అక్కడి వలస ప్రజలకు డచ్ ప్రభుత్వం కొంతవరకు ~~[illegible]~~ స్వాతంత్ర్యం కల్పించింది.

యుద్ధ సమయంలోనే USA ప్రెసిడెంట్ (f) రూజ్‌వెల్ట్ అట్లాంటిక్ ఛార్టర్ (1941) ను ఆమోదించమని, మిత్రరాజ్యాలను నచ్చచెప్పాడు. ఈ చార్టర్ యుద్ధానంతరం ప్రపంచాన్ని ఏవిధంగా తిరిగి మలచాలో (re organize) వివరిస్తుంది. దీనిలోని రెండు అంశాలు

(1) దేశాలు ఇతర దేశాల నుండి భూభాగాలను తీసుకోవడం ద్వారా విస్తరించరాదు

(2) ప్రజలు తమకు నచ్చిన రీతిలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొనే హక్కు కలిగివుండాలి.

సామ్రాజ్యవాది అయిన బ్రిటిష్ ప్రధాని చర్చిల్, తన ధోరణి ~~[illegible]~~ శైలిలో అట్లాంటిక్ చార్టర్ నాజీ జర్మనీ ఆక్రమిత ప్రాంతాలకు ~~[illegible]~~ మాత్రమే వర్తిస్తుందని

వర్తిస్తుందని వివరణ ఇచ్చే ప్రయత్నం చేయగా, రూజ్‌వెల్ట్ అది ప్రపంచం అంతటికి వర్తిస్తుందని స్పష్టపరచాడు. దీంతో ఆసియా, ఆఫ్రికా ప్రజల ఆశలు చిగురించాయి.

రెండవ ప్రపంచ యుద్ధం వలస రాజ్యాలను కూడా బలహీన పరచింది. యువకులలో చెప్పుకోదగ్గ శాతం యుద్ధాలలో మరణించారు. యుద్ధానంతరం వలస రాజ్యాలు, స్వాతంత్ర్యం కోసం తీవ్రంగా పోరాటం సల్పుతున్న వలస దేశాలను అదుపులో ఉంచేందుకు చాలినంత సైనిక శక్తిని కూడగట్టలేవు. దీని బ్రిటన్ మొదటిగా గ్రహించి ఇండియాను 1947లో స్వాతంత్ర్యం ఇచ్చింది. అయితే దీని తరువాత మిగతా వలస దేశాలకు స్వాతంత్ర్యం ఇవ్వడం ఎంత కాలం వీలైతే అంత కాలం ఆలస్యం చేయాలని కోరింది. వలసల నుండి వచ్చే తట్టుకోలేనంత తీవ్రంగా ఉన్నప్పుడే వాటికి విముక్తి కల్పించాలని కోరింది. ఫ్రాన్స్, హాలండ్, స్పెయిన్, పోర్చుగీస్ సామ్రాజ్యం తమ వలసలను వదులుకొనటానికి ఇష్టపడలేదు. తత్ఫలితంగా అవి ఎంతో ఖర్చుతో కూడిన సైనిక పోరాటాలకును చేయవలసి వచ్చింది. కాని చివరకు అవి ఓటమిని అంగీకరించక తప్పలేదు.

3. బయటి నుంచి వత్తిడులు: ఈ సామ్రాజ్యాలను వదులుకోమని వలస రాజ్యాలపై బయట నుండి వత్తిడులు వచ్చినవి. USA సామ్రాజ్యవాదం పట్ల వ్యతిరేకతను వ్యక్తపరచింది. యుద్ధ సమయంలోనే రూజ్‌వెల్ట్ అట్లాంటిక్ చార్టర్ జర్మనీ ఆక్రమిత ప్రాంతాలకే గాక ప్రపంచం

అంతటికీ వస్తుందని చెప్పాడు. అయితే, అతని
వారసులైన ట్రూమన్ ఐసెన్‌హోవర్ స్వేచ్ఛా ప్రపంచ పేరిట
సోవియట్ విధానాలపై వత్తిడి తెచ్చారు. ఆసియా,
ఆఫ్రికాలలో గల వలస పాలనా కాలనీ వలసలకు
స్వాతంత్ర్యం ఇవ్వటం ఆలస్యం అయితే అవి
ఆ ప్రాంతాలలో తప్పనిసరిగా అభివృద్ధి చెందేందుకు
ప్రోత్సహించవచ్చునని USA అభిప్రాయ
పడింది. అంతేకాక వలస రాజ్యాల నుంచి కొత్తగా
స్వాతంత్ర్యం పొందిన దేశాలు తనకు శక్తివంతమైన
మార్కెట్లుగా ఉపయోగపడగలవని, తద్వారా
వాటిలోనికి అడుగిడి ఆర్థికంగా, రాజకీయంగా
బలపడి పెంపొందవచ్చని USA భావించింది.
USA ప్రభావంలో UNO, సామ్రాజ్యవాదాన్ని
గట్టిగా ఖండించి, క్రమంగా నిర్వలసీకరణ కార్యక్రమాన్ని
ప్రోత్సహించవలెనని కోరింది. USSR కూడా
సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా గొంతు కలిపి, దాని
ఖండిస్తూ వచ్చింది. విప్లవ జాతీయ ఉద్యమాలంతా ప్రపంచవ్యాప్తంగా
జాతీయవాదాలు ప్రోత్సహించబడి, వలస
ఉద్యమాలను తీవ్రతరం చేశాయి.

Q: Factors constraining Development in Africa

జ: ఆఫ్రికాలో అభివృద్ధికి అత్యంత ఆటంకాలుగా నిలిచిన ① వాటిలో ముఖ్యమైనది విదేశీ ఋణ భారం. పేద ఆఫ్రికన్ దేశాలు విదేశీ ఋణ భారంలో క్రుంగిపోయాయి. ప్రపంచ బ్యాంక్ నుండి, అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) నుండి అత్యవసరంగా ఋణాలు పొందేందుకు వీలుగా ఈ దేశాధినేతలు వారి ఆర్థికరంగాలను, విధానాలను బాధాకరమైన రీతిలో పునర్వ్యవస్థీకరించవలసి వచ్చింది.

(Norman Lowe p. 456 ... చదవాలి)

ఈ ఋణాలలో చాలాభాగం వృథా చేయబడినాయి. కల్నల్ జీన్ బెడెల్ బొకస్సా (Colonel Jean Bedel Bokassa) 1965లో మధ్య ఆఫ్రికన్ రిపబ్లిక్‌లో అధికారాన్ని హస్తగతం చేసుకొని కిరీటధారణ మహోత్సవానికి 3000 మంది విదేశీ అతిథులను పిలిచి అనవసరంగా వృథాగా డబ్బును వెచ్చించాడు. దక్షిణాఫ్రికా నాయకులు లక్షలు లాభాలు లబ్ధి పొంది, విలాసవంతమైన జీవితాలను గడిపారు గాక, దేశ నిధులను విదేశీ బ్యాంకుల్లోని రహస్య ఖాతాలలో జమ చేసినారు.

② అధిక జనాభా ఆఫ్రికా అభివృద్ధికి మరొక ముఖ్య అవరోధంగా నిలిచింది. 1991 నాటికి HIV వైరస్ వ్యాధి సోకిన వారి సంఖ్య 1.2 మిలియన్లు అయినా, 1990 ప్రారంభ సంవత్సరాలలో ఆఫ్రికా జనాభా ఇంకా ప్రమాద స్థాయిలో పెరిగింది.

③ చాలినంత సారవంతమైన భూమి లేకపోవడం.

ఆఫ్రికా ప్రజాస్వామ్యానికి మరొక ప్రతికూలమైనది. దీనిలో 1/3 వంతు భూభాగము ఎడారి ప్రాంతమైనది. ఆఫ్రికా చాల భాగములో ఎక్కువ కాలం భూభాగము ఎడారి. వర్షపాతము అనిశ్చితము. ప్రస్తుతము ప్రకృతి కరవు కష్టాలు. తరచు క్షామములు సంభవించి మిలియన్ల కొలది ప్రజలు బలి అవుతున్నారు. 1990 నాటికి 5 మిలియన్ల ప్రజలు ప్రమాదం అంచున నిలిచారు.

రాజకీయ అస్థిరత్వం కూడ ఆఫ్రికాకు పెను గండమైనది. ఈ రాజకీయ అస్థిరత్వం వల్ల విదేశీ పెట్టుబడులు రావటం కూడ కష్టమైనది. ఇట్టి అస్థిరత్వం వినాశకర అంతర్యుద్ధాల వల్ల ఏర్పడింది. ఆఫ్రికన్ దేశాల సరిహద్దులు వలస పాలకులు వలన విభజన భూభాగాలను బట్టి ఉండటం వల్ల, ఆ దేశాలలో జాతి, సంస్కృతి, మత పరమైన భేదాలుండి, తరచు అంతర్యుద్ధాలు జరగటం మామూలైనది. జాతులు స్వాతంత్ర్యం కోసం పోరాటాలు సల్పేవి. నైజీరియాలో ఇబో (Ibo) అనబడు జాతి సంఘర్షించింది. ఎరిట్రియా (Iretrea) లో ఎరిట్రియన్లకు, ఇథియోపియన్లకు పోరు జరిగింది. [illegible] విదేశీ జోక్యం వల్ల ఈ అంతర్యుద్ధం అంగోలా, మొజాంబిక్ లాంటి దేశాలలో సాగినట్లు కొన్ని దశాబ్దాలు కొనసాగింది. నమీబియాలో మెజారిటీ అయిన నల్లజాతి వారు ప్రభుత్వం చేజిక్కించు కొనని నల్లజాతి వారు, స్వాతంత్ర్యం పొందిన

ఆఫ్రికన్ దేశాలు, నల్లజాతీయులకు మధ్య ఉన్న వివాదాలు

అంతర్యుద్ధం సంభవించే పరిస్థితి తలెత్తింది. ఆఫ్రికా

దక్షిణాఫ్రికా లోని నల్లజాతి ఆఫ్రికాలో మెజారిటీ అయిన

నల్లజాతి వారికి సమాన హక్కుల కోసం యుద్ధం చేసింది.

అంతర్యుద్ధాలు భావజాలంలో తేడాల వల్ల కూడ

సంభవించాయి. 1990 దశకం లోని నల్లని కూడా

ఆఫ్రికా ఖండం అంతటా ఇంకా శాంతి నెలకొన లేదు.

ఆధునికమైన వనరులు, విదేశీ సహాయాలను

యుద్ధాలు చేయుటకు కావలసిన ఆయుధసామగ్రి

కొనుగోలుకు వృధాగా వెచ్చించబడింది. తెగల

మధ్య పోరాటం, ప్రాంతీయ ఘర్షణలు జరిగిన

దేశాలు సరిగా పని చేయుటకు అవకాశం లేకుండా

చేశాయి. జింబాబ్వే లో ఇదే జరిగింది. అంతర్యుద్ధాలు

శరణార్థుల సమస్యకు కూడ దారితీశాయి. అంతర్యుద్ధం

తరువాత మొజాంబిక్ నుండి ఒక మిలియన్

శరణార్థులు మలావి (Malawi) కి వెళ్ళారు. అభివృద్ధికి

కేటాయించబడిన నిధులను శరణార్థుల సమస్య కోసం

వెచ్చించవలసి వచ్చింది.

(5) ఆఫ్రికా ఆర్థిక రంగం ప్రపంచ మార్కెట్ ధరలపై

ఆధారపడి ఉంది. ఆఫ్రికా ప్రాథమికంగా వ్యవసాయ

ఉత్పత్తులను, ఖనిజాలను (minerals) ఎగుమతి

చేస్తుంది. ప్రపంచ మార్కెట్ ధరలు బాగా పెరగడంతో

ఆఫ్రికా ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వ లోపాలు చేకూర్చుతుంది.

ఒక వైపు ధరలు కొండలా పెరిగిపోతుంటే,

వారి ఉద్యమాలు ఎగుమతి చేయటంవల్ల వచ్చే ఆదాయం తగ్గిపోసాగింది.

జాతీయ పార్లమెంట్‌లకు ఎన్నికైన సభ్యులు తెగల పరంగా విడిపోయి, ప్రజాస్వామ్యం బలహీనపడిపోయి శక్తివంతమైన దేశాలుగా అభివృద్ధి చెందే అవకాశం లేకుండా పోయింది. తత్ఫలితంగా ఆర్థికాభివృద్ధి కోసం దృఢ నిర్ణయాలు తీసుకొనే వీలులేక పోయింది.

(7) విభేదాలు తెగల పరంగాను, జాతుల పరంగాను ఏర్పడటంతో, ప్రధానంగా గ్రామీణ (పాలిటిక్స్) అహంకారముతో కూడిన పాలన, అంతులేని అవినీతికి దారి తీసి, అభివృద్ధి కుంటుపడింది.

(8) ఆఫ్రికనైజేషన్ విధానము, వలన నుండి తప్పుడు ఉత్పత్తైన ఆసియావాసులను ఉగాండా మొదలైన దేశాల నుండి వెళ్ళిపోవాలంటూ చేసింది. ఈ విధంగా ఆసియాన సంపన్నులైనవారు వెళ్ళిపోవటం తీవ్రమైన దెబ్బతీసింది.

(9) చివరగా ఆఫ్రికా సాంఘిక ఆర్థిక వసతులు సౌకర్యాలు (infrastructure) రోడ్లు, విద్య, సాంకేతిక రంగము కావలసిన దానికంటె చాలా స్వల్పంగా ఉన్నాయి. ఈ కారణాల వలన, స్వాతంత్ర్యానంతరం త్వరితగతిన అభివృద్ధి చెందే అవకాశాలు బాగా తగ్గినాయి.

Gist

1. తెగల మధ్య పోరాటాలు
2. ఆర్థిక వెనుకబాటుతనం
3. రాజకీయ సమస్యలు
4. ఆర్థిక, ప్రకృతి విపత్తులు

} Norman Lowe

1. రుణా భారం
2. ~~అంతర్యుద్ధాలు~~
   1) విదేశీ పెట్టుబడులు రావడం కష్టం
   2) రాజకీయ అస్థిరత
   3) విలువైన దేశీయ వనరులు, విదేశీమారకం ఆయుధాల కొనుగోళ్ళ కి వృథా
   4) శరణార్థుల సమస్యలు
3. ~~ఆర్థిక~~ జూదా
4. సారవంతమైన నేలలు లేకపోవడం
5. రుణాలు ↑ ఎగుమతుల ధరలు ↓
6. పాశ్చాత్యదేశాలు సబ్సిడీలు తెగల తరహా కట్టబోవడం -- ప్రజాస్వామ్యం బలహీనం -- వృద్ధి చెంద కష్టం
7. తెగలు, మతాల పరంగా విభేదాలు -- ~~ఆ~~ మార్గాల, ఉనికేతి పాలన
8. ఆఫ్రికనైజేషన్ -- ఆసియావాసులు వెడలిపోవడం
9. మౌలిక సదుపాయాలు లేమి

Q: Factors constraining development in Latin America:

జ: Read only pink underlines

లాటిన్ అమెరికా అభివృద్ధి ఆటంకాలలో (1) ముఖ్యమైనది ఋణభారం. 1992 ప్రపంచ బ్యాంక్ అంచనాల ప్రకారం ఈ ప్రాంతపు విదేశీ ఋణం మొత్తం మీద 446 బిలియన్ డాలర్లు ఉంది. దీనిలో 3/4 కు పైగా ప్రభుత్వానికి సంబంధించినది. తలసరి ప్రభుత్వం [illegible] పెరుగుతుంది.

వర్తక సరళీకరణ విధానం

1988లో బ్రెజిల్ 120.0 బిలియన్ US డాలర్లు
మెక్సికో 107.4 బిలియన్ "

మెక్సికో

ఋణ భారం కలిగినట్లు తెలుస్తున్నాయి.

ఋణ బాధ్యతలను నెరవేర్చడంలో లాటిన్ అమెరికా చూపిన శ్రద్ధ వల్ల విదేశీ పెట్టుబడులు బాగా పెరిగాయి. 1989లో 7 బిలియన్ డాలర్లుంటే 1992 నాటికి 3 రెట్లు పెరిగాయి. అయితే ఈ పెట్టుబడుల ప్రభావం ముఖ్యంగా మెక్సికో, చిలీ కే పరిమితం అయింది. ఋణ నిధులు అంతగా లభ్యమవని కారణంగా చాలా దేశాలు వర్తక సరళీకృత విధానాన్ని, ప్రైవేటీకరణ అంశాలను ఎక్కువగా [illegible] ఎగుమతుల ప్రోత్సాహకాలను(?) చేపట్టాయి. అంతర్జాతీయ బ్యాంకులు ఈ చర్యలను స్వాగతించాయి.

ఎగుమతులను వృద్ధి చేస్తున్న ఈ దేశాలు (2) ఆ ఫలితాలు, లాభాలను పొందని అడ్డంకులు(?) రూపంలో [illegible] ఎదుర్కోవలసి వస్తుంది. నూతన రక్షిత విధానాలు అవలంబించాలని

వచ్చింది. GATT లో అంత వరకు చేరని
మెక్సికో లాంటి దేశాలు కూడా సభ్యత్వం కోసం
అర్థించాయి. ఈ దేశాలు ధనవంతుల
లైసెన్సింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేశాయి.
ఇంధనం లోపల జరిగే వర్తకానికి కూడా ఇటువంటి
చర్యలు చేపట్టబడ్డాయి. 1991 లో అర్జెంటీనా,
బ్రెజిల్ మధ్య ఆర్థిక సమైక్యతను పెంపొందిం-
చేందుకు ద్వైపాక్షిక ఒప్పందం కుదిరింది.
తరువాత దీనిలో పెరుగ్వే, ఉరుగ్వే కూడా
చేరటంలో ఇది విస్తృతమైంది.

వర్తక సరళీకరణ విధానం

మెర్కొసర్

ఈ విధమైన సరళీకృత వర్తక విధానాలు
చేపట్టినా, పెద్ద సమస్యలు లోలోత అలానే ఉన్నాయి.
1990 ప్రారంభంలో ప్రపంచ ఋణాలలో
లాటిన్ అమెరికా వాటా 4% కంటె ఎక్కువగానే
ఉంది. పెద్ద చిన్న దేశాలు, వస్తువుల ధరలు
పడిపోయిన కారణంగా 1980 సంవత్సరంలో
ఋణాల వడ్డీని కూడా చెల్లించలేక
పోయినవి. ఈ లాటిన్ అమెరికా
దేశాల ఋణాలు ఎక్కువగా USA కు
ఉద్దేశింపబడ్డాయి. ఋణాలు చేయబడుతున్న
షరతుల లో ఎక్కువగా సంప్రదాయబద్ధ-
మైన కాపర్ (రాగి) ఉండటం
కూడా ఆందోళన కలిగించే అంశమే. ఉత్పత్తి
చేయబడిన లేక తయారు చేయబడిన వస్తువుల

కొంటలాలు అధికంగా స్క్రూడ్రైవర్
కంటే కొంచెం పెద్దవైన పరికరాలవంటి
వాటితో తయారైన వస్తువులతో. వీటిని
ఎక్కువగా మెక్సికోలో ఉన్న ఎక్స్‌పోర్ట్ ప్రాసెసింగ్
జోన్ లాంటి చోట్ల కూర్చటం (assemble)
జరుగుతుంది.

విదేశీ సర్దుబాట్లు, నిర్మాణాత్మక
మార్పుల సర్దుబాట్లు ఆశించిన విధంగా
ఉపకరించలేదు. దాంతో అంతర్గత (domestic)
సర్దుబాట్ల వైపు దృష్టి సారించబడింది.
దిగుమతులు తగ్గించడం, అంతర్గత మార్కెట్
నుండి ఎగుమతుల వైపు దృష్టి మరల్చేందుకు
ధరల విధానంలో మార్పు చేసి, ఇతర ప్రోత్సాహకాలు
అందివ్వబడ్డాయి. అయితే ఈ అంతర్గత
సర్దుబాట్లు చాలా క్లిష్టంగా సాగుతున్నాయి.
ఈ సర్దుబాట్లలో దేశీయంగా డిమాండ్ ని
తగ్గించడం, ప్రైవేటు సెక్టార్ నుండి పబ్లిక్
సెక్టారు మారడం వంటివి ఉన్నాయి. ఇట్లు
చేపట్టిన ప్రతి సర్దుబాటు వల్ల, లాటిన్ అమెరికాలో
ద్రవ్యోల్బణం పెరిగిందని దాని రేటే ప్రమాదం
ఉంది. సాలు ద్రవ్యోల్బణం రేటు 100% వరకు
ఉంది. లాటిన్ అమెరికా దేశాలు ఊహించని
దాని ద్రవ్యోల్బణ రేటు లో సతమతమవుతున్నాయి.
1984 నాటికి బొలీవియాలో ద్రవ్యోల్బణం 8000 %

ఉంది. రక్షణా వ్యయం పెరిగిపోవటం వల్లనూ, తరువాత విచక్షణా రహితంగా ముద్రించటం వల్లనూ నికరాగ్వా లో (Nicaragua) లో ద్రవ్యోల్బణం 33000 % కి పెరిగింది.

ఈ సమస్యలను అధిగమించేందుకు, లాటిన్ అమెరికన్ దేశాలు ఆదాయ వనరులను పెంచుకోవటం, ప్రభుత్వ వ్యయంలో కోత విధించటం వంటి చర్యల ద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు చేశాయి. కానీ ఈ చర్యల వల్ల ఫలితాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఉదా: రుణాల వీరు, విదేశీ రుణాలపై చెల్లించవలసిన వడ్డీలు పెరిగిపోవటంతో, ప్రభుత్వ వ్యయంపై కోత విధించి ఆదా చేసినా ప్రయోజనం అంతగా సిద్ధించలేదు. 1980 దశకంలో బ్రెజిల్, మెక్సికో దేశాల GDP లో దాదాపు 1/3 వంతు రుణాలపై అయిన వడ్డీ చెల్లింపులకే ఖర్చు ఉంది. 1981 లో వచ్చిన ఆర్థిక మాంద్యం వల్ల పన్నుల వసూళ్ళు గణనీయంగా తగ్గి ప్రభుత్వ ఆదాయానికి బాగా గండి పడింది. దిగుమతులపై కోత విధించి, ఎగుమతులను ప్రోత్సహించటం వంటి వాటి వల్ల కూడా అంతగా ప్రయోజనం

~~ఒక~~ ఓనమాడలేరు. ఎందుకంటే ఎగుమతులకు
అందించే సబ్సిడీలు, ప్రోత్సాహకాలు మొదలైన
వాటి వల్ల అదనపు ఖర్చులు ఎక్కువైనాయి.

ఒకవైపు ఎగుమతులను వృద్ధి చేసుకోవాలి
కావడం, మరొకవైపు ప్రపంచబ్యాంకు అప్పుచేయా-
-వలసి రావటంతో లాటిన్ అమెరికన్ దేశాలు
ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కోవలసి వచ్చింది.
ఈ పరిస్థితులను అధిగమించేందుకు ఈ దేశాలు
పబ్లిక్ సెక్టారు రంగాన్ని క్రమక్రమంగా ప్రైవేటు
సెక్టార్ రంగంలోకి మళ్లించారు. ప్రభుత్వాలు
వెంటనే ఆదాయం సమకూర్చుకోవటానికే,
ప్రభుత్వరంగంలోని పరిశ్రమలను ప్రైవేటు
వ్యక్తులకు డిస్కౌంటెడ్ ధర కంటే తక్కువ
ధరలకు ~~అమ్మి~~ అమ్మివేసినారు. ఇది
సమానంగా పబ్లిక్ సెక్టార్ గుత్తాధిపత్యాలను
ప్రైవేట్ సెక్టార్ గుత్తాధిపత్యాలుగా మార్చివేసారు.
ఇది ద్రవ్యోల్బణాన్ని తగ్గించటానికి ఒక తాత్కాలిక
పరిష్కారం మాత్రమే కాని శాశ్వత పరిష్కారం మార్గం
కాదు. ఎందుకంటే ~~ఒకసారి~~ ఈ ప్రైవేటీకరణ
పూర్తయితే, ఈ దేశాలు తిరిగి ద్రవ్యోల్బణ
సమస్యను ఎదుర్కోవలసి రావచ్చు.

పాలనపరంగా ఎగుమతులను వృద్ధి చేయాలనే
విధానము కొన్ని సమస్యలను తెచ్చింది. పేద
దేశాలు ఎగుమతులను పరిమాణపరంగా పెంచగలిగాయి.

అయితే అంతర్జాతీయ వర్తకం వ్యవస్థలో ప్రైమరీ (ప్రాథమిక) ఉత్పత్తులకంటే పరిశ్రమలలో ఉత్పత్తయ్యే ఉత్పత్తులకే ఎక్కువ ఆదరణ లభించటంతో లాటిన్ అమెరికన్ దేశాలకు లాభదాయకం కాకుండా పోయింది. ఉదాహరణకు 1986 అంతర్జాతీయ టిన్ (tin) (తగరము) ఒప్పందం పతనమవడంతో, టిన్ ఎగుమతిపైనే బాగా ఆధారపడ్డ బొలీవియా చాలా దెబ్బతింది. అట్లే USA దిగుమతి చేసుకొనే పంచదార కోటా క్రమంగా తగ్గిపోవడంతో, కారిబ్బియన్ దేశాలు సాంప్రదాయేతర ఉత్పత్తుల ఎగుమతిని పెంచినప్పటికీ పెద్ద ప్రయోజనం లేకుండా పోయింది.

పైన పేర్కొన్న అంశాలన్నీ బట్టి చూడగా, (1) వర్తకం సరళీకరణము, (2) ఎగుమతుల ప్రోత్సహించడం, (3) ప్రభుత్వ వ్యయాన్ని స్థిరీకరించడం, (4) సంస్కరణలు మొదలైన చర్యలు, లాటిన్ అమెరికన్ దేశాలు తమ ఋణ భారాన్ని తగ్గించుకోవడానికి సహాయపడినా, విదేశీ ఋణ సమస్య సంక్లిష్టంగా మారకుండా మాత్రమే చేయగలిగాయి. ఆ సమస్యను పూర్తిగా రూపుమాపలేక పోయాయి. ఈ సమస్యలో దీర్ఘకాలం ఈ దేశాలు సతమతమవ్వక తప్పదేమోననిపిస్తుంది.

ఋణభారం ఒకటేగాక, లాటిన్ అమెరికన్ దేశాల అభివృద్ధికి ఆటంకములుగా ఇంకా కొన్ని సమస్యలున్నాయి. వాటిలో జనాభా విస్ఫోటనం ఒకటి. 1990లో లాటిన్ అమెరికా

జనాభా ~~...~~ 444 మిలియన్ ఉన్నది. 2000 నాటికి
అది 600 మిలియన్లకు చేరుకుంటుందని అంచనా
వేయబడింది. వార్షిక సగటున జనాభా వృద్ధిరేటు
3.4% గా ఉంది. ఈ లెక్కన ప్రతి 21 సంవత్సరాలకు
జనాభా రెట్టింపు అవుతుంది. జనాభా వృద్ధిరేటులో
లాటిన్ అమెరికాలో ఒక దేశానికి మరొక దేశానికి
చాలా వ్యత్యాసం ఉంది. క్యూబాలో మార్క్సిస్టు
విధానాలవల్ల ఈ రేటు 1% మాత్రమే ఉంది.
మెక్సికో, సెంట్రల్ అమెరికన్ దేశాలలో ఈ జనాభా వృద్ధిరేటు
3% కంటే ఎక్కువ ఉంది. లాటిన్ అమెరికన్
దేశాలలో కేవలం అర్జెంటైనా, ఉరుగ్వే రెండు
దేశాలలో మాత్రమే 1990 దశకంలో ~~తక్కువ~~
పుట్టుక రేటు (birth rate) ~~ఉంది~~ తక్కువగా
ఉంది. ఈ రెండు దేశాలలో పెరిగిన వారిలో
జనాభా ఎక్కువ చేసే ఉన్నత అంశం.
శిశు మరణ రేటు ఎక్కువగా ఉండటం, పేదరికం
~~జనాభా పెరుగుదలకు ముఖ్య కారణాలుగా~~
~~పేర్కొనబడ్డాయి~~. పేద ప్రజలు పెద్ద కుటుంబాలు
కావాలని కోరుకోవటానికి కారణాలుగా భావిస్తున్నారు.
పేద ప్రజలు పని చేసేవారు ఎక్కువ మంది ఉంటే
మంచిదని ఎక్కువ సంతానాన్ని కంటున్నారు కాని,
ఎక్కువ మందికి ఆహారం పెట్టి పోషించాలనే
సత్యాన్ని విస్మరిస్తున్నారు. కారణం విద్య లేకపోవటమే

యూరప్ అంతటా పెరుగుతున్న జనాభా అభివృద్ధికి పెద్ద ప్రతిబంధకంగా నిలిచింది. ~~జనాభా~~ పెరుగుతున్న జనాభాను నియంత్రించటానికి ~~[illegible]~~ సరళీకృత విధానాలు, ఆర్థిక సంస్కరణలు, ఆధునీకరణ వెలువరించిన చర్యలు ఎంతగా చేపట్టినప్పటికీని పశ్చిమ దేశాలు, ధనికులు ~~[illegible]~~ సుఖమయమైన జీవితాన్ని గడిపారు.

అభివృద్ధికి అడ్డంకిగా నిలుస్తున్న అంశాలలో రాజకీయ అస్థిరత్వం ముఖ్యమైనది. దీనివల్ల పెట్టుబడుల తరలింపు వలన కాక స్థానికులలోని మధ్యతరగతి లేదా ధనికులు విదేశాలలోని బ్యాంకులలో నగదు అంతా దాచుకున్నారు. అంతర్గత పెట్టుబడులు లేకపోవటం బయట నుంచి పెట్టుబడులు రాకపోవటం దేశాల ఆర్థికాభివృద్ధిని బాగా దెబ్బతీశాయి. దీనికితోడు విదేశీ పెట్టుబడులు ఉపసంహరించుకోవటం కూడా సమస్యను ఉధృతం చేసింది. 1988లో లాటిన్ అమెరికన్ దేశాల నుండి దాదాపు 230 బిలియన్ల (అమెరికన్ డాలర్ల) ~~[illegible]~~ పెట్టుబడులు ~~[illegible]~~ ఉపసంహరించుకోబడ్డాయి.

కొలంబియా లాంటి కొన్ని దేశాలలో ఎడతెగని హింస వల్లనే ఆర్థికాభివృద్ధి కుంటుపడింది. గెరిల్లాలు, మాదకద్రవ్యాల మాఫియా గ్యాంగులు ~~హింస~~ ~~సంస్థలను~~, లాటిన్ అమెరికన్ దేశాలలో దేనిలోనూ లేని హింసా ప్రవృత్తిని కొలంబియాలో ప్రదర్శించారు.

లాటిన్ అమెరికాలో అండగా వున్న

తలసరి పేదరికం కూడా ఆర్థికాభివృద్ధికి అవరోధంగా నిలిచింది. ప్రజలలో 90% మంది పేదవారే. వీరిలో చాలామంది చిన్న చిన్న రైతులు, రైతు కూలీలు. వీరికి భూమి లేకపోవటం, చిన్న చిన్న కమతాలలో జీవనాధారానికి పండించటం గాని సహజం. వీరిలో చాలామందికి తయారైన సరుకులు గాని, విలాస వస్తువులు గాని కొనే సామర్థ్యాలు ఉండవు. కాబట్టి ప్రపంచంలో వ్యావసాయిక అభివృద్ధికి పేదరికం అవరోధంగా నిలిచింది. (మార్కెట్ లేకపోవడం)

---

(1)
- (1) రుణ భారం
- (2) సుంకాలవల్ల [illegible]
- (3) ఎగుమతుల్లో ఇబ్బందులు
- (4) ద్రవ్యోల్బణం
- (5) ద్రవ్యలోటు తగ్గకపోవడం — ప్రభుత్వ వ్యయం ↓ ఆదాయం ↑
- (6) ఎగుమతి ↑ దిగుమతి ↓ ప్రయోజనం లేదు.
- (7) ఎగుమతి ↑ ఉత్పత్తి ↓ [illegible] — [illegible]
- (8) ప్రాథమిక ఉత్పత్తులు ఉండే పరిశ్రమల్లో [illegible] demand

(2) జనాభా

(3) రాజకీయ అస్థిరత్వం

(4) విదేశీ సహాయం

(5) [illegible]

Chapter -21

2. Arab World. Egypt

Q: Discuss the aims of the establishment of the Arab League and assess its role in safeguarding the interests of the Arab Nations. (2001 CSE)

జ: అరబ్ లీగ్ మధ్యప్రాచ్యంలోగల అరబ్ రాజ్యాల ప్రాంతీయ సమితి. దీని అధికారిక నామం లీగ్ ఆఫ్ అరబ్ స్టేట్స్. ఈజిప్ట్ లో కైరోలో దీని హెడ్ క్వార్టర్స్.

సభ్యదేశాలు: అల్జీరియా, బహరైన్, కామొరాస్ దీవులు, జిబౌటి (Djibouti), ఈజిప్ట్, ఇరాక్, జోర్డాన్, కువైట్, లెబనాన్, లిబియా, మారిటేనియా, మొరాకో, ఒమన్, కతార్, PLO, సౌదీ అరేబియా, సోమాలియా, సూడాన్, సిరియా, ట్యునీషియా, UAE, యెమెన్

Origin & Development: 1945 మార్చి 22 న కైరోలో ఈజిప్ట్, ఇరాక్, ట్రాన్స్‌జోర్డాన్ (ప్రస్తుతం జోర్డాన్), లెబనాన్, సౌదీ అరేబియా, సిరియా, యెమెన్ (అప్పటికి స్వాతంత్ర్యం పొందిన దేశాలు) లీగ్ ఒప్పందంపై సంతకం చేయడంతో అరబ్ లీగ్ ఏర్పడింది. ఈ ఒప్పందం ఈజిప్ట్ ప్రధాని నహాస్ పాషా చొరవ వల్ల. బ్రిటిష్ ప్రభుత్వ ప్రోత్సాహంతో జరిగింది. ఈ లీగ్ లో తరువాత 14 ఇతర దేశాలు, PLO చేరాయి.

ఉద్దేశాలు: అరబ్ లీగ్ యొక్క ఉద్దేశాలు ఇవి:

1) సభ్యదేశాల మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడేట్లు చూడటం, వారి రాజకీయ కార్యకలాపాలను

సమన్వయం చేయటం, వారి స్వాతంత్ర్యాన్ని.
~~సా~~ర్వభౌమత్వాలను పరిరక్షించడం, అరబ్
దేశాల ప్రయోజనాలను వృద్ధి చేయటం, సభ్య
దేశాల మధ్యగాని, సభ్యదేశాలకు ఏదైన పార్టీకి
గాని మధ్య గొడవలు తలెత్తినప్పుడు మధ్యవర్తిత్వం
నెరపడం, దిగువ పేర్కొన్న విషయాలపై
సహకారమును వృద్ధి చేయటం.

వర్తకము, కస్టమ్స్, కరెన్సీ, వ్యవసాయం,
పరిశ్రమలు, కమ్యూనికేషన్లు (రైల్వేస్, రోడ్లు,
~~వి~~ వాయు యానం, నౌకాయానం, పోస్ట్స్ అండ్
టెలి(గ్రాఫ్లు సహా), సాంస్కృతిక విషయాలు,
జాతీయతలు, పాస్పోర్ట్, వీసా, తీర్పుల
అమలు పరచడం, నేరస్తులను అప్పచెప్పటం,
సాంఘిక సంక్షేమం, ఆరోగ్య విషయములు

నిర్మాణము: లీగ్ కౌన్సిల్ (మండలి), స్పెషల్
మినిస్టీరియల్ కమిటీలు, జనరల్ సెక్రటేరియట్,
స్పెషలైజ్డ్ ఏజెన్సీలు ఉంటాయి.

కౌన్సిల్ ముఖ్య రాజకీయ అంగము. దీనిలో
సభ్య దేశాల విదేశాంగ మంత్రులు ఉంటారు. ఇది సంవత్సరానికి
రెండు సార్లు సమావేశం ~~అవుతుంది~~ అవు. సభ్య దేశాల
మధ్య ఒప్పందాలు అమలు జరిగే తీరును పర్యవేక్షిస్తుంది.
రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో ఇతర
అంతర్జాతీయ సమితులతో సహకారానికి మార్గదర్శక

మిత్రాలను నిర్దేశిస్తుంది. సభ్యత్వ దేశాల మధ్య ఉన్న అగాధాలను సభ్యత్వదేశానికి - వీటిలో లేని మరోదేశానికైనా మధ్య వచ్చిన అగాధాలకు మధ్యవర్తిత్వం వహిస్తుంది. ఈ కౌన్సిల్లో ప్రతి మెంబర్‌కు ఒక ఓటు ఉంటుంది. కౌన్సిల్ చేసే నిర్ణయాలకు, ఆ నిర్ణయాలకు అనుకూలంగా ఓటు వేసిన వాళ్ళే కట్టుబడి ఉంటారు.

కౌన్సిల్‌కు స్పెషల్ కమిటీలు అనుబంధంగా ఉంటాయి. ఆ కమిటీలు లీగ్ పరిధిలోని విషయాలపై (సమాచారం, అంతర్గత వ్యవహారాలు, సైనికులు, నివాసాలు, రవాణా, సాంఘిక విషయాలు, మానవ హక్కులు, ఆరోగ్యం, పరిసరాలు, పెట్రోకెమికల్ సమస్య, విద్య మొ॥) నియంత్రణను, సహకారాభివృద్ధికి సాధారణ విధానాలను రూపొందిస్తాయి. జనరల్ సెక్రటేరియట్‌ని సెక్రటరీ-జనరల్ నాయకుడిగా ఉంటాడు. ఇతను కౌన్సిల్ చే ఎన్నుకోబడి 5 సంవత్సరాలపాటు పదవిలో ఉంటాడు. జనరల్ సెక్రటేరియట్ కౌన్సిల్ నిర్ణయాలను అమలు చేస్తుంది. ఇది అంతర్గత పాలనకు బాధ్యత వహిస్తుంది.

అరబ్ రాజ్యాలకు ఉమ్మడి ప్రయోజనాలున్న ప్రత్యేక విషయాలపై స్పెషలైజ్డ్ ఏజన్సీలు పని కృషి చేస్తాయి. వీటిలో కొన్ని దిగువ పేర్కొనబడ్డాయి:

అరబ్ బాంక్ ఫర్ ఎకనమిక్ డెవలెప్‌మెంట్ ఇన్ ఆఫ్రికా (BADEA);

అరబ్ అడ్మినిస్ట్రేటివ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్;

అరబ్ లీగ్ ఎడ్యుకేషనల్, కల్చరల్ అండ్ సైంటిఫిక్ ఆర్గనైజేషన్ (ALECSO);

అరబ్ ఆర్గనైజేషన్ ఫర్ సోషల్ డిఫెన్స్ ఎగైనెస్ట్ క్రైమ్;

అరబ్ ఆర్గనైజేషన్ ఫర్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్;

అరబ్ లేబర్ ఆర్గనైజేషన్;

అరబ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అండ్ మైనింగ్ ఆర్గనైజేషన్;

అరబ్ పోస్టల్ యూనియన్;

అరబ్ టెలికమ్యూనికేషన్స్ యూనియన్;

అరబ్ స్టేట్స్ బ్రాడ్‌కాస్టింగ్ యూనియన్ (ABSU)

అరబ్ సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ ఆరిడ్ జోన్స్ అండ్ డ్రై లాండ్స్ (ACSAD);

అరబ్ మారిటైమ్ ట్రాన్స్‌పోర్ట్ అకాడమీ;

అరబ్ శాటిలైట్ కమ్యూనికేషన్స్ ఆర్గనైజేషన్ (ARABSAT);

కౌన్సిల్ ఆఫ్ అరబ్ మినిస్టర్స్ ఆఫ్ ది ఇంటీరియర్;

వారము ఇంటర్-అరబ్ ఇన్వెస్ట్‌మెంట్ గ్యారంటీ కార్పొరేషన్

కార్యకలాపములు: అరబ్ రాజ్య సమితి నిర్మాణ పత్రము లో 'ప్రాంతీయ సమితి' గా అరబ్ లీగ్ నిర్మించబడింది. అందుచేత UNO యొక్క అన్ని భాగాలతో (bodies) దీనికి సన్నిహిత సంబంధాలు ఉంటాయి.

ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక కార్యకలాపాలలో లీగ్ ఉమ్మడి కృషి సల్పుతుంది. 1950 లో లీగ్ సభ్యులు ఉమ్మడి రక్షణ & ఆర్థిక సహకార ఒప్పందముపై సంతకం చేశారు. తద్వారా ఉమ్మడి రక్షణ కౌన్సిల్, ఉమ్మడి ఆర్థిక కౌన్సిల్ (దీనిని 1977లో ఆర్థిక & సాంఘిక కౌన్సిల్ గా మార్చారు) ఏర్పాటు చేయబడినాయి. 1959 లో మొదటిసారిగా అరబ్ పెట్రోలియం సదస్సు జరిగింది. 1957 లో అరబ్ ఎకనమిక్ కౌన్సిల్ ఆఫ్ లీగ్, కౌన్సిల్ ఆఫ్ అరబ్ ఎకనమిక్ యూనిటీ ని ఏర్పాటు చేసింది. 1964 లో లీగ్ కౌన్సిల్ అరబ్ ఉమ్మడి మార్కెట్ పై ఒక ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం వ్యవసాయోత్పత్తులు, సహజ వనరులు, పారిశ్రామిక ఉత్పత్తులపై తప్పనిసరి సుంకాల తగ్గింపు లేదా రద్దు చేయడం;
పెట్టుబడులు, కార్మికులు స్వేచ్ఛగా ఒక దేశం నుండి ఇంకొకదేశానికి వెళ్లగలగటం;
ఒకే రకమైన విదేశీ టారిఫ్ లు నిర్ణయించటం;
ఆర్థికాభివృద్ధిని సమన్వయ పరచటం;

ఉమ్మడి విదేశీ ఆర్థిక విధానాన్ని రూపొందించటం;
మొదలైనవి చేపట్టటం జరుగుతూ ఉంది. వీటిలో
సభ్యత్వం ఉన్న అన్ని దేశాలకు [illegible] ప్రధానం
అంతర్జాతీయ [illegible] ఉంచబడగా బాగ్దాద్, ఇరాక్,
ఆఫ్ఘనిస్తాన్, సిరియా, ఈజిప్ట్, లిబియా, పాలస్తీనా,
యెమెన్ సంస్థలకు చేశాయి. 1977 లో ఆర్థిక
సంస్థలకు చేపట్టిందుకు రెండు నిధులు
(funds) ఏర్పాటు చేయబడినాయి.

అయితే అరబ్ లీగ్ పటిష్టమైనదిగా కాక
వదులైన (loose) సమితి అని చెప్పవచ్చు. సభ్య
దేశాలలో అంతకి, సంస్థలకు తృప్తి చేయవలసిన
శక్తి, రాజకీయ, వ్యక్తిగతమైన వైషమ్యాల
కారణంగా అనైక్యతలో నే ఉంది. అనేక కాల-
లలో నాయకత్వం కోసం పోటీ
కారణంగా ఈజిప్టు, ఇరాక్ మధ్య వైషమ్యాలు పెరిగాయి.
ఇజ్రాయిల్ దేశం పట్ల సభ్య దేశాల ఉమ్మడి శత్రుత్వమే
అరబ్ లీగ్‌ను కలిపి ఉంచిందని
దాని పరిధిలో ఉన్న నిజమైన బంధం అనవచ్చు.

సాధించిన కార్యములు: అయినప్పటికి అరబ్ లీగ్
కొన్ని కార్యములను సాధించినది. 1954 లో
ఆంగ్ల-ఈజిప్టు అనే ఒప్పందానికి పరిష్కారంలో
లీగ్ తన పలుకుబడిని చాలా ఉపయోగించింది. ఆంగ్లో-
[illegible] జరగడంలో అది చాలా

చురుకైన పాత్రను నిర్వహించింది. చివరిగా వివిధ షేక్ డమ్స్ (Sheikdoms), ప్రొటెక్టరేట్స్ (protectorates) కేవలం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను బ్రిటన్ విరమించుకుంది.

అయితే అరబ్ లీగ్ ఇజ్రాయిల్ రాజ్యం ఏర్పడకుండా చూడాలన్న ఆశయంలో విఫలమైంది. మధ్య ప్రాచ్యానికి లిబియా, అల్జీరియా, ట్యునీష్ మొదలైన ఉత్తర ఆఫ్రికన్ దేశాలను ఫ్రాన్స్ నుండి విముక్తి కల్పించే విధంగా లీగ్ తన రాజకీయ కార్యకలాపాలను చేపట్టింది. ఈ సమస్యను ఐక్యరాజ్యసమితి ముందటి దృష్టికి తీసుకువచ్చేందుకు కూడా లీగ్ ప్రయత్నించింది.

లీగ్ సమస్యలు: ఆవిర్భావము నుండే అరబ్ లీగ్ అరబ్-ఇజ్రాయిల్ జగడాలు, ఇరాన్-ఇరాక్ యుద్ధం, ఇరాక్-కువైట్ యుద్ధం మొదలైన యుద్ధాలు ఎదుర్కొనవలసి వచ్చింది. రాజకీయ విషయాలపై ముఖ్యంగా ఇజ్రాయిల్. పాలస్తీనాలకు సంబంధించిన అంశాలపై అంతః కలహాలు, అభిప్రాయ భేదాలు లీగ్ ను బలహీన పరచాయి. ఉదాహరణకు ఇజ్రాయిల్ తో ఈజిప్ట్ 1979 లో సంధి చేసుకున్నప్పుడు, లీగ్ లోని ఇతర సభ్యదేశాలు ఈజిప్ట్ సభ్యత్వాన్ని సస్పెండ్ చేయాలని వేటు వేశాయి.

ఈ స్ఫూర్తి తోనే మళ్లీ 1989 లో మాగ్రెబ్
యూనియన్ ఏర్పాటు చేసుకొనబడింది. కువైట్ పై ఇరాక్
దాడి చేయడం, సౌదీ అరేబియా అభ్యర్థన పై
పాశ్చాత్య దేశాలు కువైట్ పై దాడికి దిగడం
లీగ్ లో తీవ్రమైన చీలికకు దారితీశాయి.
ఇటువంటి చీలికలవల్ల లీగ్ ఐకమత్యంతో కూడిన
ఆర్థిక గ్రూప్ గా ఎదగడానికి కష్టమైనది.
1990లో జరిగిన కైరో సదస్సు (cairo summit)
అరబ్ రాజ్యాల పరస్పరతను, లీగ్ యొక్క వ్యవస్థాగత
నిర్మాణాన్ని పటిష్ట పరిచేందుకు పిలుపునిచ్చింది.
స్వేచ్ఛా వర్తక జోన్ (free trade zone) కు
ప్రతిపాదన చేయబడింది కాని, సభ్యదేశాలు
చెల్లించవలసిన బకాయిలు చెల్లించకపోవడం వల్ల
ఈ ప్రతిపాదన అమలుకు నోచుకోకపోయింది.

USSR పతనానికి, సోవియట్ కమ్యూనిజం పతనానికి గల కారణాలు

ప్రపంచ చరిత్ర లో USSR, కమ్యూనిజం ల పతనం ఒక కీలకమైన అంశం. ఇందుకు ఎన్నో కారణాలు పనిచేశాయి.

రాజకీయ కారణాలు

1) రాజకీయపరమైన మార్పులు:

1987 లో గోర్బచేవ్ కమ్యూనిస్టు పార్టీలో ప్రజాస్వామ్యీకరణకై కొన్ని చర్యలు ప్రకటించాడు. ఇందులో స్థానిక సోవియట్ సభ్యులను స్థానిక కమ్యూనిస్టు పార్టీ నియమించే విధానానికి స్వస్తి చెప్పి ప్రజలే వారిని ఎన్నుకునేట్లు చేసిన మార్పు తెచ్చింది...

1988 లో ఏడాదికి కేవలం రెండు వారాలు మాత్రమే సమావేశమయ్యే పాత సుప్రీం సోవియట్ స్థానం లో ఏడాదికి 8 నెలలు సమావేశమయ్యే నూతన సుప్రీం సోవియట్ ఏర్పాటయ్యింది.

1989 డిసెంబరు లో కాంగ్రెస్ ఆఫ్ పీపుల్స్ డిప్యూటీస్ లో కమ్యూనిస్టు పార్టీ కి రిజర్వుడు సీట్లు రద్దు చేయబడ్డాయి. 1990 మార్చిలో ప్రెసిడెంట్ గోర్బచేవ్ కు సలహాలిచ్చేందుకు అధికార వ్యక్తిగత సలహాదారులు, 15 రిపబ్లిక్ల ప్రతినిధుల తో రెండు చిన్న కౌన్సిల్స్ ఏర్పడ్డాయి. ఈ కౌన్సిల్స్ వ్యవస్థ పాత వ్యవస్థను పూర్తిగా పెకలించి వేసింది. దీంతో కమ్యూనిస్టు పార్టీ తనకు గల ప్రత్యేక స్థానాన్ని కోల్పోయే స్థితి కి చేరుకొంది..

2) కమ్యూనిస్టు పార్టీ లో చీలికలు

బోరిస్ ఎల్సిన్ వంటి రాడికల్స్ గోర్బచేవ్ సంస్కరణలు అంత తీవ్రంగా లేవని వీలైనంత త్వరగా మార్కెట్ ఎకానమీ కి మారాలని ఆశించారు. ఇంకోవైపు యెగర్ లిగచేవ్ వంటి కన్సర్వేటివ్‌లు ఈ సంస్కరణలు చాలా తీవ్రంగా ఉన్నాయని కమ్యూనిస్టు పార్టీ నియంత్రణ, పట్టు కోల్పోతుందని భావించారు. ఇది పార్టీ లో ప్రమాదకరమైన చీలిక తెచ్చింది. 1989 మే లో నూతన సుప్రీం సోవియట్ ఎన్నికల్లో అది కన్సర్వేటివ్ లతో నిండి పోయింది. గోర్బచేవ్ ప్రవేశ పెట్టిన 'గ్లాస్‌నోస్త్' వల్ల మునుపెన్నడూ లేని రీతి లో ఎల్సిన్ అనుయాయులు పై పార్టీ కి వ్యతిరేకంగా భారీ నిరసన ప్రదర్శనలు నిర్వహించేందుకు వీలు చిక్కింది. ఇది కమ్యూనిస్టు పార్టీ కి వ్యతిరేకంగా పని చేసింది.

3) జాతీయతా వాద ఒత్తిడులు

సోవియట్ యూనియన్ 15 వేర్వేరు రిపబ్లిక్‌లు కలిసిన ఫెడరల్ రాజ్యం. ఈ రిపబ్లిక్‌లు స్టాలిన్ కాలం లో పూర్తి నియంత్రణ లో ఉంచబడినవి. అయితే గ్లాస్‌నోస్త్, పెరిస్త్రొయికా ల కారణం గా రిపబ్లిక్‌లు తమ పార్లమెంట్‌లను ఎన్నుకొని ఎక్కువ అధికారాలు కావాలని మాస్కో నుండి ఎక్కువ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు కావాలని కోరడం మొదలుపెట్టాయి. ఈసారిగా ప్రారంభం అయ్యాక డిమాండులను అదుపు లేకుండా పోయింది. లిథుయేనియా చొరవ చేసి 1990 లో తనకు తానుగా స్వాతంత్ర్యం ప్రకటించుకుంది, మరో రెండు రిపబ్లిక్‌లు కూడా బాట నడిచాయి. మాస్కో వాటి స్వాతంత్ర్యాన్ని గుర్తించడానికి తిరస్కరించింది.

4) ఆఫ్ఘన్ లో సోవియట్ యూనియన్ వైఫల్యం :

ఆఫ్ఘన్ లో సోవియట్ యూనియన్ వైఫల్యం USSR అజేయమైనదనే భ్రమ తొలగించింది. ఆఫ్ఘన్ ముజాహిదీన్ల తీవ్రవాదాలు ప్రజలను ఉత్తేజపరిచాయి. కమ్యూనిస్టు వ్యవస్థని సవాలు చేసి ఎదిరిస్తే అది కుప్ప కూలిపోతుందని తెలుసుకున్నారు. తూర్పుబ్లాక్ దేశాలలోని పరిణామాలలో సోవియట్ ప్రజల విశ్వాసం మరింతగా బలపడింది.

ఆర్థిక కారణాలు

1) ఆర్థిక వ్యవస్థలో ఏర్పడిన స్తబ్దత :

1970 తర్వాత ప్రతి పంచవర్ష ప్రణాళిక లో USSR లో GDP; వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తులు, పెట్టుబడులు, ఉత్పాదకత, తలసరి ఆదాయం మొదలైనవన్నీ క్షీణించసాగాయి.

USSR పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలకి శక్తి సరఫరా చేసే దేశంగా వాటి పారిశ్రామిక ఉత్పత్తులకు పెద్ద మార్కెట్ గా మారిపోయింది.

USSR ఆర్థిక వ్యవస్థ కృత్రిమమైనది. ప్రభుత్వానికి అవసరమైనప్పుడు కరెన్సీ ని ముద్రించేది. లక్షలాది గా డబ్బు కు, వస్తువుల లభ్యత కు మధ్య పొంతన లేకుండా పోయింది. ప్రతి వస్తువు సరఫరా తక్కువై పోయి నిత్యావసర వస్తువులకు కూడా ప్రజలు దుకాణాల ముందు బారులు తీరాల్సి వచ్చింది.

USSR లో 1988, 1989 లలో ఆర్థిక వృద్ధిరేటు అంతకు ముందు సంవత్సరాలలో ఉన్నట్టే ఉన్నది. 1990 లో జాతీయాదాయం తగ్గింది. 1991 లో ఇది తగ్గుదల 15% తగ్గింది.

2) లా ఆఫ్ స్టేట్ ఎంటర్‌ప్రైజెస్

ఈ చట్టం క్రింద కార్మికుల జీతాలు ఉత్పత్తి తో ముడి పెట్టబడ్డాయి. ఉత్పత్తి & ఉత్పత్తి విలువ కాలబద్ధం కావడం తో పరిశ్రమలు పెద్దసంఖ్య లో చౌక వస్తువుల ఉత్పత్తి కి బదులు గా ఖరీదైన వస్తువుల ఉత్పత్తి కి మొగ్గు చూపాయి. దీంతో కార్మికుల జీతాలు పెరిగాయి. వీటిని చెల్లించడానికి ప్రభుత్వం ఎక్కువ కరెన్సీ ముద్రించ వలసి వచ్చింది. మరోవైపు నిత్యావసర సరకుల ఉత్పత్తి తగ్గి ఫలితంగా సరఫరా తగ్గి ప్రజలు అష్టకష్టాలు పడ్డారు.

3) ఆర్థిక సంస్కరణలు కావాల్సినంత వేగంగా ఫలితాలు ఇవ్వకపోవడం :

గోర్బచేవ్ సంస్కరణల పట్ల ఆశలు పెంచుకున్న ప్రజలు నిత్యావసర సరకుల కొరత తో ఆయన సంస్కరణల పట్ల భ్రమలు తొలగి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1917 తర్వాత అతిపెద్ద ఎత్తున 1989 లో సైబీరియా బొగ్గుగని కార్మికులు నిరసన చేశారు. మెరుగైన జీవన ప్రమాణం, లాభాలలో వాటా, పోలాండ్ సాలిడారిటీ వలె స్వతంత్రమైన ట్రేడ్ యూనియన్లు కావాలని కమ్యూనిస్టు పార్టీ కి గల ప్రత్యేకస్థానానికి స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చాలా డిమాండ్లు అంగీకరించింది. సమ్మె విరమించినా సాధారణ ఆర్థిక పరిస్థితి లో మార్పేమీ రాలేదు. 1990 లో అంచనా ప్రకారం $\frac{1}{4}$ వ వంతు జనాభా దారిద్ర్యరేఖకు దిగువనే ఉన్నారు. గోర్బచెవ్ తను ప్రారంభించిన సంస్కరణోద్యమం పై పట్టు ను క్రమక్రమంగానైన కోల్పోవడం మొదలైంది.

4) U.S. లో ఆయుధ పోటీ

USA లో ఆయుధ పోటీ కారణంగా రష్యా, ఉక్రెయిన్‌లలోని మిలిటరీ పారిశ్రామిక కాంప్లెక్సులలో కాలంచెల్లిన ఆయుధాలు మార్చి ఆధునీకరణ పొందేందుకు USSR భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది.

5) ప్రత్యేక వాణిజ్య ప్రయోజనాలు కోల్పోవడం

USSR కు తూర్పు యూరోప్ ఉపగ్రహ రాష్ట్రాలలో ప్రత్యేక ప్రతిపత్తి గల వర్తక ఒప్పందాలు ఉండేవి. 1990 నాటికి వీటిలో చాలా రాష్ట్రాలు స్వాతంత్ర్యం ప్రకటించుకోవడం తో USSR కు ఈ ఒప్పందాల ప్రయోజనాలు కరువయ్యాయి. దీనికితోడు ఇండియా వంటి మిత్రదేశాలు 1990 తర్వాత ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టడం తో USSR ఇంతకుముందులాగే ప్రత్యేక తరహా వ్యాపార లావాదేవీల లబ్ది కోల్పోయింది.

ఇతర కారణాలు :

1) సామాజిక సూచికల్లో వృద్ధి లేదు

USSR పతనానికి ముందు 20 ఏళ్లపాటు సగటు జీవితకాలం ఏ మాత్రం మార్పు చెందలేదు. ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచడానికి కేవలం ఎక్కువ సంపద సృష్టించే సామర్థ్యం సరిపోదని తెలుసుకోవడం సామ్యవాదం పట్ల ఉన్న నమ్మకాన్ని కోల్పోయేట్లు చేసింది.

2) నామెన్‌క్లేచుర

మొదట్లో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థ తన విధానానికి, కార్యకర్తల నిస్వార్థ సేవకి పేరుపొందింది. కాని 1980 దశకం లో నామెన్‌క్లేచుర అనే పదం కమ్యూనిస్టు పార్టీ ఉద్యోగుల స్వీయసేవ దృక్పథానికి, స్వార్థ బుద్ధి బలహీనతను వెల్లడిచేయడానికి వాడబడింది. బ్రెజ్నెవ్ శకం లో పార్టీ

బ్యూరోక్రసీ అవినీతికి, అసమర్థతకు ఆలవాలమైంది. ఇది పార్టీని బాగా బలహీన పరిచింది.

3) పైపైన మాత్రమే ఉన్న కమ్యూనిస్టు పార్టీ పట్టు

USSR లో కమ్యూనిజం పార్టీ కార్యకర్తల్లో మేధావి మైనారిటీల్లో మాత్రమే బలంగా ఆమోదం పొందింది. సామాన్య ప్రజలు కమ్యూనిజాన్ని ఆమోదించడం అనేది భావజాలం మీదనో దృఢ నమ్మకం మీదనో గాక ఇతర దేశాల తో పోల్చినపుడు కమ్యూనిజం తమ జీవితాల్ని ఎంతగా మెరుగు పరిచిందన్న దాని మీద ఆధారపడి ఉంటుంది. 1990 లో USSR లో నాలుగోవంతు ప్రజ దారిద్ర్యరేఖ కి దిగువన ఉండడం తో సహజంగానే వారు కమ్యూనిజం పై నమ్మకం కోల్పోయారు.

4) గోర్బచెవ్ వ్యక్తిత్వం

గోర్బచెవ్ పరస్పర విరుద్ధ భావాల మధ్య వారధి నిర్మించడానికి ప్రయత్నించి విఫలమయ్యాడు. ఉదాహరణకు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడినా అది కమ్యూనిస్టు పార్టీ పరిమితికి లోబడి ఉండాలన్నాడు. రిపబ్లిక్కులు యూనియన్ వదిలి పోవడానికి అంగీకరించినా బాల్టిక్ రిపబ్లిక్ల స్వాతంత్ర్యకాంక్షకి వ్యతిరేకంగా సైన్యాన్ని పంపించాడు. దీని ఫలితంగా అతనే అన్నట్లు

"నూతన వ్యవస్థ పని చేయడం ప్రారంభించక ముందే పాత వ్యవస్థ కూలిపోయింది."

5) గ్లాస్‌నోస్త్ కు పెరిస్త్రోయికా కు మధ్య పెరిగిన అగాధం

5) విజయవంతం కాని సంస్కరణలు

గోర్బచేవ్ కాలం లో సంస్కరణలు అమలు జరిగి వ్యవస్థ పరిస్థితులకు అనుగుణంగా రూపాంతరం చెందటానికి పార్టీ అనే ప్రధాన అడ్డంకి అయ్యింది. ఎందుకంటే పార్టీకి స్వార్థపరాయణత్వం (vested interest) ఉంది కనుక. సంస్కరణల పట్ల పార్టీకి ఉత్సాహం లేదు. సోవియట్ వ్యవస్థ ప్రధానంగా వీలులేనిది కనుక సంస్కరణలు విజయవంతంగా అమలు చేయ దానికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసి ఉండాల్సింది. గ్లాస్ నోస్ట్ (openness) ను పెరిస్ట్రోయికా (Restructuring) ను మధ్య పెరిగిపోయిన అగాధం కారణం గా గోర్బచేవ్ హయాం లో USSR పతనమయ్యింది.

తిరుగుబాటు కారణం

కఠిన సంప్రదాయవాద కమ్యూనిస్టులు గోర్బచేవ్ సంస్కరణలను తలక్రిందులు చేయడానికి కుట్ర పన్నారు. గోర్బచేవ్ అనారోగ్యంతో ఉన్నాడని చెప్పి అధికారాన్ని 8 మంది కమిటీ తన చేతుల్లోకి తీసుకుని అత్యయిక స్థితి ని విధించింది. మాస్కో లాంటి ప్రభుత్వ భవనాల ప్రదర్శనలను నిషేధించారు. కాని ఎల్సిన్ ను అరెస్టు చేయటానికి ప్రయత్నించారు. చేయడం లో విఫలమయ్యారు. ఎల్సిన్ వైట్ హౌస్ వద్ద కుట్రను నిందిస్తూ మద్దతు తెలపాల్సిందిగా మాస్కో ప్రజలకు విజ్ఞప్తి చేశాడు. వేలాది జనం తో మాస్కో వీధులు నిండి పోయాయి. అనంతరం ప్రజల్ని చంపడానికి సైన్యం ముందుకు రాలేదు. 1991 ఆగస్టు 21 న కుట్రదారులు వైఫల్యం అంగీకరించారు.

ఎల్సిన్ విజయం సాధించాడు. రష్యన్ ఫెడరేషన్ లో కమ్యూనిస్టు పార్టీ నిషేధించబడింది.

ఎల్సిన్ రష్యన్ ఫెడరేషన్ ను వేరు రిపబ్లిక్ గా పాలించాడు. ఉక్రెయిన్ స్వాతంత్ర్యం కోసం ఓటు చేయడం లో USSR అంతిమ పతనం విచ్ఛిన్నమైంది.

కూలిపోయిన USSR శిథిలాలపై పూర్తి స్వాతంత్ర్య రాజ్యాలు ఆర్థిక, రక్షణ విషయాల్లో సమాచారం కోసం CIS ను ఏర్పరచుకున్నాయి.

Gist

రాజకీయ కారణాలు

1. రాజకీయ పరమైన మార్పులు
   - కమ్యూనిస్ట్ పార్టీ ప్రజాస్వామ్యం 1987
   - కొత్త సుప్రీం సోవియట్ 1988
   - కౌన్సిల్స్ వ్యవస్థ
2. కమ్యూనిస్ట్ పార్టీ లో చీలికలు
   - ఎల్సిన్
   - లిగచెవ్
3. జాతీయవాద ఒత్తిడి
4. సిస్టమ్ లో సోవియట్ వైఫల్యం

ఆర్థిక కారణాలు

1. USSR ఆర్థిక వ్యవస్థ లో స్తబ్దత
   - 1970 తర్వాత
   - శక్తి సప్లయర్ వస్తు & మెంటెనెన్స్
   - 1988, 89 1990 1991
2. లా ఆన్ స్టేట్ ఎంటర్ప్రైజెస్
3. U.S. తో ఆయుధ పోటీ
4. ప్రత్యేక వాణిజ్య ప్రయోజనాలు కోల్పోవడం
5. సంస్కరణలు కావాల్సినంత త్వరగా ఫలితాలు ఇవ్వకపోవడం

ఇతర కారణాలు

1. సామాజిక, సాంస్కృతిక స్తబ్దత
2. గోర్బచేవ్ వ్యక్తిత్వం
3. సంస్కరణల వైఫల్యం గ్లాస్నోస్ట్ & పెరిస్త్రోయికా & మధ్య ఉన్న తేడా
4. నాయకత్వ క్షీణత
5. పై పైన మాత్రమే ఉన్న కమ్యూనిస్టు పార్టీ పట్టు.

రక్షణ కారణం

కన్జర్వేటివ్ ల కుట్ర

ప.
R

(Q1) The Suez Canal crises dealt a blow to western imperialism (Read Unique p. 504)

Ans:
- బ్రిటన్, అమెరికాలు ఈజిప్టు కు ఆర్థిక సాయాన్ని ప్రమాణం చేశాయి.
- కల్నల్ నాజర్ నియంత గా అధికారం లోకి రాగానే అవి తమ ప్రమాణాన్ని వెనక్కి తీసుకున్నాయి.
- నాజర్ 1956 లో సూయజ్ కాలువ ని జాతీయం చేశాడు.
- వలస సామ్రాజ్యవాద శక్తులకిది గొప్ప దెబ్బ
- ఐ.రా.స. జోక్యం చేసుకోవడం తో బ్రిటన్ ఈజిప్టు నుండి విదేశీ సేనలు వెనక్కి తీసుకోబడ్డాయి.
- బ్రిటిష్ వారు ఫ్రెంచి వారు అవమానిద్దామని చూసిన నాజర్ అరబ్ ఛాంపియన్ గా అవతరించాడు.

(Q1) Neo-imperialism is the basis for the development of Capitalism. Read తె.అ. p.133 అంతర్జాతీయ సంబంధాలు

Ans:
- రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన వెంటనే సామ్రాజ్యవాద దేశాలు వాటి గత వలసలపై అధికారాన్ని స్థాపించలేకపోయాయి.
- అవి అభివృద్ధి చెందుతున్న, నిరుపేద దేశాల్లో ఆర్థిక, సాంకేతిక సహకారం పేరుతో పెట్టుబడులు పెట్టనారంభించాయి.
- కొంత పేరుకే సైనిక సాయం కూడా అందించారు.
- కాని వీటి ఫలితం గా సాయం అందుకున్న దేశాల వృద్ధిరేటు తగ్గిపోయింది
- మొత్తం ఈ విధానమంతా కాపిటలిజం యొక్క కొత్త రూపం.

Q. "The simultaneous expansion of European powers overseas during the last quarter of the 19th Cen brought them into frequent collisions at remote points all over Africa and Asia"

Ans: యూరోపియన్ శక్తులు వలసల కోసం సముద్రాలు దాటి వలసలు స్థాపించడం వల్ల ఆఫ్రికా ఆసియా లలో నాలుగు ప్రాంతాల్లో ఘర్షణలు తలెత్తాయి.

1) <u>ఈజిప్టు - సూడాన్</u> : ఇక్కడ ఫ్రాన్స్, బ్రిటన్ లు ఘర్షణ పడ్డాయి. వారి మధ్య ఈ ఘర్షణలు <u>1898</u> ప్రఖ్యాత "<u>ఫషోడా సంఘటన</u>" లో తీవ్రస్థాయి కి చేరుకున్నాయి. ఈ ఘటన ఆ దేశాల యుద్ధం అంచున నిల్చింది. ~~అయితే~~ అదృష్టవశాత్తు రెండు దేశాల విదేశాంగ మంత్రులు వివేకవంతంగా వ్యవహరించడం లో ఇది తొలగిపోయింది.

2) <u>దక్షిణ ఆఫ్రికా</u> : ఇక్కడ బ్రిటన్ - జర్మనీ ల మధ్య ఘర్షణ జరిగింది. ట్రాన్స్‌వాల్ ప్రెసిడెంట్ <u>పాల్ క్రూగర్</u> ట్రాన్స్‌వాల్ పై బ్రిటిష్ ఆక్రమణదారులను విజయవంతంగా తిప్పికొట్టినందుకు గాను క్రూగర్ కి జర్మనీ కైజర్ అభినందిస్తూ టెలిగ్రాం పంపాడు. ఇది బ్రిటన్ కి జర్మనీ పై తీవ్ర కోపానికి కారణమైంది. బ్రిటన్ కి జర్మనీ ఈ సందర్భాన్ని ఇతర ఐరోపా శక్తులన్నీ బ్రిటన్ కి వ్యతిరేకంగా కూటమిగా ఏర్పడేలా ప్రోత్సహించేందుకు ఉపయోగించుకుంది.

3) ఆఫ్ఘనిస్థాన్ - పర్షియా : ఇక్కడ బ్రిటన్, రష్యాల మధ్య ఘర్షణ తలెత్తింది. Panjdeh ప్రాంతం లో రష్యా-ఆఫ్ఘన్ సరిహద్దు ని నిర్ణయించడం ద్వారా, పర్షియా లో రష్యా, బ్రిటన్ ల ప్రాబల్యాల పరిధి ని ప్రాంతాలు నిర్ణయించేందుకు 1907 లో ఆంగ్లో-రష్యా ఎంటెంటే ని కుదుర్చుకోవడం ద్వారా ఈ సందర్భంలో యుద్ధం నివారించబడింది.

4) సుదూర ప్రాచ్యం : సుదూర ప్రాచ్యం (Far East) లో ప్రాబల్య స్థాపన విషయమై రష్యా - జపాన్ ల మధ్య యుద్ధం జరిగి చివరికి ఈ యుద్ధం రష్యా 1905 పరాజయం లో ముగిసింది.

5) మొరాకో సంక్షోభం : ఆఫ్రికా లోని మొరాకో దేశంలో ఫ్రాన్సు తన అధికారాన్ని స్థాపించుకున్నది. దానిని అల్జీసిరాస్ సమావేశంలో ఇంగ్లాండ్, రష్యా తదితర మిత్రరాజ్యాలు సమర్థించాయి. కానీ జర్మనీ ఫ్రాన్సు అధికారాన్ని లెక్కచేయని మొరాకో సుల్తాను ను ప్రోత్సహించింది. 1905 లో కైజర్ స్వయంగా మొరాకో సుల్తానును దర్శించి తన పూర్తి మద్దతు హామీ ఇచ్చాడు. అందువల్ల ఫ్రాన్స్-జర్మనీ ల ప్రత్యక్ష యుద్ధం రాగల ప్రమాదం ఏర్పడింది!

ఫషోడా : సూడాన్ లో నైలునది ఒడ్డునున్న ఫషోడా గ్రామంలో ఫ్రెంచి సేనాని ఒక స్థావరాన్ని ఏర్పరచగా ఇంగ్లీషు సేనాని బలప్రయోగం తో అతన్ని ఖాళీ చేయించాడు. ఇది ఇంగ్లాండు - ఫ్రాన్సుల విరోధాన్ని పెంచింది.

6) టర్కీ సుల్తానుకు చెందిన ట్యునీసియాని ఆక్రమించాలని ఇటలీ తలపెట్టుకుండగా 1881 లో హఠాత్తుగా ఫ్రాన్సు దండెత్తి ట్యునీసియాను ఆక్రమించింది. ఫలితంగా ఇటలీ, ఫ్రాన్సులకు స్పర్థ ఏర్పడింది.

Q. "The decolonization led to the break-up of Empires" Refer page : 103

Ans: డీకలొనైజేషన్ సామ్రాజ్యాల విచ్ఛిన్నతకు దారి తీసింది. బ్రిటిష్ సామ్రాజ్యం డీకలొనైజేషన్ వల్ల స్వతంత్ర రాష్ట్రాలుగా విచ్ఛిన్నమయ్యింది. ఆసియా లో ఇండియా, శ్రీలంక, బర్మా, మలేషియా లాంటి దేశాలతో బ్రిటిష్ సామ్రాజ్యం అంతమయ్యింది.

ఆఫ్రికా లో : ఘనా, నైజీరియా, సియర్రా లియోన్, గాంబియా, ఉగాండా, టాంజానియా, జాంజిబార్, కెన్యా, జాంబియా, జింబాబ్వేలు స్వాతంత్ర్యం సంపాదించాయి; ఫలితంగా ఆఫ్రికా లో బ్రిటిష్ సామ్రాజ్యం అంతమయ్యింది.

ఫషోడా : ఫ్రెంచి కాప్టెన్ మార్చెండ్ కాంగోనది ప్రాంతంలో ఉండేవాడు. అతడు మూడు వేలమైళ్ళ సంపాదించడానికి కాంగోనది ముఖద్వారం నుండి బయలుదేరి నైలునది ప్రాంతానికి సుడాన్ లో ఫషోడా చేరి దానిని ఆక్రమించి పతాక ప్రాంతాన్ని కలిపి 1898 లో ఒక వేలు స్థావరాన్ని ఏర్పాటు చేశాడు. కాని ఆ ప్రాంతం తమదని ఈజిప్టు భాగమని ఈజిప్టులో ఉన్న ఆంగ్లేయులు వాదించారు. ఫ్రెంచి వారిని ఖాళీ చేయించాలని లేదా సైన్యాన్ని పంపారు. చివరికి ఫ్రెంచివారు సూడాన్ పై ఇంగ్లీషువారి ఆధిపత్యాన్ని గుర్తించారు.

Q. "The American Revolution was the work of a minority of the total population"

Ans: అమెరికా విప్లవం రెండు ఆదర్శాల కోసం పోరాడబడిన సంక్లిష్ట విప్లవం. అమెరికా ఆర్థిక అభివృద్ధి మీద బ్రిటిష్ మెర్కంటలిజం విధించిన నియంత్రణలకు ప్రతీకారంగా ప్లాంటర్లు, వర్తకులు చేసిన తిరుగుబాటు ఇది. దక్షిణాది ప్లాంటర్లు బ్రిటిష్ వర్తకులకు తాము చెల్లించాల్సిన బకాయిల భారం నుంచి తప్పించుకునేందుకు ఆశతో ఉన్నారు. అపలేచియన్ ప్రాంతం లాంటి పశ్చిమ భూముల్లో నివాసం ఏర్పరచుకుని స్థిరపడేందుకు గల నూతన అవకాశాలపై ఆశలతో ఉన్నారు.

బ్రిటిష్ వారి వర్తక నియంత్రణా వ్యవస్థ వల్ల వలస ఉత్పత్తి రంగంపై బ్రిటిష్ వారి నియంత్రణల వల్ల తమ వ్యాపార కార్యకలాపాల విస్తృతి నియంత్రించబడుతుందని ఉత్తరాది వర్తకులు భావించారు. అందువల్ల వీరు విప్లవించారు.

పట్టణ మెకానిక్కులు, కొందరు రైతులు విస్తృత ఆర్థిక అవకాశాలు మరియు రాజకీయ హక్కులు కోరుతూ తిరుగుబాటు చేశారు. సామ్రాజ్యవాద పాలక వర్గాల వారి ప్రత్యేక ప్రాధికారాలను అంతం చేసి రాజకీయ, ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని స్థాపించాలని వారు కోరుకున్నారు.

పాలక వర్గాల వారు అమెరికా లాంటి బ్రిటిష్ అధికారుల చేత లండన్ లాంటి బ్రిటిష్ పార్లమెంటు చేతా ముద్దులు పొందుతారు కాబట్టి

(×) కోసం చేసే పోరాటం గా కూడా మారింది.

అయితే ఈ అభిప్రాయాల్ని ప్రజలందరూ పంచుకోలేదు. శ్వేతజాతి మెజారిటీ రాజకీయాల్లో ఏ ఆసక్తి చూపలేదు. ధనికుల్లో చాలా మంది అప్పుడున్న పరిస్థితుల్లో సంతృప్తి గా ఉన్నారు పైగా ఎంతో బ్రిటిష్ నియంత్రణ కంటే అమెరికా ప్రజాస్వామ్యం రావడం పట్ల భయపడుతున్నారు.

వాస్తవంగా యుద్ధం సంభవించినప్పుడు అమెరికా ప్రజానీకం లో చాలా మంది ఏమీ పట్టనట్లుగా ఉన్నారు, కానీ ఇతరులు చాలా మంది బ్రిటిష్ ప్రభుత్వాన్ని చురుగ్గా సమర్థించారు.

దీన్ని బట్టి అమెరికా విప్లవం ఒక జాతి మొత్తం కొంభా లో మైనారిటీల చర్యయే అని తెలుస్తుంది.

(×) వలసపాలన నుంచి స్వయంపాలన కోసం చేసే పోరాటం ప్రజాస్వామ్యం కోసం చేసే పోరాటం గా కూడా పరిణమించింది.

Q4 "Fascism is both anti-individualist and anti-socialist"

Ans: వ్యక్తుల లేదా సమూహాల (groups) కోసం గాక ఫాసిజం సమగ్రత్వ రాజ్యానికి ఏమాత్రం లేదు ఇవ్వాడు. వ్యక్తి ఆసక్తులు రాజ్య ఆసక్తులతో ఏకీభవించిన నాడే వారితో వ్యక్తి గుర్తింపు పొందుతాడు. రాజ్యం లో లేకుండా అదే మార్గం లో అతను నడుచుకున్నప్పుడే వ్యక్తి గుర్తింప బడతాడు. రాజ్యం కాక ఇతర రాజకీయ, ఆర్థిక గ్రూపులు ఏవీ సహించబడవు. ఫాసిజం రాజ్యానికి సర్వవ్యాపకత్వ స్వభావాన్ని ఆపాదిస్తుంది. ముస్సోలిని మాటల్లో

"అంతా రాజ్యం లోనే, రాజ్యం వెలుపల ఏదీ లేదు రాజ్యానికి వ్యతిరేకంగా ఏదీ లేదు."

అదే సమయంలో ఫాసిజం మార్క్సిస్టు దృక్పథాన్ని వ్యతిరేకిస్తుంది. ఫాసిజం మార్క్సిస్టు సిద్ధాంతం పై రెండు విషయాల దృష్ట్యా గట్టిగా దెబ్బ తీస్తుంది.

1) ఫాసిజం చారిత్రక భౌతికవాద సిద్ధాంతాన్ని తిరస్కరించింది. చరిత్రని ఆర్థిక కారణాలు గాక రాజకీయ కారణాలు నడిపిస్తాయని ప్రకటించింది. ఉన్నత జీవితపు అన్ని విధాలైన ఆధ్యాత్మిక ప్రకటనలకు జీవాన్ని ఇచ్చేది రాజకీయ కారణాలే!

2) వర్గ పోరాట సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తుంది. ఫాసిజం అన్ని వర్గాలూ ఒకే జాతి గా కలిసి పోవాలని ఆర్థికంగా స్వావలంబన పొందాలని తలుస్తుంది.

ఈ వర్గాల విలీకరణ అనేది ఫాసిజు కార్పొరేట్ రాజ్యం లో సాధ్యపడుతుందని భావించింది. వైవిధ్య భరిత ఆసక్తులు ఈ కార్పొరేట్ రాజ్యం లో సమన్వయం పొంది సామరస్యం సాధించబడుతుందని ఫాసిజం చెప్తుంది.

సాంఘిక పరిణామం లోని ఏ దశ లో సంభవించినదైనా జాతీయతం ద్వారా పొందగల అనవు ఆర్థిక[3] వ్యాఖ్యానాన్ని (economic interpretation) కూడా ఫాసిజం తిరస్కరిస్తుంది

ఫాసిజం ఆర్థిక[4] జాతీయతను పట్ల విశ్వాసం మరియు మారిస్తుంది జాతీయతను వ్యతిరేకతల యొక్క సమ్మేళనం. ఆర్థిక జాతీయతం అనగా అంతర్జాతీయత పట్ల ఉండే తీవ్రమైన విరోధ భావన. కమ్యూనిజం 'ప్రపంచ కార్మికులారా ఏకంకండి' అంటూ ప్రవచించే అంతర్జాతీయ తత్వం కాబట్టి ఫాసిజం కమ్యూనిజాన్ని ఈ కోణం లో కూడా వ్యతిరేకిస్తుంది.

Q. "The Nationalist and American policies during the 2nd WW worked to the advantage of the Chinese Communists"

Ans: చాంగ్ కై షేక్ తనని గుడ్డిగా అనుసరించని రాజకీయ సంస్థలతో అధికారాన్ని పంచుకోవడానికి తిరస్కరించడంతో అతని రాజకీయ సమస్య మరింత తీవ్రమయ్యింది. <u>అందువల్ల చిన్న చైనీయుల పార్టీలు కమ్యూనిస్టుల వైపు ఆకర్షింపబడినాయి.</u> మైనారిటీ పార్టీల ఎడల చియాంగ్ అగాధమైన విధానం ఈ కాలం లో అమెరికా విధానం లాగ మరింత బలహీనతని సూచిస్తుంది.

చైనీయుల కమ్యూనిజం ను తప్పుగా అర్థం చేసుకుని ఒక వైపు, జపాన్ కి వ్యతిరేకంగా జరిగే యుద్ధం లో కమ్యూనిస్టు శక్తిని వాడుకోవాలనే దాని కోసం చేసిన ప్రయత్నం పొంది అమెరికా విధానం రెండు విషయం లో విఫలమైంది. జాతీయవాద ప్రభుత్వం అన్ని కమ్యూనిస్టేతర రాజకీయ పార్టీలను కలుపుకునేందుకు గాను సంస్కరించబడటం అనే విషయాన్ని కమ్యూనిస్టులతో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పరచడం అనే విషయం లో వేరు చేసి చూడటం లో అమెరికా విధానం విఫలమైంది.

ఫలితంగా అమెరికా నేతలందరూ రెండవ దానిపై అంటే కమ్యూనిస్టులతో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటు అనే దానిపై బలవంతం పెట్టిందే గాని

మొదటి దానిపై అటే కమ్యూనిస్టేతర దేశాలని కట్టు
దిట్టం పై ఒత్తిడి లేదు.

ఈ రెండు విధానాల్నీ వేరు చేయడం
లో అమెరికన్ల వైఫల్యం చియాంగ్ తన అనుమతిని తిరస్కరించడం
తాలూకు ని సరళీకరించడానికి తిరస్కరించడాన్ని ప్రత్యేకంగా
చెప్పుకోవడానికి అవకాశమిచ్చింది. ఇందుకోసం
కమ్యూనిస్టు ఉద్యమాల్ని నిశితంగా చూశాడు. అమెరికా
తన తాలూకు ని విమర్శించడం కమ్యూనిస్టులకి వరమైనది
-ని చెప్పాడు.

చియాంగ్ విధానం (అమెరికన్లు చియాంగ్ ని) ఇతర/
కమ్యూనిస్టేతర రాజకీయ పక్షాల నుంచి వేరు చేసింది.
అమెరికా పై ఆసక్తి గలిగిన వివిధ కమ్యూనిస్టేతర రాజకీయ
పార్టీలని చియాంగ్ ప్రత్యర్థిగా పరిగణించడంలా
నిర్లక్ష్యం చేశాడు. ఈ పార్టీలు అధికారాన్ని పంచుకోవడానికి
తమ ప్రభావాన్ని చూపగలగడానికి కృషి చేయడంలో
కూడా అమెరికా విధానం విఫలమైంది.

ఈ విధంగా జాతీయవాద, అమెరికన్
విధానాలు రెండూ చైనీస్ కమ్యూనిస్టుల కి మేలు
కలిగించేలా పని చేశాయి!

19Q. "The new line of regional contrasts lays not between Russia and Europe but between eastern and western Europe" vol. 6 vol. 6

page. 97 of this book

Ans: జర్మనీ విభజింపబడిన నాటి నుండి అక్కడ నాలుగు రాజ్యాల శక్తి పీఠాలు ఏర్పాటు చేయబడిన నాటి నుండి ప్రాంతీయ embargo సరిహద్దు భూమి అయిన రష్యాకి యూరోప్ కి మధ్యగాక తూర్పు, పశ్చిమ యూరోప్ కి మధ్య ఉన్నది. యుద్ధానంతరం అందరూ అంగీకరించిన ఏకైక అంశం — కొన్ని సంవత్సరాల పాటు జర్మనీ ని మిలిటరీ ఆక్రమణ క్రింద ఉంచడం.

ఈ విషయమై ప్రతి అగ్రరాజ్యానికి తన వాటా ని వేరు. ఎక్కువ కాలం పాలిస్తే ఆ రాజ్యం ఆ వాటా ని తన ప్రయోజనాల కోసం అంత ఎక్కువగా వాడుకోవచ్చు - ఫలితంగా తూర్పు - పశ్చిమాల మధ్య వైవిధ్యాన్ని పదును పెట్టవచ్చు.

ఈ టెండెన్సీ ని రెండు విషయాలు మరింత ముందుకు తీసుకెళ్లాయి.

1) యుద్ధం ముందరి జర్మన్- పోలర్ సరిహద్దు నదులకు తూర్పున ఉన్న జర్మనీ ని పోలాండ్ కి బదలాయించడం సరిహద్దు సమస్యలను ప్రత్యేకించి యూరోప్ లో మరింత గా తెచ్చిపెట్టుకుంది.

2) పాట్స్‌డాం ఒప్పందం ప్రతి ఆక్రమణ చేసిన రాజ్యానికి తన వాటా (ప్రాంతం) నుంచి తనకి కావాల్సిన యుద్ధ నష్ట పరిహారాన్ని తాను పొందవచ్చునని

చెప్పడం లో ప్రతి అగ్రరాజ్యానికి దాని వాటా కోర్కెక స్వభావాలలో లోనే బాంధ్యాల వత్తిడులు ఉంటుంది.

దీని ఫలితం గా concerted విధానం విచ్ఛిన్నమై separatist విధానాలు ఏర్పడిన వైరుధ్యాల కి దారి తీసింది. జర్మని తూర్పు-పశ్చిమాల మధ్య పోటీ కి వేదిక అయ్యింది. తూర్పుజర్మని రష్యా యొక్క ఇతర తూర్పు సామంతుల మాదిరి గానే చూడబడుతుంది.

తూర్పు యూరోప్ ఇప్పుడు పశ్చిమ యూరోప్ మొదలవుతున్న Elbe వద్ద కు చేరింది. విభజిత జర్మని ఇప్పుడు రష్యా-యూరోప్ (Divided Germany now straddled the new dividing line between Russia and Europe.)

"The Manchurian crisis decided the fate of the League of Nations."

Ans: "నానా జాతి సమితిని శాంతి కి ఒక సాధనం గా అసమర్థమైనదానిగా వెల్లడించిన మొదటి దేశం జపాన్."

1931 సెప్టెంబరు లో జపాన్ ఇంకా లీగ సభ్యదేశం గా ఉండగానే లీగ మరో సభ్యదేశం అయిన చైనా పై దాడి చేసింది. జపాన్ యొక్క దళాలకు (garrison) పట్టణమైన ముక్డెన్ సమీపం లోని దక్షిణ మంచూరియన్ రైలురోడ్ వద్ద జరిగిన మైనర బాంబు విస్ఫోటనం కారణం గా జపాన్ దాడి కి పూనుకుంది. జపాన్ సైన్యం దక్షిణ మంచూరియా లోని ప్రావిన్స్ స్థానాలని ఆక్రమించింది.

చైనా నానాజాతిసమితి కి అప్పీలు చేసుకుంది. ఆర్టికల్ 11 క్రింద యుద్ధం లేదా యుద్ధ భయం కలిగినప్పుడు లీగ దేశాల శాంతి కాపాడడానికి తెలివైన సమర్థమైన ఎలాంటి నిర్ణయాన్నైనా ఎలాంటి చర్యనైనా చేపట్టవచ్చు. లీగ కౌన్సిల్ ఇరుపక్షాల్ని కూడా వారి సైన్యాల్ని వారి వాస్తవ స్థానాలకి వెనక్కి తీసుకురావాలని అది ఎలాంటి శాంతి ఒప్పందానికైనా ముందుమాట లాంటిదని చెప్పింది.

లీగ మాటల్ని జపాన్ ఏ మాత్రం ఖాతరు చేయక మొత్తం మంచూరియా ఆక్రమణని పూర్తిగావించింది. 1932 లో దానికి మంచుకువో (Manchukuo) అనే కొత్త పేరు తో "స్వతంత్ర రాజ్" హోదా ఇచ్చింది.

లీగ్ మంచూరియా కి <u>లిట్టన్ కమిషన్</u>
పంపించింది. కమిషన్ తన నివేదిక లో జపాన్ చర్య
ని ఖండించింది, మంచుకుయొ సృష్టి ని జపాన్ చేతుల
తోలుబొమ్మ సృష్టి గా అభివర్ణించింది. లీగ్ ఈ నివేదిక
ని ఆమోదించింది. జపాన్ లీగ్ సభ్యత్వాన్ని
వదులుకుంటున్నట్లు నోటీసు ఇవ్వడం ద్వారా సమాధానం
చెప్పింది. ~~ఆలోగా~~ చైనీస్ ప్రావిన్సు ~~అయిన~~ Jehol
<u>జెహోల్</u> ఆక్రమణ పై ముందుకి సాగింది. 1935
అంతానికి జపాన్ <u>హోపెహ్</u>, <u>చహార్</u> ప్రావిన్సులపై
నియంత్రణ సంపాదించింది. తర్వాత <u>ఉత్తర చైనా</u>
లోకి చాలా దూరం ముందుకు దూసుకెళ్లింది.
లీగ ఏ చర్యా తీసుకోలేదు.

నానాజాతిసమితి మంచూరియా విషయం
లో ప్రదర్శించిన అసమర్థత, దాని క్రియారాహిత్యం
ఇలాంటి దురాక్రమణాల కొనసాగే పథకాలు రచిస్తున్న
యూరోపియన్ శక్తుల కి పూర్తి ప్రోత్సాహాన్ని అందించినట్లు
గా అయ్యింది.

(Q4) "The Technology and government policy were responsible for expansion in global markets."

Ans: టెక్నాలజీ మార్పులు, ప్రభుత్వ డిరెగ్యులేషన్ ఉత్పత్తి, వర్తకం, ఫైనాన్స్ లలో అంతర్జాతీయ నెట్‌వర్క్‌ల ఏర్పాటుకు అవకాశమిచ్చాయి! గ్లోబల్ ఉత్పత్తి నెట్‌వర్క్ సంస్థల్ని బహుళ జాతీయ సంస్థలుగా (MNCs) చెప్తుంది, ఇవి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సాధనాల్ని ఉత్పత్తి లో కొత్త టెక్నిక్‌లను వినియోగించి వాటి కార్యకలాపాల్ని ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేసేందుకు కృషి చేస్తున్నారు.

వర్తకం లో ప్రపంచ వ్యాప్తంగా వర్తకం చేయబడుతున్న వస్తువుల పరిమాణం, సేవల పరిమాణం వర్తక వేగం బాగా పెరగాయని వస్తువాణిజ్య గ్లోబలైజేషన్ వెల్లడిస్తుంది. దేశాల ఆర్థిక నిర్మాణం మీద వర్తక ప్రభావం గురించి వర్తకం చేసే సంస్థల బలం - లోటు గురించి, వర్తక భాగస్వాముల సంఖ్య భౌగోళికంగా వ్యాప్తి చెందడం గురించి చెబుతుంది.

ఫైనాన్సు లో గ్లోబలైజేషన్ కొత్త ఫైనాన్షియల్ సాధనాల ద్వారా ప్రపంచం లో ఎక్కడైనా విస్తృతంగా సేవల్ని అందుకోవడం, అప్పివ్వడం చేయడానికి అవకాశం కల్పిస్తుంది. మొత్తం మీద ఫైనాన్షియల్ గ్లోబలైజేషన్ అనేది పెరిగిన వేగం, పరిమాణం, భౌగోళిక వ్యాప్తి, అంతర్జాతీయ ఫైనాన్సు ప్రభావం లలో ఉండిందిగా కల్పిస్తుంది.

ఫైనాన్సు లో గ్లోబలైజేషన్ ఫలితంగా

ప్రాంతీయ కరెన్సీలు deterritorialized అవుతాయి. ఫలితంగా ప్రాంతీయ ప్రభుత్వాలు ఇకపై గ్లోబల్ మార్కెట్ స్థానం లో వాటి కరెన్సీల పై నియంత్రణ, ఉపయోగం/ వినియోగం/ పాలనం ల కోసం పోటీ పడాల్సి ఉంటుంది.

సాంకేతికంగా కాకుండా గ్లోబల్ మార్కెట్ల విస్తరణ ప్రభుత్వ విధానాల మీద కూడా ఆధారపడి ఉంటుంది. ఉదాహరణ కు 1970 లలో సాధ్యమైన ఫైనాన్సు గ్లోబలైజేషన్ పెరుగుదల అనేది ప్రభుత్వ నిర్ణయాల ఫలితమే! మార్కెట్ ఆపరేటర్లు & మరింత స్వాతంత్ర్యం ఇవ్వడం, రెండో ప్రపంచ యుద్ధానంతరపు కాపిటల్ నియంత్రణలని రద్దు చేయడం, మరింత సమర్థ కాపిటల్ నియంత్రణల్ని విధించడం నుండి దూరంగా ఉండాలన్న నిర్ణయం మొ॥ వాటి ద్వారా ప్రభుత్వ విధానాలు గ్లోబల్ మార్కెట్ల విస్తరణకి దోహదం చేస్తున్నాయి.

(Q) "The roots of the rise of Fascism lay in Peace Treaties."

Ans: ఇటలీ లో ఫాసిజం ఉదయించడం అనేది యుద్ధానంతర అసంతృప్తికి (1), బోల్షివిజం (2) వల్ల కలిగిన భయానికి ఆపాదించబడుతుంది. ఇది పాక్షిక సత్యం మాత్రమే! ఎందుకంటే 1919 - 22 లో దేశ ఆర్థిక వ్యవస్థ క్రమంగా మెరుగైంది, బోల్షివిజం పూర్తిగా ఓడింపబడింది.

అసలు కారణం — వెర్సయి ఒప్పందం లో ఇటలీ కి ఇచ్చిన భూభాగాలు తన ఇతర మిత్ర రాజ్యాలు పొందినవాటితో చూసినప్పుడు చాలా చాలా తక్కువ అని, ఇటలీ మిత్రరాజ్యాలచే మోసగింపబడిందన్న ఈ భావన ఇటాలియన్స్ లో తీవ్ర అసంతృప్తి రగిల్చి ఇటలీ ప్రభుత్వాన్ని బలహీనపర్చింది. యుగోస్లావియా, ఇటలీలు క్లెయిమ్ చేసిన ఫ్యూమె (Fiume) ఘర్షణ కి కేంద్రం అయింది.

ఒప్పందాల ప్రకారం ఇటాలియన్ ప్రభుత్వం తన సేనల్ని ఫ్యూమె నగరం వదిలి రావాల్సిందిగా ఆజ్ఞాపించింది. అప్పుడు ప్రముఖ కవి, ఇటాలియన్ కవి D'Annunzio 1919 లో దాన్ని బలవంతంగా ఆక్రమించాడు, అనేక నెలల ఆక్రమణ (occupation) తర్వాత మాత్రమే అతన్ని నగరం బయటకు లాగగలిగారు.

ఈ ఘటనల పట్ల వెల్లడైన ప్రతిస్పందనని ఫాసిస్టు పార్టీ వినియోగించుకుంది. ప్రభుత్వం విజయాన్ని mutilate చేసిందని విశ్వసించేలా బోధనలు చేసిన / పొందిన యుద్ధ వెటరన్స్ ని కొందర్ని

ఫాసిస్టు పార్టీ తిరుగుబాటు చేసింది. విజయ
ఫలాలు పట్ల సైనిక, రాజకీయ నాయకులలో కలిగిన
అసంతృప్తి ఫాసిస్టు ఉద్యమ మూలాన్ని ఏర్పరిచింది.

అయితే ఈ రాజకీయ అసంతృప్తి
క్రమంగా మరుగున పడి ఉండేదే! నాటున్న ప్రజాస్వామ్య
ఆనాటి వేరొ దారి స్థానం లో లేనటి ఉన్న ప్రభుత్వాల
కావాలనుకుంటున్న డైనమిక్ వ్యక్తిత్వం గల
గొప్ప నేత కనుక ఇటలీ లో లేనట్లైతే బహుశా
పై రాజకీయ అసంతృప్తి మరుగునపడి పోయేదేమో!

Index పల్లవి. ఆకుమారి

[illegible] [illegible]

~~Administrative History~~ : Peninsular India
Post-Mauryan period

~~శాతవాహనుల~~ పరిపాలన

సామ్రాజ్య పాలనలో శాతవాహనులు తొలిదశలో తమకు పూర్వమైన మౌర్యులను అనుసరించారని చరిత్రకారుల అభిప్రాయం సమంజసమైనదనవచ్చు. ~~[illegible]~~ మౌర్యుల వలెనే వీరు నిరాడంబరమైన 'రాజ' బిరుదు లో తృప్తి చెందారు. అలాగే ప్రాకృతాన్ని రాజ్య వ్యవహార భాషగా ఉపయోగించారు. కాని క్రమంగా తమదైన ప్రత్యేక పరిపాలనా విధానాన్ని అభివృద్ధి చేశారని నిస్సంశయంగా చెప్పవచ్చు.

శాతవాహన రాజులు వంశపారంపర్యాధికారంలో పరిపాలించారు. తండ్రి నుండి వారికి రాజ్యాధికారం సంక్రమించేది. శాతవాహన రాజుల మాతృ నామ సంజ్ఞలు మాతృస్వామ్య నిర్ణయ వ్యవస్థను సూచిస్తాయని ఆర్. ఎస్. శర్మ వంటి చరిత్రకారుల అభిప్రాయం సమర్థనీయం కాదు.

శాతవాహన రాజు నిరపేక్ష రాజరికాన్ని అనుసరించినట్లు భావించవచ్చు. నాసిక్ ప్రశస్తి గౌతమీపుత్రను అలౌకికమైన విశేషణాల్ని

అన్వయించడం వల్ల వీరు దైవదత్త రాజ్యాధికార సిద్ధాంతాన్ని అనుసరించారని లౌకికతత్వమైన వారుగా అభివర్ణించుకున్నారని స్పష్టమవుతుంది. వీరు అశ్వమేధ, రాజసూయాది వైదిక క్రతువులు కూడా జరిపారు.

రాజు చట్ట నిర్మాత కాడు. దేశంలో ఉన్న చట్టాలను, శాసనాలను, సాంప్రదాయాల్ని అమలు చేయవలసినవాడు. విదేశీ శత్రువుల నుండి అంతర్గత సంక్షోభాల నుండి ప్రజలను రక్షించువాడు.

శాతవాహన రాజ్యాధికారాలకి కొన్ని పరిమితులున్నాయి. సామంతులు, రాజప్రతినిధులుగా పాలించేవారు, భూదానాల్ని పొందిన వారు అంతర్గత పాలనలో చెప్పుకోదగ్గ స్వేచ్ఛననుభవించేవారు. సమాచార వ్యవస్థలు ప్రాథమిక దశలో ఉండడం వల్ల గ్రామాధికారులు కూడా గణనీయంగా అధికారం చెలాయించగలిగేవారు.

వాసిష్ఠీపుత్ర పులుమావి కాలం నాటి కార్లా గుహలయ శాసనం ద్వారా మహారథులు రాజు అనుమతి పొందకనే స్వేచ్ఛగా దానాలు చేసే అధికారం కలిగినవారని తెలుస్తుంది. [illegible] రాజాధికారం [illegible] ఏది [illegible] కాదు.

రథిక, భోజక తెగల నామాలని అశోకుని శాసనాల
ద్వారా తెలుస్తుంది. అందువల్ల మహారథికులు,
మహాభోజకులు తెగలకు చెందిన జనపదాలను
స్వపరిపాలనాధికారం లేని వంశపారంపర్యంగా
పరిపాలించే స్థానిక రాజులని చెప్పవచ్చు.

వీరు గాక రాజవంశీయులు రాజ
ప్రతినిధులుగా కొన్ని ప్రాంతాల్ని పరిపాలించేవారు.
వీరు స్వయంగా నాణేల్ని ముద్రించి విడుదల
చేసినట్లు తెలుస్తుంది. కనుక వీరు కొంతవరకైన స్వేచ్ఛ
స్వపరిపాలనాధికారాలను కలిగి ఉన్నట్లు చెప్పవచ్చు.

సామంతుల పాలన లేని జనపదాలు,
రాజ ప్రతినిధుల పాలన లేని ప్రాంతాలను మినహాయించి
తక్కిన సామ్రాజ్య భాగాల్ని గోవర్ధనాహార,
మామలాహార, సోపారాహార వంటి పేర్లతో
పరిపాలనా విభాగాలుగా ఏర్పరిచారు. వీటిని
"అమాత్యులు" నిర్వహించేవారు. ఈ "ఆహార" లను
ఇవి సార్వభౌముడు స్వయంగా పాలించే ప్రాంతాలు.

అమాత్య పదవులు వంశపారంపర్యంగా
వచ్చేవి కావు. రాజు వారిని నియమించడానికి
ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి బదిలీ
చేయడానికి పదవి నుండి తొలగించడానికి గాని

ప్రాప్త అధికారాన్ని కలిగి ఉండేవాడు. శాతవాహనుల నాసిక్ శాసనాల వల్ల కేవలం ఆరు సంవత్సరాల వ్యవధిలో గోవర్ధనాహారం పై ముగ్గురు అమాత్యులు పరిపాలకులు గా వ్యవహరించినట్లు తెలుస్తుంది.

అమాత్యులు నేటి ఐ.ఎ.ఎస్. అధికారుల వలె ఒక సాధారణ(General) ఉన్నతోద్యోగ వర్గం.

కాగా ప్రత్యేకమైన పరిపాలనా విభాగాల్ని నిర్వహించే ఉన్నతోద్యోగులు కొందరు శాసనాల ద్వారా తెలుస్తున్నారు. 'హేరణిక' ధనాగారాన్ని, 'భాండాగారిక' వాటిని నిర్వహించేవారు. 'మహాసేనాపతి' పదవి ఉన్నతశ్రేణి సేనా నాయకులందరికీ వాడేవారని అనిపిస్తుంది. 'లేఖకుడు' రాజాజ్ఞలను లిఖిత పూర్వకం గా సిద్ధం చేసేవాడు. 'నిబంధకారులు' రాజశాసనాల్ని భద్రపర్చేవారు. 'మహాతరక' రాజుకు ప్రత్యేక అంగరక్షకుడు, కార్యదర్శి. 'ప్రతీహారులు' రాజప్రసాదాన్ని రక్షించే సేనా నాయకులు. 'దూతకులు' రాజాజ్ఞల్ని చేరవేసేవారు. ~~రచ~~ అధికారులందరినీ 'రాజామాత్యుల' నే వర్గానికి చెందినట్లు నాసిక్ లోని భటుపాలిక వేసిన శాసనం తెల్పుతుంది.

రాజామాత్యుడు, భాండాగారికుడైన [illegible] భార్య గా ఆమె తనను చెప్పుకుంది.

రాజామాత్యులు ఇంద్రుని భార్యలంలా రాజు సన్నిధిలో ఉంటూ రాజుకు అంతరంగిక సలహాదార్లు గాను, వివిధ ఉన్నత పదవుల్లో ఉద్యోగించేవారని ఆచార్య మిరాశి పేర్కొన్నారు.

శాతవాహనుల పరిపాలనా విధానం లో కొన్ని సైనిక భూస్వామ్య లక్షణాలు కన్పిస్తాయి. రాష్ట్రాల గవర్నర్లు గా శాతవాహనులు సామంతులనే నియమించేవారని గమనించదగింది. దక్కన్ లోని విశాలమైన అటవీ ప్రాంతాలు కప్పబడి ఉండడం, అరణ్య ప్రాంతాలు ఉండటం పోవడం చేత ప్రజల్ని రక్షించాల్సిన అవసరం ఉండేది. మిలిటరీ పాలన కింద ఉంచాల్సిన అవసరం ఉండేది.

గ్రామీణ పాలన 'గౌల్మికుల' చేతిలో ఉండేది. వీరు కూడా సైనికాధికారులే. తొమ్మిది రథాలూ, తొమ్మిది ఏనుగులూ, 25 గుర్రాలూ, 45 మంది కాల్బలమూ గల సైనిక పటాలానికి అధికారిని 'గౌల్మికుడు' అనేవారు. అలా గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు సైనికాధికారులనే నియమించేవారు.

వీరి శాసనాల్లో ఎక్కువగా కన్పించే "కటకం"

"స్కంధావారం" అనే పదాలు కాకతీయుల
వారి సైనిక స్వభావాన్ని తెలియజేస్తాయి.
అవి రాజు ఉన్నంత వరకూ పరిపాలనా కేంద్రాలుగా
పనిచేసే సైనిక స్థావరాలు మాత్రమే.

బ్రాహ్మణులకి, బౌద్ధ సన్యాసులకి
సుంకాలు చెల్లించనవసరం లేని భూదానాలు
చేసేవారు. కాకతీయుల సామ్రాజ్యంలో ఈ గ్రామాలు
స్వతంత్ర ద్వీపాలుగా ఉండేవి.

మొత్తం మీద కాకతీయుల యుగం
లో పరిపాలనా యంత్రాంగం చాలా నిరాడంబరం
గానూ క్లిష్టం గానూ ఉండేదని చెప్పవచ్చు.

కాకతీయుల నగరాలు, గ్రామాల
పాలన లో <u>వర్తకుల శ్రేణులు</u> ప్రముఖ పాత్ర
పోషించేవి. భట్టిప్రోలు శాసనం ద్వారా "నిగమసభ"
నగర కార్పొరేషన్ గా ఉండేదని తెలుస్తుంది. దీని ద్వారా
నగరాల్లో ఒక రకమైన మున్సిపల్ పాలన ఉండేదని
చెప్పవచ్చు.

తాము చేసే సేవలకు ప్రభుత్వోద్యోగులు
భూములు గాని ధనాలు గాని ప్రతిఫలంగా స్వీకరించే
పద్ధతి ఈ కాలం లో కానరాదు. సర్వసాధారణంగా
నగదు రూపంలోనే వారికి ప్రతిఫలం దక్కి ఉండవచ్చు.

శాతవాహనుల కాలంలో నాణేలు విస్తృతంగా వాడబడుతుండేవి.

రాజ్యవ్యవస్థకు చెందే ప్రధానాదాయ భూములు (సీత) విరివిగా ఉండేవని చెప్పవచ్చు. భూమిపై యాజమాన్య హక్కు గలవారు 'భోగ' శిస్తును 'దేయ' (ధన) రూపంలో చెల్లించేవారు. కాగా రాజుగారి భూముల్లో సాగుచేసుకునేవారు 'భాగ' శిస్తును 'మేయ' (ధాన్య) రూపంలో చెల్లించేవారు.

భూమిపై శిస్తు గాక గ్రామీణ వృత్తులు, కళలు, పరిశ్రమల పనివారు ధన రూపంలో చెల్లించే 'కారుకర' ముఖ్య ఆదాయం. ఎగుమతి, దిగుమతి సుంకాలు అధిక మొత్తాల అందించాయి. గనులు, ఉప్పు తయారీపై రాజ్యం హక్కు కలిగి వాటి వద్ద సుంకాలు వసూలు చేసేది.

Political history → Open Uni page: 133.

29.5.04

Chapter - 6

Q: Teachings of Buddha :

జ: పు.సం: 48 (M.A [illegible] చరిత్ర P.G series.

Q: Teachings of Mahaveera :

జ: పు.సం. 56 భారతదేశ చరిత్ర తెలుగు అకాడమి [illegible]

"Protestantism contributed substantially to the rise of Capitalism"

కాపిటలిజం స్వైరత్వం (అంటే) అధిక & త్వరితంగా ఆర్థిక లాభాల కోసం బలమైన ఆశ — ఇది 16 వ శతాబ్దంలో వేగంగా ఎదుగుతుంది. ~~ఇది మత సంస్కరణ ఉత్పత్తిలో సహాయం చేయగా~~ మత సంస్కరణ దాని వృద్ధిని వేగవంతం చేసింది.

సంపద & కొత్త వనరుల్ని పొందాలని తీవ్ర ఆశలో ఉన్న రాజులు, భూస్వాములు కాథలిక్ చర్చి పెద్ద పెద్ద ఎస్టేట్లను ఆక్రమించుకోవచ్చున్న లూథర్, హెన్రీ VIII తదితర సంస్కర్తల మాటలచే బాగా ఆనందించారు. జర్మన్ రాకుమారుల్ని రైతుల్ని చర్చి భూముల్ని స్వాధీనం చేసుకోవడానికి లూథర్ ప్రోత్సహించాడు. హెన్రీ VIII కేవలం మత పన్నుల్ని తాను పొందడమే గాక చర్చిల సంపదని కూడా ఆస్తిని స్వాధీనం చేసుకున్నాడు.

'వడ్డీ' ని వసూలు చేయడాన్ని కాథలిక్ చర్చి అన్యాయంగా నిందిస్తుందని, ఓల్డ్ టెస్టమెంట్ లో దానిపై ఉన్న నిషేధాన్ని అక్షరశః పాటించరాదని 'వడ్డీ' సేకరణ అన్నది వృత్తి గా వ్యక్తి తన ఆత్మ ఆధారంగా నిర్ణయించుకోవాల్సిన అంశమని కాల్విన్ చెప్పడం బ్యాంకర్లకి, ఉత్పత్తిదారులకి, వర్తకులకి ఆనందాన్నిచ్చింది.

జర్మనీ, నెదర్లాండ్స్, ఫ్రాన్స్, ఇంగ్లాండ్ లలో ఆర్థిక కాపిటలిజం క్రమంగా ఎదుగుతూ ఉండడం తో ఈ దేశ మధ్యతరగతి ప్రజల్లో నాషనలిజం బాగా పెరగసాగింది. ఎక్కడైతే లూథరనిజం, ఆంగ్లికనిజం అవలంబించారో ఆ ప్రాంతాల్లో నాబిలిటీ వారి సంపదని, సాంఘిక హోదాని పెంపొందించుకోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఉత్తర జర్మనీ, స్కాండినేవియా, ఇంగ్లాండ్ లలో పెరుగు భూస్వాములు చర్చిల భూముల్ని స్వాధీనం చేసుకోవడం లో వారు వారి స్వభాగాలలో వాటాలు పంచుకున్నారు, ఫలితంగా తర్వాత కూడా శతాబ్దాలు భూ అరిస్టోక్రసీ గా వారు ఆర్థిక, సాంఘిక సుప్రమసీ చెలాయించారు.

ఈ విధంగా రిఫార్మేషన్ ఏకకాలంలో ఆధునిక కాపిటలిజం ఎదగడానికి ఒక వైపు కారణం మరొక వైపు అది దాని ఫలితం కూడా అయ్యింది. ఒక కారణంగా ప్రొటెస్టెంటిజం ~~కాపిటలిజం~~ చర్చి భూముల్ని స్వాధీనం చేసుకోవడానికి బాటలు పరిచింది. చర్చి భూముల ఉత్పత్తి లాభదాయకమైన ఉత్పాదక కార్యకలాపాలకి వినియోగించబడింది, దీని ఫలితం గా ఆధునిక కాపిటలిజం జనించింది.

Q. "The characteristic motive of this period (1830 - 1871) was not so much Liberalism as Nationalism".

Ans: ఐరోపా లో 1815 నుండి 1830 వరకు మెటర్నిక్ ప్రతిఘాత సనాతన వాదం రాజ్యమేలింది. అయితే 1830 విప్లవం ద్వారా ఉదార వాదం కొంత విజయం సాధించింది. స్పెయిన్, పోర్చుగల్ లలో రాజులు ఉదారవాద సంస్కరణలు (1830 విప్లవం వల్ల) ప్రవేశ పెట్టక తప్పలేదు. ఫ్రాన్స్ లో లూయీ ఫిలిప్ ఉదార వాద సంస్కరణలు ప్రవేశ పెట్టాడు. 1848 విప్లవం తర్వాత ఐరోపాలో ఉదార వాదం మరింత బలపడింది, మెటర్నిక్ సనాతన వాదం అంతమైంది. ఆస్ట్రియా, ప్రష్యా లలో ఉదారవాద సంస్కరణలు ప్రవేశ పెట్టబడ్డాయి.

కాని ఈ కాలం (1830 - 1871) లో జాతీయ వాదం ప్రజాస్వామ్యం, ఉదార వాదం లతో సహ జీవనం చేసినప్పటికీ వాటి కన్నా చాలా చాలా తీవ్రంగా ఉండడం స్పష్టంగా కన్పిస్తుంది. ఫ్రెంచి విప్లవం, నెపోలియన్ ఆక్రమణల వల్ల ఐరోపా లో జాతీయభావం ప్రబలింది. 1800 నుండి 1850 వరకు జాతీయ భావం అంటే తమ జాతి పట్ల గట్టి విధేయత, విదేశీ ఆధిపత్యం నుంచి విముక్తి కై ఉద్యమం. కాని 1850 తర్వాత జాతీయత తీవ్రమై జాతి గౌరవం, జాతి ఆధిక్యత తమ జాతే అత్యున్నతమైనది లాంటి భావాలకు తావిచ్చింది.

1850-70 మధ్యకాలం లో ఐరోపా చరిత్రలో అతి ముఖ్య ఘటనలు గా చెప్పబడే ఇటలీ, జర్మనీల ఏకీకరణను ప్రేరేపించబడింది జాతీయతా భావం చేతనే.

ద్వీపకల్ప యుద్ధం స్పెయిన్ లో జాతీయభావాన్ని కలిగించింది.

నెపోలియన్ చర్యల కారణంగా పోలాండ్ లో కలిగిన జాతీయభావం పోలాండ్ జాతీయ నేతలు, ప్రోత్సాహంతో సాంఘికపరంగా దాదాపు ఒక శతాబ్దం పాటు వారి జాతీయతా పట్టుదల, తపన అలాగే కలిగాయి.

ఈ కాలం లో తాత్త్వికులు, మేధావులు కూడా జాతీయ భావాన్ని ప్రచారం చేశారు. రిసార్జిమెంటో ఉద్యమం ఇటాలియన్ జాతీయత ని ప్రేరేపించింది. కాగా ఫిచె (Fichte) వంటి జర్మన్ తత్త్వవేత్తలు, బెర్లిన్ విశ్వవిద్యాలయం జర్మన్ జాతీయత ని ప్రోత్సహించాయి.

జర్మనీ, ఇటలీ లంత తీవ్రంగా కాకపోయినా స్పెయిన్, పోలాండ్, రష్యా, బెల్జియం లలో కూడా జాతీయ భావం కలుగుతుంది. మొదట్లో జాతీయ భావం విదేశీ పెత్తనానికి వారి అణిచివేత చర్యలకి నిరసన భావం నుంచి జనించింది.

Q. "Rousseau's political philosophy contains the seeds of Socialism, Absolutism & Democracy"

Ans: రూసో తన కాలం నాటి సమాజ సమస్యల కంటే సామాన్య ప్రజల స్వేచ్ఛ, సమానత్వాల పట్ల అధిక శ్రద్ధ కనబరిచాడు. మానవ సమాజం లో బాధల కు మూల కారణం గా ప్రైవేటు ఆస్తి ఏర్పడడాన్ని రూసో పేర్కొన్నాడు.

సమానత్వం, ప్రజా సార్వభౌమత్వం లపై రూసో భావాలు నాటి వ్యవస్థ ని వ్యతిరేకించే మితవాదులకూ విప్లవకారులకూ కూడా నచ్చాయి. మెజారిటీ పాలన అనే ఆధునిక భావన కు నిజమైన ప్రేరణ అందించింది రూసో రాజకీయ తాత్వికతే.

ఈ రూసో "సోషల్ కాంట్రాక్ట్" గ్రంథంలో ప్రభుత్వం ఒక ఒప్పందం ఫలితమని, ప్రజలే సార్వభౌములని వారు కొన్ని అధికారాలను పాలకులకు ఇస్తారని, పాలకులు తమ విధులను సక్రమంగా నిర్వహించక పోతే బాధ్యులను చేస్తే వారిని తొలగించే అధికారం ప్రజలకు ఉందని చెప్పాడు. రాజుల అధికారాలు ప్రజలు ఇచ్చినవే కాని భగవంతుడు ప్రసాదించినవి కావు అందువల్ల రాజు ప్రజలకే బాధ్యుడని చెప్పాడు. రూసో ఊహించిన నూతన సామాజిక వ్యవస్థ లో వ్యక్తి తన శక్తిని, దేహాన్ని/ సార్వభౌమ జనేచ్ఛ (General Will) కి అర్పణం చేస్తాడని చెప్పాడు. ఈ భావాల్లో ప్రజాస్వామ్య భావ బీజాలు కన్పిస్తాయి, మెజారిటీ పాలన భావాలు గోచరిస్తాయి.

వ్యక్తి సమాజ శ్రేయస్సుకు కృషి చేయడాన్ని,
సామ్యవాదం అభిలషిస్తుంది. రూసో 'సామాజిక ఒడంబడిక'
లో ప్రతి వ్యక్తి అందరితో, అందరూ ప్రతి వ్యక్తితో ఒడంబడిక
చేసుకోవాలని, ప్రతివ్యక్తి తనహక్కులను సంఘానికి సమర్పించుకో-
-వాలని చెప్పాడు. వ్యక్తి ఇచ్ఛలను అందరు వ్యక్తుల సామూహికంగా
సంఘపరం చేయాలని చెప్పాడు. ప్రతి వ్యక్తి సమాజ శ్రేయస్సు
కోసం తన సర్వహక్కులూ వదులుకొని వ్యక్తిగతంగా
పోగొట్టుకున్న దాన్ని సమాజపరంగా పొందగలడు. అంటే సమాజం
అంతటికీ మంచి జరిగినప్పుడు వ్యక్తి కూడా ప్రయోజనం
పొందుతాడు. ఈ విధంగా రూసో భావాల్లో సామ్యవాదం
బీజాలు కన్పిస్తాయి.

వ్యక్తి ప్రయోజనాన్ని మాత్రమే కోరేది వ్యక్తిఇచ్ఛ
భిన్నంగా సంఘ సంక్షేమాన్ని కాంక్షించేది జనేచ్ఛ (General
will). జనేచ్ఛకు సంపూర్ణ సార్వభౌమాధికారం ఉంటుంది అని
రూసో చెప్పాడు. ఈ అధికారం అపరిమితం, అవిభాజ్యం,
అనన్య సంక్రామకం. జనేచ్ఛ ఎవరికైనా శాసించగలదు. దీన్ని
ఎవరైనా ఉల్లంఘించినట్లైతే జనేచ్ఛ తన ఉన్నతాధికారంతో ఆ వ్యక్తిని
బలవంతంగా శిక్షిస్తుంది. అన్ని చట్టాలకూ మూలాధారం జనేచ్ఛ.
రూసో చెప్పిన జనేచ్ఛ ప్రజలందరి ఇచ్ఛ కంటే భిన్నమైంది
కావొచ్చు. ప్రజలందరి సామూహిక ఆసక్తిని జనేచ్ఛ
ప్రతిబింబిస్తే ప్రజలందరి ప్రత్యేక వ్యక్తిగత ఇచ్ఛలు
కలిపి ప్రజలందరి ఇచ్ఛ కావచ్చు. అందువల్ల జనేచ్ఛ
సదా ప్రజాహితాన్ని కోరుతుంది, అలా ప్రజాహితాన్ని
కోరనప్పుడు అది జనేచ్ఛ కాదు. అందువల్లనే

జనేచ్ఛ తప్పు చేయదు, అది ఎప్పుడూ సరైనదే. అందుకే జనేచ్ఛ కి రాజ్యం లోని ఏ వ్యక్తి ఎదురు చెప్పడానికి వీల్లేదు. రూసో యొక్క ఈ భావాల్లో <u>Absolutism కి బీజాలు గోచరిస్తాయి.</u>

Q. "The Renaissance was the discovery of the world and of man." (Mukherjee p. 6&7)

Ans: పునరుజ్జీవనం అంటే క్లాసికల్ వేదా గ్రీకో-రోమన్ సంస్కృతి యొక్క పునరుద్ధరణ. ఇది శాస్త్రీయ, భావజాల పరమైన విప్లవం. మధ్యయుగ అంతం ఆధునిక యుగ ఆరంభం లలో ఉన్న అన్ని రకాల మేధో, సాహిత్య, కళా, శాస్త్ర పరం గా వ్యక్తి మానసిక పరిధి ని విస్తృతం చేసే రీతి లో తలెత్తిన భావజాల విప్లవం ఈ పునరుజ్జీవనం.

మధ్యయుగం లో పోపు తో సర్వం-అన్ని కళా సాహిత్యాలు శాస్త్రీయాలు అంతా మతం (క్రైస్తవం) చుట్టూనే భ్రమించేవి. ఆ స్థితి నుంచి బయటపడి 'తార్కిక ప్రపంచం', 'వ్యక్తి' కి అగ్రస్థానాన్ని ఇస్తూ అన్ని కళలూ సాహిత్యం సరికొత్త గా రూపు దిద్దుకోడం పునరుజ్జీవనోద్యమం లో జరిగింది.

ఉదాహరణకు 16 వ శతాబ్దం నాటికి యూరోపియన్లు క్లాసిక్స్ చదవడం బాగా పెరిగింది. అలా చదవడం అవి వాటిలో మతేతర వేదా లౌకికం గా ప్రాముఖ్యం కలిగినవి కావడం వల్ల కాదు. అవి బాగా తీవ్రంగా ఆసక్తి గొల్పేవి, ఆనందించదగ్గవి, వాటి విషయం రెచ్చగొట్టేది గా ఉండి వాటి రూపం సులభసాధ్యం గా ఉండడం వల్లనే వాటిని చదివేవారు. అదీగాక

ముఖ్యంగా క్లాసికల్ మనిషితో మనిషికి సంబంధించిన అన్ని కార్యకలాపాలతో వ్యవహరిస్తుంది.

పునరుజ్జీవన ఫలితాల్లో ఒక ముఖ్యమైంది హ్యూమనిజం. హ్యూమనిజం అనేది మనిషి మీదా అతను నివసించే భౌతిక ప్రపంచం మీదా ప్రధానంగా తన ఆసక్తి నంతా కేంద్రీకరించే మేధో ఉద్యమం. ఇది మనిషి యొక్క భౌతిక, సాంఘిక, ఆర్థిక, రాజకీయ ఆసక్తుల్ని నొక్కి చెప్తుంది. చిత్రకళా రంగం లో మత విషయాల బదులు (మానవ శారీరక సౌందర్యం) మాంసం మీద చిత్రాలు వెలువడడం హ్యూమనిజం వల్లే. సాహిత్యం లో మానవ సమస్యలు ప్రాధాన్యత వహించాయి, బొకాషియో 'డికామెరాన్' ఎరాస్మస్ 'ప్రెయిజ్ ఆఫ్ ఫాలీ' పెట్రార్క్ రచనలు ఇందుకు చక్కటి నిదర్శనాలు. ఇక వాస్తు లో కూడా మతేతర సెంటిమెంటు వాటి లౌకిక భావాలు చోటుచేసుకున్నాయి.

పునరుజ్జీవన సాహిత్యం లో మనిషి గురించి మనిషి తో సంబంధం గల సమస్తం గురించి రాసేవారు. లౌకికత్వం (World), వ్యక్తిగత వాదం (Man) ఈ కాలం నాటి రచనల్లో ముఖ్య పాత్ర వహించాయి. పెట్రార్క్ రచనలు మనిషి జీవితానికి చెందిన ఆర్థిక, సాంఘిక, రాజకీయ అంశాల గురించి వ్యవహరిస్తాయి.

పునరుజ్జీవనం థియాలజీ, స్కొలాస్టిక్ థియాలజీ నుంచి స్పష్టంగా వేరు పడి భిన్న మార్గాన్ని చూపింది. పునరుజ్జీవనం మానవతావాద, స్వేచ్ఛ,

ప్రకృతి కి అతీతమైన విషయాల్ని తిరస్కరించింది. ఒకరు దేవుడి కోసం తమ కోసం కాక తమ తోటి వారి కోసం ఉన్నా ఎప్పుడూ చూడరాదని పునరుజ్జీవనం చెప్పింది.

అందుకే "పునరుజ్జీవనం అంటే మనిషి భౌతిక ప్రపంచాన్ని ఆవిష్కరించడం" అని అంటారు.

క్లాసిక్స్ చదవడం వల్ల వ్యక్తులు పాతిపెట్టబడ్డ కొత్త నిర్మాణాత్మక ప్రపంచాన్ని, జీవితపు ఆలోచనా ధోరణుల్ని తెలుసుకోగలిగారు. ఈ కొత్తగా నేర్చుకున్న భావాలు మనిషి జిజ్ఞాస ని రేకెత్తించాయి. వారికి జీవితం మీద విశాలమైన స్వేచ్ఛా దృక్పథం ఏర్పడేలా ఈ భావాలు వారి మెదడుని సరళీకరించాయి. మధ్యయుగపు అధికారాన్ని ప్రశ్నించకుండా గుడ్డి గా విధేయతని చూపడం అనే ధోరణి నుంచి మనుషుల్ని బయటు పడేసి వారిలో విమర్శనాత్మక ధోరణి ని, పరిశీలనాత్మక అన్వేషణాత్మక ధోరణిని అలవర్చింది. మధ్యయుగ ఆదర్శమైన ఆత్మ అణచివేత (self-repression) ని ఆధునిక చైతన్యానికి ఆదర్శమైన వ్యక్తి ఒగ్గలో, ఇండివిడ్యువాలిటీ ల యొక్క తీవ్ర ప్రకటన తో స్థానభ్రంశం చెందించింది.

అందుకే పునరుజ్జీవనాన్ని "ప్రపంచం, మనిషి యొక్క ఆవిష్కరణ" అంటూ అంటారు.

పునరుజ్జీవనమే పదార్థాన్ని భౌతిక ప్రపంచాన్ని కొత్తగా ఆవిష్కరించింది. పునరుజ్జీవనకాలం మనిషి తనలో అంతర్గతంగా ఉన్న మనిషిని కొత్తగా ఆవిష్కరించింది.

Q. "Italy became the cradle of Renaissance" Explain. (Gopal Reddy p. 1)

Ans: పునరుజ్జీవనానికి ఇటలీ పుట్టిల్లు అయింది. దీనికి అనేక కారణాలు ఉన్నాయి.

(1) కాన్‌స్టాంటినోపిల్ పతనం (1453 A.D.)

టర్కులు కాన్‌స్టాంటినోపిల్ ను జయించిన పిదప అవలంబించిన మతపర హింస కారణంగా అచటి మేధావులు, శిల్పులు, వాస్తు శిల్పులు, చిత్రకారులు మొ॥ వారంతా భద్రత గల ప్రాంతాలకి వలస పోవలసివచ్చారు. అలా అచటి వారంతా ఇటలీ కే వలస రావడం యాదృచ్ఛికమే అయినా అదే ఇటలీ ని పునరుజ్జీవనానికి పుట్టిల్లు చేసింది.

(2) ఇటాలియన్ల ఆదరణ

ఇటలీ లోని పోపులు, రాజులు, వర్తకులు, ధనికులు, కళాసాహిత్య ప్రేమికులు వలస వచ్చిన కళాకారుల్ని ఆదరించడం లో పరస్పరం పోటీ పడ్డారు.

(3) క్లాసికల్ సంస్కృతి తో ఇటలీ అనుబంధం

గ్రీకు - రోమన సంస్కృతికి వాస్తవానికి ఇటలీ జన్మస్థానం, ప్రాచీన కాలం లో అది ఇటలీ లోనే విలసిల్లింది. మధ్యయుగాలలో అది మతం వల్ల నిర్లక్ష్యం చేయబడింది. ఇటలీ కి క్లాసికల్ సంస్కృతి తో ఉన్న ఈ గాఢమయిన సంబంధాలే దాన్ని పునరుజ్జీవనానికి పుట్టిల్లు చేశాయి. యూరోప్ లోని ఇతర దేశాల కి ఈ అనుబంధం లేదు.

(4) ఇటాలియన్ మాన్యుమెంట్స్

ఇటలీ లో పాగన్ ప్రాచీనత కు చెందిన మాన్యుమెంట్స్ విరివిగా ఉన్నాయి. ఇవి గ్రీకు-రోమన్

లేదా క్లాసికల్ వాస్తుకళా-కళా రీతులకి ప్రాముఖ్యం వచ్చాయి. ఇవి పూర్తి లౌకికమైనవి, ఘనమైన కళాపాటవం గలవి. ఇవి కాన్స్టాంటినోపిల్ నుంచి వలస వచ్చిన కళాకారులకి బాగా స్ఫూర్తినిచ్చాయి. ఇటలీ లో పునరుజ్జీవాన్ని ఈ మాన్యుమెంట్స్ బాగా ప్రోత్సహించాయి. (×)

(5) క్రూసేడులు

ఈ మతయుద్ధాలు మెంటల్ బెరియర్స్ ని ఛేదించి మనిషి ఆత్మన్యూనతా స్థానం ఆక్రమించే నూతన జీవితాన్ని ప్రేమించే తత్వాన్ని రగిలించాయి. ఇవి మానసిక పరిధుల్ని విస్తరించి మేధా ఉద్యమాన్ని మేల్కొల్పేందుకు సాయపడ్డాయి.

(6) ఇటలీ సమాజం

ఇటలీ లో మధ్యయుగ లక్షణాలు లేకపోవడం, లౌకిక, ప్రజాస్వామ్య చైతన్య భావాలు ఇటాలియన్ ప్రజా నగరాల్లో విహరించడం అర్థికి వలస వచ్చిన కళాకారులు తమ తమ సృజనాత్మకతని స్వేచ్ఛగా వెదజల్లేందుకు దోహదం చేసింది.

(×) ఈ మాన్యుమెంట్స్ ని చూసిన ఇటాలియన్లు తమ వైభవోపేత గతం గతాన్ని దాని గొప్పదనం స్మరణకు వచ్చి వెను వెంటనే తమ పాగన్ (pagan) సంస్కృతి, నాగరికతల్ని పునరుద్ధరించాలన్న తమ బాధ్యతతో చాలా ప్రేరేపితులై పునరుజ్జీవనానికి దోహదం చేశారు.

Q. "Renaissance was manifested in an interest in the past and a desire for understanding the present."

Ans: పునరుజ్జీవనం క్రీ.శ. 13 వ శతాబ్దం లో యూరోపియన్ మధ్యయుగాలు చీకటికాలం గా నిర్లక్ష్యం చేయబడిన పాగన్ ప్రాచీనత కు చెందిన గ్రీకు-రోమన్ సంస్కృతి పట్ల ఆదరణ చూపడం తో మొదలైంది.

పునరుజ్జీవనం అంటేనే ప్రాచీన గ్రీకు-రోమన్ క్లాసికల్ సంస్కృతి ని పునరుద్ధరించడం. అందువల్లే సమాజం గానే ఇది గతం మీద ఆసక్తి ప్రదర్శించినట్లే. కళా ఖండాలనదగిన ప్రాచీన గ్రీకు, లాటిన్ సాహిత్య గ్రంథాల్ని ఆదరం తో చదవడం చేశారు. పునరుజ్జీవనం విశాలి ప్రాచీన నాగరికత యొక్క అన్ని రూపాల్ని పొగడడం చేసింది. అలాగే లలితకళల్ని జీవన విధానాల్ని క్లాసికల్ మోడల్స్ ఆధారం గా రూపొందించ చేయడానికి ప్రయత్నపూర్వకంగా కృషి చేయడం చేశారు. ఇందులో "మధ్యయుగ" భావాల పై ద్వేషం తో చేయడమనే దృక్పథం ఉంది.

పెట్రార్క్ కు ప్రాచీన లాటిన్ సాహిత్యం మీద ఉన్న జిజ్ఞాస సహదేశస్థుడు బొక్కాషియో కు కూడా బాగా ఉంది. ఇటలీ లో 15 వ శతాబ్దం లో గ్రీకు లాటిన్ క్లాసిక్స్ మీద మోజు, ఆసక్తి పతాక స్థాయి కి చేరుకుంది. 17 వ శతాబ్దానికి ఈ క్లాసిక్స్ పఠన ఆసక్తి మొత్తం క్రైస్తవ రాజ్యాలన్నింటికీ వ్యాపించింది.

క్లాసిక్స్ పఠనం 'న్యూ లెర్నింగ్' వల్ల క్లాసిసిజం వృద్ధి చెందింది. ప్రాచీన గ్రీకు-రోమన్ నాగరికతే ప్రపంచం లో నభూతో న భవిష్యతి అని తలచి సమకాలీన సమస్త కళలని ఆ ప్రాచీన క్లాసికల్ శైలి లో మలచడం ఆరంభించారు.

'న్యూ లెర్నింగ్' మేధోపరమైన జిజ్ఞాసని విమర్శనాత్మక దృక్పథాన్ని పెంచింది/ రగిలించింది. ప్రాచీన ప్రతులని సేకరించడం ప్రతిదాన్ని సాక్ష్యాలతో గా పరిశోధించడం పెరిగాయి/ అలవడింది.

'న్యూ లెర్నింగ్' లో ఈ గతం మీద ఆసక్తి ఆ గతం లోని విలువైన అంశాల్ని క్షుణ్ణంగా వాటిని సమకాలీన అంశాల్ని, పరిస్థితుల్ని అర్థం చేసుకోవడానికి తోడ్పడింది. ప్రాచీన నాగరికత లో వారికి లౌకికతత్వం, భౌతిక విషయ ప్రాధాన్యం, కళని కళాత్మక సౌందర్యం కోసం ఆరాధించడం వంటివి కన్పించాయి. మధ్యయుగం లో ఇవన్నీ మతం మాటున అణచివేయబడి విద్య, కళలు, మానవ ఆలోచనా శక్తి సర్వం మతాధికారాలకి బానిసలైపోయాయి. ఈ 'న్యూ లెర్నింగ్' ఫలితంగా పునరుజ్జీవనం వల్ల తిరిగి ఆ ప్రాచీన సంస్కృతి లోని లౌకికతత్వం, మనిషి కి ప్రాధాన్యాన్ని ఇవ్వడం, అధికారాన్ని గుడ్డిగా అనుసరించడం

కాకుండా అక్రమాల్ని, అవినీతిని, లంచాల్ని
ధైర్యంగా ఎదిరించడం, ప్రశ్నించడం మొదలైనవి
చేసేందుకు పునరుజ్జీవనం తోడ్పడింది. అంటే
ప్రస్తుతాన్ని గతం లోని ఉత్తమ విలువలుగా
అర్థం చేసుకొనేందుకు ప్రయత్నించడం కూడ
పునరుజ్జీవనంలో ఉంది. ఫలితం గానే కాథలిక్
చర్చి దురాగతాల్ని ఎదిరించి ప్రొటెస్టెంట్
ఉద్యమం రాగలిగింది. క్రైస్తవ మతస్థ సమస్యలలోని
తాంత్రికత్వం వాళ్ళని మధ్యయుగ లక్ష్యాలైన పారలౌకిక
విషయాల కోసం అర్రులు చాచడం నుంచి దృష్టి మరల్చి
ఆర్థిక లాభాలు సంపాదించేందుకు భౌగోళిక అన్వేషణలకి
పురికొల్పింది.

గతం పట్ల ఆసక్తి వల్ల ఆ గతం లోని
విషయాల అవగాహన వల్ల మధ్యయుగం లో ఉన్న
మానవాతీత - ప్రకృతికి అతీతం గా ఉండే శక్తులు, విషయాలు
సర్వసత్యం మొ॥ వాటిని విమర్శనాత్మక ధోరణి తో చూసి
వాటిని విడనాడారు.

"Q" This "New Learning" in contradistinction to the medieval scholastic learning was in the ascendent and produced some important results.

Ans: 'న్యూ లెర్నింగ్' అంటే క్లాసికల్ గ్రీకు, లాటిన్ క్లాసిక్స్ అధ్యయనం పునరుద్ధరించబడడం. దీని వల్ల కలిగిన ముఖ్య ఫలితాలు

① <u>క్లాసిసిజం</u>: <u>ప్రాచీన</u> <u>గ్రీకో రోమన్</u> <u>నాగరికతా</u> <u>సంస్కృతులు</u> <u>(ప్రమాణాల</u> <u>నమూనాలుగా భావిస్తూ</u> అవి పరిగణించబడడం ఇందులో ప్రధాన విషయం. నేటికీ సమకాలీన వాస్తు, చిత్రకళ మరియు <u>లలితకళలన్నీ</u> ప్రాచీన శైలి లోనే ఉండేలా చేయడం క్లాసిసిజం ఫలితమే. ప్రతి విద్యావంతుడూ తప్పక గ్రీకు, లాటిన్ తెలిసి ఉండాలి ఒకవేళ వారు ప్రాంతీయ భాష లో <u>సాహిత్యం</u> రాస్తే అది క్లాసికల్ భాష గ్రీకు, లాటిన్ సాహిత్యాల్ని పోలినా, వాటి శైలిని అనుసరించాలని వాటి మాదిరిగానే భాషా పద ప్రయోగం లో శ్రద్ధతో ఉండాలని క్లాసిసిజం <u>చెప్పింది</u>.

నాటి యూరోపియన్ విద్యార్థులు <u>తమ పిల్లలకు</u> <u>క్లాసిక్స్</u> <u>లోని పేర్లే</u> (సీజర్, సిసిరో, అరిస్టాటిల్, అగస్టస్, ప్లూటార్క్, హోమర్)

పెట్టేందుకు యత్నించేవారు. న్యూ వేవ్ యూరోపియన్ ప్రజల ఆలోచనల్ని ఈ రకంగా ప్రభావితం చేసింది.

(2) వ్యాపారమయం

(3) మేధోపర జిజ్ఞాస ని విమర్శనాత్మక ధోరణి ని రేకెత్తించడం

Q. "His (Kant) doctrine as to the origins and the nature of the state is merely Rousseau put into the garb of Kantian terminology his analysis of the government follows Montesquieu in the like manner"

Ans: కాంట్ మీద రూసో, మాంటెస్క్యూల ప్రభావం గురించి డన్నింగ్ (Dunning) చేసిన వ్యాఖ్య ఇది.

రాజ్య ఆవిర్భావం గురించి రూసో చెప్పిన 'సాంఘిక ఒడంబడిక' సిద్ధాంతాన్ని కాంట్ తిరస్కరించలేక పోయాడు. మరొకవైపు అది తన మౌలిక భావాలకు తాత్త్వికాలకు విరుద్ధం కాన దాన్ని అంగీకరించనూ లేదు.

"ఆదిమ తెగలు చట్టానికి లోబడి జీవించేలా ప్రయత్నిస్తూ దాన్ని రాజ్యం చేయడానికి ఏమీ రూపొందించలేదు. ఇలాంటి కేసు ప్రభావం చేతనే మనం మనుషులు బలవంతంగా ద్వారానే ఆరంభించి ఉండవచ్చని చెప్పవచ్చు"

అనడం లో కాంట్ సాంఘిక ఒడంబడిక ను స్పష్టంగా తిరస్కరించాడు. ~~అయితే~~

"రాజ్యం అనేది ప్రజా సమూహం కొన్ని చట్టాలను అంగీకరించడం ద్వారా ఇష్టం అవ్వడం వల్ల ఏర్పడేది. వాస్తవ ఒప్పందం ద్వారా రాజ్యం లోని ప్రతి సభ్యుడూ తన బయటి స్వాతంత్ర్యాన్ని ఇచ్చివేసి వెంటనే దాన్ని

సర్వ సమాచారం లో పాలుపంచుకోవడం ద్వారా తిరిగి పొందుతాడు, ఈ చర్య ద్వారా జాతి తనను తాను నిర్ణయించుకుంటుంది, ఆ జాతి రాజ్యం గా ధృవపరిచబడుతుంది"

అని కాంట్ అన్నప్పుడు రాజ్యం ఒడంబడిక ఫలితమన్న భావన కల్పిస్తుంది.

నిజానికి కాంట్ రాజ్య ఆవిర్భావం గురించి స్పష్టమైన భావజాలమేదీ చెప్పలేక పోయాడు.

కాంట్ ప్రకారం చట్టం ప్రజల ఇచ్ఛ లో ఉంటుంది, రాజ్యం లో అదే సార్వభౌమాధికారం. ప్రజలే అంతిమ సార్వభౌములు. హేతుబద్ధమైన, అందరికీ ఆమోదయోగ్యమైన చట్టానికే సార్వభౌమాధికారం ఇవ్వాలి. కాంట్ యొక్క ఈ భావాల్లో రూసో జనేచ్ఛ లో ధ్వనించే ప్రజా సార్వభౌమాధికార భావనే ధ్వనిస్తుంది.

ప్రభుత్వం లో శాసన, కార్యనిర్వాహక, న్యాయ శాఖలు వేరు చేయబడాలి.. అప్పుడే వ్యక్తి స్వేచ్ఛ పరిరక్షింపబడుతుంది. రాజ్యం అరిష్టోక్రాటిక్, ఆటోక్రాటిక్, డెమోక్రాటిక్ లలో ఏదైనా కావచ్చు అయితే ప్రభుత్వ రూపం మాత్రం అధికారాన్ని విడదీయడం (separation of powers) మీదనే ఆధారపడాలి - అని కాంట్ చెప్పాడు. మాంటెస్క్యూ ప్రాచుర్యం లోకి తెచ్చిన "అధికార పృథక్కరణ సిద్ధాంతం" పై కాంట్ భావాలకి దగ్గరగానే ఉంటుంది.

ఈక్విటీ వాటాలు

హక్కులు - విధులు

see UNIQUE Guide